
ప్రద్యుమ్నోదయము





ప్రచురణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం
పరిశోధనాలయం, తారనాక, హైదరాబాదు.7

A. P. Govt. O. M. L. & R. I. Series - 11

ఉదయనోదయము

('వనమాలి విలాస' సంక్షిప్త ప్రతి సహితము)

నారన సూరన ప్రణీతము

సంశోధన పరిష్కారములు :

డాక్టర్ వాసిలి వేంకట లక్ష్మీనరసింహారావు, ఎం.ఏ., పిహెచ్.డి.

డైరెక్టర్.

ఆం. ప్ర. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయం, హైదరాబాద్-7.

సంపాదకీయం:

డాక్టర్ బి. అరుణకుమారి, ఎం.ఏ., పిహెచ్.డి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.



ప్రచురణ:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ

ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయం,

తారనాక, హైదరాబాద్—7

A.P. Govt. O.M.L. & R.I., Series - 11

UDAYANŌDAYAMU

by

NĀRANA SŪRANA

First Edition : Mar. 1983

Copies 500

Price :

Published by
Andhra Pradesh Government
Oriental Manuscripts Library
and Research Institute,
Tarnaka, Hyderabad-7

Title Block Designed by
B. K. Chary

PRINTED AT
THE ANDHRA PRADESH GOVT. TEXT-BOOK PRESS
MINT COMPOUND, HYDERABAD - 4

అనుక్రమణిక

ఉదయనోదయము (మూలగ్రంథము)

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము

పంచమాశ్వాసము

పుట

అనుబంధములు

A.P. Government Oriental Manuscripts Library and Research Institute Publication Series

		Price Rs P.
1.	SEETA KALYANAMU (Telugu) By Sri Shahajee Maharaja Bonsle	3–75
2	SRINGARA PADAMULU (Telugu) By Unknown Poets of antiquity	4–40
3.	INDUMATEE PARINAYAMU (Telugu) By Tenali Ramabhadra Kavi	4–00
4	SREE GEETA GOVINDAM By Sri Jayadeva Kavi & SREE GEETA SANKARAM By Sri Pancharatnakavi Anantacharya (Sanskrit in Telugu Scripts)	3–75
5	RADHA VAMSEEDHAR VILAS NATAK (Hindi) By Sri Shahajee Maharaja Bhonsle	3–75
6.	ENUGULA VEERASWAMY'S JOURNAL (Kasiyatra Charitra translated into English)	14–00
7	SREE VIRUPAKSHA SREERAMA COPPER PLATE INSCRIPTIONS (1576 - 1644 A D.)	50–00
8	VAIKRITA CHANDRIKA By Manchella Vasudeva Kavi	38–00
9	NARADEEYA PURANAMU By Alladu Narasimha Kavi	65–00
10	KAVI CHINTAMANI By Vellanki Tatambhattu	25–00

Copies can be had from

THE DIRECTOR, A P GOVT O M.L & R I, HYDERABAD-7

PREFACE

DR V V L NARASIMHA RAO, M A ,Ph D

The Government of Andhra Pradesh took up for consideration the question of publication of the manuscripts on a variety of subjects keeping in view the cultural heritage of the country From this point of view, Holy Scriptures, literary works in poetry and prose, grammar, prosody, and poetics and inscriptions of historical and literary importance were chosen for publication The Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute has already brought out ten publications in Sanskrit, Hindi and English languages These publications are illustrious of the intentions of the Government Some rare unpublished works from the treasure of the Urdu, Arabic and Persian sections of this Manuscript Library are also under active consideration for publication

Of the many rare and invaluable works taken up for printing, the present volume is an excellent poetical work in Telugu entitled 'UDAYANODAYAMU'

Udayanodayamu

'Udayanodayamu' is the eleventh publication in the series of Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute This is a rare unpublished *Champu Prabandha* of Narana Surana, a poet belonging to the second quarter of the sixteenth century A. D The word 'Prabandha' is a synonym for 'Kavya' in Sanskrit In Telugu, it evolved mainly into a *champu prabandha* which means a descriptive poem with an admixture of prose During the period of Krishnadevaraya a number of such descriptive poems came out Parijatapaharanamu by Timmana, Manucharitramu by Peddana, Amuktamalyada by Krishnadevaraya and a number of other works composed during the sixteenth century appear in glittering gold in the history of Telugu literature and hence the very age is called the golden age of prabandhas Udayanodayamu of Narana Surana which has not, so far, seen the light of the day belongs to this age and by virtue of its poetic excellence it occupies its own place in the gallaxy of the great *champu prabandhas*

Narana Surana

Surana, son of a Niyogi Brahmin couple—Narana and Akkamba—possibly belonged to Cuddapah district. In the colophon of the poem it was made clear that the cream of his poetry was the benevolence of Lord Indreswara. The temple of Indreswara is in Chintalapotturu,

a village in Cuddapah District Further, the patron of Udayanodayamu—namely Bhaskaramatya—was a resident of Mudivemula or Mudiyam Agraharam, which is in Jammalamadugu Taluk of Cuddapah District Thus it is seen that the patron and the poet belong to the same district

The Dedication and date of the work

Available evidence points to the fact that the poet suffered for want of patronage for his work It was only after the death of the poet, his son, Narana (named after his grandfather) dedicated Udayanodayamu to Bhaskaramatya at the latter's request.

Bhaskaramatya was the counsellor and chieftain of Kondavidu (Guntur District) duly appointed by *Bayakara* Rama Pradhani Rama Pradhani was a great counsellor and army chieftain under the Karnataka kings He was an expert musician and also the author of 'Swaramela Kalanidhi' an authentic work on music His very title '*Bayakara*'* reveals that he was a great musician

Bhaskaramatya, the patron of 'Udayanodayamu' was grateful to Ramayamatya who appointed the former as chieftain of Kondavidu

The dates of Ramayamatya's inscriptions which range from 1539 to 1556 A D are to some extent helpful in deciding the date of Bhaskaramatya and Narana Surana. Since Udayanodayamu was dedicated to Bhaskaramatya after the death of Surana, Surana must have been alive upto the date a little earlier than 1539 A D There is no evidence to show that he brought out any of his poetical exercises during the period of Krishnadevaraya Further, Surana's poetry reveals that he was inspired by poets like Peddana and Timmana

It may, therefore, be concluded that Surana must have composed his works sometime during the early second quarter of the sixteenth century. Sri Changanti Seshaiah, in his "Andhra Kavitarangini" (Vol IX-P 85) confirms this date

Vanamali Vilasamu and Udayanodayamu

Vanamali Vilasamu is another champu prabandha written by Narana Surana It must have been written by him earlier than Udayanodayamu A paper manuscript of Vanamalivilasamu which has neither introductory nor concluding lines, but contains 446 poems (including prose lines) is now available at the Andhra Sahitya Parishad of Kakinada. The Parishad got it copied from the palm-leaf manuscript

* Raghunatha the king of Tanjore, in his 'Sangita Sudha' explains the term 'Bayakara' thus It is a corrupt form of 'Ubhayakara' which means 'Vaggeyakara' — the composer of both matu (Vak) and dhatu (Giti)— Vide Prakirnakadhyaya of Sangita Sudha

available with Sri Manavalli Rama Krishna Kavi sometime during the year 1938 (?) Sri Manavalli Kavi comments that although this work is only a maiden attempt (*Balakavitvamu*) of the young poet, Surana, it reveals good taste and poetic spirit The work was dedicated to one Konduri Akkaya, a chieftain whose antecedents are yet to be unearthed

The content of Vanamalivilasamu is the love story of Sri Krishna (Vanamali) and the famous Princesses—Rukmini and Mitravinda who were eager to marry him Since the poem is incomplete, it is to be presumed that the love story of Sri Krishna concerning a few more Princesses also might have continued From the point of view of poetic craftsmanship, the poem can be said to be an early exercise of the poet who was preparing himself for the masterly work, namely 'Udayanodayamu'

'Udayanodayamu' is the story of Vatsaraja, popularly known as Udayana The story was so popular that Kalidasa in his Meghasandesa (1-31) made a mention that in Avantidesa there used to be aged country story-tellers who specialised the story of Udayana Poet Bhasa, an earlier playwright who was a fore-runner of Kalidasa had chosen the story of Udayana as the source material for his famous plays, 'Swapna Vasavadatta' and 'Pratijnayaugandharayana' Gunadhya's Brihatkatha supplied material for many such famous works Narana Surana is the only poet who rendered the story of Udayana into a *champu prabhanda* in Telugu (the fifth canto which appears to be the last is incomplete) He followed Somadeva's Kathasaritsagara in which the second *lambaka* (a substitute for chapter) contains the story of Udayana's birth and his marriage with Vasavadatta The gist of the story is provided separately by Sri N Venkata Rao in the following pages under the caption "The story of Udayana"

According to the assessment of Manavalli Kavi, Udayanodayamu of Surana ranks among those of the best literary works in Telugu[1] With all his appreciation for the work, he endeavoured to publish it in the year 1912 itself His efforts, however, did not materialise But the credit of bringing this Manuscript to public notice for the first time, undoubtedly goes to him[2] For the last seventy years, men of letters, interested in Telugu classical poetry have been eagerly looking forward to the publication of the full Text of 'Udayanodayamu'

1 Sri Manavalli's article published in Bharati, July, 1925

2 See the preface dt 18-6-1911 written by Manavalli Kavi to Prabhandha Manibhushanamu - A collection of poems by old poets in Telugu.

The Endeavours of Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute

The Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute took up the publication of this work A detailed editorial review in Telugu on the work of Surana has been provided by Dr Aruna Kumari of the Andhra University, who was entrusted the task of editing this work

Her impressions about the text and the method of editing chosen by her have duly been recorded in her editorial review in Telugu The following is the English version

"In this book there are many poems which are incomplete and hence the thread of narration is broken Had all these poems been available in accomplished form, the work would have been more appealing and tasteful Although the mistakes that crept into syllables and alphabets of the script have been, to a large extent, corrected, the missing compound words and lines have not been supplied by me, as I did not venture to do so The readers may, therefore, accept the original text as it is"

True, it is a sound principle of editing provided the health condition of the original script is normal But when it is so critical that the reader cannot make out the full meaning which the poet intends to convey it may, however, be the duty of the editor to come to their rescue In such a case, I personally feel, there is nothing wrong if a sincere editor makes the necessary corrections and supply the omissions But honesty requires that the editor should present what is original and what is supplied in a clear manner With this principle kept in view, the department of Oriental Manuscripts Library and Research Institute ventured to prosecute the editing work with the help of the microfilm copy and paper manuscript copy available in the department and also the paper manuscript copies brought from the Andhra Sahitya Parishad, Kakinada

The editing work has been accelerated to the extent possible and this critical edition of 'Udayanodayamu' is the result

The Critical Edition

The crux of the problem of editing this work is that the original palm-leaf manuscript No 356, available in the Tanjore Library is not complete It contains 104 leaves upto a portion of the fifth Canto. Mistakes are innumerable Scribe's hand is illegible At some places the leaves are broken and torn out[1] There are a number of blank lines

1 Remarks on Udayanodayamu, recorded in the descriptive catalogue of Tanjore Manuscripts Library, edited by P P S Sastry and published by Andhra University 1933 p 29.

and the reader finds it extremely difficult to make out the meaning of the remaining portion

This palm-leaf manuscript is the only original text to arrive at a correct reading

There is of course, another paper manuscript (T3-25 of Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute) available in this department This was purchased from Sri N Venkata Rao Even this is almost a faithful and true replica of the Tanjore palm-leaf manuscript with interpolations over-writing in certain places and a handful of poems missing here and there

With the help of these two manuscripts a preliminary press copy has been prepared A major portion of the omissions has been supplied and the blank columns have been duly filled in, just to help the common reader to have a comprehensive idea of the poem, without being hindered at every stage I know very well that this is a bold venture on our part, but we are aware that experienced editors like Sri Manavalli did not hesitate to make the necessary corrections and supply omissions in the text

Further, the condition of the original text is such that it is too difficult for the common reader to understand at a number of places Hence it has become a dire necessity to make corrections and supply omissions But the accepted norms have been followed to do full justice to the author The following are the norms

The Norms of Editing

Faithfulness to the original text must be the basic principle of editing Under any circumstances the poet's version should not be tampered with The editor's honesty will be established only through this principle At the same time the needs of the reader also should be kept in view If at all, any corrections are made and omissions supplied, they should be made clear through footnotes etc

It is really a hazardous task to supply omissions and fill in the blanks As a matter of fact, no editor has the right to alter even a single syllable of the original text of the poet At the same time the scribe's short-comings also cannot be attributed to the author It is, therefore, necessary to identify the scribe's short-comings and eliminate them What is original and what is not should clearly be shown Meticulous care has been taken in doing this highly responsible job. The detailed footnotes speak of the faithfulness and honesty with which the critical edition has been prepared.

In this connection, I have to make a mention of one important aspect. After preparing a rough copy of the critical edition, I have brought (on 23-11-1981) the paper manuscript copies of Udayanodayamu and 'Vanamalivilasamu' available at the Andhra Sahitya Parishad, Kakinada,

for corroboration of the readings, particularly in 'Udayanodayamu'. The A S P Manuscript is a transcript of the Tanjore manuscript copy available with Sri Manavalli (as evident from Sri Kottapalli Surya Rao's note dt 18-10-38 left at the end of the A S P copy) The date on which Sri Manavalli copied the Tanjore Manuscript is not known as it was not recorded in the Tanjore Manuscript Library [1] However, the A S P copy, when compared to the microfilm copy of Tanjore Manuscript available in this department, appears to contain a number of corrections, with a few omissions supplied and blanks filled in Since the A S P copy is a true replica of Manavalli's copy, it is to be presumed that these corrections etc , must have been made by Manavalli Kavi himself [2] And therefore this copy has been very helpful to me for comparing the corrections etc , made by me with those of Manavalli Kavi I am extremely happy that a good number of corrections tally with those of Sri Manavalli My job became a little easier in finalising the corrections and textual readings The pre-requisite of an editor, in my opinion, is to have a sympathetic vibration with the poet's heart and then catch his cerebral nerve It is this sincerity and honesty which help the editor to discharge his duties creditably I humbly say that this is the only reason for the similarities, if any, in some of the corrections etc , made by me and those made by the great veteran manuscript-hunter and scholar-poet, Sri Manavalli I have pointed out such instances of similarity in the footnotes of the text in detail

While concluding my prefatory remarks I am reminded of Sri Manavalli's observations made in his introduction to Vol I of Natyasastra p 63 on Abhinavagupta's original reading

"The originals are so incorrect that a scholar friend of mine is probably justified in saying that even if Abhinavagupta descended from heaven and saw the Manuscript he would not easily restore his original reading It is in fact an impenetrable jungle through which a rough path now has been traced "

1 In response to my enquiry, the Administrative Officer of the Tanjore Manuscripts Library, wrote to me in his letter dt 10-11-1981, that as per the records available with them it was one Mr T S Venkatramayyar who copied the palm-leaf manuscript on 11-11-1921

I presume that Manavalli Kavi must have copied the Tanjore palm-leaf manuscript sometime earlier than 1912 as he included Udayanodayamu also in the list of books got ready by him for print even by 1912 (vide introduction by Sri N Venkata Rao to Prabandhamanibhushanamu— second edition p 39 foot-note)

2 For about 63 poems of the first canto of 'Udayanodayamu' the A S P pandits prepared two more copies on loose sheets in which a few corrections were made and omissions supplied to the textual readings of Sri Manavalli The propriety of these changes has carefully been examined and to the extent acceptable in this critical edition, they have also been incorporated with clear footnotes

The original Tanjore Manuscript of Udayanodayamu may not, however, be an impenetrable jungle But it is undoubtedly a rough path difficult to walk along If Surana and his son descend from heaven and see this critical edition, I hope, they will be happy to trace a smooth passage to restore their original reading

However, the indefatigable and unceasing labours of the department for over a period of one year and a half rendered this critical edition possible and it is upto our enlightened readers to judge the nature of the work

For the convenience of the readers and research scholars a number of appendices have also been provided The abridged and critical edition of 'Vanamalivilasamu' included in these appendices may further help the research scholars to have a clear perspective of the gradual maturity of the poet s mind and heart In fact, Surana was a great scholar in many sastras, particularly in music, astronomy etc Some of his poems bear testimony to this fact Apart from this his poetic imagery, his fancy and imagination, his coinage of compound words both in Sanskrit and Telugu and above all the felicity of his expression in a novel method will no doubt endear him to good many It is perhaps this novel quality which might have misled Sri Kandukuri Veeresalingam Pantulu to conclude (in his "Andhra Kavula Charitra) that Surana was a modern poet Sri Manavalli, with all his good humour and subtle wit, exclaimed that it would have been better, had Mr Kandukuri kept quiet even without saying that Surana was a modern poet (Vide Manavalli's article published in Bharati, July 1925)

Sri Manavalli is justified in having a very high esteem and regard for the poet But 'crowning' him as the greatest among all the Telugu poets and ranking 'Udayanodayamu' as the noblest of all the literary works may be a little over-doing[1] It is enough if it is regarded as one of the good literary works of the times But the unusual imaginative faculty of Narana Surana displayed through his poetic and strikingly novel imageries makes him stand firmly above the head and shoulders of many a popular poet of the *prabandha age* The work is now placed in the hands of the literary adjudicators. It is upto them to decide

An Appreciation and Acknowledgement

The Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute has sincerely done its job. A word of appreciation may now be necessary for the responsibilities shared by the staff of the department. Mr Kodavali Satyanarayana, Mr K. Vittal Reddy, Mr S Radhakrishna Sastry, Mr K Rama Sastry and Mr B Sanjiva Reddy have carefully discharged the duties entrusted to them in comparing

1 See Manavalli's article published in Bharati, July 1925

the manuscript copies with the microfilm copy while making corrections and arriving at proper readings of the text, in correcting the proofs, in preparing the appendices, in making available the relevant portions of Somadeva's Kathasaritsagara and in preparing the typed copies of this critical edition respectively

It may not be out of place, if I make a mention of the suggestion made by Sri N S Sundareswara Rao in fixing the norms of editing While informing me the availability of the required paper manuscripts he has supplied a few printed books also for my reference in this regard

The goodwill and courtesy of the department of A P Government Archaeology and Museums in lending the paper manuscript copies of 'Udayanodayamu' and 'Vanamalivilasamu' from the Andhra Sahitya Parishad of Kakinada are hereby acknowledged with thanks

The department of A P Govt Text Book Press has extended its hearty co-operation in carrying out the heavy corrections at the proof-reading stage The patience shown in this regard, by the staff concerned deserves a special mention

I am grateful to the Government of Andhra Pradesh for the interest evinced by them in developing this department to render its humble service to a worthy cause

I V L Narasimha Rao,
DIRECTOR,
Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute

Tarnaka, Hyderabad-7
March 1983

THE STORY OF UDAYANA

Vidvaratna, Kala-prapurna.
DR NIDADAVOLU VENKATA RAO, M A

Udayanodayamu by Suranarya son of Naranamatya, is a Prabandha of five aswasas in Telugu, dealing with the story of Udayana, also known as Vatsaraja, the celebrated King of Kausambi This is perhaps the only work in Telugu literature that had for its theme the story of Udayana

The life and deeds of Udayana have supplied material for several dramas to the poet Bhasa, and were referred to by Kalidasa in his Meghasandesa, as having become popular tales narrated by the old folk in Ujjaini.

We have a detailed account of Udayana and his life in Somadeva's Katha Saritsagara, which is a later version of Gunadhya's Brihatkatha said to have been originally written in the Paisachi language Two more works namely Brihatkatha-manjari by Kshemendra of the 11th century A D and Slokasangraha by Buddhaswamin, a Nepalese work assigned to the 8th or 9th century A D also give us some idea of the contents of Gunadhya's work But Somadeva's work is considered a far better narrative than others, and seems to preserve better the main narrative into which other tales are fitted in, thus adding significance to its name as the ocean of the stream of stories This work is divided into 18 lambakas of which the 2nd narrates the story of Udayana as Kathamukha, *i e*, the opening of the principal tale which is connected with his son Naravahanadatta, the hero of the theme, who marries a number of Vidyadhara ladies and is at last consecrated as the emperor of the world.

King Udayana is the Lord of Vatsa country with Kausambi as his capital and traces his descent from Parikhsit of the family of Pandavas His grandfather is Satanika and his father Sahasranika The latter married Mrigavati a celestial being born as a daughter of Kritavarma, King of Ayodhya While Udayana was in her womb, she was carried away by a vulture who mistook her form, made red on account of a bath in a crimson liquid, for a piece of flesh, and left her on the Udaya mountain near the hermitage of Jamadagni. There a son was born to her and he was named Udayana on that account and he grew under the care of Jamadagni and became proficient in all kinds of learning. Once, while hunting in the forest, he obtained a Veena, a never fading garland and

two other presents from a Snake whose life he saved from the hand of a Sabara by offering him the present of a bangle bearing the name of his father Sahasranika comes to know that his wife is safe in Udayadri through the Sabara who brings the bangle for sale in the town, goes there and brings back his wife along with the son When the King on account of old age retired to the forest, Udayana became king with Yaugandharayana and Rumanvan as his ministers Leaving all the administrative affairs to his devoted ministers, he was amusing himself by playing on the flute Ghoshavati presented to him by the Snake, and attracting wild elephants into submission by the power of its music Chandasena King of Ujjaini wanted to give his daughter Vasavadatta in marriage to Udayana but he was not in good terms with him Knowing that Udayana was addicted to the amusement of catching wild elephants in the forest, he got him captured through the strategem of an artificial wild elephant and placed Vasavadatta under him to learn music from him. After a time, through another strategem played by Yaugandharayana for the deliverance of his master, he steals away from the city of Ujjain during the night along with Vasavadatta on an elephant, and after killing the guards and defeating the armies sent against him in a fight single-handed, makes his escape Later on, the king of Ujjain sends his son to have the marriage of Udayana and Vasavadatta celebrated

Such is the main story of the 2nd lambaka of the Kathasaritsagara in which a few other stories, such as that of Lohajangha are inter-woven.

N Venkata Rao

సంపాదకీయం

డాక్టర్ బి. అరుణకుమారి, ఎం.ఏ., పిహెచ్.డి.

ఉదయనోదయ కృతికర్త, కృతిభర్త

ఎనిమిది ఆశ్వాసాలకు పరిమితమైన ఈ 'ఉదయనోదయము' కావ్య కర్త నారన సూరన. ఇతడు తనను గూర్చి

"కౌండిన్యగోత్ర విఖ్యాతుండ సత్కవి
    మాన్యుండ నారనమంత్రిమణికి
వనిత యక్కాంబకు ననయ తనూజుండ గిరి
    నాఖ్యునకును మానవాఖ్యునకును
గారాపు సమజుడ నారాయణ విభుని
    వెంప సంసేవనా విమలమతిని
గావ్య నిష్ణాతుండ గజరాజు బిరుదాంకు
    డగు[1] రాచవారికి దగు హితుండ
సుస్థిరా [రామగోపాల స్థిరస్థ][2] కర్త
నాభిరాముండ బంధులోకానుభావ
సార విభవుండ నయకళా మందిరుండ
సూరనాఖ్యుండ సత్కవిసంశోభితుండ" [ఉ. 1–15]

అని చెప్పుకున్నాడు కాని ఇంటిపేరేమో, నివాస స్థలమెక్కడో చెప్పుకోలేదు. ఒక కవి వ్రాసిన కావ్యంలోని గుణగణాలను పరిశీలించడం కంటే, ఆ కవి ఎప్పుడు పుట్టాడు, ఎక్కడ పుట్టాడు, ఆ కావ్యం ఎప్పుడు వ్రాశాడు, అసలు వ్రాసినది ఆ కవేనా, లేక ఇంకెవరి చేతైనా వ్రాయించుకుని తనపేరు పెట్టుకున్నాడా, అన్న చర్చలకు ప్రాముఖ్యమివ్వటం మన సాహితీ చరిత్రకారుల ప్రధానలక్ష్యం. తమను గురించి వివరంగా చెప్పుకున్న కవుల గురించే అన్ని తర్జన భర్జనలు జరుగుతున్నప్పుడు, తన వివరాలను సరిగ్గా చెప్పుకోని కవిని గురించి చాలా వాదోపవాదాలు జరగడం సహజం.

ఈ కవి పేరు సూరన. కాని వాడుకలో నారన సూరన అని స్థిరపడినట్లు కనపడుతోంది. ఇంటి పేరు చెప్పుకోలేదు. ఇంటి పేరుకు బదులు తండ్రి పేరయిన నారన అనే పదం స్థిరపడినట్లు కనపడుతోంది.

నారన సూరన ఉదయనోదయమే కాక " వనమాలి విలాసం " అనే మరో కావ్యాన్ని వ్రాశాడు. ఈ కావ్యాన్ని కొండూరు అక్కదండనాథునికి అంకితం చేశాడు. నారన సూరన ఈ రెండు కావ్యాలు సంపూర్తి కాకుండానే మరణించాడని, అతని కుమారుడు నారన

1. ప్రా.నవ — బిరుదాంకుడగు—తా ప్రా.ప్ర.
2. ప్రా.పూర

పూర్తిచేశాడని, ''ఉదయనోదయాన్ని'' రామయామాత్యుని వద్దఉన్న ఒక ఉద్యోగికి అంకిత మిచ్చాడని తెలుస్తోంది [1]


కథా ప్రారంభానికి ముందు మారన పుత్రుడైన నారన, తన తండ్రి వ్రాసిన ఉదయనోదయ కావ్యాన్ని

వ ''సింగన సేనోలగంబుండి నన్ను, నారనామాత్యుం బిలిపించి బహుమాన పురస్సరంబుగా నర్ధాసనంబునం గూర్చుండ నిడుకొని

> క. [illegible] డుదయనోదయ
> మోజం గావించె ముంచిరోక్తుల నది [illegible]
> యోజింపుము నా పేరట
> భూజనసుత నారధీర పుణ్యవిచారా [ఉ. 1–21]

అని సబహుమానంబుగా సార ఘనసార మోద మేదురంబగు గంధసారంబును పసిండి కోరం గర్పూర తాంబూలంబును దివ్యాంబరాభరణంబులు మొదలుగాఁగల పదార్థంబు లొసంగి'' అంకిత మిమ్మని ముడియము భాస్కరుడు కోరగా, అంకిత మిచ్చానని వ్రాశాడు.

ఉదయనోదయ ప్రబంధం వలన మనకు తెలుస్తున్న కృతిపతి సం. వృతం :



'ఉదయనోదయ' కృతిపతి భాస్కరమంత్రి; నివాసం ముడియం అగ్రహారం.

1. Vijayanagara Administration.

పేర్లనుబట్టి ఈ వంశీయుల్లో చాలామంది మంత్రులు, దండనాథులు అయి ఉంటారనిపిస్తోంది కృతిపతి వం. వర్ణనబట్టి ఈతడు మంత్రో, దండనాథుడో, సంస్థానాధీశ్వరుడో తెలియటంలేదు కృతిపతిని గురించి, బాచనామాత్యుడు, భాస్కర మంత్రి అని పేర్కొనడమే కాకుండా, భాస్కరమంత్రి

హరిణాంకోపల జాలకీలిత విశాలాస్థాన మద్రాసన్
పరి బాగింబున రాయబారులు సుదీపౌరాణికుల్ మేదినీ
శ్వరులున్ పత్కవులుం బ్రధానులు నెటుల్ వారాంగనల్ గొల్వఁగా
హరిశౌర్యుండగు లోకయ ప్రభుని బాచామాత్యుఁ డత్యున్నతిన్ ''. [ఉ. 1–19]

తనను అర్ధాసనంలో కూర్చుండ బెట్టుకొని తన తండ్రి వ్రాసిన గ్రంథాన్ని అంకిత మివ్వమని కోరాడని నారన పేర్కొన్నాడు. ఈ పద్యాన్ని బట్టి భాస్కరామాత్యుడు సంస్థానాధీశ్వరుడేమో అనే సందేహం కలుగుతుంది దీనికి ఆధారాలు కనవడటంలేదు అతిశయోక్తులు వ్రాయటం ఆంధ్రకవులకు అలవాటు కాబట్టి కృతిపతి వంశ వర్ణనలో చాలా విషయాలు అతిశయోక్తులేమో అనే సందేహానికి తావిస్తున్నాయి ముడియము భాస్కరుడు రాజు అయినా, కాకపోయినా బయకార రామయామాత్యుని దగ్గర ఒక ఉద్యోగి లాగ వ్యక్తమవుతోంది (ఉ ప్ర ఆ. వ 22) నారన ఈ ముడియము భాస్కరుడిని ఒకసారి అమాత్యుడని, ఒకసారి దండనాథుడని వర్ణించడంలో, మరల సందేహం కలుగుతుంది అమాత్యపదం గౌరవపదంగా (వంశపారం పర్యంగావచ్చే బిరుదులాగ) పెట్టుకునే ఆచారం చాలా పురాతన మైంది. కాబట్టి ఈతడు దండనాథుడై ఉండి ఉంటాడు.

ముడియము భాస్కరునిది శ్రీవత్స గోత్రం. ఆశ్వలాయన సూత్రం. నివాసము ముడియము అగ్రహారం. ఇతని ముత్తాత తండ్రిఅయిన నారసింహామాత్యుడు నందవర నివాసి అని కవి కృతిపతివంశవర్ణనలో వర్ణించాడు ఈ నందవర మెక్కడిదో స్పష్టంగా తెలియటంలేదు. సముద్ర తీరాంధ్రదేశంలో (విశాఖపట్టణ పరిసరాల్లో) ఒక నందవరం ఉన్నట్లు తెలుస్తోంది ముడియం అగ్రహారం మాత్రం కడప మండ లంలో జమ్మలమడక తాలూకాలో ఉంది

కవి తన ఇంటిపేరు, ఊరిపేరు, కావ్యం ఎప్పుడు వ్రాశాడో చెప్పుకోలేదు. కాని ఆశ్వాసాంత గద్యలో ఇంద్రేశ్వరవర ప్రసాదలబ్ధ కవితా సారుడనని, నారనామాత్య పుత్రుడనని మాత్రం చెప్పుకున్నాడు. ఈ ఇంద్రేశ్వరాలయం కడప మండలంలో, చింతలపాట్నూరనే గ్రామంలో ఉంది. ఈ కడప మండలంలోనే కృతిపతి అయిన భాస్కరమంత్రి నివాస గ్రామం ముడియం అగ్రహారం ఉండడం వలన, (గ్రామం పేరే ఇంటిపేరుగా స్థిరపడి ఉంటుంది.) కవి కూడ కడప మండల నివాసి అని చెప్పవచ్చు.

నారన సూరన తన కాలాన్ని గురించి కూడా చెప్పుకోలేదు. పూర్వ కవులలో వ్యాస, కాళిదాస, భారవి, మాఘులతో పాటు, కేవలం కవిత్రయాన్ని మాత్రమే స్మరించాడు. తన సమకాలీనుల గురించి ఏమీ చెప్పలేదు. కాబట్టి కృతిపతిని బట్టే ఈ కవి కాలం నిర్ణయించవలసి ఉంటుంది.

కృతిపతి అయిన ముడియము భాస్కరుడు, అతని ప్రభువైన బయకార రామప్పయ్య లేదా రామయామాత్యుడు అళియ రామరాయల కాలము వాడని స్పష్టంగా తెలుస్తోంది. బయకార రామప్పయ్య 'కర్ణాటక సింహాసన సామ్రాజ్యలక్ష్మీ సార్వభౌమ కారుణ్యాలబ్ధ కొండవీటి ప్రముఖ నిఖిల దుర్గాధిపత్యాభిరాముడు.' (ఉ. ప్ర. ౧ వచనం 22.) ఈతడు కొండవీటి దుర్గాధిపతే కాదు, అళియ రామరాయల వద్ద మంత్రి. అళియ రామరాయల సంగీత గురువు. ఈతడు గొప్ప సంస్కృత పండితుడు. సంగీత విద్వాంసుడు. అళియ రామరాయలు, మామగారైన శ్రీకృష్ణదేవరాయలవలె కళాప్రియుడు. వీణావాదనంలో చతురుడు. గానలోలుడు. రామరాయల వీణావాదన నైపుణ్యాన్ని గురించి రెండవ వేంకటపతి రాయలు క్రీ.శ. 1589లో వేయించిన శాసనంలో వర్ణింపబడి ఉంది. సంగీతప్రియుడైన రామరాయలు, గొప్ప సంగీత విద్వాంసుడై తన మంత్రి అయిన బయకార రామప్పయ్యను తన కుమార్తెలకు సంగీతం నేర్పటానికి నియమించాడు.[1] రాజులకు, ఆగ్రహం వచ్చినా, అనుగ్రహం వచ్చినా అవధులుండవుకదా? తన మన్ననకు పాత్రుడైన రామప్పయ్యను, రామరాజు కొండవీటి రాజ్యానికి పాలక ప్రతినిధిగా నియమించి ఉంటాడు.

"కర్ణాటక సింహాసన సామ్రాజ్యలక్ష్మీ సార్వభౌమ కారుణ్యాలబ్ధ కొండవీటి ప్రముఖ నిఖిల దుర్గాధిపత్యాభిరామ బయకార రామప్రధాన సుత్రామ" అనడంచేత రామరాయలు కొండవీడును, బయకార రామప్పయ్య కిచ్చినట్లు స్పష్టపడుతోంది.

కొండవీటి దుర్గాధిపతి అయిన ఈ బయకార రామప్పయ్య, అళియ రామరాయల చిన్నతమ్ముడైన వేంకటాద్రి ప్రోత్సాహంతో "స్వరమేళ కళానిధి" అనే సంగీత గ్రంథాన్ని సంస్కృతంలో వ్రాసి అళియ రామరాయల కంకితమిచ్చాడు. ఈ గ్రంథం ఈనాటి కర్ణాట సంగీతానికి ప్రాతిపదిక. బయకార రామప్పయ్య వంశంలో చాలామంది ప్రతాపవంతులు, కీర్తిమంతులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈతడు చాలా శాసనాలు కూడా వేయించాడు.

క్రోధి సంవత్సరంలో క్రీ.శ. 14–6–1544 గుంటూరు మండలంలో పేరాల, పేరాల, అందుపల్లి, కొప్పోలి అనే గ్రామాలు వేంకటేశ్వరున కర్పించినట్లు శాసనం వేయించాడు. (A.R. 357 of 1933)

1. Epigraphia Carnatica XII

పినతండ్రి బాచరుసయ్య అతని భార్య అమ్మాజమ్మ, పినతండ్రి కుమారుడు కృష్ణప్పయ్యల పుణ్యం కోసం శివాలయం నిర్మించినట్లు 25–8–1539 తేదీగల ఒక శాసనం ఉంది (తి దే శా సం 5 సంఖ్య 17.)

ఈతడు తన కుమార్తె అచ్యుతమ్మ పుణ్యంకోసం క్రీ. శ. 1556 లో అచ్యుతాపురం అనే గ్రామం నిర్మించి, బాలకృష్ణాలయం కట్టించాడు (A R 302 of 1925)

తిరుపతి దేవస్థానంవారి శాసన సంపుటిలో ఉన్న బయకార రామప్పయ్య వంశ వృక్షం :

రామమంత్రి (భావయ మంత్రి కొడుకు)
భార్య
తెలుగమ్మ

పెదతిమ్మయ్య	తిమ్మమంత్రి	సూరమంత్రి	భాస్కర మంత్రి	కుమార్తె
భార్య			(లేక)	చిన్నమ్మ
లక్కాంబికమ్మ			బాచరుసయ్య	భర్త
			భార్య	ప్రతాపయెల్లరస
బయకార రామప్పయ్య			అమ్మాజమ్మ	
(లేక)				
రామమంత్రి			కృష్ణప్పయ్య	
('స్వరమేళ కళానిధి' కర్త)				

లింగాలయ్య	కుమార్తె	కుమార్తె
	రామమ్మ	

వీరు పరాశర గోత్రజులు. ఆపస్తంబ సూత్రులు యజుశ్శాఖీయులు.

బయకార రామప్పయ్య వ్రాసిన స్వరమేళకళానిధి క్రీ.శ 1549 లో పూర్తి చేయబడినట్లు ఆ గ్రంథంవలన తెలుస్తుంది. ఇతడు వేయించిన శాసనాల వలన రామరాయలకడ మంత్రిగ ఉండటం వలన ఈతడు పదహారవ శతాబ్ది మొదటి భాగంలో ఉన్నాడని స్పష్టంగా చెప్పవచ్చు. ఈతడు వేయించిన శాసనాలు కూడ క్రీ శ. 1538–1556 సంవత్సరాల మధ్య కనిపిస్తున్నాయి. కాబట్టి ఈతనివద్ద దండనాథుడైన ముడియము భాస్కరుడు, అతనికి 'ఉదయనోదయ' ప్రబంధాన్ని అంకితమిచ్చిన నారన సూరన 16వ శతాబ్దపు పూర్వార్ధంలో ఉండి ఉంటారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఆంధ్ర వాఙ్మయాన్ని పురాణాలు, కావ్యాలు, ప్రబంధాలు, యక్షగానాలు, నాటకాలు, నవలలు మొదలైన శాఖలుగా విభజించటం జరిగింది. ఈ శాఖలు ఉపశాఖలుగా కూడా విస్తరిల్లాయి. వాటిలో కథా కావ్యాలకు ఒక విశిష్టత ఉంది. ఎందుకు కాదు. అసలు మన భారతదేశంలో కథా కావ్యాలకు కొరత లేదు. పైశాచీ ప్రాకృతంలో గుణాఢ్యుడు వ్రాసిన బృహత్కథ మన దేశంలో మొట్టమొదట వెలసిన కథా కావ్యం. బృహత్కథ ఆధారంగా సోమదేవుని కథాసరిత్సాగరం, క్షేమేంద్రుని బృహత్కథామంజరి, పంచతంత్ర హితోపదేశాలు, విక్రమార్కుని కథలు, బౌద్ధ జాతక కథలు, సంస్కృత ప్రాకృత భాషల్లో వెలిశాయి.

సంస్కృత సాహిత్యాన్ని ఒరవడిగా చేసుకున్న ఆంధ్ర కవులు, పురాణ శాస్త్రాది గ్రంథాలనే కాక కథా కావ్యాలను కూడా ఆంధ్రీకరించారు. అందులో స్వతంత్ర అస్వతంత్ర అనువాదాలున్నాయి. ఆంధ్రభాషలో వెలసిన మొట్టమొదటి కథా కావ్యం 13వ శతాబ్దంలో వచ్చిన మూలఘటిక కేతన దశకుమార చరిత్ర. ఇది స్వతంత్ర రచన కాదు. తరువాత ఎన్నదగ్గ కథా కావ్యాలు (14వ శతాబ్ది ప్రథమ భాగం) రాజశేఖరుని విద్ధసాలభంజిక నాటకాన్ని ఆధారంగా చేసుకొని మంచన వ్రాసిన 'కేయూరబాహు చరిత్ర', 14వ శతాబ్ది ప్రథమ భాగంలో ఉన్న జక్కన 'విక్రమార్క చరిత్ర' అనుసరణంగా వ్రాసిన 'విక్రమార్క చరిత్ర', 15వ శతాబ్ది ద్వితీయ భాగపు కవి అయిన కొరవి గోపరాజు 'సింహాసన ద్వాత్రింశిక', 15వ శతాబ్ది నడుమనున్న అనంతామాత్యుని 'భోజరాజీయము', ఎప్పటివాడో తెలియని పాలవేకరి కదిరీపతి 'శుక సప్తతి', 15వ శతాబ్ది ఉత్తరార్థపు వాడయిన దూబగుంట నారాయణకవి పంచతంత్రం, 16వ శతాబ్దం ఉత్తరార్థంలో ఉండే బైచరాజు వేంకటనాథుని పంచతంత్రం ఎన్నదగ్గవి. నారన సూరన 16వ శతాబ్ది పూర్వార్థపు కవి అయి ఉంటాడని ముందు నిర్ణయించటం జరిగింది కాబట్టి, కథా కావ్య కర్తలను పేర్కొన్నప్పుడు వాఙ్మయ చరిత్రకారులు దూబగుంట నారాయణకవి తరువాత నారన సూరనను పేర్కొనవలసి ఉంటుంది.

'ఉదయనోదయము' శృంగార రస ప్రధానమైన ఐదు ఆశ్వాసాల ప్రబంధం. ఇందులో కథానాయకుడైన ఉదయనుని కథ, అతని జన్మకు కారకుడైన అతని తండ్రి సహస్రానీకుని గాథ వర్ణింపబడ్డాయి. మనుచరిత్రలాగే ఈ ఉదయనోదయాన్ని కూడా రెండు భాగాలు చెయ్యవచ్చు. మొదటి భాగం సహస్రానీకుని చరిత్ర. రెండవ భాగం ఉదయనుని ఉదయము, అభ్యుదయము. దీనికి మూలం కథా సరిత్సాగరము.

ఉదయనోదయంలోని కథను మొదట తెలుసుకుందాం.

ఉదయనోదయ కథ

కౌశాంబినగరము — సహస్రానీకుడు

ఉత్తర భారతదేశంలో కౌశాంబి అనే నగరం ఉంది. ఆ నగరంలో ఆకాశాన్నంటే గోపురాలున్నాయి. అందమైన కందరాలు, శృంగాటకాలు, పుష్పసౌరభాలను నలుదెసలా

వెదజల్లే వనాలు, క్రీడావిలాలు నిండుగా ఫలాలతో నిండిన చెట్లు ఆ నగర సౌందర్యాన్ని ఇనుమడింప చేస్తున్నాయి

ఆ నగరంలో చతుర్వర్ణాల వారున్నారు అన్ని కులాలవారు గొప్పవారే. శత క్రతువులు చెయ్యని బ్రాహ్మణులుగాని, కోటికి పడగలెత్తని వైశ్యులుగాని, బాహు విక్రమంలేని శూద్రులు గాని, పందెం వేసుకుని కంట్లో కలికం వేసుకుని వెతికినా కనపడరు. అందచందాలకు, శౌర్య పరాక్రమాలకు క్షత్రియులముందు ఇంద్ర చంద్రాదులు దిగ దుడుపు ఇక స్త్రీల విషయం వర్ణించ నలవికాదు పుష్పశరాసనుని నూతనాస్త్రాలు వాళ్ళు అందచందాలకి భోగభాగ్యాలకి లోటులేని ఆ నగరాన్ని పరిపాలిస్తున్న రాజుపేరు సహస్రానీకుడు సహస్రానీకుడు చాలా అందగాడు సకల జనానురంజకంగా పరి పాలించే ఇతని కీర్తికి ఏడులోకాలు కేళీ నివాసాలు ఇతడు అర్జునుని మునిమనుమడైన శతానీకుని పుత్రుడు సహస్రానీకుడు కావాలి అనుకున్నప్పుడు వర్షాలు కురుస్తాయట మూడు కాలాలు పంటలు చక్కగా పండుతాయట. రాజ్యంలో సమృద్ధిగా పాలిచ్చే పశువు లున్నాయి. యుగంధరుడనే మంత్రి, సుప్రతీకుడనే సైన్యాధ్యక్షుడు, సకల శాస్త్రాలు తెలిసిన విదూషకుడూ అండదండగా ఉండగా ఏక ఛత్రాధిపత్యంగా సకల జనరంజకంగా రాజ్యం పాలిస్తున్నాడు అన్నీ అమరి ఉన్నప్పుడు సకల జనరంజకంగా రాజ్యం చెయ్యటం కష్టం కాదుకదా?

ఇంద్రుని ఆహ్వానం

సహస్రానీకుని తండ్రి శతానీకుడు, ఇంద్రునికి చాలా యుద్ధాల్లో సహాయం చేశాడు. ఇంద్రుడికి యుద్ధం చెయ్యటానికి ఎవరూ కనిపించలేదు తీరికగా అప్సరసలతో ఉత్సవం చేసుకోవాలనుకున్నాడు తనకు సహాయం చేసిన శతానీకుడు లేడు. కొడు కైన సహస్రానీకుడిని తీసుకురమ్మని మాతలిని పంపించాడు ఈ మాతలి ఎన్ని యుగాలయినా భూలోకంలోని రాజులను స్వర్గానికి చేరవేసే విమానచోదకుడు చూడగా ఈ మాతలి అనే పదం వ్యక్తి నామంగా కాక, పదవి పేరేమో అనిపిస్తోంది. రాజుచేత సత్కారాలందుకున్న మాతలి వనోత్సవంలో పాల్గొనడానికి ఇంద్రుడు రమ్మ న్నాడని చెప్పాడు. గొప్పవాళ్ల పిలుపే అరుదైనది పిలిచేది ఇంద్రుడు. ఇంకేముంది! రాజ్యపాలన మంత్రుల కప్పచెప్పి, సంరంభంగా రాజు మాతలితో బయులుదేరాడు. త్రోవలో అంతా ప్రకృతి అందాలకి పరవసించిపోతూ అమరావతి చేరాడు

అమరావతి అందాలు

అమరావతి అంటేనే అందాలకి ఆలవాలం. అంతా అపరంజి మయం అక్కడి ఇసుక, తామరలు, తామర తూళ్ళు అన్నీ పసిడివే. స్వర్గం అనగానే మన కవుల ఊహాపథంలో అతి విలువైన వస్తువులు, అతి అందమైన దుస్తులు రాసులు రాసులుగా మెదులుతాయి. ఇంకేముంది? వారి వర్ణనల్లో నవరత్నాల నవకము, అపరంజి సొగసులు

చోటుచేసుకుంటాయి. అమరావతిలో అడుగు పెట్టగానే సహ్రసానీకుని కంటపడిన దృశ్యాలు పసిడి ఇసుకలో ఆడుకుంటున్న జక్కవలు, పసిడి తామరలలో తేనె త్రాగుతున్న తేంట్లు బంగారు తూళ్లను తింటున్న హంసలు, సౌందర్య రాసులైన అప్సరసలు, ఆ అందంతో మంత్ర ముగ్ధులను చేసే ప్రకృతి సర్వం సౌందర్యమయం ఇక్కడ సూరారస వర్ణనా చమత్కారం చూడండి ఐశ్వర్యంలో మునిగి తేలుతున్న చక్రవర్తికే అమరావతి అందాలు ఆశ్చర్య జనకాలయ్యాయట 'ఈ అమరావతికి ఏ పురమున్నా సాటి వస్తుందా? అందుకే కవులు ఏ నగరాన్ని వర్ణించాలన్నా అమరావతిని దృష్టిలో పెట్టుకుని వర్ణిస్తారు' అని అనుకున్నాడు సహ్రసానీకుడు నిజానికి మన కావ్యాలలోని కథానాయకులు కొందరైనా అమరావతిని చూశారుగాని కవులెవ్వరూ చూడలేదు కవుల నెవ్వరినీ రమ్మని ఆమరపతి కబురంపనూలేదు అమరపురి శోభలకు ఆశ్చర్యపోతున్న రాజుకు ఎదురుగా సౌందర్య రాసులైన అప్సరసలు కనిపించారు. "ఆహా! వీరి కౌగిళ్ల కోసమేకదా గొప్పవాళ్లు యుద్ధాలు చేసి వీర స్వర్గ మలంకరించేది, ఋషులు చేసే యజ్ఞాలు కూడా వీరి కౌగిళ్ల కోసమే కదా సకల ధర్మార్థ కామమోక్షాలకు పుట్టిల్లు కదా ఈ అమరావతి" అనుకున్నాడు. రాజు ఆశ్చర్యాన్ని కవి ఎంతచక్కగా వర్ణించాడంటే, అందమైన పెద్ద పట్టణం చూడటానికి వెళ్లిన పల్లెటూరి వ్యక్తి గుర్తువస్తాడు.

ఇంద్ర సభ

ఇంద్రసభ శోభలకి తక్కువేముంది? సభామంటప మంతా మణులతో చేసిన సాల భంజికలతో అలంకరింపబడి ఉంది. గోడలు మరకతాలతో తాపడం చేశారు వేదికలన్నీ వజ్రాలతో నిర్మించారు. దగద్ధగాయమానంగా ఉన్న ఆ సభామంటపంలో, మాంధాతాది రాజులు, అతిరాత్ర వాజపేయాది క్రతువులు చేసిన ప్రముఖులు, నారద కౌండిన్య నాగదంతాది మునులు, చిత్రలేఖ ఘృతాచి మేనకాది అప్సరసలు కొలుస్తుండగా, గంధర్వ భామినులు గానం చేస్తుండగా, సమున్నతాసనం మీద వాసవుడు కొలువుతీరి ఉన్నాడు. మాతలితో ప్రవేశించిన సహ్రసానీకుని ఇంద్రుడు కుశలమడిగి, సత్కరించాడు. మధ్యాహ్నం అయింది. ఒక మణిమయ మందిరాన్ని విడిదిగా యిచ్చాడు

సహ్రసానీకుడు, ఇంద్రుడు అప్సరసలతో చేసిన ఉత్సవంలో పాల్గొన్నాడు. అమరావతి శోభలు చూస్తూ, అప్సరసల నాట్యాలు చూస్తూ, గంధర్వగానాన్ని వింటూ ఇంద్రుని ఆతిథ్యం గ్రహిస్తూ చాలారోజులు గడిపేశాడు ఒకనాడు ఇంద్రుడు సహ్రసానీకుడితో పిచ్చాపాటీ మాట్లాడుతూ, సాకేత పురప్రభువైన కృతవర్మకు మృగావతి అనే కూతురుంది. ఆమెవంటి అందగత్తె మూడు లోకాలలోనూ లేదు. ఆమె అలంబుస అనే సురకాంత. శాపవశాన భూలోకంలో పుట్టింది ఒకనాడు బ్రహ్మకొలువులో అలంబుస చీర గాలికి తొలగింది. అందరు తలలు వంచుకున్నారు. కాని విధూముడనే వసువు ఆమె అందానికి ముగ్ధుడై మనోవికారం చెంది ఆమెను చూశాడు. ఆమెకూడా అతని అందానికి అనురక్త అయింది. ఇది చూసిన బ్రహ్మకి కోపం వచ్చింది ఇద్దరినీ భూలోకంలో పుట్టమని శపించాడు ఆ విధూముడవు నువ్వే. కాబట్టి మృగావతిని పెళ్లిచేసుకో అని చెప్పాడు.

UP 3x

ఈ కావ్యంలో సూరన చేసిన చిన్నచిన్న మార్పులు కనిపిస్తున్నాయి. ఉదయనోదయంలో అలంబుస, విధూములను బ్రహ్మ శపించినట్లు కవి వ్రాశాడు. కథాసరిత్సాగరంలో వారిద్దరి హావభావాలను చూచి, బ్రహ్మ ఇంద్రుణ్ణి చూసినట్లు, ఇంద్రుడు దాచూపులో అర్థాన్ని గ్రహించి, తానే వాళ్ళిద్దర్నీ శపించినట్లు ఉంది. నిజానికి సూరన మార్పేందుకు చేసినప్పటికి ఔచిత్యంగా ఉంది. కోపం వచ్చిన వాళ్ళు వెంటనే యేదన్నా అనేస్తారు. ఇంకొకరిని పాలోచనగా చూచి వారిచేత అనిపించరు. ఇక్కడ బ్రహ్మ మనకు పలాయనవాదిగా కనిపిస్తున్నాడు.

శాపం

మృగావతి అందాన్ని వర్ణించి, పెళ్ళి చేసుకొమ్మని ఇంద్రుడు చెప్పగానే, సహస్రానీకుని మనసంతా మృగావతి భావనలతో నిండిపోతుంది. ఇంద్రుని, సత్కారాలందుకొని, తన రాజ్యానికి బయలుదేరతాడు. త్రోవలో మృగావతి ధ్యాసంతో పరధ్యానంలో పడిన రాజుతో, తిలోత్తమ 'రాజా ఒక విషయం చెప్తాను ఆగు' అంటుంది. విరహంలోఉన్నాడేమో రాజుకి వినపడదు. తిలోత్తమకి కోపం వస్తుంది. అవమానకరంగా బావిస్తుంది. దేవతకదా దివ్యదృష్టితో తెలుసుకుని ఉంటుంది; రాజు ఒక అమ్మాయిని తలుచుకుంటున్నాడని అమాయకురాలే ఉంటుంది ఆమె అందాన్ని అలక్ష్యం చేశాడని, వెంటనే నువ్వెవతెను ధ్యానిస్తున్నావో ఆమెతో నీకు పద్నాలుగు సంవత్సరాలు వియోగం కలుగుతుందని శపించేస్తుంది. పాపం రాజు ఆ మాటలుకూడా వినడు. ఇక్కడ మళ్ళా సూరన కొంత మార్పు చేశాడు. కథాసరిత్సాగరంలో మాతలి ఆ శాపం విన్నట్లుంది. వియోగ సమయంలో చెప్పొచ్చులే అని ఊరుకున్నాడేమో రాజుతో ఆ విషయం చెప్పడు. సూరన కథలో మాతలి కూడా ఆ శాపం వినడు. రాజు కౌశాంబికి చేరాక, మాతలిని సత్కరించి పంపిస్తాడు. రాజ్య కార్యాలన్నీ మానేసి, ఇంద్రుడు నన్ను రమ్మనడం ఎందుకు? పిలిచి మృగావతి విషయం చెప్పడం ఎందుకు? ఆమెనెట్లా పెళ్ళి చేసుకోగలను? అంటూ విరహంలో మునిగిపోతాడు. తాను రాజు. మంత్రులను వాళ్ళని పిలిచి చెప్పవచ్చుకదా? అదేంలేదు. చెలికత్తెలు రాజు విరహంలో పడ్డాడని తెలుసుకొని శైత్యోపచారాలు చేసినా యేమీ లాభం లేకపోతుంది. సూరన రాజు పడే బాధని ఎవ్వరికీ చెప్పక, ఏ పనీ చెయ్యక లోలోనే క్రుంగిపోతున్నట్లు అందంగా చెప్పాడు. ఎవ్వరితోనూ స్వయంగా చెప్పలేని విషయాలు కొన్ని ఉంటాయి. ఎంత రాజైనా ఎవ్వరూ అడగకుండా ఎట్లా చెప్పగలడు?

నారదుని రాక

రాజుని ఆ క్లిష్ట పరిస్థితినుండి కాపాడటానికా అన్నట్లు నారదుడొచ్చాడు. మన సాహిత్యంలో మాతలి పాత్రలాగానే నారదుని పాత్ర చిత్రమైంది. నారదుడు లోకాలన్నింటికీ మధ్య వారధి. అవసరానికి చక్కగా మీట నొక్కినట్లు వస్తాడు. తగాదా పెట్టదలచుకుంటే పెడ్తాడు. తగవు తీర్చదలచుకుంటే తీరుస్తాడు. ఉచితంగా చక్కని సలహాలిచ్చి, మరో

మృగావతి దారీ తెన్నూ కానక, భర్త ఎడబాటు భరించలేక దుఃఖిస్తూ, మూర్ఛపోతూ లేస్తూ, మరణించాలనే కోరికతో వన్యమృగాల కాళ్ళవద్ద పడుతుంది కాని ఏ మృగమూ ఆమెను ఏమీ చెయ్యవు. ఆమెను మృగాలు తినివేస్తే ఉదయనోదయం జరగదుకదా! అందుకే అవి ఆమె నేమీ చెయ్యవు చావుకూడా రానందుకు ఆమె విలపిస్తుంటే, ఫలాలకోసం అక్కడికి వచ్చిన జమదగ్ని అనే ఋషి ఆమె ఆకారాన్ని చూసి రాజకన్యగా గుర్తించి, ఆమెను ఓదార్చి ఆమెద్వారా విషయాలన్నీ విని, ఆమెకు పుత్రుడు కలుగుతాడని చెప్పి, మంచి రోజులుంటాయని సాంత్వన వచనాలు పలికి, ఆమెను తన ఆశ్రమానికి తీసుకువెళ్ళాడు ఆమె సపర్యలకు వృద్ధాంగనలను, ఆమెతో ఆడి పాడడానికి ముని కన్యలను నియోగించాడు

మూలంలో మృగావతిని ఒక పాము మింగటానికి రాబోగా, ఒక దివ్యపురుషుడు వచ్చి ఆ పామును చంపి మృగావతిని రక్షించి, ఆమెకు కనపడకుండానే అదృశ్యమై పోయాడని ఉంది ఈ సంఘటనకు తరవాత కథకి ఏమీ సంబంధము లేదు అంతేకాకుండా, మృగావతి వద్దకు జమదగ్ని కాకుండా ఒక ముని కుమారుడు వచ్చాడని, ఆమెను చూసి జమదగ్నితో చెప్పాడని సోమదేవుడు వ్రాశాడు నారన కొద్దిగా మార్పుచేశాడు. దానివల్ల కథాగమనానికి అటంకమేమీ ఏర్పడలేదు పైగా కథకు సంబంధంలేని సర్పోదంతం విస్మరించడంలో

ఉదయనుని ఉదయం

ఇక్కడనుండి అసలు కథానాయకుడి కథ ప్రారంభమయింది ఇక్కడికి సగం కథ అయింది ఈ గ్రంథము ఐదాశ్వాసముల గ్రంథము ఇప్పటికి సగమైనది మృగావతికి తొమ్మిది నెలలు నిండాయి ఆమెకు పుత్రుడు కలిగాడు ఉదయ పర్వతం మీద పుట్టాడు కాబట్టి ఉదయనుడనే పేరు పెట్టమని ఆకాశవాణి చెప్పింది

ఉదయనుడు ఉదయ పర్వతాలమీద పెరుగుతున్నాడు జమదగ్ని ఆ బాలుడికి ఎప్పుడేయే విధులు నిర్వర్తించాలో అవి చేస్తూ పెంచాడు అన్నప్రాశన, ఉపనయనం మొదలైన విధులన్నీ క్రమంగా జరిపించాడు వేద వేదాంగ శాస్త్రాలు బోధించాడు ధనుర్వేదం మొదలైన క్షత్రియోచిత విద్యలు గరిపాడు ఋషులు నేర్పిన విద్యలు నేర్చుకుంటూ, వన్యమృగాలతో ఆడుకుంటూ పెరిగాడు ఉదయనుడు. ఆ ఋషివాటికల్లో జంతువులన్నీ తమ క్రూరత్వాన్ని మరచిపోయి, కలసి మెలసి స్నేహంగా మెలగటం సహజం అట్లాంటి ఋష్యాశ్రమంలో పెరుగుతున్న ఉదయనుడు పులులు, సింహాలు ఏనుగులు మొదలైన క్రూరమృగాలతోను, లేళ్ళు మొదలైన సాధు జంతువులతోనూ ఆడు కోవటం ఆశ్చర్యకరమైన విషయం కాదుకదా? కాళిదాసుకూడా భరతుడు సింహాలతో ఆడుకున్నట్లు వర్ణించాడు ఋష్యాశ్రమాలలో ఈ సర్వజంతు సమైక్యతకు కారణం ఋషుల మనస్తత్త్వమూ, వారు నెలకొల్పిన ప్రశాంత వాతావరణమూను పదహారేళ్ళ వరకు ఋష్యాశ్రమంలో పెరిగి అన్ని రకాలజంతువులతో ఆడుకునే ఉదయనుడు పెద్ద

య్యాక జంతువులను ముఖ్యంగా తన వీణానాదానికి పరవశించిపోయే ఏనుగులను పట్టే వ్యసనానికి బానిసయ్యి చండసేనుడికి బందీ అయ్యాడు

పద్నాలుగేళ్లు గడచిపోయాయి ఒకనాడు ఒక కిరాతుడు ఒక సర్పాన్ని పట్టి బోయాడు దయార్ద్రహృదయుడైన ఉదయనుడు అది చూచి సహించలేక తన తల్లి కంకణ మాతనికిచ్చి ఆ పాముని విడిపిస్తాడు ఆ పాము చాలా సంతోషించి, ఉదయనుని ఉదారత్వాన్ని పొగిడి, 'నా తండ్రి ధృతరాష్ట్రుడనే నాగరాజు. నా పేరు కిన్నరుడు ఆడుకోవడానికి వచ్చి ఈ కిరాతుని చేతిలో పడ్డాను నువ్వు నన్ను కాపాడావు', అని ఉదయనుణ్ని నాగలోకానికి తీసుకెళ్లాడు అక్కడ అందాలరాశి అపరంజి బొమ్మఅయిన తన చెల్లెలు లలిత అనే ఆమెను పరిచయం చేశాడు 'పద్నాలుగేళ్ల రాజకుమారుడు ప్రేమలో పడ్డాడు' (వాళ్లిద్దరూ రాత్రి పగలు కేళీమందిరాన్ని విడిచి రాకుండా మన్మథ కేళిలో కాలం గడిపేస్తుంటారు) గర్భాధానం జరగగానే లలిత అనే ఆ నాగకన్య విద్యాధరిగా మారిపోతుంది శాపవశాత్తు నాగకన్యగా పుట్టానని చెప్పి ఉదయనుడి అనుజ్ఞపొంది తనలోకానికి వెళ్లిపోతుంది. ఆ తరువాత నాగుడైన కిన్నరుడు ఉదయనునికి ఎప్పటికీ వాడని తాంబూలపు తీగ, ఘోషవతి అనే వీణ కానుకగా యిచ్చి, నాగలోకంనుండి జమదగ్ని ఆశ్రమానికి తీసుకవచ్చి దిగవిడిచి వెళ్లిపోయాడు కొడుకు కనపడక ఆరాటపడుతున్న మృగావతి వాత్సల్యంతో ఉదయనుని కౌగిలించుకొని ఆనందిస్తుంది కథాసరిత్సాగరంలో నాగకుమారుడు ఎప్పటికీ వాడని తాంబూలపు తీగ, వీణతోపాటు ఎప్పటికీ వాడని పుష్పమాలిక, తిలకము, నెయ్యత్తము నాలుగు వస్తువులిచ్చినట్లుంది ఈ నాలుగు వస్తువులలో వీణ ఒక్కదానికి తప్ప తక్కినవాటికి ఈ కథలో ప్రయోజనమేమీ కనపడదు ఈ వీణ వల్లనే ఉదయనుడు ప్రపంచంలోకెల్ల ప్రసిద్ధ వైణికుడని పేరు గడించాడు ఈ వీణ వల్లనే చండసేనుడు తన్ను అల్లుడిగా వరించి తన కుమార్తెకు వీణ నేర్పే గురువుగా నియమించడం జరిగింది వీణ సహాయంతోనే వాసవదత్తను వివాహం చేసుకోవడం జరిగింది. ఉదయనుడి జీవితంలోని ముఖ్యమైన సంఘటనలన్నింటికి వీణ కారణభూతమైంది. కాబట్టి కథలో వీణను ప్రవేశపెట్టటం కథా సంవిధానానికి చక్కగా తోడ్పడుతోంది. కాని తక్కినమూడు వస్తువుల ప్రయోజనం మనకి తరువాత కథలో ఎక్కడా కథా సరిత్సాగరంలో కాని, ఉదయనోదయంలో కాని కనిపించడంలేదు. వాసవదత్తను లోబరచుకోవడానికి ఈ మూడు వస్తువులు పనికి వస్తాయి అనుకుంటే, ఏ కవికూడా సూచనప్రాయంగానైనా ఈ మూడింటి ప్రయోజనాన్ని తెల్పలేదు ఉదయనుడు నాగలోకానికి వెళ్లివచ్చిన కథ కథాసరిత్సాగరంలో లేదు. నాగకుమారుడు కృతజ్ఞతతో పైన చెప్పిన నాలుగు వస్తువులు ఉదయనుని కిచ్చి వెళ్లిపోయినట్లు ఉంది ఈ నాగలోక గాధ బౌద్ధ వాఙ్మయంలోని ఉదయనుని కథలో ఉంది

మృగావతీ సహస్రానీకుల పునస్సమాగమం

శబరుడు, ఉదయను డిచ్చిన కంకణం తీసుకుని దాన్ని అమ్మడానికి కౌశాంబి నగరానికి వెళ్లి ఊళ్లో ధనికుడైన ధనగుప్తుని ఇంటికి వెళ్లాడు. కంకణం పైన సహస్రానీకుని పేర

గురువుకోసం వెదుకుతున్న చండసేనుడు ఉదయనుని పట్టి తేవాలనుకుంటాడు కూతురికి గురువుగానేకాదు అల్లుణ్ణి చేసుకోవాలన్నది చండసేనుని అభిమతం కాని వత్సరాజు అంత సులభంగా లొంగే వ్యక్తికాదని తెలుసు మాయోపాయంతో పట్టుకోవాలని అనుకుంటాడు పట్టి తేవాలంటే రాజాధిరాజు కూతుర్ని పంపడానికి వీల్లేదు పుమాడు లోకాల్లోను వైణికుడుగా పేరు పొందినవాడు ఆలోచించి ఒక ఉపాయం పన్నాడు శిల్పులచేత ఒక మాయాగజాన్ని చేయించాడు దాని పొట్టలో భటుల్ని పెట్టి ఆ యంత్ర గజాన్ని అడవిలో విడిచిపెట్టాడు ఒక దూత ద్వారా తన కుమార్తెకు సంగీతం నేర్ప డానికి రమ్మని కబురు పెట్టాడు ఉదయనుడికి కోపం వచ్చింది ఎక్కడైనా గురువు దగ్గరకి శిష్యులు రావాల కాని గురువు శిష్యుల దగ్గరకు వెళ్లడు, 'తమ కుమార్తెనే నా దగ్గరకు పంపమని చెప్పు'మని దూతతో చెప్పి ఎలా అయినా చండసేనుని బంధించాలంటాడు మంత్రితో

కథాసరిత్సాగరంలో చండసేనుడు మొదట ఉదయనుడి వద్దకు దూతను పంపి › తన కూతురినే పంపమంటే, కోపంతో ఉదయనుని ఎలాఅయినా పట్టాలని యంత్రగజాన్ని చేయించి వింధ్యాటవిలో విడిచి పెట్టినట్లుంది ఇక్కడ సూరన కథకంటే సోమదేవుడి కథ ఉచితంగా ఉంది సంధి విఫలమైతే కదా యుద్ధానికి సన్నద్ధమయ్యేది. సూరన వ్రాసినట్లు మొదట ప్రయత్నాలన్నీ చేసుకున్న తరువాత సంధికి ప్రయత్నించటం అసందర్భంగా ఉంటుంది అది సరిఅయిన రాజకీయపు ఎత్తు కాదు

అభిమానంతో చండసేనుని పట్టాలన్న ఉదయనునికి యౌగంధ రాయణుడు బుద్ధి చెప్పాడు. ఇది స్వయం కృతాపరాధం వ్యసనాసక్తుడైన రాజంటే అందరికీ చులకనే చండసేనుడు చాలా బలవంతుడు. జయసేనుని కొడుకు మహేంద్ర వర్మ మనుమడు చండీకృపవల్ల లభించిన కత్తి ఉంది. ఎవ్వరు జయించలేని నడగిరి అనే ఏనుగు ఉన్నది ఆరెండు ఉన్న అతణ్ణి జయించటం చాలా కష్టం. అతడు పాతాళానికి వెళ్లి కోపి అనేవానిని చంపి అతని కూతురైన అంగారవతిని వివాహం చేసుకున్నాడు అతనికి గోపాలక, పాలకులనే ఇద్దరు కొడుకులున్నారు (ఇంద్రోత్సవం చేస్తే ఇంద్రుడి వరప్రభావంతో ఒక కూతురు పుట్టింది (వాసవుడి వరప్రసాదం వలన పుట్టడం చేత) వాసవదత్త అనే పేరు పెట్టారు.) ఆమె అద్వితీయ సౌందర్యవతి సకలవిద్యాపారీణ అంటూ వాసవదత్త అంగాంగ సౌందర్యాన్ని నఖశిఖ పర్యంతం యౌగంధ రాయణుడి చేత రాజుకి చెప్పించాడు సూరన. కళలంటే అంతో ఇంతో పిచ్చి ఉన్నవాళ్లకి సౌందర్యోపాసన కూడా ఉంటుంది ఉదయను డసలే కళాపిపాసి వాసవదత్తా సౌందర్యాన్ని యౌగంధరాయణుని నోట విని ఆమెను చేపట్టడం ఎలాగ అనే ఆలోచనలో పడతాడు. ఇక్కడ మనకు యౌగంధరాయణుని తెలివి తేటలు స్పష్టమవుతాయి. రాజు కోపంతో యుద్ధానికి కాలుదువ్వితే, యౌగంధ రాయణు డేమో అతని మనసులో శత్రురాజు కూతురి అందచందాలు వర్ణించి ప్రేమబీజాలు నాటాడు. ఇది రాజకీయచతురత ఉదయనుడి కంటే అవంతిరాజు బలవంతుడు. బలహీనుడు

బలవంతుడితో తగాదా తెచ్చుకుంటే కొరివితో తలగోక్కోవటమే అవుతుంది. అందుకు బంధుత్వంతో స్నేహం కుదుర్చుకోవడమే ఉత్తమంగా భావించి, ఉదయనుడి మనస్సులో ప్రేమబీజాలు నాటి ప్రత్యక్షపు పర్యవసానం కోసం వేచిచూడటం మొదలెడతాడు. వాసవదత్త అందాలని తలచుకుంటూ వీణవాయించుకొంటూ ఉన్న ఉదయనుడి దగ్గరకు కొందరు పులిందులువచ్చి సుందరమైన ఏనుగు ఒకటి అడవిలో తిరుగుతోందని చెప్తారు. ఏనుగుల్ని పట్టుకునే వ్యసనం ఉన్న ఉదయనుడు, ఆ ఏనుగుని పట్టుకుంటే చండ సేనుడివద్ద ఉన్న ఏనుగులకి ఇది దీటవుతుందని అందరిని వదిలి ఒంటరిగా వీణ వాయించు కుంటూ యంత్రపు ఏనుగు దగ్గరికి వెళ్తాడు. ఆ ఏనుగు వీణానాదం వింటున్నట్లు నటించి కాసేపు ఇటు అటు తిరుగుతుంది. రాజు దగ్గర పరివారం లేనప్పుడు, ఏనుగు పొట్టలోనుంచి భటులు వచ్చి ఉదయనుని చుట్టుముట్టారు. ఉదయనుడు వాళ్ళతో యుద్ధం చేశాడు. కాని ఆ రాజభటులు చివరికి ఉదయనుని బంధించి అవంతికి తీసుకపోయారు. చతురుడైన అవంతిరాజు ఎదురువచ్చి ఉదయనుణ్ణి సత్కరించి, అతణ్ణి యుద్ధంలో గెలవటం కష్టం కాబట్టి ఎత్తి తెప్పించటం జరిగిందని సాంత్వన వచనాలు పలికి, అందాల బాల అయిన వాసవదత్తను పిలిపించి, అతని సపర్యలకు ఆమెను నియమించి అంతఃపురానికి దగ్గర ఒక మణిమందిరంవిడిదిగా యిచ్చి, వాసవదత్తకు సంగీతం నేర్పమని చెప్తాడు. మన్మథబాణంవంటి వాసవదత్తను చూచిన ఉదయనుడి కోపం ద్వేషం యిట్టే ఎగిరిపోయాయి. చివరకు తాను బందీనన్న విషయం కూడా మరచిపోయి వాసవదత్త సపర్యలు అందుకుంటూ, సంగీతశాలలో ఆమెకు వీణ నేర్పుతూ, తన రాజ్యవిషయాలు మరచిపోయి, అక్కడే హాయిగా కాలంగడిపేస్తుంటాడు. ఇూరన వర్ణించిన ఈ సంగీతశాల బహుశః కళాప్రియులైన విజయనగర ప్రభువుల సంగీతశాల అయి వుంటుంది.

యౌగంధరాయణుని యుక్తి

ఒక రాజు ప్రజానురంజకంగా రాజ్యపాలన చేశాడు అంటే దానికి కారణాలు ఆ రాజు వద్ద వున్న మంత్రి యుక్తి, చాతుర్యమూ, ప్రభుభక్తి. రాజు రాజ్యంలో ఉన్నా లేక పోయినా, రాచకార్యాలంటే ఆసక్తి చూపకుండా విరహంలో పడినా, వ్యసనాసక్తుడైనా, రాచకార్యాలు సలక్షణంగా జరిగిపోయి, ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు అంటే మంత్రి దక్షతేకదా కారణం! మనకు వాఙ్మయంలో వర్ణింపబడిన మంత్రుల పాత్రలలో యౌగంధరాయణునిదే అగ్రతాంబూలం. తరువాత తరువాత కవులు సృష్టించిన మంత్రుల పాత్రలకు యౌగంధరాయణుడు దీపం పోశాడు. యౌగంధ రాయణుడు బుద్ధిబలమున్న యుక్తిపరుడేకాదు, ఇంద్రజాల మహేంద్రజాలాలు, పరకాయ ప్రవేశము, యోగమాయ మొదలైన విద్యలలో కూడా దిట్టః దీక్షాకంకణ బద్ధుడు. రాజ, రాజ్య శ్రేయోభిలాషి.

అవంతిలో బందీఅయిన రాజును విడిపించాలి. కేవలము రాజును విడిపించడమే కాదు యౌగంధరాయణుని ఉద్దేశ్యం. రాజుతోపాటు వాసవదత్తను తీసుకొనివచ్చి ఉదయ

నునికిచ్చి వివాహం చెయ్యటం, అవంతి ప్రభువుకు బుద్ధిచెప్పడం రాజ్య రక్షణకు తగిన ఏర్పాట్లుచేసి వసంతకుని తీసుకుని అవంతికి ప్రయాణ మయ్యాడు చాలా దినాలు ప్రయాణం చేసి ఉజ్జయినీ పరిసరాలకు చేరుకున్నారు అక్కడ ఉన్న మహాకాళ శ్మశానానికి వెళ్ళి, జపతపాదులతో యోగీశ్వరుడనే బ్రహ్మరాక్షసుణ్ని ప్రసన్నుని చేసుకొని మంత్రాలు నేర్చుకున్నాడు యౌగంధరాయణుడు. ఆ మంత్ర ప్రభావంతో వికారాకారాలు ధరించొచ్చు కావాలి అనుకొన్నవాళ్లకి కనిపిస్తూ తక్కినవాళ్లకి కనబడకుండా ఉండొచ్చు ఆ మంత్ర ప్రభావంతో తాను వసంతకుడు వికారాకారాలు ధరించారు వసంతకుణ్ని సింహద్వారం దగ్గరే ఉంచి, యౌగంధరాయణుడు వికారచేష్టలుచేస్తూ నగరం ప్రవేశించాడు నూరస యౌగంధరాయణుని వికారచేష్టలను, ఆపిచ్చి చేష్టలు చూచి ఉత్సాహంతో పిల్లలు వేసే అల్లరిని, అతి సహజంగా, కనులనువిందు చిత్రం రూపుకట్టే విధంగా రూపొందించాడు యౌగంధరాయణుడు వాసవదత్తా వత్సరాజులున్న మందిరం వద్దకు వచ్చాడు వికార చేష్టలు చేస్తున్న వ్యక్తి విషయం తెలిసి వాసవదత్త అతన్ని సంగీతశాలకు రప్పిస్తుంది ఎవరన్నా వికార చేష్టలు చేస్తే పురుషుల కంటే స్త్రీలెక్కువ వినోదిస్తారు యౌగంధరాయణుడు రహస్యంగా రాజుతో తానెవరో తెలియచేసి, కొన్ని వికార చేష్టలు చేసి అక్కడ ఉన్న కన్యాజనాన్ని వినోదపరచి, యోగ విద్యతో అదృశ్యు డౌతాడు. కాని రాజు ఒక్కడికే కనిపిస్తుంటాడు. వాసవదత్త, ఆమె చెలికత్తెలు ఆవ్యక్తి ఏమయ్యాడో తెలియక ఆశ్చర్యపోతారు ఇలా చిన్న చిన్న మాయలు చేసి వాసవదత్తతోను ఆమె చెలికత్తెలతోను పరిచయం పెంచుకుని తన రాకపోకలను నిరాటంకపరచుకున్నాడు. ఆ మరుసటిరోజు మళ్లా వెళ్లి వత్సరాజుకు యోగవిద్య నేర్పి, కోటవాకిట ఉన్న వసంతకుని వైనం చెప్పాడు వత్సరాజు యోగమాయతో విదూషకుని వద్దకు వెళ్లి, అతనిని తనతో కోటలోనికి తీసుకొనివచ్చాడు

ఇక్కడ కథాసరిత్సాగరంలో యౌగంధరాయణ, వత్సరాజుల సమయోచిత యుక్తి ఇంకానేర్పుతో వివరించాడు కవి వత్సరాజు బందీ కాబట్టి బంధనాలు ఛేదించే యోగాలు నేర్పుతాడు మంత్రి అంతేకాదు వాసవదత్తను వశపరచుకోవటానికి కొన్నివస్తువులను ఇచ్చాడు వాసవదత్తకు ఉదయనుడిపై ప్రేమ, నమ్మకం కలిగి తనతో వచ్చేయడానికి సిద్ధపడేవరకు ఓపిక పట్టమని, ఇన్నాళ్లు వినోదం చేకూర్చడానికి కోటవాకిట ఉన్న వసంతకుని రప్పించమని ఉపాయం చెప్తాడు. అప్పుడే పూజాద్రవ్యాలు తెచ్చిన వాసవ దత్తతో వత్సరాజు దక్షిణ యివ్వడానికి కోటవాకిట ''బ్రాహ్మణుడున్నాడు రప్పించమని చెప్పి, ఆమెద్వారా వసంతకుని లోనికి రప్పిస్తాడు '' వికారాకారంతో ఉండి, తనను చూడ గానే కన్నీరు పెట్టిన వసంతకునితో బ్రాహ్మణుడా! బాధపడకు, నీవ్యాధిని, వికారాకారాన్ని నయం చేయిస్తాను నాదగ్గిరే ఉండు అని అభయమిస్తాడు. అంటే వాళ్లకు అనుకూల మైన పరిస్థితిని చక్కగా కల్పించుకున్నారన్నమాట. వసంతకుని చూచిన వాసవదత్త నీకేమి విద్యలు వచ్చునని అడిగి, కథలు చెప్పడం వచ్చని తెలుసుకుని ఉత్సా హంతో కథ చెప్పమంటుంది వాసవదత్తాదులకి అనుమానం రాకూడదుకదా?

ఈ సందర్భంలో సూరన పాత్ర పోషణలో శ్రద్ధ కనపరచక పోవటమే కాకుండా మూలాన్ని యథాతథంగా గ్రహించక పొరపాటు చేశాడనిపిస్తుంది రాజు బంధితుడు బంధితుడైన వ్యక్తి యోగివారాయతో వెళ్ళిరావటం, తనపరిచితులను లనతో నివాసానికి తీసుకు రావటం కార్యసాధకుల లక్షణం కాదు పైగా అవంతి నుండి వెళ్ళాల్సినది ఉదయను డొక్కడే కాదు వాసవదత్తను ఎత్తుకుపోవటం యౌగంధరాయణుడి యుక్తిలో మొదటి భాగం. అనుమానానికి ఏ మాత్రం తావుండకూడదు. వత్సరాజు అక్కడి నుండి కదల కుండానే కార్యం సాధించాలి. ఈ విషయాన్ని చక్కగా అవగాహన చేసుకుని సోమదేవుడు ఆ సన్నివేశంలోని ప్రతిచిన్న అంశాన్ని అందంగా మలచాడు

తరువాతి కథలో రెండు ఉపకథ లున్నాయి ఆ రెండు కథలను వసంతకుడు వాసవ దత్తకు చెప్తాడు. ఆ రెండు కథలు యుక్తితో ఏపనినైనా ఎంత అందంగా సాధించవచ్చో తెలుపుతాయి. ఒకటి రూపిణి కథ. వసంతకు డీకథను అంతఃపురంలో చెప్తాడు. వత్సరాజంటే ప్రేమ యేర్పడుతున్న వాసవదత్తకు, రూపిణి కథ తాను చేయాలనుకున్న పనిని ఎలా సాధించాలో నేర్పుతుంది

రూపిణి కథ

మధురానగరంలో రూపిణి అనే వేశ్య, ఆమె తల్లి మకర దంష్ట్ర ఉండేవారు. రూపిణి ఒకనాడు దేవాలయంలో ఒక అందమైన బ్రాహ్మణయువకుని చూస్తుంది. ఆ యువకుడంటే మోజుపడి చెలికత్తెచేత ఇంటికి రప్పిస్తుంది తనవద్ద డబ్బు లేదంటా డాయువకుడు అయినా రూపిణి ఆ యువకునితో ఉంటూ, ఇంకే పురు షుణ్ణీ దగ్గరకు చేరనివ్వదు అది తల్లికి నచ్చదు. వేశ్యలకు డబ్బూ, శరీర సౌష్ఠవమూ ముఖ్యం అని నీతులు చెప్తుంది రూపిణి వినదు. ఒకరోజు రూపిణి తల్లి, ఒక రాజపుత్రుణ్ణి తీసుకవచ్చి బ్రాహ్మణ యువకుని ఇంటినుండి తరుముతుంది. ఆయువకుడు చేసేదిలేక అవమానంతో అడవిలోకి పోతాడు నిద్రవచ్చి ఒక ఏనుగుకళేబరంలో దూరి నిద్రపోతాడు. వర్షంవచ్చి కళేబరం ఒక ప్రక్క మూసుక పోయి, వర్షపునీటితో కొట్టుక పోయి సముద్రంలో పడుతుంది ఒక గరుడపక్షి ఆ కళేబరాన్ని ఎత్తుకపోయి సముద్రానికి ఆవలిపక్క వడేస్తుంది యువకుడు నెమ్మదిగాలేచి అది లంకాపట్టణం అని తెలుసుకుంటాడు. మానవుణ్ణి చూచిన ఇద్దరు రాక్షసులు, రాముడు రావటంవలన లంక నాశనమైంది, ఇతడూ మానవుడే, అని భయపడి విభీషణుడితో చెప్తారు విభీషణు డాయువకుణ్ణి రప్పిస్తాడు. విభీషణుణ్ణి చూడగానే ఆ యువకుడు యుక్తిగా, సత్కారాలన్నీ అందుకుని, తనది మధురా నగరమని, 'కృష్ణుడు దివ్యరత్నమయ కుండలాది ఆభరణాలకోసం నీ దగ్గరకు పంపించాడు,' అనిచెప్తాడు. విష్ణుభక్తుడైన విభీషణు డది నిజమనినమ్మి, ఆ యువకుడు కోరిన ఆభరణాలిచ్చి, లంకదాటడానికి ఒక గరుడపక్షిని ఆయువకునికి మచ్చిక చేయించి, మధురకు పంపిస్తాడు.

ఆ యువకుడు ఆభరణాలన్నీ ధరించి, గరుడపక్షిపై రూపిణి ఇంటికి వచ్చి, తాను విష్ణువునని చెప్పి ఆమెను నమ్మించి ఆమెతో సుఖభోగాలలో తేలుతూ ఉంటాడు. దూరం నుండి చూచిన మకరదంష్ట్ర తన అల్లుడు విష్ణువే అని నమ్మి తనను వైకుంఠానికి పంపమని అల్లునితో చెప్పమని కూతుర్ని అడుగుతుంది. తల్లిపోరు కాదనలేక రూపిణి యువకునితో తన తల్లికోర్కె తెలుపుతుంది. మకరదంష్ట్రకు తగినశాస్తి చేయాలను-కున్న యువకుడు, ఏకాదశినాడు ఉపవాసంతో, తలమీద పంచశిఖలు పెట్టుకుని, మెడలో ఎముకల దండవేసుకుని, ఒక ప్రక్క కాటుక, ఒకప్రక్క సిందూరము పులుముకుని వికృతంగా, సిద్ధంగా ఉండమంటాడు. ఏకాదశినాడు రాత్రి తాను చెప్పినట్లు సిద్ధంగా ఉన్న వేశ్యమాతను పక్షిమీద ఎక్కించుకుని ఊరిచివర ఉన్న దేవాలయం ముందున్న గరుడస్తంభం మీద దించి ఇప్పుడే వస్తానని, తన వేషం తీసివేసి, ఊరిలోకి ''మారి'' వచ్చిందని ఊళ్ళో అందరితో చెప్పాడు.

ప్రజలంతా నిజమనుకుని ఆలయం వద్దకు ఆ యువకునివెంట వస్తారు. చీకట్లో ఆమె అరుపులకు భయపడి రక్షించమంటారు. వేశ్యమాత స్తంభంమీద నిలవలేక ''పడతా పడతా' అంటుంది. ప్రజలింకా భయపడతారు. తెల్లవారుతుండగా రాజుకు తెలిసి రాజు వస్తాడు. వికృతాకారంతో ఉన్న వేశ్యమాతను చూసి ఆశ్చర్యపడతాడు. రూపిణికి ఈ విషయం తెలిసి వచ్చి తల్లిని దింపిస్తుంది. రాజు ఈ పని చేసిన దెవరని అడిగి విప్రకుమారుడి యుక్తికి మెచ్చుకుంటాడు. విప్రకుమారుడు తన వేషం మార్చేసి రూపిణితో సుఖంగా ఉంటాడు. ఈ కథవిన్న వాసవదత్త చాలా సంతోషిస్తుంది.

వాసవదత్తా హరణము

కొన్నాళ్ళు గడిచాయి. ఉదయన వాసవదత్తల హరణానికి అంతా సిద్ధం చేసి వచ్చి ఉదయనునితో చెప్పాడు యౌగంధరాయణుడు. వాసవదత్తకు తండ్రి భద్రవతి అనే ఏనుగును ఇచ్చాడు. దాని మీద ఎక్కితే వాసవదత్త ఉన్నది కాబట్టి అదేమీ చెయ్యదు. నడగిరిని జయించడం కష్టం కాబట్టి నడగిరి మావటివాడైన ఆషాఢకునికి ధనమిచ్చి వశపరుచుకున్నాడు. భద్రవతిని నడగిరి ఏమీ చెయ్యదు. వాసవదత్తకు స్త్రీ సహాయం ఉండాలి. అందుకు కాంచనమాల అనే చెలికత్తెను సిద్ధంచేశాడు. వత్సరాజు యౌగంధరాయణుడు చెప్పినట్లు భద్రవతిమీద, వాసవదత్త, కాంచనమాల, వసంతకులతో ఎక్కి నగర రక్షకులను చంపి రహస్యంగా వెళ్ళిపోయాడు.

భటుల వలన వాసవదత్తా హరణం విన్న ఆమె అన్న పాలకుడు నడగిరిమీద వెంబడిస్తాడు. యుద్ధం ఘోరంగా సాగుతుంది. యుద్ధం జరుగుతోందని తెలుసుకున్న చండసేనుడు కంగారు పడతాడు. అసలు ఉదయనుని పట్టి తెచ్చింది వాసవదత్త నిచ్చి వివాహం చెయ్యాలనే సంకల్పంతోనే. తీరా వాళ్ళే సరైన నిర్ణయం తీసుకుంటే పాలకుడి తెలివి తక్కువ పనేమిటి అని గోపాలకుని పిలిచి, తన అభీష్టం చెప్పి, యుద్ధం ఆపు చేయించమని పంపాడు. గోపాలకుడు తండ్రి అభీష్టం చెప్పి యుద్ధం ఆపించడానికి వస్తాడు. నడగిరి

భద్రవతిని ఏమీ చెయ్యదు పాలకుని తప్పించుకుని ఉదయనుడు వింధ్యాటవికి చేరుతాడు ఆ సమయానికి యౌగంధరాయణుడు అక్కడికి చేరుకుంటాడు. అక్కడ భద్రవతి నీటిలోకిదిగి, మునిగి, గంధర్వయువతిగా మారిపోయి, 'శాపంవల్ల ఏనుగై పుట్టాను. నీకు పుత్రుడు పుడతాడు, లతనికి మేలు చేస్తాను' అని చెప్పి అంతర్ధానమై పోతుంది.

రాజు ఒంటరిగా ఉన్నాడు సైన్యం ఉండాలి సహాయం ఉండాలి వసంతకుడు వెళ్ళి పుళిందకుని తీసుకవస్తాడు అప్పుడే ఎర్తకులు, అవంతీశ్వరుడు వాసవదత్తా ఉదయనుల వివాహానికి, ధనకనకవస్తు వాహనాలతో, పురోహిత అమాత్య ఆప్తబంధువులతో గోపాలకుని పంపుతున్నట్లు వార్త చెప్పారు చండసేనుని ప్రతిహారికూడావచ్చి అదే విషయం చెప్పాడు అందరూ సంతోషించారు ముఖ్యంగా వాసవదత్త అన్నగారు వస్తున్నందుకు చాలా ఆనందించింది ప్రియుడు, ఎంత ప్రియాతి ప్రియుడైనా, అన్నదమ్ములంటే ఆడపిల్లలకు మక్కువపోదనే విషయం కవుల దృష్టిపథాన్ని దాటిపోలేదు. యౌగంధరాయణుడు చతురంగ బలాలను తీసుకరావటానికి కౌశాంబికి వెళ్ళాడు.

విశ్రాంతిగా ఉన్న వాసవదత్తా వత్సరాజుల కేమీతోచదు ఊసు పోవడానికి వసంతకుని కథ చెప్పమంటారు వసంతకుడు చతురుడు తన వారిని విడిచి వచ్చిన వాసవదత్తకు భర్తమీద మక్కువ ఎక్కువ కావడానికి దేవస్మిత అనే వైశ్యవనిత కథ చెప్పాడు.

దేవస్మిత కథ

తామ్రలిప్తిలో ధనగుప్తుడనే వర్తకు డుండేవాడు పూజలు వ్రతాలు చేయగా గుహసేనుడనే అందమైన కుమారుడు పుట్టాడు తండ్రికొడుకు లిద్దరూ బర్బర దేశం వర్తకానికి వెళ్ళారు అక్కడ ధర్మగుప్తుడనే వైశ్యునికి దేవస్మిత అనే అందాల కూతురుంది ధనగుప్తు డామెను తన కొడు క్కివ్వ మంటాడు ఒక్కతే కూతురు, దూరదేశం అని ఇవ్వనంటాడు ధర్మగుప్తుడు గుహసేనుని అందానికి వశురాలయిన దేవస్మిత, తండ్రికి తెలియకుండా, వాళ్ళ వెళ్ళే ఓడలో ఎక్కేసి వాళ్ళతో వెళ్ళిపోతుంది. ధనదత్తుడు తామ్రలిప్తి చేరగానే ఘనంగా వివాహం చేయించాడు వాళ్ళూ సుఖంగా ఉంటారు.

ధనగుప్తుడు మరణించాడు. గుహసేనుడు వ్యాపారం ప్రారంభించాడు. దేవస్మితను విడిచి దూరదేశం వెళ్ళాల్సివస్తుంది. భర్తను విడిచి ఉండటం దేవస్మిత కిష్టం ఉండదు. గుహసేనునికి ఏమిచేయాలో అంతుపట్టదు. ఒక రోజురాత్రి ఈశ్వరుడూ పార్వతీ ఇద్దరికీ కలలో కనిపించి, ఎప్పుడూ వాడని రెండు ఎర్రని కమలా లిచ్చి 'మీ ఇద్దరిలో ఎవరైనా వేరొకరితో సంగమిస్తే, ఇంకొకరి దగ్గరున్న కమలం వాడిపోతుంది' అని చెప్పారు. ఇద్దరు లేచేసరికి రెండు ఎర్ర కమలాలు ఇద్దరి చేతుల్లో ఉన్నాయి. వారి ఎడబాటుకి ఇది ఎట్లాంటి పరిష్కారమో అర్థం కాలేదు. వీరిద్దరికి ఒకరిపైన ఒకరికి నమ్మకం లేదేమో!

అనిపిస్తోంది ఈ సంఘటన శివపార్వతులు 'సంగమిస్తే' అనడానికి బదులు, ఇద్దరిలో ఎవరికైనా 'అపర సంబవిస్తే' వారి దగ్గరఉన్న కమలం వాడిపోతుందట అని చెప్తే బావుండి ఉండును. వాడిన కమలం చిహ్నంలాగా పనిచేస్తే మంచోకరు అదుకోవటానికి ప్రయత్నిస్తారుకదా!

గుహసేనుడు ఒక పద్మాన్ని తీసుకుని వర్తకం కోసం కటాహ ద్వీపానికి వెళ్ళాడు ఎప్పుడూ వాడని ఆ కమలాన్ని చూచి, అతనికి మద్యమిచ్చి గుహసేనుని మిత్రులు నలుగురు విషయాలు సంగ్రహించారు దేవస్మితకు వ్రతభంగం చెయ్యాలని నిర్ణయించుకుని తామ్రలిప్తి వచ్చారు. దేవస్మిత ఎద్దకు వెళ్లాలంటే ఎవరి సహాయం అయినా కావాలి కదా? యోగకరండిక అనే వృద్ధ తాపసి స్త్రీలను కూర్చే దళారి పనికి ఉపయోగపడుతుందని గ్రహించి ఆమె ఇంట్లో తిష్ఠవేశారు. ఆమె ఏమాటలవల్ల కార్యసాధకురాలే అని గ్రహించారు వాళ్ళువచ్చిన పనేమో చెప్పకపోయినా ఆమె గ్రహిస్తుంది. "నాకంటే చతురురాలు నా శిష్యురాలు సిద్ధకరి. ఆమె యోగవిద్య నేర్చుకుంది ఒక సారి పాలితుడనే వైశ్యుణ్ణి మంత్రాలతో లొంగదీసుకుని అతడి వద్దఉన్న ధనమంతా సంగ్రహించింది. అది తెలుసుకుని ఒక చోరుడు ఆమెను వెంబడించాడు. ఆమె ఒక అడవి వరకు వెళ్లి, ఆ చోరునితో, నా బర్తతో నాకు పడటంలేదు, నాకు జీవించాలని లేదు. ఈ చెట్టుకు ఉరితాడు వేసిపెట్టు'' అన్నది. వాడు ఆమె చస్తే ధనమంతా తనదే కదా అని ఉరి వేసుకోవడానికి తాడువేస్తాడు సిద్ధకరి ఉరిఎట్లా వేసుకోవాలో తెలియదు చూపమన్నది వాడామె మాటలు నిజమనుకుని చేసి చూపబోయి తాడుబిగుసుకుపోయి, మరణించాడు (కథా సరిత్సాగరంలో చోరుడు కాక, ఒక మార్దంగికుడు వెంట తరిమాడని మద్దెలపై ఎక్కి త్రాడులో తలదూర్చగానే సిద్ధకరి మద్దెలను కాలితో తన్నివేయగా తాడు బిగుసుకు పోయిందని ఉన్నది. ఇంతలో వర్తకుడు భటులలో అక్కడికి వచ్చాడు. వానిని చూసి సిద్ధకరి చెట్టెక్కి కూర్చుంది) ఒక భటుడు చెట్టెక్కిందేమో చూస్తానని చెట్టెక్కాడు సిద్ధకరి వాడితో నిన్ను ప్రేమిస్తున్నానని చెప్పి ముద్దుపెట్టుకోబోయినట్లు నటించి వాని నాలుక కొరికింది. వాడు ఏడుస్తూ క్రిందపడ్డాడు వర్తకుడు దయ్యమని పారిపోయాడు సిద్ధకరి రహస్యంగా ఆ ధనమంతా తన కిచ్చిందని యోగకరండిక చెప్పింది. అప్పుడే సిద్ధకరి అక్కడికివస్తుంది. విప్రకుమారులు తామొచ్చిన పని చెప్పి దేవస్మితను కూర్చమంటారు

యోగకరండిక పన్నాగం

యోగకరండిక సిద్ధకరితో దేవస్మిత ఇంటికి వెళ్తుంది. గుహసేనుని తల్లితో కొంతసేపు మాట్లాడి, దేవస్మిత దగ్గరకు వెళ్లి, భర్త దూరదేశంలో ఉన్నాడని సానుభూతి వచనాలు పలికి, ఆమెను దీవించి వెళ్లి పోయింది. ఆ మరునాడు, మిరియప్పొడి చల్లిన ఒక మాంస ఖండం తెచ్చి వాకిట ఉన్న కుక్కకు ఎవ్వరూ చూడకుండా వేసి దేవస్మిత దగ్గర కెళ్లి దుఃఖిస్తుంది. ఎందు కేడుస్తున్నావని దేవస్మిత అడుగుతుంది. మిరియాల

పాడి పట్టిన మాంసం ముక్క తినటంవలన కంట నీరు వస్తున్న కుక్కను చూపి ''పూర్వజన్మలో మేమిద్దరము సవతులము. భర్త మమ్మల్ని విడిచి ఎక్కడికో పోయాడు, నేను పరపురుషులతో ఆటల్లో తేలుతూ సుఖంగా ఉండేదాన్ని. నా సవతి ఇంద్రియ నిగ్రహంతో ఉండేది. ఇంద్రియాలను క్షోభపెట్టడం మహాపాపం. అందుకే నా సవతి కుక్కగా పుట్టింది. నేను ఇంద్రియాలను క్షోభపెట్టక పోవడం వల్ల పూర్వజన్మ జ్ఞానంతో యోగిని నైనాను. ఆ కుక్క అందుకే నన్ను చూసి దుఃఖిస్తోంది'' అని చెప్పింది. ఆమె అభిప్రాయం ఏమిటో దేవస్మితకు అర్థం అయింది. మోసగత్తె అని తెలుసుకుంది. ఆమెకు తగిన బుద్ధి చెప్పాలని 'నాకొక చక్కని యువకుని సమకూర్చగలవా' అని అడిగింది. యోగకరండిక నలుగురు వైశ్యకుమారుల విషయం చెప్పి ఒక్కొక్కరిని పంపిస్తానని చెప్పింది.

ధూర్తులకు శిక్ష

దేవస్మిత చక్కగా ఆలోచించి, తన భర్తను మోసగించి వాడని కమలం విషయం గ్రహించి తన్ను మోసగించాలనే ఉద్దేశంతో వైశ్యకుమారులు వచ్చినట్లు గ్రహించింది. తన చెలికత్తెకు తన వేషం వేసి, వైశ్యపుత్రుడు రాగానే ఉన్మత్త కలిపిన మద్యమిచ్చి వాని వస్త్రాభరణాలు తీసుకుని, ఒక కుక్క కాలికి ఇనుపకాలు చేయించి దానిని కాల్చి, వాని ముఖం మీద ముద్రవేయించింది. వైశ్యపుత్రుడు తన మిత్రులకు తెలియకుండా ముఖాన్ని వస్త్రంతో చుట్టుకుని, తన ఆభరణాలు దొంగలు తననుకొట్టి దోచుకున్నారని తక్కిన వారితో చెప్తాడు. దేవస్మిత నలుగురు వైశ్యపుత్రులని ఇదే విధంగా సత్కరిస్తుంది. యోగకరండిక సిద్ధికరులను కూడా ఇదే విధంగా శిక్షిస్తుంది. వైశ్యపుత్రులు నలుగురు అవమానంతో కటాహ ద్వీపానికి వెళ్ళి పోతారు. వీరు తన భర్తను ఏమి చేస్తారో అని భయపడి, అత్తగారి దగ్గరకెళ్ళి శక్తిమతి కథ చెప్తుంది. శక్తిమతి భర్త పరకాంతతో పాటు కొత్వాలుకి పట్టుపడతాడు. మరుచటి రోజు రాజుకి అప్పగించాలని వారిద్దరిని దేవాలయంలో బంధించి ఉంచాడు కొత్వాలు. ఈ విషయం తెలిసి శక్తిమతి దేవాలయానికి వెళ్ళి పూజచేయాలని తాళంతీయించి, తనవేషం తనభర్త ప్రియురాలకి వేసి ఆవలికి పంపించి తాను భర్తతో ఉంటుంది. మరునాడు రాజు వారిద్దరూ భార్యాభర్తలని తెలుసుకుని, అధికారిని శిక్షించి వారిని విడిచిపెడతాడు. ఆ విధంగా తాను తన భర్తను రక్షించుకుంటానని చెప్పి, అత్తగారిని ఒప్పించి, పురుషవేషంలో కటాహ ద్వీపం వెళ్తుంది.

రాజు సన్నిధికి వెళ్ళి ప్రధాన పౌరులను రప్పించి సభ చేయమంటుంది. ఆసభలో ఉన్న తన బానిసలు నలుగురుని తన కిప్పించమని రాజుని అర్థించింది. రాజు గుర్తు పట్టమంటాడు. ముఖాలను వస్త్రాలతో చుట్టుకున్న నలుగురు వైశ్యపుత్రులను చూపి వారే తన బానిసలంటుంది దేవస్మిత. అక్కడి వైశ్యులంతా, ''వీరు ప్రముఖులైన వైశ్యపుత్రులు నీ బానిస లెలా అవుతారు'' అని అడిగారు. దేవస్మిత జరిగిన విషయమంతా వివరించింది.

రాజు వాళ్లామెకు బానిసలే అని ఒప్పుకుంటాడు అక్కడి వైశ్యులంతా ఆమెకు చాలా ధనాన్నిచ్చి వారిని విడిపించుకున్నారు దేవస్మిత ధనరాసులతోను, భర్తతోను తామ్రలిప్తికి తరలివచ్చి సుఖంగా ఉంది.

ఈ కథలోని రెండుపాత్రలూ మనకు మత వైషమ్యాలకి ప్రతీకలుగా కనిపిస్తున్నాయి. యోగకరండికా సిద్ధకరులు యోగినులు జైన బౌద్ధ మతాల ప్రారంభం తర వాతే యోగినుల ఆవిర్భావం జరిగి ఉంటుంది ఎందుకంటే హిందూమతంలో స్త్రీలు సన్యాసం స్వీకరించటం లేదు ఋగ్వేదంలో కొందరు గార్గి, మైత్రేయిమంటి అవివాహితలైన విదుషీమణులు కనపడినప్పటికి తరువాతి కాలంలో ఆలాంటి వారు లేరనే చెప్పొచ్చు. ఆర్య సంఘంలో స్త్రీలతో సహపంక్తిభోజనమే నిషిద్ధంగా కనపడుతోంది అటువంటిది మతప్రచారంలో స్థానం ఇవ్వడం అసంభవంకదా? స్త్రీలకు మత విషయంలో అట్టి స్వేచ్ఛను ఇచ్చినది జైన బౌద్ధ మతాలు ఈరెండు మతాలు సనాతన సంఘంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి పెట్టాయి అనాటి రాజులు ఎక్కువమంది ఆరెండు మతాల ప్రభావానికి లోనయ్యారు. సర్వమానవ సమానత్వాన్ని బోధించే జైన బౌద్ధ మతాల ప్రచారం పరోక్షంగా ఆర్య సంస్కృతి విస్తరణకు దోహదం కల్పించినప్పటికి సనాతన వైదికపూజా విధానాన్ని నిరసించటంతో, బ్రాహ్మణులు మతోద్ధరణకు కంకణం కట్టుకోవలసి వచ్చింది. సంఘంలో బ్రాహ్మణులదే పైచేయి. అన్ని వర్ణాలవారిలోను విద్యాధికులు వారే రాచకార్య నిర్వహణలో మంత్రులు వారు ప్రభువులు వారి చేతిలో కీలు బొమ్మలు శాసనాలు చేసేది వారే చరిత్రను సృష్టించేది వారే. గ్రంధాలను వ్రాసేది వారే కావ్యాలను మలచేది వారే కావటంతో, అన్యమత ప్రచారకులను కించ పరచటం, కథలనల్లి దుష్ప్రచారం చేయుటం మొదలు పెట్టారు జాతిభేదం లేదని చెప్పి, నిరాశావాదులలోను, అణగ్రదొక్కబడ్డవారిలోను చైతన్యాన్ని కలిగించే బౌద్ధమతం బ్రాహ్మణమతాధిపతుల వక్రదృష్టికి ఆహుతి అయిపోయింది మహోన్నత సుందర శిల్ప సమన్వితమైన బౌద్ధచైత్యాలు, మంటపాలు వీరి దౌష్ట్యానికి నేలమట్ట మయ్యాయి. వాఙ్మయం అగ్నిదేవుడి కౌగిలిలో ఆశ్రయం పొందింది. తామే రాజులై అర్షమతోద్ధ రణకు పూనుకున్నారు. అట్టి అసూయా ద్వేషాలే ఇట్టి యోగినుల పాత్ర పోషణకు ప్రాణం పోశాయి. ఈ మత ద్వేషాలు మనకు 13, 14 శతాబ్దాల వరకు భారతదేశ చరిత్రలో కనపడుతున్నాయి. క్షేమేంద్రుడుగాని, సోమదేవభట్టుగాని ఈ ప్రభావానికి లోను కాకుండా ఉండలేక పోయారని ఈ పాత్రలే నిరూపిస్తున్నాయి చివరకు 16వ శతాబ్ది కవి అయిన సూరన కూడా ఆ ప్రభావానికి లోనయ్యాడని చెప్పక తప్పదు మూలకథకంటే చాలా మార్పులు చేసిన సూరన 'తాపసులని యోగినులని' అనే బదులు 'స్త్రీలని' అనవచ్చుకదా? దుస్తంత్రాలు చేసేవాళ్ళు, దుర్మార్గపు పనులు చేసేవాళ్లు స్త్రీ పురుషులలో సమానంగానే ఉంటారుకదా? లేక సూరన ఇంతగా ఆలోచించక కథను యథాతథంగా గ్రహించిఉండొచ్చు.

UP 4x

ఉదయనవాసవదత్తా వివాహం

దేవస్మిత కథ విని వాసవదత్త చాలా ఆనందిస్తుంది. ఈ లోగా చండసేనుడు పంపిన సందేశహరు డొచ్చి గోపాలుడు సపరివారంగా తరలివస్తున్నాడన్న వార్త మరోసారి తెలుపుతాడు యౌగంధరాయణుడు ఏతురంగ బలాలను తెచ్చాడు రాజు సందేశహరుని కర్పూర తాంబూలాలతో సత్కరించి, అతడిని, పుళిందునీ, గోపాలునికోసం వేచి ఉండ మని చెప్పి, వాసవదత్తతొ కౌశాంబికి చేరాడు

రాజును చూసిన స్త్రీలు తమ అందచందాలను ప్రదర్శిస్తూ, రాజు మీద పూలు జల్లారు. హారతులు పట్టారు వాసవదత్తతో రాజు నిజమందిరానికి చేరి వాసవదత్తను అంతఃపురానికి పంపి ఆమె పరిచర్యకోసం సఖీజనాన్ని నియమించాడు.

సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనలను చేశాడు సూరన రాజు నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకుని, సజ తీర్చాడు గోపాలకుడు కౌశాంబి చేరాడని నగర ద్వారం వద్ద విడిసి ఉన్నాడని దూత చెప్పగా, ఉదయనుడు సంతోషంతో, అమాత్యాదులతో ఎదురు వెళ్లి ఉచితోపచారాలతో సంతుష్టుని చేసి ఒక మణిమయ మందిరాన్ని విడిదిగా ఏర్పాటు చేసి వివాహానికి ముహూర్తము నిర్ణయించ నియమించాడు

చెలులు వాసవదత్తను అలంకరించారు రాజును కూడా అలంకరించారు. నిర్ణీత సమయానికి వేదిక నలంకరించాడు వైభవంగా వివాహం జరిగింది గోపాలుడు చెల్లెలికి అత్తవారింట్లో ఎట్లా ఉండాలో బుద్ధులు గరిపి అవంతికి వెళ్లిపోయాడు వాసవదత్త వత్సరాజులు సుఖంగా కాలం గడుపుతున్నారు ఇదీ ఉదయనోదయము.

భారతీయ సాహిత్యంలో ఉదయన కథ

ఈ కావ్య నాయకుడైన ఉదయనుని గురించి, నాయిక వాసవదత్తను గురించి భారతీయ సాహిత్యంలో చాలా కథలున్నాయి. ఈతడు చారిత్రక పురుషుడా? లేక కల్పితపాత్రా? కాక పురాణ పురుషుడా? అనే వాదాలు కనిపిస్తున్నాయి

ఋగ్వేదకాలం నాటికి మనకు రాజ్యా లున్నాయో లేదో తెలియటం లేదు కాని తరువాత వచ్చిన వేద వాఙ్మయంలో రాజుల ప్రసక్తి ఉంది వారు రాజ్య విస్తరణకోసం ప్రపంచమంతటా యుద్ధయాత్రలు చేసినట్లు తెలుస్తోంది. కాని ఏరాజు, ఏ రాజ్యము అన్న విషయం తెలియటం లేదు. కాని క్రీ. పూ 6వ శతాబ్ది నుండి భారతదేశంలో ఏర్పడిన రాజ్యాల చరిత్ర తెలుస్తోంది. క్రీ పూ. 6వ శతాబ్దానికి ముందే ఆర్య ద్రావిడ సమ్మేళనము, ఆర్య సంఘం హిందూ సంఘం కావడం, ఆర్యమతం హిందూ మతంగా మారటం జరిగింది ఈ కాలంలో తూర్పు భారత దేశంలో చాలా శక్తివంతమైన రాజ్యాలు ఏర్పడ్డాయి. ఇవే బ్రాహ్మణాలలో పేర్కొన్న సామ్రాజ్యాలు కావచ్చు ఐతరేయ బ్రాహ్మ ణంలో ఉత్తర, కురు, వంగదేశాల ప్రసక్తి ఉంది. నిత్య అపాత్యదేశాల వర్ణన ఉంది.

ఇవి ఎక్కడున్నాయో తెలియటం లేదు. ఆరణ్యకాలలో మాత్రం గోదావరీ తీరంలో ఉన్న ఆంధ్రుల గురించి, వింధ్యపర్వత వాసులైన ఆటవికులను గురించి, సంగెటేయుటను గురించి ఉంది. బౌద్ధ వాఙ్మయంలో (క్రీ.పూ. 6, 7 శ.లు) కళింగ, ఆస్మక, పాంచాలక, మాళ్వ, సౌవీర, అంగ, మగధ, కాశీ, కోసల, వజ్జి, మల్ల, చేది, వత్స, కురు, పాంచాల, మత్స్య, అవంతి, గాంధార, కాంభోజ దేశాలున్నట్లు వర్ణింపబడి ఉంది. ఇందులో కొన్ని గణ తంత్ర దేశాలు. కొన్ని రాజ పాలితాలు. అవంతి, వత్స, కోసల, మగధ రాజ్యాలు రాజపాలితాలు. ఇవి నాలుగు మత్స్యన్యాయానుసారంగా, చిన్న రాజ్యాలను హస్తగతం చేసుకుని క్రమక్రమంగా శక్తివంతాలైనాయి. ఈ నాలుగు రాజ్యాలలో ఈ కథకు సంబంధించినవి అవంతి, వత్స. కథా నాయకుడైన ఉదయనుడు క్రీ.పూ. 7వ శతాబ్దంలో కౌశాంబి రాజధానిగా వత్సదేశాన్ని పరిపాలించాడు. ఉజ్జయిని రాజధానిగా అవంతిని పరిపాలించిన చండ ప్రద్యోతమహాసేనుని కుమార్తె అయిన వాసవదత్తను ఎత్తుకుపోయి వివాహం చేసుకున్నట్లు చరిత్రవలన తెలుస్తోంది. ఉదయనుడు పాండవ వంశీయుడు. ఈతని తాత తాతకి తాత అర్జునుడు. అంటే అర్జునుని కొడుకు అభిమన్యుడు, అతని పుత్రుడు పరీక్షిత్తు, ఆతని సుతుడు జనమేజయుడు, అతని కుమారుడు శతానీకుడు. అతని సుతుడు సహస్రానీకుడు. సహస్రానీకుని పుత్రుడు ఉదయనుడు.

ఈతని వంశక్రమం ఏదైనా చారిత్రక పురుషుడన్నది సత్యం. కాని ఈతని గూర్చి పలురకాలయిన కథలు ప్రచారంలోకి రావడంతో కల్పితపురుషుడిగా భాసిస్తున్నాడు. అదీకాక మగధ దేశ చరిత్ర తప్ప, అవంతీ వత్స దేశాల గూర్చి సరిఅయిన చరిత్రలేకపోవడం దీనికి కారణం కావచ్చు. మౌర్యుల ప్రాబల్యంతోను, చంద్రగుప్తుని కీర్తితోను ఈరెండు రాజ్యాల చరిత్ర విస్మృతి పథంలో పడిపోయి, ఉదయనుడు మాత్రం కథా పురుషుడుగా ఉండిపోయినట్లు కనిపిస్తోంది.

ఉదయనుడు నాయకుడిగా కథలు కోకొల్లలు ప్రచారంలో ఉన్నాయి. ఇతని ప్రశస్తిని పొగడిన కవులు చాలా మంది ఉన్నారు. ఉదయనుడు జైనబౌద్ధ సాహిత్యాలలో చోటు చేసుకున్నాడు. దమ్మపథంలో ఉదయనుని కథ ఉంది. కౌటిల్యుని అర్థ శాస్త్రంలో, పతంజలి మహాభాష్యంలో, వాత్స్యాయనుని కామ సూత్రాలలో, ఉదయనుని ప్రసక్తి ఉంది. క్రీ.పూ. 6వ శతాబ్దం వాడైన భాసుడు ప్రతిజ్ఞాయౌగంధరాయణం, స్వప్నవాసవదత్త నాటకాలను ఉదయనుని నాయకునిగాచేసి వ్రాశాడు. క్రీ.పూ. 1, 2 శతాబ్దాలకు చెందిన కాళిదాసు మేఘదూతంలో "ప్రద్యోతస్య ప్రియదుహితరం వత్సరాజోత్ర జహ్రే, ప్రాప్యావన్తీ నుదయన కథా కోవిద గ్రామ వృద్ధాన్" అని ఉదయనుని గూర్చి వ్రాశాడు. బాణుడి హర్షచరిత్ర కాదంబరీ గ్రంథాలలో ఉదయనుడి ప్రస్తావన ఉంది. భారతదేశం తరతరాలు ఋణపడి ఉండాల్సిన గుణాఢ్యుని బృహత్కథలోని నాయకుడు ఉదయనుడు. ఎందరు ఉదయనుని ఎన్నివిధాల చిత్రించినప్పటికీ ఈ కథలన్నిటికీ ఆధారం బృహత్కథ.

---

1. An Advanced History of India

బృహత్కథా కర్త అయిన గుణాఢ్యుని గురించి చాలా కల్పిత కథలున్నాయి. క్రీ పూ 200 మొదలు 140 ప్రాంతాలలో వర్ధిల్లిన గుణాఢ్యుడు, ఏదేశీయుడు అన్న వివాదం ఉన్నది ఆంధ్రదేశాన్ని పరిపాలించిన హాలుని మంత్రి గుణాఢ్యుడు. హాలుని జలక్రీడ బృహత్కథావిర్భావానికి కారణం. హాలునికి సంస్కృతం రాదు. జలక్రీడా సమయంలో భార్య 'మోదకైః స్తాడయ,' (మా ఉదకైస్తాడయ—నీటితో కొట్టవద్దు) అంటే, అర్ధంకాక, మోదకాలనుకుని భక్ష్య విశేషాలు తెప్పించి, భార్య పరిహాసానికి పాత్రుడై, తన తప్పు తెలుసుకుని అవమానంతో బాధపడి, ఆరు నెలల్లో సంస్కృతం నేర్పమని గుణాఢ్యుని కోరతాడు గుణాఢ్యుడు ఆరు నెలల్లో రాదు ఆరు సంవత్సరాలలో నేర్పగల నంటాడు. మరో మంత్రి అయిన శర్వవర్మ ఆరునెలల్లో నేర్పుతానంటాడు. ఆరు నెలల్లో సంస్కృతం నేర్పితే సంస్కృత, ప్రాకృత, దేశభాషల్ని త్యజిస్తానంటాడు గుణాఢ్యుడు తాను నేర్పలేక పోతే గుణాఢ్యుని పాదరక్షలు మోస్తూ తిరుగుతానంటాడు శర్వవర్మ కాతంత్ర వ్యాకరణ సహాయంతో శర్వవర్మ ఆరునెలల్లో రాజుకు సంస్కృతం నేర్పుతాడు.

గుణాఢ్యుడు శిష్యులతో దేశం విడిచి వింధ్యాటవికి వెళ్లిపోయాడు. అక్కడ పిశాచాలు తమ భాష నేర్చుకోవటం విని తానా భాష నేర్చుకుని కాణభూతి అనే పిశాచి చెప్పగా, తన రక్తంతో 7,00,000 శ్లోకాలు వ్రాసి హాలుడి వద్దకు పంపిస్తాడు. రాజు పైశాచీ భాష అనీ, పైగా రక్తంతో వ్రాసినదని ఆ గ్రంథాన్ని అసహ్యించుకుని త్రిప్పి పంపుతాడు గుణాఢ్యుడు అవమానంతో బాధపడి తాను వ్రాసిన ఆ కథలను, అడవిలో శిష్యులకు, పక్షులకు, జంతువులకు వినిపిస్తూ ఒక్కొక్క శ్లోకం అగ్నిలో వేస్తుంటాడు ఆ కథలు వింటూ జంతువులు ఆహారం తినటం మానేస్తాయి.

బలమైన ఆహారం లేక రాజు వ్యాధిగ్రస్తుడయ్యాడు. వింధ్యాటవిలో ఒక బ్రాహ్మణుడు వినిపిస్తున్న కథలు వింటూ జంతువులు ఆహారం మానేసి చిక్కిపోతున్నాయని తన అనారోగ్యానికి కారణమదేనని తెలుసుకుని, పరివారంతో వెళ్లి, ఆ బ్రాహ్మణుని గుణాఢ్యుడుగా గుర్తించి, కాలిపోగా మిగిలిన శ్లోకాల నివ్వమని కోరతాడు. అప్పటికే ఆరు లక్షల శ్లోకాల గ్రంథం అగ్నికి ఆహుతి అయింది. మిగిలిన లక్ష శ్లోకాల గ్రంథాన్ని రాజు తీసుకవస్తాడు అదే ఉదయన, నరవాహనదత్తుల కథలున్న భాగం. ఇది బృహత్కథావిర్భావగాథ. ఈ బృహత్కథే సంస్కృత కథా వాఙ్మయంలో ఎన్నో కథలకు మూలం అయింది.

గుణాఢ్యునికి, అతడు వ్రాసిన బృహత్కథకు భారతదేశంలో చాలా ప్రతిష్ఠ ఉంది. వ్యాసుడే గుణాఢ్యుడుగా పుట్టాడని ఒక కథ. గోవర్ధనుడు, బాణుడు గుణాఢ్యుని పొగిడారు. రామాయణం తరవాత ఎన్న తగ్గది బృహత్కథ అని దశరూపకంలో పేర్కొనబడింది. ధనపాలుని తిలక మంజరిలో బృహత్కథ కొనియాడబడింది.

ఈ బృహత్కథ నాధారంగా చేసుకొని క్షేమేంద్రుడు బృహత్కథామంజరి, బుద్ధ స్వామి బృహత్కథా శ్లోక సంగ్రహము, సోమదేవభట్టు కథా సరిత్సాగరము వ్రాశారు ఈ అన్ని గ్రంథాలలోను ఉదయనుడే నాయకుడు (ఈ విధంగా కథా నాయకుడైన ఉదయనుడు చారిత్రక పురుషుడు కాడనటం సాహసం) పైశాచీ భాషలో వ్రాసిన బృహత్కథ ఇప్పుడు లభించడం లేదని, క్రీ.శ 9వ శతాబ్ది వరకు మాత్రం ఉన్నట్లు బుద్ధస్వామి రచన వలన తెలుస్తోంది ఒక్కొక్కరు ఉదయనుని ఒక్కోలా చిత్రించి నప్పటికీ, భారతీయ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయాడు ఉదయనుడు పాశ్చాత్యులు The prince Arthur of Indian Literature అని ఉదయనుని గూర్చి తమ అభిప్రాయం వెలిబుచ్చారు

నాయిక అయిన వాసవదత్తను గూర్చి కూడా చాలా కథలున్నాయి ఉదయనుడు నాయకుడైన పై గ్రంథాలన్నింటిలోనూ, భాసుని, స్వప్నవాసవదత్తా ప్రతిజ్ఞాయౌగంధ రాయణాలు, వాసవదత్త పాత్రకు ప్రాణం పోశాయి సుబంధు వ్రాసిన వాసవదత్తలో కేవలము నాయిక పేరు మాత్రమే వాసవదత్త నాయకుడు నరవాహనదత్తుడు. ఇందులో కూడా నాయిక వాసవదత్త నరవాహనదత్తునిలో పారిపోయినట్లు వివాహం చేసుకుంటుంది ఉదయనుని కథలకు, ఈ కథకు ఏమీ సంబంధం లేదు

నారన సూరన వ్రాసిన 'ఉదయనోదయ' ప్రబంధానికి మూలం ఎక్కడి నుండి గ్రహించినది కవి చెప్పలేదు కానీ ఈ కథ సోమదేవభట్టు వ్రాసిన కథాసరిత్సాగరంతో సరిపోలుతోంది

ప్రపంచంలో కథావాఙ్మయంలో అగ్రతాంబూల మివ్వదగ్గ బృహత్కథ, తరువాతి కాలంలో చాలామంది కవుల చేతులలో చాలా మార్పులు సంతరించుకుంది అలా మార్పు లతో క్రొత్త అందాలను సంతరించుకున్న గ్రంథాలలో కథా సరిత్సాగరం ఒకటి

క్రీ శ 1063–81 వరకు కాశ్మీర దేశాన్ని పరిపాలించిన అనంతభూపతి ఆస్థానకవి కథాసరిత్సాగర కర్త అయిన సోమదేవభట్టు అనంతభూపతి జలంధర రాజు కన్య అయిన సూర్యమతీదేవిని వివాహం చేసుకున్నాడు ఆమెకు సాహిత్యమంటే మక్కువ ఎక్కువ క్రీ శ 1020–1040 వరకు కాశ్మీరాన్ని పరిపాలించిన అవంతివర్మ ఆస్థానకవి అయిన క్షేమేంద్రుడు బృహత్కథ ఆధారంగా వ్రాసిన బృహత్కథామంజరి సంక్షిప్తంగా ఉన్నదని, దానిని మరల వ్రాయమని సూర్యమతీదేవి సోమదేవభట్టును కోరింది. ఆమె వినోదార్థం సోమదేవుడు కథాసరిత్సాగరాన్ని రచించాడు

లంబకంలో ఉన్న కథ నారన సూరన వ్రాసిన ఉదయనోదయ ప్రబంధానికి మూలం సూరన యథాతథంగా కొంత కథ గ్రహించినప్పటికీ, కొన్ని చిన్న చిన్న మార్పులు చేర్పులు చేశాడు. కథాసరిత్సా గరంలో, ద్వితీయ లంబకంలో ఉన్న కథలోని అన్ని ఉపకథలూ గ్రహించలేదు.

శ్రీదత్తుని కథ, బాలవినష్టకుని కథ విడిచి పెట్టాడు తక్కిన కథంతా చిన్న చిన్న మార్పులున్నప్పటికీ యథాతథంగా గ్రహించి, అందంగా పద్యాలలో మలచి చక్కగా రూపొందించాడు

ప్రబంధ రచన, వర్ణనలు

ఉదయనోదయంలో మనుచరిత్రలో లాగ రెండు కథలు కనిపిస్తాయి. ఐదు ఆశ్వాసాలున్న ఈ ప్రబంధంలో మొదటి సగభాగం సహస్రానీకుని కథ తరువాతి సగం ఉదయనుడి ఉదయము, అభ్యుదయము వర్ణించిన గాథ కనుక ఈ ప్రబంధంలో ఇద్దరు నాయకులున్నారనటం అసమంజసం కాదేమో! ఎందుకంటే ఉదయనుని తండ్రి అయిన సహస్రానీకుని రాజ్యవర్ణన, అతని అమరావతి దర్శనం, మృగావతికొరకు పడ్డ విరహవేదన, ఆమెను వివాహం చేసుకోవటం, ఆమెతో వియోగం, మరల సమాగమం, మొదలైన విషయాలన్నీ సవిస్తరంగా వివరించాడు సూరన. ఇతివృత్తం ఏదైనప్పటికీ, ప్రబంధాన్ని అందంగా మలచటంలో సూరన సిద్ధహస్తుడే

ఒక కథను గద్యంగాగాని పద్యంగాగాని కూర్చడం వేరు, ప్రబంధంగా మలచడం వేరు ప్రబంధ మనగానే అష్టాదశ వర్ణనలు, ఔచిత్యము, రసము, కథాసంవిధానము పాత్రచిత్రణము, సంభాషణా చాతురి మొదలైన సౌందర్య సాధనాలు లేకుండా శోభించదు కావ్యం అందంగా ఉండాలంటే ఈ లక్షణాలన్నీ ఉండాలి అన్నీలేకపోతే కొన్నైనా ఉండాలి. ఈ సౌందర్య సాధనాలతో ప్రబంధాన్ని అందంగా తీర్చిదిద్దుకునే నేర్పు కవికి ఉండాలి.

అది ప్రబంధ సుందరి తన అంగాంగ సౌందర్యాన్ని క్రొత్త క్రొత్త అలంకారాలతో నవనవోన్మేషణంగా తీర్చిదిద్దుకుని, తన సౌందర్య ప్రభలను నలుదిశలా గుబాళింప చేసుకుంటున్న తరుణం ఆ తరుణంలో పుట్టిన నారన సూరన తన ప్రబంధ సుందరిని అలంకార రహితంగా వదలిపెడతాడా? అష్టాదశ వర్ణనలతోను, లలిత మంజుల పదాల కూర్పుతోను తన ప్రబంధాన్ని అలంకరించాడు. నారన సూరన వర్ణనలు చేయడంలోను కథా కథనంలోను ప్రబంధ కవుల కేమాత్రమూ తీసిపోలేదు రూపచిత్రణంలోనూ, భావచిత్రణలోను ఈతని దండె వేసినచేయి. అందాలను వర్ణిస్తూ పాఠకుల కానందాన్ని అందించడంలో మంచి నేర్పరి

"కబరిపైఁ జెరివిన కమ్మని చెంగల్వ
విరుల తావికిఁ దేంట్లు వెనుకొనంగఁ
దారహారంబుతోఁ బారిజాతంపు దండ
కుదురు బాలిండ్లపై గొండ్లియాడఁ
బదపల్లవంబులపై జారఁగట్టిన
చీనాంబరము వింత చెలువు చూప
నిర్జరాధిపుఁడిడ్డ నెలవంక యొత్తులు
చెక్కుటద్దములకు సిరి ఘటింప

గతులు రాయుంచ మురిసంపు గతులు దెగడి
నెదురు వసుదెంచుచున్న రాకేందువదన
నాకపురి మెట్లు చెంత చిన్నారి చేడె
నల్లఁ జూడె తిలోత్తమ నప్సరసను''

([illegible] 60)

అని తిలోత్తమ నడకలోని నవకాన్ని, అందాల చందాన్ని

''సీలనీలంబులై నిడుద ఘనంబులై
నెసిన కుంతల శ్రేణితోడ
ఘోర ఘోరంబులై బాహుమధ్యంబున
గిరికొప్ప సరు కుచగిరులతోడ
శోణ శోణంబులై సుకుమారతా ప్రౌఢిఁ
దనరెడు పాణి పాదములతోడ
నవ్యనవ్యంబులై నాసికాస్వాదంబుఁ
బాటించు తను సౌరభములతోడ
నాతి యొప్పె యౌవన స్ఫూర్తి రోలంబ
వల్లరీ లసత్ప్రవాళ కుసుమ
సురభిగంధములను జాలుచును నైషధ
మున మీఱుపుష్పవల్లి హో''

(ఈ [illegible] 17)

అని మైన మృగావతి తనూసౌందర్యాన్ని వర్ణించి చిత్రంలా [illegible] భాసింప చేసే నేర్పు సూరన కున్నది

సహజంగా వర్ణించడంలోను, మనస్తత్వ చిత్రీకరణలో సిద్ధహస్తుడు. పుష్ప వనంలో పుష్పాపచయానికి వెళ్లిన వారిజాక్షులు వెళ్లగానే పూలు కోసుకునిరారు. ఠీరికగా ఆ పూవు బావుందా, ఈ పూవు అందంగా ఉందా ? ఈ మొగ్గ విడిందా, ఆ కొమ్మపూచిందా అని చెట్టు చెట్టుకు తిరుగుతూ, పూవు పూవుని పరిశీలిస్తూ, కొమ్మ కొమ్మను వంచుతూ కూనిరాగాలు తీస్తూ, సరసాలాడుకుంటూ, ఛలోక్తులు విసురుకుంటూ, నవ్వుకుంటూ, పరుగులు తీస్తూ ఉత్సాహంగా పూలు కోయటం సహజం.

“తిలకంబుఁ గనుఁగొనఁ దరి జాజిమొగ్గ
లవంగ యెలనాగ నంటుకొనుచు
బొలుచు ప్రేంకణముల వెంటఁ బాడుచు సారె
గరుసవ్వ పెన్నుపైఁ నిలికికొనుచు
బొగడపై సద్యంబు పుక్కిలింపుచుఁ బాద
తలమెట్టి కంకేలి దరికోయుచు
పింగునారమ్ముల చెంతల మార్పుచు
గొంజగాలి సీధు గ్రోలికొనుచు
సెమ్మెఁ గోగుల గ్రేవ సన్నించుకొనుచు
పూవు పుష్పంబు ప్రోల వెనువెంటఁ గనుచు
సల్ల విహరించె విరజాన వనిత మూర్తి
విటుల ధనమాన భ్రమియించు వేశ్యవోలె” [ద్వి.ఆ. ప. 41]

ఆనే ఈ పుష్పవనియ వర్ణనలో, పూలు పోసే తన్న విహారవిభ్రమాలు, ఆమె మనస్తత్త్వం వర్ణిస్తూ, ఉప్పొంగేటు ఉన్న ఆకర్షణను. అంతేకాని ‘విటుల ధనమాన భ్రమియించు వేశ్యవోలె’ అంటూ ఉపమానీకరించడం కవి రచనలోని చమత్కారం

మానవ సౌందర్యాన్ని ప్రకృతితో ఉపమించడం అతి సామాన్యమైన విషయం. ప్రతి కళాకారుడూ చేసేపనే అది అసలు ప్రకృతే మానవుడి తొలిగురువు చిత్రకారుడు ప్రకృతి ప్రాతిపదికగా చేసుకుని చిత్రిస్తాడు, కవి వర్ణిస్తాడు.

ఊయలలూగే ఈ కన్య అంద చందాలు చూడండి ప్రకృతి అందాలకి ఎంత దీటుగా ఉన్నాయో.

“కట్టిన పూవన్నె పట్టంబు తెంజాయ
కమనీయ సాంధ్యరాగంబు గాఁగ
ముడి వీడి వ్రేలు కొమ్ముడి సోగ వెంట్రుకల్
కడలొత్తు చిమ్మ చీఁకటులుగాఁగ
నురువడి నూఁగుచో నుప్పరం బెగయు ము
క్తా హారములు తారకములుగాఁగ
నిగుడు కాంతుల తోడ నెమ్మోము నెత్తమ్మి
పరిపూర్ణ చంద్రబింబంబు గాఁగ

వికచలోచన రుచులు చంద్రికలు గాఁగ
యామవతియను విచికిత్స నావహింప
నతివ యొక్కర్తు తెగ యుయ్యాల నూఁగె
నింపు లిగు రొత్తు నొక పొదరింటి లోన" [ద్వి ఆ ప. 46]

కవి ఇక్కడ ప్రకృతితో పడతిని ఉపమించడానికి బదులు ఆమె కట్టిన కెంజాయరంగు వస్త్రం సాంధ్యరాగమని, ఊగినప్పుడు చెదరిన వెంట్రుకలు చీకటని, కదలిన హారములోని ముత్యాలు తారకలని, ముఖమే చంద్రబింబమని, కంటిమెరపులే చంద్రికలని, స్త్రీ అందాలతో ప్రకృతిని ఉపమించి, ప్రకృతిని, స్త్రీని, సాయంవేగాన్ని అందంగా వర్ణించాడు

స్త్రీ వర్ణనగాని, ప్రకృతి వర్ణనగాని చేయాల్సి వచ్చినప్పుడు కవులు తమను తాము మరచిపోవటం కద్దు ఇక కథానాయికను వర్ణిస్తే 40, 50 పద్యాలకు తక్కువ కాకుండా, అంగాంగ సౌందర్యాన్ని నఖశిఖ పర్యంతం వర్ణించటం కవులకు సహజమైన అలవాటు స్త్రీ వర్ణనల్లో కవులు ఉపయోగించిన ఉపమానాలను కవి సమయాలంటారు? తామరపూలు, మొగ్గలు, శంఖాలు, మీనాలు, చకోరాలు, దొండపండ్లు, అరటి స్తంభాలు లేత చిగురులు, చంద్రబింబము, తారకలు, చమరీవాలాలు, మొదలైనవి కవిసమయాలు. స్త్రీ వర్ణనలో కవులు వీటిని ఉపమానాలుగా గ్రహించుతారు కవులు ఒక్కోసారి ప్రకృతిలోని ఈ వర్ణనీయ వస్తువులు స్త్రీల అందం ముందు వెల వెల పోయినట్లు వర్ణించడం కద్దు

ఈ జలక్రీడా వర్ణన చూడండి,

"పద తలంబుల కోటుపడియుఁబోలె విలోల
జలభరంబుల సరోజములు వడఁకఁ
గలికి కన్నుల సోయగమున కుర్కియుఁబోలె
జలచరంబులు వెఱచఱచిపఱవ
నొప్పుఁగుంతలముల కోహటించియుఁబోలె
నెల దుమ్మెదలు మీఁదికెగసి మ్రోయ
గతి విభ్రమములకుఁ గళవళించియుఁబోలె
బెదరి రాయంచలు రొదలు సేయ
బిగువు చన్నుల కలిమికి బెగడిపోలెఁ
దలఁకి జక్కవ లిసుక తిప్పలకు జేరఁ
గొలను గలయంతయును గలగుండువెట్టి
యొలమిఁ గ్రీడించి రపుడు రాకేందుముఖులు."

అంతేకాదు, వాళ్ళు [ద్వి.ఆ. ప. 52]

"తోరంపుదరి చన్నుదోయి సోయగమునఁ
దమ్మిమొగ్గలమీఁద దాడి వెట్టి
కలికి బిత్తరి కన్నుఁగవ విభ్రమంబుల
నిందీవరముల పెంపెల్లఁ జెఱచి
పొలుపొందు నునుమొగంబుల చక్కఁదనమున
వనజాలముల గౌరవం బెడల్చి
తేట క్రొన్నిగ్గుంచు వాతెఱల చెల్వంబున
బంధు జీవకముల బారి నుఱచి
మొలక నవ్వుల బిబ్బోకములఁ గిరంటు
విచ్చు కెందమ్మి నిరులస్సైఁ జెప్పు లుడిపి
లీల వర్తింపు నట్లు నాళీకముఖులు
సంభ్రమంబున జలకేళి సలిపిరపుడు". [ఆ. ప. ౧౩]

ఈ వర్ణనలో సూరన చక్కని రంగుల వలన చిత్రాన్ని మన కన్నుల ముందు నిలిపాడు అనిపిస్తుంది.

స్వాభావికమైన ప్రకృతి వర్ణనలను, చమత్కారంగా, హృదయరంజకంగా చేయడం సూరనకు మంచిస్కిల్ల ప్రాయంగా కనిపిస్తోంది. కావ్యాలలో ప్రకృతివర్ణనలకు ప్రత్యేక స్థానం ఉంది. సూర్య చంద్ర ఉదయాస్తమయాలు, రాత్రివర్ణన, ఋతువర్ణన, చెయ్యకుండా ఏకవి ఉండడు. ఈ ప్రకృతి వర్ణనలో చంద్రోదయాన్ని వర్ణించినప్పుడు చకోర వర్ణన చెయ్యని కవి అసలులేడు. చకోర వర్ణనలో ఒక్కొకవి దొక్కొక్కతీరు.

"చిగురు వెన్నెల గుంజుఁజించి చంచులఁ బట్టి
ప్రీతితోఁ బతినోరఁ బెట్టుకొనుచు
మెసఁగుచోఁ జవియైన మేలి వెన్నెలగుంజు
నుచ్చికఁ బ్రియసఖి కిచ్చుకొనుచు
ముక్కులఁ గండించి ముదురు వెన్నెల గుంజు
ప్రేమ నొండొంటి కర్పించుకొనుచు
మెత్తఁగా నమలిన మిసిమి వెన్నెలగుంజు
తెఱచి పిల్లలకు వాతెఱల నిడుచు
నెమ్మి నిద్దంపు ముద్ద వెన్నెలలు తోఁడి
యనుఁగుఁ జుట్టంబులకుఁ బోరచి నిడికొనుచుఁ
కొలఁది యిడరాని వేడ్కలఁ గూడి మాడి
రమణఁ గ్రీడించె మద చకోరంపుఁ గవలు." [ద్వి.ఆ. ప. 336]

అలా క్రీడిస్తూ

"దిక్కులఁ బెండగిల్చిన గతిం బెలుసారెడు తేటవెన్నెలల్
ముక్కులు ముంచి త్రావుచును మున్మురవొప్ప యదంబు పెంపునన్
మక్కువ రేచి తొయ్యలులు నాటికిఁ గెలిచె నిల్పసేయుచున్
రెక్కలు వేడ్కలం బొదలె నిండు మనంబులతోఁ జకోరముల్"
(ద్వి.అ. 337)

ఆహ్లాదకరమైన చంద్రకాంతిలో చకోరదంపతులు సుఖిస్తున్నాయి, ఒంటి అలతి పదాలతో మనోజ్ఞంగా వర్ణించి పాఠకులను అలరింపజేయటం అతిశయోక్తి కాదు

నారన సూరనకు ప్రకృతి అంటే మక్కువ ఎక్కువ ఈ కావ్యంలో ఇంచుమించు సగ భాగం ప్రకృతి చోటు చేసుకుంది ఈతని ప్రకృతి వర్ణనలు ఇతని భావుకతను, నిశితమైన పరిశీలనా దృష్టిని, రచనా నైపుణ్యాన్ని వ్యక్తం చేస్తున్నాయి ఇక విరహవర్ణనలో ఇతడందెవేసిన చేయి ప్రబంధ కవులెవ్వరికీ ఏమాత్రమూ తీసిపోలేదు సహస్రానీకుని విరహ వర్ణన చూడండి—

అమరపురిలో మృగావతి సౌందర్యాన్ని సహస్రాక్షుని నోట విన్న సహస్రానీకుడు ఆకర్షణకు లోనై ఆలోచనలో పడ్డాడు రాజధానికి వచ్చాడు రాజకార్యాలు మానేసి ఆమెను గూర్చి పలురకాలుగా ఆలోచిస్తూ, ఆమెను ఎలా పొందటమా అనుకుంటూ, ఇంద్రుడు తన కామె విషయం ఎందుకు చెప్పాలి అని బాధపడుతూ

"కనుమూసి కల నిశిఁ గనుఁగొన్నయట్లైనఁ
జేరి సంభాషింపఁ జిత్తగించు
మేల్కాంచి యతి ప్రేమ మెలఁగినయట్లైన
కడఁగి సారెకు బయల్ గౌఁగిలించుఁ
జెలువ మిన్నక తన్నుఁ జేరినయట్లైన
విను నప్రమత్తుఁడై వీనులొగ్గి
కొమ్మ కౌఁగిటఁ దన్నుఁ గూర్చినయట్లైనఁ
బరవశంబున మ్రానుపడుచునుండు
లలన దన్నుఁ గేళి కెలయించినట్లైనఁ
జాల నెమ్మనమున సంతసించు
మనుజవల్లభుండు మగువపై వలవంత
నంతరంగ తాప మగ్గలింప" [ప్ర.అ.ప. 179]

క్షోభపడ్డాడు.

కన్నుమూస్తే ప్రియురాలు అలిగి వెళ్ళిపోతుందేమో, ఎల్లా? అనే భయంతో నిద్రపోక, ఎహర్నిశలు ప్రియురాలినే తలుచుకుంటూ విరహంతో వేగిపోతున్న సహస్రానీకుని పరిస్థితి విరహార్తుల హృదయ సస్థకు చక్కని ప్రతిబింబకం కదా!

మనసును ఆకట్టుకుని, పదేపదే ఉష్ఫీళంబూలనట్లు చేసిన ఇటువంటి వర్ణనలు ఈ ప్రబంధంలో కోకొల్లలుగా ఉన్నాయి

చిత్రకారుని వర్ణచిత్రాల విన్యాసానికి దీటువచ్చే అందమైన వర్ణనలతో, కథున్నదైనా, చక్కని ఉపకథలతో పెంచి, హృదయాహ్లాదకరంగా ఈ ప్రబంధాన్ని రూపొందించాడు నారన సూరన కవిత్వం మృదువైనది మంజులమైనది హృదయరంజకమైనది

అసలు కథాకావ్యాల దొక చమత్కారం హారానికి మణులు శోభకూర్చినట్లు వీటిలో ప్రధాన కథను ఉపకథలు శోభాయమానంగా బాసింపచేస్తాయి ముఖ్యంగా ఈ ఉపకథలన్నీ నీతిదాయకాలై, చమత్కారపూరితంగా ఉండి, పాఠకుల హృదయాలను రంజింప చేస్తాయి పాఠకులను ఆకట్టుకునే ప్రతిభ కావ్యాన్ని మలచే కవిది ఈ విషయంలో నారన సూరన కృతకృత్యుడయ్యాడు ఈతని రచనా శిల్పమూ, కథాకథనమూ, సమయోచితమైనవర్ణనలు, పాఠకుల హృదయాలను ఆకట్టుకుంటాయి

సూరన తన కావ్యం గురించి

"ఆధునికప్రబంధ లసహావమనోహర భావరేఖ నీ
మాధురి లేమి తక్కువలె మాన్యచిరంతన కావ్యబంధనో
ద్బోధక హావభావ రసపూర్తుల గ్రుచ్చి కలంచిచూడ స
చ్ఛోదకులైన భావిభులు చొప్పడకుండుటగాక యెయ్యెడన్"

[ప్ర ఆ. ప. 16.]

అని చెప్పుకున్నాడు.

ఏది ఏమైనా కవిత్వాన్ని ఆస్వాదించడం వ్యక్తిగతమైంది. జిహ్వ కొకరుచి అన్నట్లు ఎవరికి వారు చదివి ఆనందించ వలసినది కవిత్వం.

ఈ గ్రంథంలో చాలా పద్యాలు అసంపూర్ణంగా ఉండటంవల్ల కథాగమనం కుంటుపడుతోంది ఆ పద్యాలన్నీ సంపూర్ణంగా ఉండివుంటే కావ్యం ఇంకా రసవంతంగా ఉండి ఉండేది. పద్యాలలో అక్షర దోషాలను చాలావరకు పరిష్కరించినప్పటికీ, లోపించిన సమాసాలనుగాని, పంక్తులనుగాని పూరించడానికి సాహసింపలేదు. మూలాన్ని ఉన్నదున్నట్లుగా పాఠకులు గ్రహింపగలరు.

భారతీయ సాహిత్యంలో ఒకానొక ప్రత్యేక స్థానాన్ని అధిష్ఠించిన ఉదయనుని ఉదయాన్ని అభ్యుదయాన్ని గానం చేసిన ఈ కథాకావ్యం తెలుగు ప్రబంధ సుందరీ కంఠహారంలో మరోమణిగా భాసిస్తుందనటం నిస్సంశయం.

ఈ కావ్యాన్ని పరిష్కరించి సంపాదకీయం వ్రాయ నాకవకాశ మిచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారాధ్యక్షులు వాఙ్మయమహోధ్యక్ష, కళాప్రపూర్ణ, డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారికి కృతజ్ఞతాభివందనాలు

బి. అరుణకుమారి

విశాఖ

10–10–78

పరిష్కారం వేదిక

డా॥ వి వి యల్ నరసింహారావు

ఉపక్రమము

తెనుగునాట చిరకాలముగా పలువురు పండితమహోదయులు పూర్వ గ్రంథములను పరిష్కరించి, పఠితృలోకమునకు పరమోపకార మొనర్చిరి. సర్వశ్రీ మానవల్లి, వేదం, వేటూరి, చిలుకూరి, కోరాడ, రాళ్లపల్లి మొదలగు కీర్తికాయులు ఈ కోవకు చెందినవారే. వారు పరిష్కరించి, ప్రచురిత మొనర్చిన గ్రంథముల ననుసరించియు, అందు వా రుల్లేఖించిన ఉపక్రమవాక్యముల ననుసరించియు ఆ యా గ్రంథముల పరిష్కరణపద్ధతులు మన కవగత మగుచున్నవి. కాని ప్రత్యేకముగ పరిష్కరణపద్ధతు లిట్టి వని సూత్రీకరించిన సందర్భము లరుదు. గ్రంథ పరిష్కారమునకు శాస్త్రీయమగు నొక మార్గము రూపొందింపవలసిన అక్కర కల దని వక్కాణించు విజ్ఞులు నేడున్నారు.

నేటికాలమున అముద్రిత గ్రంథములను పరిష్కరించి పిహెచ్. డి. పట్టము పొందు నవకాశముకూడ పరిశోధక విద్యార్థులకు పుష్కలముగా నున్నది. కనుక గ్రంథపరిష్కార పద్ధతులను శాస్త్రీయమగు దృష్టితో పరిశీలించి, ''పరిష్కారశిల్పము'' నొక పాఠ్యాంశముగా రూపొందింపవలసిన యావశ్యకముకూడ కలదు. ఈ మార్గములో పరిశోధక విద్యార్థులు యథోచితశిక్షణ మందుట గ్రంథపరిష్కారస్థాయిని పెంపొందించు ననుట నిర్వివాదము. ఇది ప్రత్యేకముగ పరిశీలింపవలసిన యంశము.

పూనా భండార్కర్ ప్రాచ్యపరిశోధన సంస్థవారు సంశోధిత సంస్కృత గ్రంథములు పెక్కింటిని ప్రచురించిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయము వారు ఆంధ్రమహాభారత సంశోధితప్రతిని ప్రచురించిరి. అట్లే వివిధ విషయములకు సంబంధించిన వివిధ పరిశోధన సంస్థలచే పెక్కు పరిష్కృత గ్రంథములు ప్రచురింపబడుచున్నవి.

గ్రంథ సంశోధన సందర్భమున వ్రాతప్రతులే కాక సిద్ధాన్నమువలె అనేక ముద్రిత ప్రతులు కూడ లభ్యమగుచున్నచో పరిష్కరణలో కొంత

సౌకర్య మేర్పడును. అట్లుకాక అపరిష్కృతము అముద్రితము నైన మాతృక ఒక్కటియే లభ్యమైనప్పుడు దానిని పరిష్కరించుటలో గల యిబ్బంది ప్రాజ్ఞు లెరుగనిదికాదు. ఉన్న ఒక్కమాతృకయందును లేఖకదోషములు 'కుప్పతిప్ప' లైనప్పుడు పరిష్కర్త యిబ్బంది యిబ్బడి ముబ్బడి యగుటలో నాశ్చర్య మేముండును?

నారనసూరన కృతమయిన 'ఉదయనోదయము' విషయములో ఇట్టి యిబ్బంది అనివార్యము.

ఉదయనోదయ ప్రబంధమును గూర్చి తొలుదొల్త ఆంధ్ర విద్వల్లోకమున కెరిగించిన పుణ్యము శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారిది. అంతేకాదు, దానిని ముద్రించుటకు ప్రథమ ప్రయత్న మొనరించిన పెద్దరికముకూడ ఆయనదే. వారు విస్మృతకవుల శీర్షికక్రింద ప్రకటించిన పూర్వకవి కృతులలో 'ఉదయనోదయము'నుకూడ చేర్చి అది తమయొద్ద అచ్చులో నున్నట్లు 1912 లోనే ప్రకటించిరి[1]. నాటికి నేటికి అది బయటపడిన జాడలేదు.

కాకున్న, వనపర్తి రాజావారి యౌదార్యముతో మానవల్లివారు 1910లో ప్రచురించిన 'ప్రబంధమణి భూషణము'న 'ఉదయనోదయ'మందలి పద్యము లొక ముప్పది ముద్రితమైనవి. ఆ విధముగా చూచినను అందలి పద్యము లొక కొన్నింటినైన తొలుదొల్త ముద్రణకు తెచ్చిన గౌరవము మానవల్లివారిదే. సూరనకృతియే యైన 'వనమాలివిలాసము'నందలి పద్యములు కూడ ఒక ముప్పదియైదు 'ప్రబంధమణి భూషణము'న కలవు.

మొత్తముమీద 1912 నాటికే వారియొద్ద ఉదయనోదయము వ్రాతప్రతి కలదని స్పష్టము.

1925 జూలై భారతిలో కవిగారు ఉదయనోదయమును గూర్చి వ్రాసిన వ్యాసాంశములు రసజ్ఞలోకమున కా గ్రంథముపై మరులు పుట్టించుట కుపకరించినవి.

1. "ఆంధ్ర సాహిత్య అకాడమీ వారు ప్రచురించిన 'ప్రబంధమణి భూషణము' ద్వితీయ ముద్రణకు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారి పీఠిక [పుట. 39]

ఈ కృతిరత్నము ముద్రితమై వెల్లరకు ముల్లాసకారి యనుట నిక్క' మనియు, ఇది 'ప్రౌఢసారస్వత సర్వస్వమకుటాయమాన' మనియు పరమోత్కర్ష సూచక ప్రశంసావాక్యములు పలికిరి.

ఇందుకు ప్రత్యక్షసాక్ష్యములుగ ముద్రిత 'ప్రబంధమణి భూషణము'లో నారన కృతి పద్యరత్నములు ప్రకాశితములై నవి.

అంతేకాక ఆంధ్రకవుల చరిత్రకారులైన వీరేశలింగముగారు మొదలుగా ఇటీవలి ఆంధ్రసాహిత్య చరిత్రకారులవరకును నారన ప్రతిభా విశేషములు పేర్కొనుచునే యున్నారు.

ఈవిధముగా 'ఉదయనోదయ వనమాలివిలాసముల' ఊసు రవ్వంత రచ్చ కెక్కినదే కాని లచ్చుకెక్కిన ప్రతుల ముచ్చటమాత్రము లేదు.

ఆద్యంతములు లేని 'వనమాలివిలాస' ప్రతి యొకటి వీరేశలింగముగారి యొద్ద నుండెడిదట. ప్రస్తుత మాంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమున నున్న కాగితపు వ్రాతప్రతి (ఇదియు నాద్యంత శూన్యమే) మానవల్లివారి యొద్ద నుండెడి తాటియాకు ప్రతికి పుత్రిక ఇందుకు సాక్ష్యము—పరిషత్పండితులు పాపయ్యశాస్త్రిగారు పరిష్కృతప్రతి తొలిపుటయందు తమ చేవ్రాలుతో తారీఖు లేకుండ వ్రాసిన వాక్యము పరిషత్కార్యాలయమునున్న 'ఉదయనోదయము' కాగితపు వ్రాతప్రతికిని మానవల్లివారి యొద్ద నుండెడి వ్రాతప్రతియే మాతృక. మానవల్లివారి వ్రాతప్రతికి మూలము తంజావూరి తాళపత్రప్రతి ఈ అంశమును కొత్తపల్లి సూర్యారావుగారు పరిష్కృతప్రతి చివర పేర్కొని, 18–10–1938 తేదీతో సంతకము చేసియుండిరి.

తంజావూరి తాళపత్రగ్రంథాలయమున 'ఉదయనోదయము' కలదుగాని 'వనమాలి విలాసము' లేదు. వీరేశలింగముగారి యొద్దను, మానవల్లివారి యొద్దను గల వనమాలివిలాసప్రతు లేమయ్యెనో !

తంజావూరి యందున్న ఉదయనోదయ తాళపత్రప్రతియందు వ్రాయసకాని పేరుగాని, వ్రాసిన కాలపు వివరముగాని లేదు. పయిగా అందలి వ్రాతతీ రెట్టిదో ప్రస్తుతము ముద్రితమైన ఉదయనోదయమందలి అధస్సూచికలలో తా.వ్రా.ప్ర. గుర్తుగల పాఠములు తిలకించినచో తెల్లమగును.

అందాక యెందుకు? తంజావూరి తాళపత్ర ప్రతుల వర్ణనాత్మక గ్రంథ పట్టికలో 'ఉదయనోదయము'[1] గురించి వ్రాసిన వాక్యము లుటంకించిన చాలును.

"ఇది సమగ్రము కాదు. 5వ, యాశ్వాసమున గొంతునకున్నది తప్పులు కుప్పలు. వ్రాత జిలు పు గలదు. గ్రంథపాఠము జూపట్టు. 31వ, పత్రము సగము గలదు"

ఆ ప్రతి పరిస్థితి యిట్టిది. ఇందు మొత్తము 104 ఆకులు గలవు ఈ ప్రతికి మైక్రోఫిల్మ్ ప్రతి ఆంధ్రప్రదేశ ప్రాచ్య లిఖిత గ్రంథాలయ పరిశోధనాలయములో కలదు. ఇదికాక, మరియొక కాగితపు వ్రాతప్రతియు ఇచ్చటకలదు. ఇది నిడుదవోలు వేంకటరావుగారు విక్రయించినది. ఇందలి దస్తూరి వేంకటరావుగారిది కాదు. ఎవరిదో ఈ వ్రాతప్రతియందు పేర్కొనబడలేదు. వ్రాయబడిన తేదియు లేదు. ఎడనెడ కొన్ని సవరణల ప్రయత్నము కన్పట్టినను తంజావూరి తాళపత్ర ప్రతికి ఇది చాలవరకు పుత్రికయే. కాని తాళపత్ర ప్రతియందున్న ఆరున్నర పద్యములు 2–66, 5–112, 113, 114, 115, 116, 5–117 లోని తొలినాల్గు పంక్తులు) ఇందెత్తి వ్రాయబడలేదు. 5–131లోని తొలపంక్తి తరువాతి పద్యగద్యములు తాళ పత్రములో లేకున్నను ఇందు వ్రాయబడి యున్నవి. వ్రాయబడిన నాటికి మాతృకయం దివి కలవేమో! ప్రధానముగా ఈ కాగితపు వ్రాతప్రతి యాధారముగా ఉదయనోదయము ముద్రించుపనిని నాలుగేండ్లక్రిందట ఆంధ్రప్రదేశ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధనాలయము మొదలుపెట్టినది. అది నేటికి పూర్తియైనది. సంపాదకత్వ బాధ్యత డా. బి. అరుణకుమారిగారికి అప్పగింపబడినది. వారు తమ 'సంపాదకీయ' వ్యాసములో "మూలగ్రంథ" పరిస్థితిని గూర్చియు, గ్రంథ పరిష్కారమున తా మవలంబించిన పద్ధతిని గూర్చియు ఇట్లు వ్రాసిరి.

"ఈ గ్రంథంలో చాలా పద్యాలు అసంపూర్ణంగా ఉండటంవల్ల కథా గమనం కుంటుపడుతోంది. ఆ పద్యాలన్నీ సంపూర్ణంగా ఉండివుంటే కావ్యం ఇంకా రసవంతంగా ఉండిఉండేది. పద్యాలలో అక్షరదోషాలను చాలావరకు

1 Remarks on 'Udayanodayamu' recorded in the Descriptive Catalogue of Tanjore Mss Library edited by P P. S Sastry and Published by Andhra University 1933-P 29

పరిష్కరింపనప్పటికీ లోపించిన ఖండ పాఠములగాని, పంక్తులను గాని పూరించడానికి సాహసింపలేదు. మూలాన్ని ఉన్నదున్నట్లుగా పాఠకులు గ్రహింపగలరు." [పుట ౫౩]

ఇందలి తుదినాశ్వాసము గ్రంథ పరిష్కరణలో అవశ్యము అనుసరింప వలసినది మూలమందలి వ్రాతలోని తెలుగుదనము, తప్పులుగా నున్న లిప్పులు, శైథిల్య గ్రంథపాతములు, ఉన్నవి యున్నట్లుగా తెలిసికొనుటతోపాటు పాఠకులు దాని సారురూప మెట్లుండునో గ్రహింపవలసిన యావశ్యకముకూడ కలదు. పరిష్కరణలో ఆయువుపట్టైన సందర్భ మిదియే కదా! కనుక సవరణలు పూరణములు అనివార్యము లనిపించినవి. కత్తిమీద సామువంటి ఈ పని సాహసపు పనియే. కాని శ్రీ మానవల్లివారి వంటి మాన్యులు తీర్చిదిద్దిన బాటలున్నవి. భయమెందుకు? కావలసిన దెల్ల నిజాయితీతో గూడిన జాగరూకత. అట్టి జాగరూకతతోనె సంస్థపక్షమున పరిష్కరణ కార్య మిప్పటి పరిశోధనాలయమున కొనసాగింపబడినది. తత్ఫలముగనే ఈ సంశోధితప్రతి సిద్ధమైనది. కథాగమనము కుంటుపడకుండ — డా. బి. అరుణకుమారిగా రాశించినట్లు — కావ్యము రసవంతముగా నుండుటకై చేసిన సత్ప్రయత్నమే ఈ సంశోధిత ప్రతి.

సంశోధన పద్ధతి

ముందుగా మా పరిశోధనాలయమున గల తంజావూరి తాళపత్ర ప్రతి యొక్క మైక్రోఫిల్మ్ ప్రతితో కాగితపు ప్రతిని సరిపోల్చి చూచుకొనుచు మైక్రోఫిల్మ్ ప్రతికంటె భిన్నములై కాగితపు ప్రతియందు కన్పట్టు పద్య గద్యములందలి పాఠములను గుర్తించితిమి. మైక్రోఫిల్మ్ ప్రతియందలి పద్య గద్యములను ప్రమాణముగా గ్రహించి, అందు కన్పట్టునవియు కాగితపు ప్రతియందు కన్పట్టనవియు నగు పద్యములను స్వీకరించితిమి. కాగితపు ప్రతియందుండి మైక్రోఫిల్మ్ ప్రతియందు లేని పద్య గద్యములను స్వీకరించుటకు సందేహించితిమి. ఈ సందేహడోల ఊపులు పంచమాశ్వాసము తుదికి వచ్చుసరికి పెద్ద పెద్దవై ఉద్ధృతరూప దాల్చినవి. కారణము— మైక్రోఫిల్మ్ ప్రతిలోని పంచమాశ్వాస మసంపూర్ణముగా 131వ పద్యమందలి తొలిపంక్తివరకే యుండుట. కాగితపు ప్రతియందు ఆ తరువాత కూడ అస్తవ్యస్తముగా కొన్ని పద్యగద్యము లున్నవి. తంజావూరి తాళపత్ర

ప్రతియందలి తుదియాకులు శిథిలముగాక పూర్వమె త్రి ప్రాసికొన్నని కావచ్చునని యాశ్వాసము పొంది సంశోధిత ప్రతికి సలసిన సవరణములు పూరణములు సాగించి ఒక చిత్తుప్రతి తయారుచేసికొంటిని. కాని ఈ ప్రతితో సంవదించి చూచుకొనుటకు ఇతరప్రతు లేవేని సంపాదించిన బాగుగ నుండునని తట్టుమిట్టాడుచుండ ఆంధ్ర సాహిత్య పరిషత్తులో 'ఉదయనోదయ' 'వనమాలి విలాస' ముల వ్రాతప్రతులు కలవని ప్రసంగవశమున శ్రీ నిడుదవోలు శివసుందరేశ్వరరావుగారు ప్రస్తావించిరి. 23–11–1982న కాకినాడనుండి ఆ రెండుప్రతులను తెచ్చి, పరిశీలింతునుకదా, నా యానందమునకు అవధులు లేవు.

పరిష్కృతి యనగా మానవల్లి వారి ప్రతికి పుత్రిక. దానిని మా యొద్దనున్న మైక్రోఫిల్మ్ ప్రతితోను కాగితపు ప్రతితోను పోల్చిచూడ మానవల్లివారు తమ ప్రతియందు చేసిన సవరణలు, పూరణములు వెలుగు వెల్లువలు క్రుమ్మరించినవి. పరిష్కార శిల్పమున జిత పరిశ్రములగు కవిగారి మార్పుచేర్పులతో నా చేసిన మార్పు చేర్పులు పోల్చిచూచుకొను సదవకాశము లభించినది. నాకెంతో గుండె ధైర్యము కలిగినది. ఆశ్చర్యమేమనగా — అదృష్టవశమున కొన్నితావుల నాచేసిన మార్పుచేర్పులందును కవిగారి మార్పుచేర్పులందును అభిన్నత గోచరించుట. సిద్ధాన్నమువలెనున్న సాహిత్యపరిష్కృతి నిన్నాళ్ళుగా గుర్తింపనందుకు సిగ్గుపడితిని. కాని ఆ పరిష్కృతియందును పలుతావుల శైథిల్యగ్రంథపాతాదులు యథామూలముగనే యున్నవి. పంచమాశ్వాసస్థితియు ఆశ్వాసము నొదవింపదయ్యెను. కవిగారుకూడ అందలి శైథిల్య గ్రంథపాతాదులకు వేసటనొంది కాబోలు! 'కొంత వేడిపుచ్చుకొని' తామే కొన్ని పద్యగద్యములు వ్రాసి తనివినొందవలసివచ్చెను. అది పూరనపై ఆయనకు గల అభిమానమును సూచించునే కాని ఆత్మోత్కర్షను సూచింపదని నా అభిప్రాయము. కారణ మేమనగా తన పద్యగద్యములేవో తానే స్పష్టముగా పేర్కొనియుండుట. ఆ భాగము స్పష్టముగా "ఇక్కడినుండి మానవల్లి రామకృష్ణకవిగారి పద్యము" అని పరిష్కృతియందు పేర్కొనబడుటకు మానవల్లివారి ప్రతియే ఆధారముగదా!

మా కార్యాలయమున గల మైక్రోఫిల్మ్ ప్రతియం దుండి, కాగితపు వ్రాతప్రతిలో లేని ఆరున్నర పద్యములు పరిష్కృతియందు పరిశుభ్రముగా

నున్నవి. అంతేకాదు. మైక్రోఫిల్ములో లేని, 5–131 తరువాతి గద్య పద్యములు కొన్ని పాకాల్యాలయపు కాగితపు వ్రాతప్రతిలో నున్నట్లే పరిష్కృతప్రతి యందును లేవు. అయినను నాయొద్దనున్న కాగితపు వ్రాతప్రతి మానవల్లివారి ప్రతికి పుత్రికయనుటకు వీలుగా లేదు. ఈ రెంటికిని తంజావూరి తాళపత్ర ప్రతియే మూలమనుట సూక్ష్మ పరిశీలనపై నాకు తేలిన నిశ్చితాభిప్రాయము తంజావూరి ప్రతినుండి ఈ రెండు ప్రతులు ఎప్పుడు ఎత్తివ్రాయబడినవో తెలిసికొనుటకు ప్రయత్నించితిని కాని తంజావూరి గ్రంథాలయమునందును ఇందుకు సంబంధించిన వివరములు లేవని తద్గ్రంథాలయ నిర్వహణాధికారి నాకు తెలియజేసిరి.[1] ఏమైనను మానవల్లి వారు మాత్రము 1912 సం. కు ముందే తాళపత్రప్రతి నెత్తి వ్రాసికొని యుందురని వారు దాని నచ్చొత్తించుటకై చేసిన ప్రకటనము వలన స్పష్టము.

1910 లో మానవల్లివారు తాము ప్రచురించిన ప్రబంధమణి భూషణములోని ఉదయనోదయ పద్యములను తమయొద్ద ముద్రణకు సిద్ధముగా నున్న ఉదయనోదయము యొక్క వ్రాతప్రతియందలి పద్యములతో తప్పక సరిపోల్చి చూచుకొని యుందురు. కనుకనే ప్రబంధమణి భూషణమందలి ప్రసక్త పద్యపాఠములను కూడ ప్రస్తుత సంశోధిత ప్రతికై సంప్రతించుట జరిగినది. సంప్రతించిన గ్రంథాదులపట్టిక అనుబంధములలో ప్రత్యేకముగ 'ఉపయుక్త గ్రంథాదిసూచిక' యను శీర్షికతో నియ్యబడినది. కొన్ని పాఠముల పరిష్కారమునకు 'సంస్కృత కథాసరిత్సాగర' మెంతగనో ఉపకరించినది.

తండ్రికొడుకుల కవిత్వము

ఉదయనోదయమందలి అవతారికా పద్యగద్యములం దధికభాగమును, ఆశ్వాసాద్యంత పద్యములును సూరన కుమారుడగు నారన రచించినవే. తండ్రి మరణించిన తరువాత తనయు డీగ్రంథమును లోకయబాచమంత్రి కంకిత

1. 10–11–1981 తేదీ గల జాబులో తంజావూరి గ్రంథాలయ నిర్వహణాధికారి (Administrative Officer) నా కీవిషయము తెలియజేసిరి. — ప్ర.సంపా.

నిచ్చెను. కనుక బాచమంత్రి నభివర్ణించు పద్యగద్యములన్నియు తనయుని కవిత్వమె యై యుండవలెను. తనయుని కవిత తండ్రి కవితకు తీసిపోవునట్లుగా లేదు.

కృతిపతి నామాంకితముగా ఇష్టదేవతా ప్రార్థనము మొదలగు మొదటి యెనిమిది పద్యములు తనయుడు రచించెనని కొనవచ్చును. వ్యాఖ్యానప్రాయముగా 'కవితా మహత్త్వసిద్ధి' కై ఉగ్రశ్రీకంఠుని ధ్యానించుచు ప్రారంభించిన పద్యము [1–9] తండ్రియగు నారనదే. సుకవిస్తుతి, కుకవినింద, ఆత్మ ప్రజ్ఞ, 'ఉచ్చైర్ధకులైన భూమీశులు' లభింపని వైరాగ్యము [10 16] నారన కవితయే 'అని యీ ప్రకారంబున విద్యోతితాత్మ ... ధురంధరుండైన మాతండ్రి నారనమంత్రి నిర్మించిన '[illegible]' బను వచన [1–17] మొదలుగా కృతిపతిత్వ నిర్ణయము, కృతిపతి వంశ వతారవర్ణనము షష్ఠ్యంతముల వరకుగల అరువది పద్యగద్యములు కుమారుం డగు నారనవే. ఆశ్వాసాద్యంత పద్యములు కుమారునివి. ... పంక్తులు మాత్రము తండ్రివి.

మొత్తముమీద కుమారుడగు నారన రచించిన పద్యగద్యములు 87 గలవు. వీని శైలీవిన్యాసము, భావనిర్భరత్వము పరిశీలించుచో స్వర్గ మందున్న తండ్రి తన తనయుని కవితా పాండిత్యములకు సంతుష్టుడై యుండవలెనుటకు సందేహములేదు.

సాధారణముగా కవులు "నాయొనర్పంబూనిన ప్రబంధంబునకుం గద్యాక్రమంబెట్టెదనని" అని ప్రారంభించి కావ్య కథారచన నారంభించుట సాగింతురు. అటుపిమ్మట కృతిపతి లభింపగనే కృతిపతి వంశావతార వర్ణనాదికము చేయుదురు. సూరనకు కృతిపతి లభింపక పోవుటచే ఆ కొరతను తాను తీర్పవలసివచ్చెను. తండ్రి పుణ్యము ఫలించెను

కాని గ్రంథపరిష్కారము దగ్గరకు వచ్చుసరికి తండ్రి పద్య పాఠములకు వలెనే కొడుకు పద్యపాఠములును గొంతుదిగక, మింగుడుపడక యున్నవి. ఇది యాతండ్రికొడుకుల దోషముకాదు. మనకు లభించిన గ్రంథప్రతి యొక్క దుస్థితి దోషము. మచ్చునకు కొన్నిపద్యములు పరిశీలించి, గ్రంథ పరిష్కార పద్ధతులను సూత్రీకరించుటకు ప్రయత్నింతును.

పరిష్కార సూత్రములు

ఇష్టదేవతా స్తుతికి సంబంధించిన ఈ క్రిందిపద్య మున్నది.

పరినటనాపది న్నిటలభాగము చెమ్మట యొత్తి శర్వరీ
కరు దిలకించి చారుసితకంజదళం బని మౌళి గ్రమ్మఱం
...　.　　డు చిన్నము తంటని చై మురల్చున
గ్గిరిజ నగున్ శివుండొసగు గీర్తులు లోకయబాచమంత్రికిన్. [ఉ. 1-3]

తొలి రెండుపాదములు హాయిగా వెన్నెలవెలుగులు చిమ్ముచు సాగిన పద్యభావము మూడవపాదము మొదలగుసరికి లుప్తభాగముతోను అపపాఠముల తోను తలదిమ్మ ఘటించుచున్నది. వ్రాతప్రతిలో నిట్లే యున్నది కదా యని పద్యమును యథా తథముగా ముద్రింపవచ్చును. కాని అది పరిష్కర్త తలదిమ్మ పరితకు సరఫరా చేసినట్లగును 'అసలు కవియొక్క పద్యమును పూరించుటకుకాని సంస్కరించుటకుకాని మనకేమి యధికారము కలదు?' అది కవి పద్యము పూర్తిగా లభించినప్పటిమాట. లభింపనప్పుడు దొరకినంతమేర వ్రాతప్రతియందలి పాఠమును పరిత్ప లోకమునకు స్పష్టపరుచుచు, పూరణ సంస్కరణములను విధిగా పేర్కొనవలసియుండును. ఇది సామాన్య పాఠకుని బుద్ధికి చెయు చిన్ని దోహదక్రియ.

'ఉదయనోదయ' విషయముననే కాక బహుగ్రంథముల పరిష్కరణ విషయమున ఈ నియమ మనువర్తించును. పలువురు పెద్ద లీపద్ధతి నవలంబించిరి.

మానవల్లివారి యొద్దగల ప్రతి నెత్తి వ్రాయుటలో సాహిత్యపరిషత్తు వారు 'ఉదయనోదయ' పూర్తి ప్రతితోపాటు ప్రథమాశ్వాసములోని తొలి 63 పద్యగద్యములకు విడికాగితములపై మరి రెండు ప్రతులను కూడ తయారు చేసిరి. ఈ విడి ప్రతులలో పూర్తిప్రతియందులేని కొన్ని సవరణలు, పూరణములు కలవు. ఇవి మానవల్లివారు చేసినవి కాక పరిషత్పండితులు చేసినవేమో యనిపించుచున్నవి. అర్థము లనిపించిన అట్టి పూరణములు, సవరణములు కూడ కొన్ని అధస్సూచికలలో పేర్కొనబడినవి. వానినికూడ సా.ప. ప్రతి సవరణలు, పూరణములుగనే పేర్కొనుట జరిగినది.

పై పద్యమందలి మూడవపాదము సా. ప. ప్రతులు మూడింటిలో ఈ క్రిందివిధముగా నున్నది.

కారుడు ''నః స్యాత్ తద్ధర్మ ఉత‌ః'' అన్నాడే కాని అందు ''అచి'' అను దళము చేర్పలేదు కదా యని మొండికి దిగి వాదింపబూనినచో ప్రకరణార్థ పరిజ్ఞానము శంకాస్పదము అగును ఏమైనను ఉదంతమగు తద్ధర్మార్థ విశేషణమునకు హల్లు పరమైనపుడు నుగాగమప్రాప్తి లేదనకతప్పదు. కాని గ్రంథభాగమందలి ఈ రెండు ప్రయోగము లోండులరెండు హల్లు పరమైనప్పుడును నుగాగమప్రాప్తి కుదార్థములుగా కన్పట్టుచున్నవి చూడుడు.

1. చెంగలువ పూగర్వం బణుంగొల్మిలో (ఉద. 2-334)

2. ఆత్మమనోవిభుమీఁద నెక్కొనుస్ప్రేమ (4-174)

ఇట్లే నగుసట్టి శివుడను నర్థమున 'నగున్‌శివుం' డను పాఠము కవి హృదయము ననుసరించి వ్రాసిరాఁ దగినది కాదేమో అనిపించుచున్నది.

''అసలింతబాధ యెందులకు? 'గిరిజ నగున్, శివుం డొసఁగుఁ గీర్తులు' అని వాక్యమును రెండుముక్కలు వేసినచో ప్రాణము తెరపిని పడునుగదా'' అనవచ్చును. అనవచ్చును కాని అసమాపకమగు వాక్యమున కపాయము కలుగక మానదు దీనిని నివారించుటకే పరిష్కర్తలు పండితులు 'గిరిజ నగన్ శివుం డొసఁగుఁ గీర్తులు'' అని చిన్ని సవరణ చేసియుండవచ్చును.

ఇంతకు పద్యభావ మేమి? విభ్రాంతికి లోనైన ఎగువను చూచి మగడు నవ్వెనా? కుత్తుకపై తుమ్మెదపిండు క్రమ్మినను గుర్తింపని మగని చూచి మగువ నవ్వెనా? పారబడిన మగువను చూచి మగడు నవ్వుట సరసముగనే యుండును; కాని గిరిజా శబ్దమును ద్వితీయాంతముగా భావించి సువర్ణ లోపము నూహింపవలెను. ఇందు కొంత అన్వయక్లేశము లేకపోలేదు. 'మరి గిరిజ విభ్రాంతికి శివుడు నవ్వకుండునా?' యనిన అది స్థాణు లక్షణమని సమాధానము ఇట్లు సమాధానముపొంది, పర్యవసానముగా పరిషత్తు సవరణను సమాదరించి, 'అగ్గిరిజ నగన్ శివుం డొసఁగుఁ గీర్తులు' అను పాఠమును పయి కెక్కించితిమి. ఉదంతమగు తద్ధర్మార్థక విశేషణమునకు హల్లు పరమైనప్పుడును నుగాగమము సంభావించు కవి కైవాటమును విశదపరు చుటకై అధస్సూచికలో 'నగున్ శివుం'డను తాళపత్రప్రతి పాఠమును యథా తథముగ పొందుపరిచితిని.

అన్నిటికంటె అతిముఖ్యమైన అంశము పద్యములో కవి ప్రపంచింపదలచిన భావము. అది కృతిపతికి శివునిచే నిప్పింపనెంచిన కీర్తుల సితకాంతిస్వచ్ఛత.

సితస్వచ్ఛ కీర్తుల కుపమలకుగనే సితచంద్రరేఖలు, సితకంజదళములు, గిరిజా సితస్మితము ముఖ్యముగా పరుసుసితకాంతి వైభవమును దోసిళ్లతో పద్యమంతట క్రుమ్మరించెను. లోకవ్యవహారమున ఇట్టి సొగసు పదము పరిష్కర్త భావించినదే యనుకొన్నచో అది కవియొక్క ఉత్కర్షయే కాని అపకర్ష కాదని మనవి.

ఉదయనోదయ పరిష్కరణకు ఇంతటి ప్రమాద మున్నదని సూచించుటకే ఈ ఒక్క పద్య పరిష్కారము నింత దూరము వివరింపవలసి వచ్చెను. ఇట్టి పద్యరత్నోపలములు ఉదయనోదయ పర్వతసానువులలో పుష్కలముగా నున్నవి.

పై పరిష్కరణాంశములను బట్టి భావింపదగిన పరిష్కార సూత్రములు నాలుగు

[1] పూరణ సంస్కరణములు ఆ సందర్భమునకు తగి హృదయమునకును పద్యమందలి ప్రధాన భావార్థమునకును అద్దము పట్టినట్లుండవలెను.

[2] అక్షరముల మార్పు చేర్పులు చాల పరిమితములై మాతృకాక్షరముల కత్యంత సన్నిహితములుగా నుండవలెను.

[3] సంస్కరణ సందర్భములలో కవి పాటించిన వ్యాకరణాద్యంశములు గ్రంథమందలి యితర సందర్భములతో సరిపోల్చి సారనిర్ణయము చేయవలెను.

[4] లేఖన దోషములు దిద్దునప్పుడు వ్రాయసకాని కైవాటపు టూరవడి గుర్తించి తక్కిన వ్రాతలందలి అక్షరములతో సంప్రతించి చూడక తప్పదు.

అక్షరముల మా [illegible] ప్రసక్తి వచ్చెను గనుక మరియొక సందర్భము నిందు కుదాహరణముగా పేర్కొందును

ఇష్టదేవతాస్తుతియందే 'వీణాపాణియగు వాణి లోకయ బాచమంత్రిని భాగ్య సంపన్నుని జేయుగాత' అను నర్థముగల పద్యమొకటి కలదు [1–8]
ఆ సీసపద్య ప్రథమపాదము తాళపత్ర ప్రతియం దిట్లున్నది.

" కిలఖిటనదత్నికి ప్రవాళమునకు గరనఖద్యుతి కోరకముల నీన "

సా.ప. ప్రతులు నేను చూడకముందు 'కిలబిటనదత్ని' భావమును పసిపట్టుటకై పెక్కుదినములు తలబాదుకొంటిని. వ్రాయసకాని కైవాటమును గుర్తించుటకై ఇందలి లక్షరములవంటి అక్షరములను గ్రంథమందెల్ల గాలించి చూడవలసివచ్చెను. తుద కొక శుభముహూర్తమున

'కిలభిటన దత్నికి ప్రవాళమునకు' అను సందర్భమునకు

'కేలఁ ఘట్టిన వల్లకీప్రవాళమునకు' అను సవరణము స్ఫురించెను ప్రవాళ మనగా 'పగడము, చివురు' అనునర్థములే కాక 'వీణాదండ' మను నర్థము కూడ ఉండుటచే నా యీ సవరణకు హేతువు 'ప్రవాళ' శబ్దమందే 'వీణాదండ' మను నర్థము ఇమిడియుండగా వల్లకీ శబ్దము 'వీణ' కు పునరుక్తి కాదా? అను సందేహము పొడంప వచ్చును. 'వల్లకీప్రవాళ' మును రూపక సమాసముగా భావించి వీణ యనెడు చిగురు అని యనరాదా? మరి మాతృకయందలి యక్షరసాదృశ్యము మాటయేమి? కకారమునిహాది ఎత్వముగుడిగా వ్రాసిన సందర్భములు గ్రంథమునం బలువాఱులు కనిపించెను. 'ఖ' వర్ణము 'బ' వర్ణమునకు చాల సన్నిహితముగా నుండెను. 'ట' వర్ణమునకు టి వర్ణము చేరువగా నుండుటచే కాక క్రింద ఒత్తక్షరమేదో ఖిలమైన జాడయు కన్పట్టుచున్నది. 'దత్నికి' 'వల్లకి' మాట సూచించెను. ఈ మథన మిట్లు సాగుచుండగా కాకినాడనుండి పరిషత్ప్రతులు తెచ్చి చూచితిని.

ఈ పాదము సా.స. ప్రతులు మూడింటిలో నీ క్రిందిరీతిని వ్రాయబడి యున్నది.

1. **కిలఖిటనదత్నికి ప్రవాళమునకు గరనఖద్యుతి కోరకముల నీన (పూర్తిప్రతి)**
2. **కిలఖిటనదత్నికి (కీల ఘట్టిత తంత్రికి) ప్రవాళమునకు గరనఖద్యుతి కోరకముల నీన (విడిప్రతి)**
3. **కీలఘట్టిత తంత్రికి ప్రవాళమునకు గరనఖద్యుతికోరకముల నీన (వేరొక విడిప్రతి)**

మేము పడిన యాతనవంటిదే పరిషత్పండితులకును తప్పలేదని ఊరట నంది, ఆనందించితిమి. ఆనందమేల యనగా మన బాధలవంటి బాధలే ఇతరులు పడుచుండ సానుభూతి స్పందముచే మానవ హృదయములో విచిత్ర

వైన యొక యానందము కలుగును పరీక్ష తప్పిన విద్యార్థులందరు నొకచోట చేరి పొందెడు ఉత్సాహానందమువంటి యానందమిది

దీని నట్లుండనిండు! ఇంతకు సవరణలలో దేనిని స్వీకరింపవలెను? మా సవరణమా? సా.ప. సవరణమా? సంపూర్ణపద్యమును సంభావించినగాని నిర్ణయము కుదురునట్లు లేదు. పద్య భావమేమి? వీణ వాయించు వాణి వర్ణనము మా సవరణ నంగీకరించుచో తొలిపాదమునందలి భావ మిది. 'చేతబట్టిన వీణ యనెడు పగడపు తీవకు వాణిచేతి గోళ్లకాంతి మొగ్గలు తొడిగినట్లున్నది.' లేదా 'చేతబట్టిన వీణాదండమునకు చేతి గోళ్లకాంతి మొగ్గలు తొడిగినట్లున్నది.' పరిషత్పండితులు 'కీలనుబట్టితతంత్రి' ని భావించినారు కనుక చెయ్యి మేకుతో బిగింపబడిన తీగకును, వీణాదండెకును చేతిగోళ్లకాంతి మొగ్గలు తొడిగినట్లున్నదని అర్థము చెప్పవచ్చును. "కీల ఘట్టితతంత్రికిం బ్రవాళమునకుం గరనఖద్యుతికోరకముల నీన" --ప్రక్కగీత యుంచిన తావున అరసున్నకాక నెరసున్న యున్నచో ఛందస్సుకూడ సరి పోవును. ఈ చిన్ని సవరణ మనము చేసికొనవచ్చును. కాని పద్యపాదము యొక్క ఎత్తుగడ తక్కిన రెండు పాదముల ఎత్తుగడ కనురూపముగా లేదు.

'కరములు వంటుచో——————'

'గాత్రంబు చూపుచో ——————' ఇట్లు వ్యస్తక్రియాపదములతో పాదముల యెత్తుగడ కానవచ్చుచున్నది. సమాస ఘటనము కన్పట్టుటలేదు. కనుక తొలిపాదముకూడ అట్లే యుండుట రెస్పయని భావించితిమి. తుదకు వేదర్థకాంతనుయున 'కేలం బట్టినన్' అను సవరణమే సముచిత మనిపించెను. కాని తంత్రిని కేలబట్టుటకంటె కేల మీటుట సహజము గదా యనుశంక మొదలయ్యెను. మీటునప్పటి వ్రేళ్లకదలికలచే గోటికాంతులు మొగ్గలు తొడుగుట మరింత సహజము కదా! పునః పరిశీలన చేయగా అక్షర సాదృశ్యము ద్విత్వ 'ట' కారము నంగీకరించుట లేదు. బిందుపూర్వక 'బ' వర్ణము 'మీ' యను వర్ణమునకు దగ్గరగా కన్పట్టు చున్నది. ఇన్ని కారణములచే 'కేలమీటినదంత్రికిం బ్రవాళమునకు గరనఖద్యుతికోరకముల నీన' యను సవరణ పాఠము స్థిరీకరించుకొంటిని. పరిష్కర్తయొక్క ఈ అంతర్మథన ఫలము పండితామోదము నందవలెనుగదా! ఎందుకైనను మంచిదని నిక్కచ్చిగా మాతృక పాఠముతోపాటు సా.ప. సవరణను గూడ అధస్సూచికలో స్పష్టముగా నుటంకించితిని.

పర్యవసానముగా పేర్కొనబడగిన పరిష్కార సూత్రమేమనగా ప్రాత జిలుగుగానుండి, ప్రతిని ప్రకటించునప్పుడు అస్పష్టముగానున్న అక్షరములను పోల్చుకొనుటకై గ్రంథమునందలి ఇతర భాగములలోని పద్యాక్షరములు పరిశీలించి సవరణములు, పూరణములు చేయవలసియుండునని మాత్రమే. అన్నిటికంటె ముఖ్యమైనది కవి పద్యపాదముల యెత్తుగడలో నెట్టి పదముల కూర్పు నుద్దేశించుచున్నాడో పరిశీలించి పద్యమందలి ప్రధాన భావమున కది యెంతవర కుపస్కారకముగ నున్నదో గుర్తించుట. ఇట్టి పరిష్కార సూత్రము నవలంబించి కొంతకు కొంత తండులన్యాయధర్మము నెరవేర్చక తప్పదు లేకున్న సత్సంబంధముకూడ పరుగుల పొంతగా కన్పట్టవచ్చును పతితకు సాయపడని పరిష్కారమువల్ల ప్రయోజనమేమి?

మూలగ్రంథ సంవాదము

గ్రంథ పరిష్కార సందర్భమున పాఠనిర్ణయమునకై పరిష్కరింపబడు కృతినేకాక తత్కృతికి మూలమైన కృతినికూడ తప్పక సంప్రతింపవలసియుండును. సాధారణముగా మన ప్రబంధములందలి కథలకు మూలములు సంస్కృతములో నుండియే యుండును. నన్నయనుండి నేటివరకు గల తెలుగు ప్రబంధములే యిందుకు నిదర్శనము. ఉదయనోదయ ప్రబంధమునకు మూలకథ సోమదేవుని సంస్కృత కథాసరిత్సాగరములో నున్నది. అందలి ద్వితీయ లంబకములోని ద్వితీయ షష్ఠ తరంగములందున్న శ్రీదత్త బాలవినస్వామి కథలు తప్ప తక్కిన కథాముఖమును సారనసూరన వర్ణనాత్మకముగ ప్రబంధీకరించెను. కనుక పాఠనిర్ణయక్లేశ మొదవినపుడు సంస్కృత మూలమును సంప్రతింపక తప్పదు. ఒక్క సందర్భము నుదాహరింతును.

దంపతులు కానున్న ఉదయన వాసవదత్తలకు ఉదయనుని చెలికాడగు వసంతకుడు చిత్రమైన కథయొకటి చెప్పెను. అది పతివ్రతాలలామ యగు దేవస్మితకథ; వివేకవతియగు వైశ్యసుందరాంగి కథ. దూరదేశగతుడగు పతి కొరకై పరితపించు నాదేవస్మితను పరపురుషులకు తార్చుటకై యోగికరండి యను నొక తక్కరి వృద్ధయోగిని సిద్ధికరియను వంచకురాలిని వెంటతీసికొని, దేవస్మిత యింటికి వచ్చెను. గుమ్మము నొద్దగల కుక్కకు ఏదో పదార్థము కలిపిన మాంసపుముక్క పెట్టెను. కుక్క కనులవెంట నీరు కారజొచ్చెను.

దాని కన్నీటిని గూర్చి ఒక కథయల్లి తక్కరి యోగిని దేవస్మితను మోసగింప నెంచెను. ఆ సందర్భమందలి పద్యమిది

సీ. మఱునాఁడు ప్రొద్దున మగువ యోగకరండి దినముఖోచితవిధు ల్దీర్చి సిద్ధి
కరి తోడరా *మంచి మిశ్రిత* మాంసఖండ మొక్కటి గొని *కదిరి* వైశ్య
వరమందిరమునకు వచ్చి *గృహాగ్రహేళునకు* దత్కబళంబు చూపి వైచి
యభ్యంతరంబున కరిగి దేవస్మితఁగాంచి యయ్యిభరాజగమన యొసఁగు

ఆ.వె. నర్ఘ్యపాద్యపూజనాదికృత్యంబుల స్వీకరించి తాను సిద్ధికరియు
సరసిజాక్షిమ్రోల సముచితాసనమున సన్నిషణ్ణయగుచు నున్నతఱిని.
[ఉ. 5-41]

ఆ.వె. మఱిచి తాపతప్యమానమానసయయి కన్నుగొనల నశ్రుకణము లురుల
వచ్చి సవిత్రభూమి వర్తింపఁగా శునిఁజూచి యాత్మ నడలు నోఁకునట్లు.
[ఉ. 5-42]

ఏటవాలుగా ముద్రించిన పదములు పరిష్కరింపకతప్పనివి. ద్వితీయ పాదములో కొన్ని అక్షరములు తక్కువై ఛందో భంగము జరిగినది. 'కదిరి' అనగా అనంతపుర మండలమందలి 'కదిరీపుర' మను భ్రాంతి కలుగవచ్చును. దేవస్మిత 'తామ్రలిప్తి' వాసిని. 'కదిరి' కి తామ్రలిప్తియను పేరులేదు. తెలుగువ్రాత యగుటచే 'కదలి' యనునది 'కదిరిగా' కన్పట్టుచున్నది. సా.ప. సవరణము దీనిని బలపరుచుచున్నది. ''గృహాగ్రహేళునకు'' అనునది కొరకరాని కొయ్యగా నున్నది. ఇంటిగుమ్మముకడ నున్న కుక్కనుగూర్చి చెప్పు సందర్భము. 'గ్రహేళు' డనగా కుక్కయను నర్థములేదు. అది ఆడుకుక్కయో, మగకుక్కయో! తరువాతి పద్యములో 'శుని' యని యున్నది కనుక ఆడుకుక్కయే కావలెను. ఐరి కుక్కకు కన్నీళ్లు వచ్చుటకు మాంసములో కలిపిన పదార్థ మేమై యుండును?

ఈ ప్రశ్నలకు జవాబు చెప్పకొన్నగాని సాధు పాఠనిర్ణయము సాధ్యము కాదు.

సంస్కృతమూలము చూచిన సందేహనివృత్తి యగునేమో యని 'కథాసరిత్సాగరము'ను పరిశీలించితిని. సందేహపు పొగమంచు ఇట్టె తొలగి పోయినది. చాల సంతోషము కలిగెను. మూలమం దిట్లున్నది

'' ద్వితీయే z హ్ని గృహీత్వాచ మరిచక్షోద నిర్భరమ్
మాంసఖణ్డమ్ పునః సా తద్యయా దేవస్మితాగృహమ్

ద్వారశున్యై దదౌ తస్యై మాంసఖణ్డాఞ్చ తత్ర తమ్
సాఽపి తం ఖాదయామాస సద్యః స మరిచం శునీ

తతో మరిచదోషేణ తస్యా దృగ్భ్యా ముదారితమ్
అశ్రు ప్రవవృతే తస్యాః ప్రస్రౌతి స్మచ నాసికా '' –
[ద్వితీయలంబకమ్–5 వ తరం–124 నుండి 126 వ శ్లోకము వరకు]

'మరిచక్షోద' అనగా మిరియపుపొడి కనుక మాంసపు ముక్కతో కలిసిన పదార్థ మదియే యని స్పష్టమైనది. తెలుగు పద్యములోని రెండవ పాదములో 'మంచి' 'మిశ్రిత' యను పదములకు నడుమ 'మరిచ' యను పదము వ్రాతలో జారిపోయి యుండవచ్చును. అంతేకాక 'మంచి' 'మరిచ' యను పదములు 'మంచి' యను పదముయొక్క పునరుక్తి యను భ్రాంతిచే కూడ 'మరిచ' శబ్దము వ్రాతలో జారిపోయి యుండవచ్చును. కనుక పూర్తిపాఠము ''సిద్ధికరి తోడరా మంచి మరిచ మిశ్రిత మాంస ఖండ'' మై యుండునని స్పష్టపడినది.

మరి ''గృహాగ్రగేహశుని'' గతి యేమి?

సంస్కృత మూలమునందలి 'దేవస్మితాగృహాన్' 'ద్వారశున్యై' అను సందర్భమును బట్టి 'దేవస్మిత యింటి గుమ్మముకొద్దగల ఆడుకుక్క ఎంగిలి' యని తెల్లమగుచున్నది. కనుక తెలుగు పద్యపాద మిట్లుండనగు ననిపించినది.

''వైశ్య వరు మందిరమునకు వచ్చి గృహద్వార శునికి దత్కబళంబు చూపివైచి''.

కాని తాళపత్ర ప్రతియందు 'గృహాగ్రగేహశునకు' అనియే యున్నది. సా.ప. ప్రతియందు చూడగా 'గృహాగ్రగృహ శునికి' అని సవరింపబడి యున్నది. గృహము నాశ్రయించి యున్న ఆడుకుక్క యను నర్థము వచ్చును గదా యని తాళపత్రప్రతికి సన్నిహితమైన సవరణ చేయబడిన ఈ పాఠము పైకెక్కించి అధస్సూచికలో తాళపత్ర పాఠమును, మూలవిధేయమగు నా సవరణను పేర్కొంటిని.

సీసపద్యము నెత్తుగీతి తరువాతి ఆటవెలది మొదటిపాదము వ్రాతప్రతిలో 'మలిచితాప తప్యమాన మానసయయి' అని యున్నది. ఇందలి 'మలిచి' కూడ 'మరిచ' శబ్దముయొక్క అపపాఠమే. సవరణ మావశ్యకమే. మరి

యువు నుంటతో ఆ కుక్కకు కన్నులు రెండును మండుచుండ, ముక్కువెంట నీరుకూడ కారినట్లు మూలమం దున్నది. ఈ నాసికాజలము నారసనూరనకు కనిపించినట్లు లేదు. కనుక పట్టని నాసికాజల ప్రసక్తి మనకెందుకు? ఇట్టి సందర్భముల పారిసర్గ్యక్లేశ మెట్టిదో పరిచూపుట కీసందర్భ ముటంకించితిని.

గ్రంథకథయందలి నగర నామములు, వ్యక్తినామములు, జంతు నామములు మూలముకంటె కించిద్భిన్నములైన సందర్భములును గలవు. కథయందలి వ్యాలభేదములను "సంపాదకీయ వ్యాసము" లో డా॥ అరుణ కుమారిగారు వివరించియున్నారు. పరిష్కరణకు సంబంధించిన ఒకటి రెండంశములు పేర్కొనవలసి యున్నది.

దేవస్మితాకథాప్రారంభ మిట్లు చేయబడినది.

సీ. **ధరణీశ విను సావధానుండవై తామ్ర లిప్తాఖ్యపురి ధనగుప్తుఁడనఁగఁ**
గలఁడు వైశ్యుఁడు. [ఉ. 5-2]

ఇందు నగరనామము తామ్రలిప్తి. కాని ప్రాసయతి సరిపడలేదు. యతికొరకు నగరనామము మార్చి "తామ్ర లిప్త్యాఖ్యపురి ధనగుప్తుఁడనఁగ" అని సవరించుట ఎగ్గుగాని మాట నిజమే.
సంస్కృతమూలమందును —

"అస్తీహ నగరీ లోకే తామ్రలిప్తీతి విశ్రుతా
తస్యాంచ ధనదత్తాఖ్యో వణిగాసీన్మహాధనః"

[క.స.సా.ద్వి.లం. 5వ తరం — 54వ శ్లో]

లని, తామ్రలిప్తిగనే చెప్పబడియున్నది. మూలమును ఒండురెండు తావుల 'తామ్రలిప్తి' యనియే పేర్కొనెను. కాని కథాంతమున దేవస్మిత మగనితో గూడ సముద్రముదాటి తామ్రలిప్తికి వచ్చిన సందర్భములో—

"వేడ్కలందేలుచు విభుఁడు దానును సరిత్పతి దాటి తామ్రలిప్తకునువచ్చి"

యని యతిమైత్రి స్థానమందే తత్సౌకర్యముకొరకు 'తామ్రలిప్తి' ని 'తామ్రలిప్త'గా పేర్కొనినాడు. అట్టి యతిమైత్రి కొరకే కథా ప్రారంభము నందును "తామ్ర లిప్త్యాఖ్యపురి ధనగుప్తుడనఁగ" అను తావున

"తామ్ర లిప్తాఖ్యపురి ధనగుప్తుఁడనఁగ" అని సవరించుట దోషము కాదనిపించినది. అధస్సూచికలో మాత్రము మాతృకాపాఠమును యథాతథముగా పేర్కొనుట జరిగినది.

సంస్కృతమూలములో వణిగ్వరుని పేరు ధనదత్తుడని కలదు సూరన 'ధనగుప్తు'నిగా పేర్కొనెను వైశ్యనామములు యందు అర్వాచీనకాలమున 'గుప్త' శబ్దముచేర్చు సంప్రదాయమును బట్టి యీమార్పు చేసెనేమో! ప్రాచీన కాలమున 'దత్త' శబ్దము వణిజుల పేర్ల చివర చేర్చుట కలదు. 'చారుదత్త' నామము అట్టిదేకదా! వాసవదత్త నామము అట్టిదికాదు.

ధనగుప్తుని కుమారుని (దేవస్మిత మగడు) పేరు సంస్కృతమున 'గుహసేను' డని చెప్పబడినది.

"గుహసేనాభిధానశ్చ స జాతో వవృధే క్రమాత్" [క.స.సా.–ద్వి. లం]

ఉదయనోదయములో 'గుహసేన' నామము 'గుహసేను' డని యొకచోట 'గుహసేను' డని పెక్కుతావుల వ్రాయబడియుండెను 'గుహసేను' డను పేరే సూరన నిశ్చయించెనని ఛందోబద్ధ సందర్భమునుబట్టి స్పష్టమగుచున్నది.

"వాని తనూజుఁ డన్వి రతివల్లభమోహనమూర్తికిన్ గుహ
సేనున కాత్మఁ గూర్చుటయు" [ఉ. 5–6]

కనుక గుహసేనుడను పాఠమే నిర్ధరించుకొనవలసి వచ్చెను.

ఇట్లే వేరొక సందర్భములో 'నడాగిరి' యను పేరుగల ఏనుగు ప్రసక్తి కలదు. నడగొండ వలె నుండు సేదండమున ఆ పేరు సార్థక మనిపించును. అగుచో 'నడగిరి' యనవచ్చును గదా! 'నడాగిరి' అనవలెనా? "నడాగిరి వేతండమునెక్కి" (4–164) అని 'నడాగిరి' నే సూరన నిర్ధరించెను. మూలమందును 'అధిరుహ్య నడాగిరిమ్' [క.స.సా.ద్వి. లం 4వ, తరం 28వ శ్లో] అని 'నడాగిరి' యను పేరే యున్నది.

సంస్కృతములో 'నడాగిరి' యను సమాసము సాధువగునా యనుశంక రావచ్చును. ఇచ్చట నొక్క విషయము చెప్పవలెను. సరిత్సాగర కథలు గుణాఢ్యుని బృహత్కథ యందలి కథలని మరవరాదు. కనుక ప్రాకృత భాషా స్వరూపము దృష్టియందుంచుకొని శబ్దసాధుత్వము పరిశీలింపవలెను గాని, కేవల కావ్యభాషయగు సంస్కృతమును బట్టి సాధుత్వ నిర్ణయము చేయరాదు. ఈ యంశము దృష్టియం దుంచుకొనియే సూరన 'నడాగిరి' ని 'నడాగిరి' గా గ్రహించెనే కాని 'నడగిరి' గా మార్చలేదు. ఇట్టి రూపములను సవరింపకుండుటే ప్రాచీన భాషాస్వరూపములను సమ్మానించుటు.

నారన సూరన సవరించిన సంస్కృత నామములలో మూలమందలి 'రూపణిక' గుర్తించుకొనదగినది. వాసవదత్తకు వసంతకుడు చెప్పిన చిత్రకథలలో 'రూపణిక' కథ హాస్యవల్లరులు పూయించు రసోదంచితకథ. కృష్ణజన్మస్థానము యగు మధురానగరములో విఖ్యాతిగాంచిన వారవిలాసిని రూపణిక తల్లిమాట పెడచెవినిబెట్టి, వెలయాలిబ్రతుకు కొల్లక, రసికశేఖరు డగు లోహజంఘునకు మనసిచ్చిన మానవతి. రూపణిక యను నాయికా నామధేయమును నారన సూరన ''రూపిణి'' గా మార్చెను.

'' అస్తి ఽహ మథురానామపురీ కంసారి జన్మభూః
తస్యాం రూపణికేత్యాసీత్ ఖ్యాతా వారవిలాసినీ '' [4వ తరం-78వ శ్లో]
'' అపురంబున నొర్తు హావభావవిలాసవతి రూపిణియనంగ వారవనిత
కలదు. '' -- (ఉ. 4-101)

రూపణిక రూపిణి యేల కావలసివచ్చెను ?

క ప్రత్యయము అనుకంపార్థములో ప్రయుక్తము. 'అనుకంపితః పుత్రః పుత్రకః' [సి కౌముది 2031, 5-3-76] అట్లే రూపిణి రూపణిక యగును. కప్రత్యయముచేత రూపవతి లేతవయసులో నున్నదను నర్థము వచ్చును. 'కన్య' కును 'కన్యక' కును నున్న అర్థభేదమువంటి దిది. హావభావవిలాసవతి యంత ప్రౌఢయగుట మేలని సూరన మార్పుచేసి యుండవచ్చును. ధనదగ్ధుడగు లోహజంఘుని వలచిన అబల లేతవయసులో నున్న ముగ్ధకాక ప్రౌఢయై యుండుటె క్షేమమని భావించెనేమో! సూరన చేసిన పేరుమార్పిడి సముచితముగనే యున్నది. ఇష్టదేవతా స్తుతిలో ముందు మన్మథునకు మ్రొక్కిన సూరన శృంగార సంభావన కిదియొక చిన్ని చిన్నె.

వనమాలి విలాసము : ఉదయనోదయము—భావసారూప్యము

ఉదయనోదయము నూటికి నూరుపాళ్లు శృంగార ప్రబంధము. సరిత్సాగర కథాభాగము నిందు ననుకూలముగనే సూరన స్వీకరించెను.

* వేదము వేంకటరాయశాస్త్రిగారు తాము తెనిగించిన కథాసరిత్సాగరములో 'రూపిణిక' యనియే ప్రయోగించిరి, శబ్దరూపసిద్ధిని దృష్టియందుంచుకొని కాబోలు! గుహసేనుని గుహసేనునిగనే యుంచి 'సడాగిరి'ని మాత్రము 'నడగిరి'గా మార్చిరి. మృగావతి మృగావతిగనే యున్నది.

మృగావతీ సహస్రానీకుల వృత్తాంతమునకు, ఉదయన వాసవదత్తల వృత్తాంతమునకు ఏకసూత్రతత భావించి 'ఉదయనోదయ' కథను తీర్చి దిద్ది ఉదయన జన్మపర్యంతమైన కథనే కాక ఉదయనవాసవదత్తా శృంగారము కూడ సంభావించెను.

సూరన తనకృతిని సమకాలీన కృతులలో ఆధునిక మనిపించునట్లు రచింపవలెనని తలంచెను.

" ఆధునిక ప్రబంధరసహావమనోహరభావరేఖ నీ
మాధురు లేమి తక్కువలె ? " [ఉ. 1–16]

అను ఆత్మసంప్రశ్నము ఈ తలంపునే సూచించుచున్నది ఇందు కనుగుణముగా శృంగార సంబంధమైన మనోహర భావరేఖలను విన్యసింపజేసెను. ఉదాహరణకు "సంకల్పసురతము"ను పేర్కొనవచ్చును. ప్రబంధకవులలో పలువురు సురతవర్ణన మొనర్చినవారే కాని ప్రత్యేకముగ 'సంకల్ప సురతము'ను వర్ణించినవారుగారు. సంకల్పసురతమునే సూరన 'మానససురతి' మనియు 'మానసరతి' యనియు (వ.వి.) 'భావరతి' యనియు వివిధ సర్యాయ పదములతో పేర్కొనెను.

మృగావతిపై మరులుగొన్న సహస్రానీకుని మనోవీథిలో బాలారత్నము ప్రత్యక్షమై భావరత్యనుమతిని పైపై నెఱింగించె నట

" బాలారత్నము భావరత్యనుమతిం బైఁబై నెఱింగింపఁగా
నాలీలావతిఁగౌఁగిటన్ మెలపుమై హత్తించు టింతెన్నఁడో " (ఉ. 1–173)

యని వలవంత వేగినాడు.

ఉదయనోదయ మందలి పరిణత భావములకు ప్రారంభాభ్యాసములను ప్రోదిచేసిన 'వనమాలి విలాస' రచనలో ఈ సంకల్పసురతవిజృంభణము మరింత స్పష్టమగును.

వీరేశలింగం పంతులుగారి దృష్టికీ కవి ఆధునికుడుగా కన్పట్టుటకు ఈతని భావనాపద్ధతిలో గోచరించు నవ్యతయే కారణము గావచ్చును. పైగా కవియే స్వయముగా తనది "ఆధునిక ప్రబంధరసహావమనోహర భావరేఖ" యని ముక్త కంఠముతో పలికెను.

కృష్ణుడు రుక్మిణిని వలచి విరహవేదనపొందు సందర్భము నెట్లుత్ప్రేక్షించెనో చూడుడు.

"వరుసపుపై బోరగిల రేలు వవ్వళించి
కరసరోజంబు లల్లార్చుఁగా నెటుఘారి
వెల్లిగొనివచ్చు విరహాబ్ధి వెడల నీఁద
నొద్యు నభ్యాస మొనరింపు మన్నయిట్లు (వ.వి–1–11)

ఇట్లే సంకల్పసురత సంభావన చేసినతీరు తిలకింపుడు

"ఆకులాలక, ఘూరంపితాధరంబు,
నిస్వరద్బాష్ప (నిష్పంద) నేత్రపద్మ
మగుచు సంకల్పసురత కృత్యములు జరిగె
యదునృపాలున కయ్యెందు వదనతోడ" (వ.వి–1–24)

ఇట్టి మానసరతి కృష్ణునిపై మరలుగొన్న మిత్రవిందకును తప్పలేదు [వ.వి 2–ఆ]. మిత్రవిందా మానససురతమును మహానుభావుడగు నారదుని నోట కవి కృష్ణునకు చెప్పించెను.

వనమాలివిలాసములో కృష్ణునకు మిత్రవిందపై మరులు రేపుటకు నారదు డెట్లు ప్రయత్నించెనో ఉదయనోదయమునందును నారదుడు సహస్రానీకునకు మృగావతి వృత్తాంతము వివరించి మరులురేపెను. మృగావతి సహస్రానీకుల పూర్వజన్మ వృత్తాంతము సహస్రానీకున కంతకుముందె సహస్రాక్షుడు చెప్పగా ఇప్పుడు నారదుడు మృగావతీ ప్రస్తుత విశేషము లెరిగించి ఆతనిని మరింత విరహార్తు నొనరించెను.

ఈ నారదాగమనము కథాసరిత్సాగరమున లేదు. సూరన తన 'వనమాలి విలాసపు' టొరవడిని విడనాడలేక ఉదయనోదయమందును దానిని చొప్పించెను.

హరివంశగతమైన పారిజాతాపహరణాది కథలు తెనుగున ప్రబంధీకరింపబడుటలో పరిణతినందిన నారదాది పాత్రల ప్రభావముకూడ సూరనపై పడియుండవచ్చును.

కలలో చిత్రపటము కనిపించుట, ఆ చిత్రపటమందలి పురుషవరేణ్యుని గుర్తించుటకై వివిధపురుషవరేణ్యుల చిత్రపటములు వ్రాయించి చెలికత్తె ఆ పురుషులను పేరుపేర వర్ణించి చెప్పుట మొదలగునవి అమూలక కథాంశములు.

వనమాలివిలాసము నందలి మిత్రవిందా స్వయంవర సందర్భములో వి[illegible] రాజులను మిత్రవిందకు దాదికూతురు తెలిగించినట్లే ఉదయనోదయమందున చిత్రపటములందలి వివిధరాజులను మృగావతికి ప్రియసఖి యెఱిగించెను. వివిధరాజుల నెఱిగించు సందర్భమున వనమాలివిలాసములో 33 [illegible] పద్యము లుండగా (ప్ర.వ.మా. లోని వనితాగూడ) ఉదయనోదయములో 62 గద్యపద్యములు గలవు. ఈ యంశ మింత విశదముగ చెప్పుటకు కారణము, వనమాలి విలాస రచనలో నారన బుద్ధియం దంకురించిన అనేక విషయములు, రచనా విశేషములు ఉదయనోదయ రచనలో నానార [illegible] రూపుదిద్దుకొనెనని స్పష్టముచేయుటలందే.

ఉదయనోదయములో సహస్రానీకుడు ఇంద్రునివాహ్యనమునకై మాతలి సారథికమైన రథమెక్కి స్వర్గముపోవుచు దివిజగంగను వర్ణించును. ఈ కవి గంగానదిని వర్ణించిన తీరు భావమోహనము. ఈ వర్ణనాప్రౌఢికి ఉపన్యాసముగ వనమాలివిలాసమందును దేవనదీ వర్ణనము కలదు. మిత్ర విందతో ఎలపు రాయబారము నెరపి, మంజరమాలికయును [illegible] నొద్దకు తిరిగివచ్చి చెప్పిన విశేషములలో మార్గ మధ్యమున [illegible] వర్ణించిన దేవనదీ విశేషములును గలవు.

ఉ. నీలగళాట్టహాసమహనీయ మహాలహరీ పరంపరల్
  గ్రాల నభోవిలాసవతి గట్టెడు క్రొవ్వెలిపట్టు పుట్టముం
  బోలె వెలుంగు దివ్యనది పుల్ల సరోరుహపత్రనేత్ర యు
  ద్వేల కుతూహలాంబునిధి వీచిఁదొలంచె మదంతరంగమున్ '' (వ.వి 2-72)

సీ. క్రీడాగళన్నిర్ఝరీమాల్యముల సమౌక్తిక తామ్రపర్ణిపోలిక వహించు
  భవమౌళివాననం బ్రహ్మోరగముల న గగనలంబి మృణాళికల ధరించుఁ
  దరగచేతుల నాకతరుఖుల చనుగవల్ కడిగి కాంచన పద్మగంధములఁ మి
  మజ్జ ద్దిశాదంతి మదచంద్రకస్ఫూర్తి వేయుఁ గన్నుల వేల్పువిభుని దాల్చు

అ.వె. ఫేనమౌక్తికములు వృథులవీచిసూత్రికలను గ్రుచ్చి నలువ గగన నీల
  పటముమీఁద నిడ్డ పటుహారవల్లరి మాడ్కినొప్పె నయ్యమర్త్యతటిని.
  (వ.వి-2 73)

ఈ అమర్త్యతటినీవర్ణనమును 'ఉదయనోదయమందలి' [illegible]టినీ వర్ణనముతో పోల్చిచూచినచో రెండవ రచననాటికి నారననూరన భావనా ప్రౌఢియెట్టి పరిణతి చెందెనో స్పష్టమగును

సీ. వెన్నెల పూదాల్పు వేలుపు నౌఁదల మల్లెపూదండ యే మంజులాంగి
బొడ్డున ముదివేల్పుఁ బుట్టించు హరిపాద కమలంబుపట్టి యే కలువకంటి
మహివఘామణికటీమణిసూత్రమగు వార్ధి పట్టంపురాణి యే పద్మగంధి
కపిలుచేఁ గ్రాఁగిన నృపకోటి మీఁదికిఁ బోవు నిశ్రేణి యే పూవుఁబోణి

తే.గీ. మునిగణంబులు పావనంబులుగఁ జేయు దేహమెత్తినతల్లి యే దివ్యమూర్తి
యట్టి గంగకు సాష్టాంగమాచరించెఁ గేలు ఫాలంబుఁ జేర్చి భూపాలవరుఁడు,
[ఉ. (1–125)]

చ. కడలికి రాణివాసమునఁ గైటభవైరికి గూర్మిపట్టి నా
మృడునకుఁ బూవుదండయున మేటిసుతుల్ గని ముజ్జగంబు లి
ట్లెడపక శుద్ధిసేయఁ దనువెత్తిన తల్లివి నిస్తరింతు రే
ర్పడ భవవార్ధి నాప్యులు సహస్రప దాపగ నీవు దేపగన్.
[ఉ. (1–126)]

ఇవి భక్తిభావచిహ్నితమ్మైన సహస్రానీకప్రభుని పలుకులుకాగా వనమాలివిలాసము లోనివి శృంగారవాసనా వాసితములైన ప్రణయదూతి పలుకులు. వక్తృ సంస్కార వైవిధ్యము వక్తవ్యాంశమునందు గోచరింపకమానదు.

ఏమైనను సూక్ష్మదృష్టికి సూరన కృతమ్మైన రెండు ప్రబంధములందును భావ సారూప్యము పలుతావుల కన్పట్టును.

లభించిన 'వనమాలివిలాస' ప్రతి మొదలు తుదిలేని దగుటచే నిందలి సంపూర్ణభావపరిణతి కాని, కథాకథనచాతుర్యముగాని యిదమిత్థమని చెప్పుట కష్టము. ఉదయనోదయ ప్రతి యింతకంటె ఎన్నో మడుగులు సమగ్రము. కాని అదియు సమగ్రము కాదనుటకు కొంత అవకాశము కలదు.

“ఉదయనోదయము” అసమగ్రమా ?

గ్రంథశీర్షికను బట్టిచూడ సమగ్రమనియే అనిపించును. మృగావతీ సహస్రానీకుల కుదయనుడు జన్మించుటవరకుగల కథచెప్పి గ్రంథము ముగించినను దీనిని 'ఉదయనోదయ' మని నిరాక్షేపణీయముగ ననవచ్చును. ఉదయనుని యుదయమే కాక రాజ్యపాలనాదక్షత, యుద్ధకళా సంగీతకళాది వైదుష్యము వాసవదత్తతోడి వివాహము మొదలగు నంశములు కూడ చేర్పబడుటచే ప్రబంధ నాయక లక్షణము లతనియందు పరిపూర్తి వహించుచున్నవి.

గ్రంథమునందలి పలుపద్యములు అసమగ్రములుగా యుండుటే కాక అయిదవ ఆశ్వాసములో 119, 123, 129 పద్యముల పిమ్మటను 136, 141 పద్యముల పిమ్మటను చాల గ్రంథభాగము లుప్తమైనట్లు స్పష్టము. 143వ, పద్యము తరువాతి వచనము "కొండొకకాలంబు గడపు చుండె" అని తాళపత్ర ప్రతిలో అసమాపక క్రియగనే వ్రాయబడియుండుట చూడనగును. అయినను గ్రంథమునకు పరిసమాప్తి కలిగించుటకై "ఇట్లు కొండొక కాలంబు గడచుచుండె" నని పరిష్కరింపబడినది కాని యింకను కొంత గ్రంథభాగ ముండియుండు ననియే అసమాపక క్రియా ప్రయోగమును బట్టి భావింప వలసియున్నది. ఎంతభాగము లోపించినదో నిశ్చయముగ చెప్పుటకు అనంత కాలములో 'ఉదయనోదయ' పూర్తిప్రతి బయటపడునంతవరకు వేచి యుండవలసినదే.

కేవలము గ్రంథశీర్షికనుబట్టి చూచినచో 'ఉదయనోదయము' అంచ నాశ్వాసపరిమితమై, సమగ్రకథా సమన్వితముగనే చెప్పబడెను. శ్రీ మానవల్లి వారి యభిప్రాయముకూడ ఇందు కనుగుణముగనే యున్నది. మానవల్లివారు ప్రౌఢియందాయనకుగల గౌరవాభిమానములచే ఉదయన వాసవదత్తా క్రీడా విశేషములను గూర్చి కొన్ని పద్యగద్యములు స్వయముగా రచించి అవి సూరనవి కావనియు తనవే యనియు స్పష్టపరచిరి. వాని ననుబంధము-1 లో పరిశీలింపవచ్చును.

"మరి 131 వ, పద్యమందలి 'లీలం బోడ్కొని నచ్చి నెచ్చెలులు కేళీసౌధవీధిన్ మహీపాల' అను భాగము వరకే తంజావూరు తాళపత్ర ప్రతియొక్క మైక్రోఫిల్మ్ ప్రతియందున్నదంటిరికదా, తక్కిన పద్యగద్యములు సూరనవే యను నమ్మకమేమి?" అను ప్రశ్న పుట్టవచ్చును. మానవల్లి వారు 1910 కంటె ముందు తంజావూరి తాళపత్ర ప్రతి నెత్తి వ్రాసికొను నాటికి తాళపత్ర ప్రతియందా గద్యపద్యములు కలవని భావించుట సమంజసము. మానవల్లివారు తాముగా రచించినట్లు పేర్కొనిన పద్యగద్య ముల శైలీభావముల కంటె గ్రంథమందలి సూరన శైలీభావములు విశిష్టములై కన్పించుచున్నవి.

ఇన్ని మాటలెందుకు? మానవల్లివారు రచించిన 'మృగావతి' యను ప్రత్యేక పద్యకావ్య మొకటి కలదు గదా! ఉదయన జనన పర్యంత

మైనకథ గల యాకావ్యములో 731 గద్యపద్యములు లున్నవి. వారు దానిని 1890 నాటికే రచించి, వైజయంతి పత్రిక యందును ప్రచురించిరి. అప్పటికి మానవల్లివారు పాతికేండ్లు నిండని పడుచు ప్రాయములో నున్నారు. ఆ పిమ్మట కొన్నేండ్లకు వారది సూరన 'ఉదయనోదయము' తమకంటబడగా విపులతమమగు సానంద విచారమును ప్రకటించిరి. (భారతి 1925 జూలై)

"ఈ కృతిరత్నము ముద్రితమైనది పో నెల్లరకు నుల్లాసకారియగుట నిక్కమయ్యె నాకు మాత్రము ప్రథమ దర్శన మసంత సంతోషమును క్షణకాల విశ్వాసంబును జనయింపఁజేసె బాల్య చాపల్యంబునను యతిగణ ప్రాస సంవేశన దర్పంబునను మృగావతి యను కావ్యంబు బాల్యంబున రచియించి ముద్రింపించియుంటి, నిస్సారకావ్య పఠనంబున మత్కావ్యంబు ముద్రితంబయ్యె స్వల్పప్రచారం బయ్యెను దానికి పునస్స్మరణంబు కలిగె ననియు నట్లుంగాకున్నను మహామహిమ వర్ణనాధీశుండైన సూరన యర్పించు ప్రౌఢ సారస్వత సర్వస్వమునకు నాయుఃశ్రేయస్కరంబగు నుదయనోదయముతో బాల జల్పిత కలంకితంబును బాహ్యదోషదూషిత రసికంబపలాప కల్పంబును నగు మత్కావ్యంబును బోల్చిజాలి విమర్శకుల విస్మయకోప సంతాపావధీరణ బీభత్సాది వికృతి ప్రదర్శనంబునకుఁ గారణంబయ్యెననియుఁ బలుమాఱు సంతాపించియుఁ గావ్యరచనాపాపంబు క్షణభంగురంబగు కీర్తి కాసించినను నిరవధికమగు దుష్కీర్తి నాపాదింపఁజాలెననియు బహుభంగులు నాకు శోకింపవలసె. ఏలయన మృగావతి కథయు, నుదయనోదయు కథయు నొక్కటియె. పూర్వ కృతి వాసవదత్తా వివాహపర్యంతము కలదు. మత్కృతి యుదయన జననముతో నిలుచుచున్నది. కాని విద్యా సంస్కారమునను, రచనాభ్యాస పాటవమునను, భావనాచమత్కృతియందును, బహురసాస్వాద సంపాదిత హృదయ వాసనా పరిపాకముద్రిత భావనా ప్రపంచ సహస్రరేఖా విజృంభణమునను మిన్నయగు తత్కృతియు మృగావతియు నేక తులారోపణంబు సేయుటయే విమర్శకులకు గల ప్రతిభంగ కారణంబని యూహింపవలయు."

ఉదయనోదయ మహోత్కర్షాసూచకమగు ఈ వాక్యములు వ్రాయు నాటికి (1925) మానవల్లివారు షష్టిపూర్తికి సన్నిహితులై యున్నారు. తమకును సూరనకును గల అంతరము వినయ మధుర గంభీర వాక్కులతో వివరించిరి.

కనుక 'కలం దోడ్కొని వచ్చి రెచ్చెలులు [ఉ 131] అను పద్యము యొక్క మొదటిపాదము తరువాతి గ్రంథభాగమునకుఁ బూరనదే యనియు, మానవల్లి వా రీతి వ్రాసికొన్న పద్యము లంతకుపూర్వ ప్రతియందా భాగ ముత్పన్నమైనదని భావించుటే భావ్యమనిపించుచున్నది.

గ్రంథము సంపూర్ణముగనా కాదా యను సంశయము ప్రస్తావించుచు 1925 జూలై భారతిలో మానవల్లివారు "ఉదయనోదయ మైదవ శ్వాసము భాగమే నాకందినది. ఏనాపర్ణనలను లభించుచున్నది. కవి యింక నెంత భాగము రచించెనో యెఱుఁగరాదు" అని పలికిరి. "ఉదయనోదయమను నామము ననుసరించి వృత్తాంతకథయే కాక యుదయనుని వివాహము కూడ వర్ణింపబడి యుండుట వలన పూర్ణసంపూర్తి యుంతయో లభించలేదని తలంచుచున్నాను" అని తమ నిశ్చితాభిప్రాయమును తెలిపిరి. ఈ అభిప్రాయము సమంజసముగనే యున్నది.

నడనడుమ లుప్త శిథిల భాగము లున్నను 'ఉదయనోదయము' పంచమాశ్వాస పరిమితమై సమగ్ర కథాభాగము కలదని భావించుటే సముచితము.

సూరన విద్యా సంస్కారము

ప్రసక్తానుప్రసక్తముగ మానవల్లివారు సూరన విద్యాసంస్కారమును గూర్చియు, రచనాభ్యాస పాటవమును గూర్చియు, భావనాసమున్నతిని గూర్చియు కొండాడి, ఆతడు బహురసాస్వాద సంపాదిత వ్యుత్పత్తి వాసనా పరిపాకము గలవాడనియు, ఏతత్పరిపాకముద్రిత భాసనా ప్రపంచ సహస్ర రేఖావిజృంభణ మీ యుదయనోదయమున కంగమనియు, తత్కారణముగనే యీకృతి ప్రౌఢసారస్వత సర్వస్వ ముకుటాయమాన మనియు బహుధా ప్రస్తుతించిరి. కవిగారి ప్రస్తుతి కింతగా పాత్రమైన సత్కృతిని రచించిన సూరన ప్రతిభా పాండిత్యము లసాధారణమని భావింపకతప్పదు.

ఈ మాట చెప్పినంతనే యువ్వెత్తుగా కొన్ని ప్రశ్నలు పుట్టును. ఏమయ్యా, నారనసూరన పెద్దనకంటె పెద్దయా? కవి సార్వభౌముని కంటె గొప్పయా? నాచనసోమునకంటె నవీనగుణ సనాథుడా? తిక్కన కంటె దిట్టయా?' ఇట్టి ప్రశ్నల కంతుండదు. మానవల్లివారి పక్షము వహించి యీప్రశ్నల కన్నిటికి జవాబు చెప్పబూనుటకంటె సూరన ప్రౌఢకవి

యని సూత్రము చెప్ప వచ్చు. ...ంచ్చు యూతని రచనా భావనా ప్రౌఢి నాకింత యాశ్చర్యపరచును.

ఉపయుక్తములు పరిష్కారములతో సంపూర్ణముగ సూరన కవితా స్మరణ చేసియుండుటచే మహాసిద్ధాంతికి నిదియే నాకును సూరన కవిత పట్ల అత్యాదరము ఏర్పడినదేమో యనిపించినచో అది నా వ్యాసంగ దోషమే కాని నా దోషము మాత్రము కాదని యనని.

తన కావ్యమునకు 'పద్య ప్రబంధ ... భావరేఖ'యను 'మాధురి' ధురీణముగ పట్టించినట్టి సూరన 'కావ్యచిరంతన కావ్య బంధనోద్భూత ...', ... 'ఉత్మ్రప్రజ్ఞా' నివేదనములో వ్యక్తీకరించి యుండెను. ఆ సత్యాంత సూనానీయులగు చిరంతన కావ్యకర్తలను ముకిపుత్తలిలో నేరార ప్రశంసించియుండెను. కావ్యసిద్ధికై సంస్కృత కవులలో వ్యాసుని గౌరవింతు ననియు, వాల్మీకిని పొగడుదు ననియు, బాణుని కౌగిలింతు ననియు, కాళిదాసుని నుతింతు ననియు, భారవిని కొనియాడుదు ననియు, మాఘుని దాసిన ... ననియు, భాసునిని వర్ణింతు ననియు కంఠోక్తిగా చెప్పియుండెను. తెలుగు కవులలో కవిత్రయముతో పాటు వేములవాడ భీమకవిని కూడ నుతించెను [ఆ. (1–11, 12)] దీనిని బట్టి సంస్కృతాంధ్ర కవులలో గొప్పవారి కావ్య మార్గములు సూరన కనుసరణీయము లయ్యెనో యనుట వ్యక్తమగుచున్నది. ఒక్కొక్క ప్రాచీనకవి రచనా విశేషము, సూరన రచనలో యెట్లెట్లు ప్రతిఫలించెనో, పరిశీలించుటకు పూనుకొన్నచో నదే యొక పెద్ద గ్రంథమగును. ఈ 'పరిష్కారవేదిక' యందు కుద్దిష్టమైనదికాదు గనుక ప్రస్తుతము ... సూచనలో నియంత్రణము భావుకలోక సమాలోకనకు వదలిపెట్టెను.

సూరన సమకాలికులైన ప్రబంధకవుల నెవ్వరిని పేర్కొనకున్నను సమకాలీన ప్రబంధధోరణి సూత్రము ననుసరించి-ఉదయనోదయములు రెంటను కొట్టవచ్చినట్లు కన్పట్టుచున్నది. బృహత్కథ యందలి యేక దేశమును గ్రహించి, తనివిదీర వర్ణనలను గుప్పించు పద్ధతి సూరన సమాదరించినదే. పురవర్ణనము, వర్ణచతుష్టయ వర్ణనము, నాయికా నాయక వర్ణనము, ఋతువర్ణనము మొదలుగా వర్ణన సంఖ్యా పూర్తికి కొదువలేకుండ గ్రంధ రచన సాగించెను. కథాసూత్ర మందుకొనుటకు పతిత మునిగాళ్లపై నిలిచి చేతులెత్త వలసిన సందర్భములును లేకపోలేదు.

ప్రబంధకవులు వర్ణనల కింత ప్రాధాన్యమేల యిచ్చి రను ప్రశ్న సంప్రశ్నమే. ఆమాటకు వచ్చిన వర్ణన లేనిదే కవిత్వమే లేదు కవిశబ్దము పుట్టినదే వర్ణనకొరకు. 'సర్వం వర్ణయతి' అను హేమచంద్ర వ్యుత్పత్తి మరవరానిది. కాకున్న వర్ణనలోని ఔచిత్యము అలంకారముకంటె మరవరానిదైనది కనుక ఔచిత్య పాలనముతో చేసిన వర్ణనలే ఆదరణీయములైనవి.

ఆలంకారికులలో మమ్మటుడు, శబ్దార్థగుణ సంభావన చేసి, రసాంగభూత వ్యాపారప్రవణమైన విలక్షణకావ్యజగత్తులో వర్ణనల ప్రాధాన్యమును వివేచించినాడు. వర్ణనలు చమత్కార బోధజనకములై, కథనాది నైపుణ్యములో అసాధారణ ములుగా నుండవలెనని తాత్పర్యము

ఆతడు కావ్యలక్షణ నిర్దేశము చేయుచు 'లోకోత్తర వర్ణనా నిపుణుడైన కవి కర్మయే కావ్య' మని స్పష్టీకరించుటలోని భావమిదియే.

[కావ్యప్రకాశము (1--3)]

కావ్యమందలి వర్ణనానైపుణ్య మెట్లుండవలెనన్నచో అది 'లోకోత్తరము'గా నుండవలెనని మమ్మటుని సమాధానము. 'లోకోత్తర' మనగా 'లోకమునం దదియే శ్రేష్ఠమనిపించవలెను' అట్టి వర్ణనకు అసాధారణమైన చమత్కార నైపుణ్యము కావలెను. ప్రతిభా వ్యుత్పత్తులు సమానస్థాయిలో సంగమించిన కవియందే అట్టి వర్ణనా నైపుణ్యము సాధ్యము. ఇందుకు సంస్కార శోభిత మైన సద్విద్య ఆవశ్యకము. విద్యలన్నింటికిని ఆత్మ పరిశీలనవలననే సంస్కారము సిద్ధించును ఈ చూపు సూరనకు సిద్ధించియే యున్నది.

లోకమును కాచివడపోసి, 'మంకుజరభి' యైన వేశ్యమాతచే సూరన మణిపూసవంటి యొకమాట చెప్పించెను ఆమె నడవడి యెట్టిదైననేమి? చెప్పిన మాట సత్యసంశోభితముగా నున్నది

" పరిశీలింపని విద్యయు,
నరయంగ నుద్యోగహీనుండగు నృపుసిరియున్ " [ఉ. (4–112)]

'నిష్ఫలము' లని చెప్పెను.

అపరిశీలితమైన విద్యయు, పురుషకారము (ప్రయత్నశీలము) లేని ప్రభువుసంపదయు వృథ యగునని భావము. పరిశీలనతో గూడిన విద్యయే సంస్కార ప్రచురమగును.

సూరన 'విద్యాసంస్కారము' ఈ కోవకు చెందినదే యని మానవల్లివారి మాన్యోక్తి.

కవితా సామగ్రి

సంస్కృతసుకవిస్తుతిలో కలిపి సూరన ప్రస్తుతించిన యాలంకారికు డొక్కడే ఒక్కడు — ఆనందవర్ధన లభినవగుప్త మమ్మటా ద్యాలంకారికు లకును మాననీయుడైన భామహుడు. ''భామహుని వర్ణన చేసెదఁ గావ్య సిద్ధికిన్'' అని సూరన భామహప్రస్తుతియందును 'వర్ణన' శబ్దమునే ప్రయోగించెను. వర్ణించుట కవి లక్షణమని సూరనకు తెలియును. వర్ణించుటకు వాగ్వైదగ్ధ్యము కావలెను. అట్టి విదగ్ధతకు శబ్దార్థజ్ఞానవంతులగు కావ్యస్రష్టల నుపాసించి, బహుకావ్య పరిశీలనము చేయవలెను. భామహు డామాటయే చెప్పెను.

> '' శబ్దాభిధేయే విజ్ఞాయ కృత్వా తద్విదుపాసనామ్
> విలోక్యాన్యనిబంధాంశ్చ కావ్యక్రియాదరః '' [భా. కా. (1–10)]

కావ్యరచనకు పూనుకొనిన వ్యక్తి శబ్దశాస్త్రము, ఛందశ్శాస్త్రము, అభిధా వ్యాపారాది లక్షణము, ఇతిహాసాశ్రయములైన కథలు, లోకము, యుక్తి, కళలు— తెలిసికొని యుండవలెను. కవివాక్కున కప్పుడే విదగ్ధత సమకూరును

> '' శబ్ద శ్ఛందో ఽభిధానార్థా ఇతిహాసాశ్రయాః కథాః
> లోకోయుక్తిః కలా శ్చేతి మన్తవ్యాః కావ్యగై ర్హ్యమీ '' [భా.కా.(1–9)]

ఈ ఇన్నింటివలన విదగ్ధత సమకూడియు సత్కవిత్వము సిద్ధింపని ప్రమాదము లేకపోలేదు. సత్కవిత్వములేని వాగ్విదగ్ధత కొరమాలినదని భామహు నభిప్రాయము.

''వినయము లేని సంపదవలె, చంద్రుడు లేని రాత్రి వలె, సత్కవిత్వము లేని వాగ్విదగ్ధత వృథ'' యనినాడు. [భా.కా. (1–4)]

ఇచ్చట చెప్పబడిన 'సత్కవిత్వము' కవి ఆత్మసంస్కారమునకును ప్రతిభకును సంబంధించిన దనుట నిర్వివాదము.

కనుక విద్యాసంస్కారము, ఆత్మసంస్కారము — రెండును మేళవించిన ప్రతిభ సత్కవిత్వమునకు హేతువని పర్యవసానము.

సూరనకు ఎలువురు సత్కవులకువలెనే బహుశాస్త్రముల యందు పాండిత్యము కలదు. శాస్త్రపాండిత్యము ఎట్టులున్నను 'సంశీలితంబగు సత్య' ఫలమునకు రాదని నమ్మినవాడగుటచే సూరన తాను నేర్చిన విద్యలను అనంతరము పరిశీలించుకొనుటయే ఫలమునని తెల్పుకొనెను. ఏవి కావ్యములకు భూషణములు పేర్కొన్న శబ్దము, ఛందస్సు, అలంకారము, లక్ష్యము, రస, భావము, యుక్తి, కళ— వీని నన్నింటిని సమాహారదృష్టితో పరిశీలించి, సూరన కావ్యనిబద్ధ మొనర్చెను.

వ్యాకరణాంశములు

శబ్దము శబ్దశాస్త్రమునకు సంబంధించినది. శబ్దశాస్త్ర మనగా వ్యాకరణము. వ్యాకరణవిషయమున సూరనకు నిర్దిష్టము లైన కొన్ని అభిప్రాయము లున్నట్లు తోచును. పరంపరాగతములైన లక్ష్యలక్షణముల పరిధిని కొంత విశాల మొనర్చవలెనను తలంపు గలవాడుగను గన్పట్టును.

లేఖక ప్రమాదములుగా భ్రమించుట కవకాశములేని ఈ క్రింది ప్రయోగములు పరిశీలనార్హములు.

1. పద్మపత్రాయతనేత్రి[ఉ. (4–21)] వనరుహనేత్రి[ఉ. (4–35)] అబ్జదళనేత్రి[ఉ. (4–103)] పద్మపత్రనేత్రి[ఉ.(4–122)] మదలోలనేత్రి [ప.వి. (3–56)] అంగనలకు తప్ప సంయోగి పధములకు జీప్ప్రత్యయము లేకపోవుటచే నవనేత్ర పద్మనేత్ర ఇత్యాదు లసాధువులని వ్యాకర్తృమతము. లతాంగి మొదలగు వానికివలెనె పద్మనేత్రి మొదలగు ప్రయోగము లంగీకార్యములను దృష్టి సూరనకు గలదనిపించును.

2. అవనినాథ రాయబారామాత్య [ఉ. (1–22)] ఇది సూరన కుమారు డగు నారనచే గ్రంథావతారికయందు ప్రయోగింపబడినది.

   కేవల సంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సమసింపదని వ్యాకర్తృమతము. 'అవనినాథ' 'అమాత్య' శబ్దములు కేవల సంస్కృత శబ్దములు. 'రాయబార' శబ్దము వికృతి శబ్దము. అనేకపాటులు, అల్పదండి మున్నగువానికి వలెనే 'అవనినాథ రాయబార' సమాసము దుష్టము కావలెను. నారనదృష్టికిది దుష్టమనిపింపలేదు. 'రట్టడి

వైరిపోత్రు' డను నొక బహువ్రీహి సమాసముకూడ (ఉ. 1–7) పరిశీలనార్హమే.

3. రతిబోడి (ఉ. 2–176, 4–102, 5–39) (వ.వి. 3–78)

బహువ్రీహిని స్త్రీ వాచ్యముగాఁ జేసి ఉపమానముతోడి మేనునకు 'బోడి' యగు ననుటకు బాలవ్యాకరణ మిచ్చిన ఉదాహృతు లన్నిటియందును ఉపమానములైన 'అలరు, నన, పూ, ఎల' మొదలగునవి అచ్చికశబ్దములె కాని తత్సమశబ్ద మొక్కటియును లేదు. కాని 'రతిబోడి' యందలి ఉపమా వాచకమగు 'రతి' శబ్దము తత్సమము. సూరన ఈ 'రతిబోడి'ని విచ్చల విడిగా వాడెను.

4. సమాస సందర్భము వచ్చినది కనుక ఇచ్చట నొక ప్రయోగమును గూర్చి ప్రస్తావింపక తప్పదు. సూరన 'అబ్జాస్య'మను నొక ప్రయోగము చేసెను.

'జననాథోత్తమ చేరె లక్ష్మియిదె భాస్వత్పదాబ్జాస్యమున్' [ఉ. 5–94]
'అబ్జాస్యము' 'పద్మముఖము' వంటి సమాసము. 'ముఖపద్మము, ఆస్యాబ్జము' అను సమాసము లున్నవి కాని తద్విపరీతములయిన 'పద్మముఖము, అబ్జాస్యము' వంటివి కలవా?

తెనుగున 'చిగురుఁగేలు' వంటి ఉపమానపూర్వపద కర్మధారయములు కలవు. కాని యీ లక్షణము సిద్ధసమాసములైన 'పద్మముఖ– అబ్జాస్యములకు' పట్టదు. కనుక 'ముఖపద్మము, ఆస్యాబ్జము' అని యుండుటే లెస్స. ఛంద స్సందర్భము కూడ పరిష్కృతి సహిష్ణువుగా నున్నది కనుక 'ఆస్యాబ్జ' మని సవరింపనైనది. స్పష్టతకై అర్థసూచికయందు 'అబ్జాస్య' మను తా.వా.ప్ర. యందలి పొరపాటబడినది.

5. దైలువాఱు:-- కడఁకలు దైలువాఱు (ఉ. 2–235) 'అతిశయించు, పొరలిపాఱు అనునర్థమున ప్రయుక్తము. దయివాఱు, దైవాఱు అను ప్రయోగములు ప్రహతములు. దయి, దై వర్ణములకు బహువచనార్థక 'లు' వర్ణము చేర్చి ప్రయోగించుట విలక్షణము. బహువచన ప్రయోగముచే మిక్కిలి అతిశయించు, మిక్కిలి పొరలిపాఱు అను నతిశయార్థ ముద్దిష్టము.

6. పూగర్భం బనుంగొల్మిలో (ఉ. 2–334)

ఇందు ఉదంతమగు తద్ధర్మార్థ విశేషణమునకు పొల్లు పరమయి నప్పుడును సుగాగమము ప్రాప్తించుట విలక్షణము.

7 నిందింపుచు (ఉ. 1–199) సంభ్రమింపుచున్న (ఉ. 2–198) పాలింపుచుండ (ఉ 3–30) వరింపుచుండిరి (ఉ. 4–19) చిత్తగింపుట (వ. వి. 1–3) ఒనరింపుచున్న (వ.వి. 1–7)

వీని యందలి పత్వాదేశము ఎఱిఁగదగినది.

నెఱసున్న మీఁది దగు ఆగమచకారమునకు దుక్కు పరమైనపుడు పకారము విభాషగా వచ్చుట కలదు. అనగా ప్రథమ పురుష బహువచనమున తద్ధర్మాదు లందు పకారము రాగా 'నిందింపుదు' రనియు, పకారము రానిచో 'నిందించుదు' రనియు రూపము లేర్పడును. దుగాగమము లాట్పురుఙ్ఙు పరమగునపుడే కలుగును. దుగాగము కలుగని సందర్భములలో – ముత్తు పరమగునపుడు ద్విరుక్తముకాని చకారమునకు 'ప' కారాదేశము గలదు. అనగా నిందింపుము. నిందింపఁడు మొదలగు రూపములు వచ్చును. కాని 'కాంతాజనంబు కుమున దాప్తు నిందింపుచు' [ఉ. (198, 199)], అను సందర్భములో పకారా దేశవిరహితముగ 'నిందించుచు' అని ప్రయోగించుటయే లెస్స. సూరన 'కళవళించుచు' (వ వి. 1–43) 'విలోకించుచు' (వ.వి. 2–2) మున్నగు కొన్ని తావుల 'పత్వ' విరహితముగనే ప్రయోగించియు పలుతావుల పత్వాదేశ మునే పాటించెను. ఇవి కవి బుద్ధిపూర్వకముగ చేసిన ప్రయోగములే అని పించును.

8. కూఁతురిని (ఉ. 5–5) ఈ యొక్కచోటనే సూరన యిట్లు ప్రయోగించెను. తక్కినచోట్ల కూఁతుంబలికెన్ (ఉ. 4–109) కూఁతున కొండనలేక (ఉ. 4–125) అను రూపములనే ప్రయో గించెను. సూరన 'కూఁతురిని' అను రూపమును అగ్రామ్యముగనే భావించి యుండవచ్చును.

9. చెవులు—చెవ్లు (వ.వి. 1–4)

"కుండిన పట్టణంబునను ఘో యనగా నొకవార్త చెవులకుం(?) బండువు సేయఁగా"

'చెవులకున్' అను అచ్చికపదమునడుమనున్న 'వు' వర్ణమునందలి ఉత్వము నకు లోపముచేసి 'చెవ్లకున్' అని పలికినగాని ఛందోగతి కావశ్యకమగు గణములు సిద్ధింపవు.

అచ్చికపదములలో ఇట్టి ఉత్వలోపము 'నలడర' లతో గూడిన వానికే బాహుళకముగ కలుగుచున్నది. తత్సమములలో తిక్కనగారి 'దృష్ట్ల' ఉన్నను అచ్చికపదములలో వకారముతోడి ఉత్వమునకు లోపము విశేషమే. నిజము నకు 'చెవ్‌లకున్' పండువు అనునప్పుడు చెవులకు పండువుగనే యున్నది కాని కఠోరముగాలేదు. శ్రుతికి హితవుగనే యున్నదికనుక సూరన దీని నాదరించెనేమో!

10 చెయిమరల్చు — చై మరల్చు (ఉ. 1–3) 'చెయ్‌మరల్చు' అని ఉచ్చారణ. ఇది సూరన కొడుకు నారన చేసిన ప్రయోగము. తండ్రి చేసిన పై ప్రయోగము (చెవ్లకున్) వంటిదే.

అచ్చికశబ్దములలో 'అయి' 'అవు' లకు ఐ ఔ లు వచ్చుట కలదు.

ఉదా.—లయిదు —ఐదు, వచ్చినవాఁడయి — వచ్చినవాఁడై, నాకయి—నాకై, పయి—పై మొదలగునవి. కాని 'అయి, కయి, పయి' మున్నగునవి సిద్ధ రూపములు. 'చెయి' సాధ్యరూపము. దీనికి సిద్ధరూపము చెయ్యి అక్కటాదులలోవలె జడ్డకు లోపము రాగా చెయి అను రూపము ఏర్పడినది. ఇట్టి సాధ్యరూపనులందు సయుతము 'అయి' కి మారుగా 'ఐ' వచ్చునా యనునది పరిశీలనార్హము. ఇంతకంటె 'చే సజాచు' మొదలగు ప్రయోగము లందువలె 'చే' శబ్దము గ్రహించి 'చే మరల్చు' అని సవరించుట లెస్స. కనుక మాయొద్ద నున్న కాగితపు వ్రాతప్రతి యందలి యీసవరణమే స్వీకరించితిమి.

మొత్తముమీద పై ప్రయోగములను పరిశీలింపగా నారనసూరన ప్రయోగములలో శబ్దలక్షణపు పోకముడి నించుకంత సడలించు పారస్యము కనిపింపకపోదు. వ్యావహారికపు పలుకుబడిని సుంతవలచిన వాడుగను కన్పట్టును.

'ఏలానిల సంవాసిత
వేలాతటములను నీకు వివరింపంగాఁ
జాలా వేడుక గల్గిన
నీ లాలిత మూర్తిఁదక్క నేలుముతన్వీ!' [వ.వి (4–100)]

వ్యావహారికపు పలుకుబడియందు 'చాలావేడుక' లేనివాడు 'చాలన్ వేడుక' యనియో 'చాలగవేడుక' యనియో ముడికోకముడిని మరింత బిగించుకొనును. ముడిబిగింపని సంస్కారము సూరనది.

తెలుగు పలుకుబడులు, లోకోక్తులు

లోక వ్యవహారమందలి పలుకుబడి ప్రసక్తి వచ్చెను గనుక సూరన ప్రయోగించిన తెలుగు జాతీయములను, లోకోక్తులను ప్రస్తావించుట సముచితము. భామహుడు పేర్కొన్న కవితాసామగ్రిలో 'లోకః' 'యుక్తిః' అనునవి లోక సంయోజన దృష్టిని సూచించునవే. దేశీయములైన పలుకుబడులను కావ్యములో సందర్భానుసారముగ పొదువుకొన్నప్పుడే కావ్యోక్తులు ప్రాణకళతో రాణించును. తిక్కనాదులు చూపిన త్రోవలు, పరచిన బాటలు అట్టివే.

సూరన సంస్కృతపదములు ప్రయోగించుటలో నెంతటి దిట్టయో తెలుగు పలుకుబడులు పొదువుటయందును అంతటి దిట్టయే.

ప్రాణము లెత్తుకొల్పు (ఉ. 2—67)	మంటమారి (ఉ. 2—125)
ప్రాణంబవై యుంటి ,,	పలుగాకి పిల్ల ,,
అక్కట పాలపావవు గదమ్మ (ఉ. 2—86)	కనుగల్గి యుండు ,,
తలమీఁదు వచ్చు (ఉ. 2—124)	చెవిఁబట్టి యీడ్చు కొనిచను (ఉ. 3—96)
మెడఁగట్టిరే ,,	ఈఁతలు మ్రోఁతలై తిరుగు (ఉ. 4—110)
మెడమీఁదఁ గత్తి వచ్చె ,,	కదల కింటిలోన (ఉ. 4—108)
గ్రుడ్లకొలఁదియయ్యె ,,	కాలిపై కాలిడి ,,
కాచి తిరుగుఁడు (ఉ. 2—125)	తందనాలఁ బాడు ,,
కాసు వీసమిచ్చు (ఉ. 4—108)	
గతిలేని నిర్వాకి ,,	
గణనంగొను నింటివాసముల్ (ఉ. 4—119)	
కానకకన్న యక్కన్య (ఉ. 5—5)	

విటులయొద్ద డబ్బుగుంజుకొను వెరవును వెలయాలితల్లి కూతును కుపదేశించు తిరుమంత్రపు తీరుగా సూరన సంతరించెను. పలుకుబడి తిక్కనను తలపించును.

'ఎడదువచ్చినప్పు డేఁగి కొంచెంబుగా
నిచ్చి ననుపు విటుని యిల్లు నొంపుఁ
జేది కొండు రబల చెవిలోని నీరు పై
నించు సిటుఁ గ్రమ్మరించినట్లు' [ఉ (1-117)]

శృంగారసంభావన

వేటకాండ్రు మృగములను వేటాడు విధము లనేకములు. అందు 'గంట వేట' యొకటి, ఇది లేళ్లను వేటాడుపద్ధతి. గోతములో నింపిన చిగుళ్లు వెదజల్లుచు లేళ్ల నాకర్షించి, దివ్వెలవెలుగు చూపి కార్చిచ్చు కవిసెనను వెరపు పుట్టించి, పెఱుగంటలు మ్రోగించి సంభ్రమము గొలిపి, అవిపదుపులై చెదరి పారు నప్పుడు వేటాడుపద్ధతి. 'Hunting in which lights and low bells are used'' అని ఈ వేటకు బ్రౌను నిఘంటు వివరణము.

గంటవేటను రూపకాలంకార నిబద్ధము చేసి సూరన మరునిచే కామి మృగముల వేటాడించిన తీరు తిలకింపుడు

'స్త్రీల నోయగంబ చిగురుగోతము, గన్నుఁ
గవయ దివియపిండు, గళరవంబ
ఘంటికారవంబుగాఁ గామి మృగముల
వెదకి మరుఁడు గంటవేఁట లాడె' [ఉ. (5-87)]

సూరన శిక్షణలో రాటుదేలి గడుసరియైన కంతుడు 'వనజభవు నంత వానిని నోరెత్తనీక వెఱపించినాడు [ఉ. (2-60)]. నోరెత్తలేకపోవుటకు కారణ మా వనజభవుని నోట నెలకొనియున్న జాణ వాణియే. తెలుగు జాతీయములలో ఇట్టి శ్లిష్టార్థస్ఫూర్తి చేమకూరవంటివారికిఁ చక్కఁగా అను సరణీయమయ్యెను.

ఉత్ప్రేక్షాద్యలంకారములలో స్త్రీని ప్రౌఢముగ వర్ణించిన సందర్భము లటుంచి, అలతి అలతి తెలుగుపలుకులలో అందముగా బొమ్మకట్టించు సూరన తీరు మెచ్చుకొల్పకమానదు. ఉదయనునకు పాతాళలోకమున లలిత యను కన్య ప్రత్యక్షమయ్యెను.

ఆమె '' మొగమున కెగసెడు బిగిచన్నుఁగవ వ్రేక
వడవడ వడఁకెడు నడుము'' బెడగు ప్రదర్శించినది,-(2-280)

సుందరీమణుల పిరుదులమీది గుంటలు [కూపికములు] పై తము సూరన చూపు తప్పించుకొనలేకపోయెను

వాసవదత్త నభివర్ణించి, యౌగందరాయణు డుదయనున కామెపై మోహము పుట్టించిన తీరు భావమోహనము. అందు 'కూపిక' వర్ణనము కూడ గలదు.

" మనసిజుఁ డవ్విలాసిని సమగ్రతనూవిభవంబు వేడ్కఁ జూ
చిన నృపకోటి నేయుతఱిఁ జేతివిరుల్ సరిపోయెనేని వీఁ
కునఁ బిఱుఁదెక్కి పుచ్చుకొను క్రొమ్ముడిపూ, లపు డంగుటంబు లూఁ
దిన యెడలున్న విప్పుడు సుధీవర! కూపక కైతవంబునన్."[ఉ.(4–12)]

వాసవదత్తపై మరులుగొన్న మహిపతులపై దాడిచేయు మరుడు తనచేతిలోని అలరమ్ములు చాలకపోవుటచే ఆమె కొప్పులోని పూ లందుకొనుటకై పిరుదులపై కాలిబొటనవ్రేళ్లు మోపినతావుల గుంట లేర్పడెనట ఆ గుంటలే కూపికములని కవి సంభావన చిత్ర శిల్పివలె భావుకనేత్రములకు బొమ్మకట్టించు నేర్పు సూరనది. వడ్డాది పాపయ్యగారి వర్ణచిత్రములకు వలసినంతవిషయ మీ గ్రంథమున నున్నది.

ఉదయనునకు ధర్మపత్ని కానున్న వాసవదత్త పిరిదిమీాది పల్లపు తావులు యౌగంధరాయణునివంటి మహామంత్రి వర్ణించి చెప్పుటలోని యౌచిత్యమువూట యటుంచి సూరన 'శృంగార' భావనా ప్రపంచ సహస్ర రేఖావిజృంభణము'ను మాత్రము మెచ్చుకొనక తీరదు.

'నిధువనవిహారము యౌవనానోకహఫల' మనియు, 'సంసార సుఖైక సార' మనియు సిద్ధాంతీకరించి 'మదనాహవ పారదృశ్వ'లను సమ్మానించిన సరసుడు సూరన.

దేవస్మిత కోడెవయసులోనున్న తనమగనిని 'రాగమంజరు'లైన పెరపడుచులు తమ 'వయః పాదముతో' నెచ్చట బిగియ బట్టుదురో యని తల్లడ మందెను (5–13). వివేక శాలినియైన అట్టి పతివ్రతను ప్రశంసా పాత్ర

ముగ చిత్రించిన సూరన పతివ్రతా ధర్మమునకు పట్టముగట్టినా డనిపించును. పతివ్రతయనగా మగనినేరములను ఓర్పుతో భరించు సిబ్బితికత్తెయనికాక నేర్పుతో వానిని సరిదిద్దు జాణయని చూపుటకే దేవస్మిత పాత్రను సూరన దిద్ది తీర్చెను. నర్మసచివుడు వాసవదత్తకు చెప్పిన దేవస్మితా రూపిణుల కథలు రెండింటను ఏక పురుషనిష్ఠమగు స్త్రీ యనురాగమునకే ధర్మ పట్టాభిషేకము జరిగెను. దేవస్మితవలె రూపిణి కులసతి కాకున్నను కులసతి కంటె మిన్నగా ఆమె లోహజంఘుడను పేదపాఱున కొక్కనికే మనసిచ్చి, వెలయాలికి సహజమైన కాసుపిచ్చి ఆమె దిగద్రావిన స్వచ్ఛప్రేమైకజీవిని. ఇట్టి భావ సంస్కారమును ప్రసంగమొనర్పుటలో సూరన గుణాఢ్య సోమదేవులకు క్రొత్త మెరుగులు దిద్దినవాడయ్యెను.

గానకళాభినివేశము

సూరన జీవించియున్న కాలము రాయల స్వర్ణయుగము నంటియున్నది. నాటి కావ్యకళావైభవము, గానకళాది వైభవము అతని నెంతగనో ఆకర్షించి యుండును. రాయలు దివంగతుడైన పిదప నాతని అల్లుడగు రామదేవ రాయలకాలములో రామయామాత్యుడు స్వరమేళకళానిధి యను సంగీతశాస్త్ర గ్రంథమును రచించెను. సూరననాటికి సంగీత గ్రంథ ప్రసూతికై ఆ కాలపు శాస్త్రకారులు పురుటినొప్పులు పడుచుండిరి. కవులు కేవలకావ్యకళ యందే కాక సంగీతాది కళలయందును అతిమాత్రమగు కృషి సల్పుచుండిరి. కృష్ణరాయడు స్వయముగా వీణావాదన కుశలుడు గదా ! రామయామాత్యుడు 'బయకార రామయ్య' యను ప్రసిద్ధ నామముతో గౌరవింపబడెను గదా ! ఈ నడిమి కాలములోనున్న సూరన కావ్యకళతోపాటు సంగీత కళనుకూడ ఉపాసించియుండుట అబ్బురముకాదు. సంగీతశాస్త్ర రహస్యములు నాట్య శాస్త్రము, సంగీత రత్నాకరము, సంగీత పారిజాతము మున్నగు గ్రంథముల నుండి గ్రహించి కవులు సందర్భోచితముగ వానిని కావ్యకథయందు నిక్షేపించు టయు గలదు. సూరనసయితము మాయలవాటున కపవాదము కాజాలడు. ఉదయనుడు 'గేయసత్కళల'యందు ప్రసిద్ధుడట. 'విపంచీగాన ప్రపంచ పాండిత్య'మహితు డట (4–54, 55). ధాతుమాతువులలో ధాతువును గేయమనియు నందురు. "గేయం ధాతు రత్యభిధీయతే" స్వరరూపమైన 'వర్ణమెట్టు' ధాతువు ఉదయను డిట్టి గేయధాతునిష్ణాతుడు.

వాసవదత్త యుదయను నొద్ద గాత్రపాటవ మభ్యసించిన సందర్భము సూరనార్యుని గాన కళాభిరతిని బయల్పరుచుచున్నది

శ్రుతి, దానికి కలుగు ఉత్కర్షాపకర్షలు, సప్తస్వరములు, ఆరోహణావరోహణములు, మూర్ఛనావ్యంజనములు, త్రివిధస్థాయిభేదములు, మార్గదేశి రాగములు, గమకములు మొదలుగాగల సర్వగాన కళాప్రపంచమును ఒక్క సీసములో నొదిగించి, సూరన సందర్భోచితముగ ప్రస్తావించెను

"సీ. శ్రుతికి నుత్కర్షంబు చూపుసారస్యంబు, అపకర్ష మొనరించు నందములును,
స్వరములేడులు యథాస్థలముల నవరించి, యాహానారోహావరోహ సరణి
ముక్తైకు నేర్పులు, మూర్ఛనావ్యంజనోదారతలు, విభిన్నతారమధ్య మంద్ర
సమానముల్, మార్గముల్ మొదలిరాగములు మున్నూఁదిరెంటి కదలికలును,
వాని మిత్రంబులును దేశవైఖరులును నిర్విశేషంబుగా నేర్చె స్వప్న తనూజ
పార్థివాగ్రణిచే గాత్రపాటవంబు సిద్ధవిద్యాధరామరశ్రేణి పొగడ "

[ఉ. (4-65)]

వాసవదత్త ఉదయనునొద్ద నేర్చుకొనదలచినది గానాదికము. వాద్య వాదన కౌశలమునకు గాత్రపాటవము తోడైన బంగారమునకు తావి అబ్బినట్లే. గానములో గాత్ర విద్యకు వలసిన శాస్త్రసామగ్రి పద్యములో వివరింపబడెను గాత్రమునకు నాదము ప్రాణము నాదమువలన శ్రుతి, శ్రుతివలన స్వరము, స్వరమువలన రాగము. జనులచిత్తమును రంజింపజేయునది రాగము. "రంజకో జన చిత్తానాం స రాగః కథితో బుధైః" (సంగీతపారిజాతము)

అతిమందమైన దశ మొదలుగా అత్యుచ్చమైన దశవరకుగల నాదము అరువదియారు విధములు. ఇందు మొదటి ఇరువదిరెండు మంద్రములు, తరువాతి ఇరువదిరెండు మధ్యములు, తక్కినవి తారనాదములు ఒక్కొక భాగమందలి ఇరువదిరెండు నాదములును శ్రుతులనియే వ్యవహరింపబడును. శ్రుతికి ఉత్కర్ష తారస్థాయి. అపకర్ష మంద్రస్థాయి ఉత్కర్షాపకర్షలకు మధ్యదశ మధ్యస్థాయి. మంద్రశ్రుతులు హృదయమునుండి బయలు వెడలి కంఠమున మధ్య శ్రుతులై శిరః స్థానమున తారశ్రుతు లగుచున్నవి.

''మంద్రోహృ న్మధ్యమః కంఠః శిరస్తారక సంజ్ఞికమ్'' అని లక్షణము. శ్రుతి కేవల నాదమయ మగుటచే దానికి రంజకమైన వ్యంజనాక్షరమును చేర్చి పలుకుటవలన స్వర మేర్పడుచున్నది. [illegible] ఆరు స్వరములకు షడ్జము ముందు నిలిచి 'స రి గ మ ప ద ని' స్వరము లే డగుచున్నవి.

'' ఏతే షడ్జాదయ స్సప్తస్వరాః శుద్ధాః ప్రకీర్తితాః ''

—స్వరమేళ కళానిధి

శుద్ధములైన యీ స్వరము లేడింటిని యథాస్థానములలో సవరించుట యనగా వానివాని శ్రుతి సంఖ్యాస్థానములలో నిలుపుట. షడ్జము నాలుగవ శ్రుతి యందును, ఋషభము ఏడవ శ్రుతియందును, గాంధారము తొమ్మిదవ శ్రుతియందును, మధ్యమము పదమూడవ శ్రుతియందును, పంచమము పదు నేడవ శ్రుతియందును, దైవతము ఇరువదియవ శ్రుతియందును, నిషాదము ఇరు వదిరెండవ శ్రుతియందును కలుగును. కనుక శ్రుతులను నియత సంఖ్యాస్థాన మున నిలుపుటచే స్వరము లేడును యథాస్థాన నిర్దిష్టము లగుచున్నవి. ఈ యంశము స్వరమేళకళానిధికంటె ప్రాచీనమగు సంగీతరత్నాకరాదులయందును చెప్పబడినది. కాలక్రమమున వివిధస్వరములకు వీణామెట్లలోని ద్వాదశ స్థాన ములం దెట్లెట్లు తేర్పడునో వివరించు 'శ్రుతివీణాసాధకము' కూడ నేర్పడినది.

సప్తస్వరముల యొక్క ఆరోహణావరోహణములే మూర్ఛన. సరిగమ పదని— యని స్వరములను క్రమముగా నధిరోహించుటయు, నిదపమగరిస— యని క్రమముగా నవరోహించుటయు సమాహారరూపమున జరుపుచు శ్రోతృ సమ్మోహనస్థితిని కలిగించుటకే మూర్ఛన మని పేరు.

'' క్రమాత్ స్వరాణాం సప్తానా మారోహశ్చావరోహణమ్
మూర్ఛ నేత్యుచ్యతే తాస్తు ప్రతిమేళంచ సప్తధా ''

—చతుర్దండి ప్రకాశిక

మూర్ఛనలు వ్యంజించు నుదారత మూర్ఛనావ్యంజనోదారత యని చెప్పవచ్చును. ఇచ్చట వ్యంజన శబ్దమునకు 'ధ్వనింపజేయుట' యని ఆలంకారికమైన యర్థము. అట్లుగాక 'మూర్ఛనావ్యంజనోదారత' లను సమాసమునకు 'మూర్ఛనయొక్క ఉదారతయును, వ్యంజనము యొక్క ఉదారతయు' నని విగ్రహము చెప్పవచ్చును. అప్పుడు 'వ్యంజన' మనగా నేమై యుండును ? వ్యంజన మనునది తంత్రీవాద్య సంబంధమగు పరిభాషా పదముగా కన

బడుచున్నది నాట్యశాస్త్రములో వాద్యకరణాశ్రయములగు ధాతువులు నాలుగింటిలో వ్యంజనముకూడ నొకటిగా చెప్పబడినది *

వాద్యకరణాశ్రయములగు ధాతువులివి—1 విస్తారము 2. వ్యంజనము 3. కరణము 4 ఆవిద్ధము. వీనిలో 'వ్యంజనధాతువు' వీణావాద్యమున నుపయోగింపబడును పదివిధములుగా విభజింపబడినది అవి యివి. 1 కలము 2. తలము 3 నిష్కోటితము 4. ఉన్మృష్టము 5 రేఫము 6. అవకృష్టము 7. పుష్పము 8. అనుస్వరితము 9. బిందువు 10 అనుబంధము ఏయే వ్రేళ్లతో వీణెతీగెల నెట్లెట్లు మీటవలెనో వివరించు పద్ధతులే యీ దశవిధవ్యంజన ధాతువులుగా వివరింపబడినవి.

ఉదయనోదయమందలి పై పద్యములో మూర్ఛనతోపాటు చెప్పబడిన 'వ్యంజనము' వీణావాద్య సంబంధమగు 'వ్యంజనధాతు' వని చెప్పుటే సముచితము. వాసవదత్త ఉదయనునొద్ద నేర్వవలసినది వీణాగాన విశేషమే కదా! మీదు మిక్కిలి ఉదయనుడు 'విపంచీ గానప్రపంచ పండితు' డనియు చెప్పబడెను (ఉ. 4–55).

కనుక 'వ్యంజన' శబ్దము శాస్త్ర పరిభాషనుండి సూరన గ్రహించెననునది స్పష్టము.

'మార్గముల్ మొదలి రాగములు' అనగా ప్రాచీనములైన మార్గరాగములనియు, దేశనైఖరు లనగా దేశిరాగములనియు భావము

మార్గములో మొదలిరాగములు ముప్పది రెండని సూరన ప్రాచీనరాగ సంఖ్యానిర్దేశము చేసెను. శార్ఙ్గదేవుడు 264 రాగములను పేర్కొనెను గాని వాని ప్రయోగ ప్రచారములు వెంకటమఖి శంకించెను మతంగమున్యాదులు ఇరువదిరాగములను పేర్కొనిరి మరి సూరన పేర్కొనిన ముప్పదిరెండు మొదటి రాగము లేవై యుండును? శార్ఙ్గదేవుడు పేర్కొనిన రాగరాగిణు లగునా? కావచ్చును.

* నాట్యశాస్త్రము – 29వ, అధ్యాయము, డా పి. యస్. ఆర్. అప్పారావుగారి 'గుప్తభావప్రకాశికా సహితము' P 784

రాగాభినయ విశేషములను వివరించుచు అతడు ఎనిమిది రాగములను, ఇరువదినాలుగు రాగిణులను పేర్కొనెను. రాగములు ఎనిమిది పురుషరాగము లనియు, రాగిణులు ఇరువదినాలుగు స్త్రీరాగములనియు, రాగములందు స్త్రీ పుం విభాగ మేర్పరచెను. ఒక్కొక్క పుంపరాగమునకు మూడేసి స్త్రీ రాగములుగా కన్పట్టుచున్న ఆ క్రిందివి పురుషరాగములు

'భూపాలో భైరవ శ్చైవ శ్రీరాగో రాగపంజరః'

శ్లో 103*

వసంతో మాలవశ్చైవ బంగాళో నాటక స్తథా
అష్టౌ రాగా ఇమే ధీరైః పురుషా ఇతి సమ్మతా

శ్లో 404*

పురుష — స్త్రీరాగ సంబంధ మీ క్రిందితీరున వ్యాచింపబడినది.

పురుషరాగములు	స్త్రీ రాగములు	పురుషరాగములు	స్త్రీ రాగములు
1 భూపాల	1 వెళావళి	5 వసంత	13 రామక్రియ
	2 మలహరి		14 వరాళి
	3 శౌళి		15 కౌశిక
2 భైరవ	4 దేవక్రియ	6 మాలవ—	16 గుండక్రియ
	5 మేఘరంజి		17 గూర్జరి
	6 కురంజి		18 గౌళ
3 శ్రీరాగ	7 హిందోళి	7. బంగాళ	19 ధన్యాసి
	8 మాహూరి		20 కాంభోజి
	9 బర్లా		21 కన్నడ గౌళ
4 రాగపంజర	10 శంకరాభరణ	8 నాట	22 నారాయణ గౌళ
	11 దేశి		23 దేశాక్షి
	12 లలిత		24 ఆహరి

ఇట్లు పురుష స్త్రీ రాగములు మొత్తము 32 [8+24]

సూరన 'మార్గములన్ మొదలి రాగములు ముప్పదిరెండు' అనునప్పుడు వీనినే దృష్టియం దుంచుకొనె ననిపించును.

'Natya Sastra Sangraha'(Vol I-pp from 336 to 342) Edited by Sri K. Vasudeva Sastry & Sri G Nagaraja Rao, T M S S Library Tanjavur Publication 1979 (Second Edn) Madras Govt Oriental Series No LXI

ఇవికాక ఉపరాగములు పదునెనిమిది కలవని రాగాభినయ సందర్భమునందే పై గ్రంథమునందు పేర్కొనబడినవి అవి ఉపరాగములు కనుక ప్రధానముగు రాగముల సంఖ్యతో వానిని సూరన చేర్పలేదేమో!

సూరన దేశిరాగముల సంఖ్య పేర్కొనలేదు గనుక వివాదములేదు. దేశిరాగ భేదమైన రాగాంగరాగాదులు శుద్ధవికృతి స్వర ప్రస్తారముచే డెబ్బది రెండు విధములుగా వెంకటమఖి నాటికి రూపు సంతరించుకొన్నవి ఇందు వెంకటమఖి కృషి అపూర్వము వెంకటమఖికంటె రామామాత్యుడు పూర్వుడు రామామాత్యుని నాటికి ప్రచురమైయున్న రాగస్వరూపము సూరన దృష్టియం దుండును

రాగముల కదలికలను వాని మిశ్రములను కూడ సూరన ప్రస్తావించెను.

శ్రోతృచిత్తమునకు సుఖావహముగ స్వరమును కంపింపజేయుటయే కదలిక. ఇట్టి కదలికకే శాస్త్ర పరిభాషయందు 'గమక' మనిపేరు.

'స్వరస్య కంపో గమకః శ్రోతృచిత్తసుఖావహః'

—సంగీత రత్నాకరము

'స్వీయస్థానశ్రుతిగతమైన నాదచ్ఛాయ అన్యస్థానశ్రుతిగతమైన నాదచ్ఛాయను పొందజేయుటయే గమక' మని చతుర్దండిప్రకాశిక.

తిరుపము, స్ఫురితము మొదలుగా మిశ్రితము వరకుగల గమకముల సంఖ్య పదునైదనియు పేర్కొనబడియున్నది.

'వాని మిశ్రము' అనగా గమక మిశ్రములనియే భావింపవలెను. పదునైదు విధములగు గమకములలో అవాంతరభేదముచే రవ, ఖండింపు, ఎక్కుజారు, దిగుజారు, ఒదిగింపు, ఒరయిక మొదలగునవియు గలవు. మిశ్రిత గమకము రెండుమూడితరగమకములు కలిసి యేర్పడుచున్నది. ఈ విధముగ గమకములకు మిశ్రగమకము లేర్పడుటయు గలదు. వీణావాదనమందు కాలక్రమమున గమక సంజ్ఞానియమ విధానముకూడ సలక్షణముగా విస్తరించినది.

మొత్తముమీద సంగీతలక్షణమునకు సంబంధించిన యీ పద్యము సూరనకు గల శాస్త్రాభినివేశము చెప్పక చెప్పుచున్నది.

ఈ పద్యవిషయములు కొన్ని మాత్రము, తాళప్రతి ప్రతిలోను ప్రాతప్రతులందేను దుర్బోధముగ నున్నవి 'వ్యంజనోదారతలు' మొదలగు దశములు ఇంకను పరిష్కరణ సాపేక్షములుగనే కన్పట్టుచున్నవి

సూరన నాటికి 'స్వరమేళకళానిధి' 'చతుర్దండిప్రకాశి' కా వచ్చు అర్వాచీన లక్షణ గ్రంథములు సిద్ధముగా లేకపోవచ్చును లక్షణముననుసరించి లక్ష్యము నాశ్రయించవలయునను నియమము గాక సూరన చూపిన లక్ష్యములను పరిశీలించి సంగీత లక్షణాంశములను నిర్ణయించుకొన వలయును. ప్రాచీనములగు నాట్యశాస్త్ర సంగీతరత్నాకరాది గ్రంథములు పరిశీలింపదగినవి కదా

జ్యోతిశ్శాస్త్ర విచారము

కథాసందర్భము ననుసరించి నాయికావర్ణనలో ఉపమాన పరికరములను గ్రహాగమన విశేషములందే గ్రహించుట సూరన నిపుణతయందు గలదు. నాయిక యొక్క కుచద్వయము మధ్యము క్రింద నాగవలి కుంభరాశివలెను నిర్భయముగానున్న రాహుగ్రహము తలంచుచుండెను ఇట్టి రాహువనగా సింహరాశినుండి మీనరాశికి వచ్చు చంద్రుని నిమిత్తము మీదుమిక్కిలి నొరయునట్టి రాహువు రాహువుచే చంద్రగ్రహణము చంద్రుడు సింహరాశినుండి మీన రాశికి వచ్చినప్పుడు జరుగునా ? పరిశీలనార్హమగు జ్యోతిశ్శాస్త్ర గ్రహాగమన విశేషము ఉపమాన పరికరముగా స్వీకరింపబడినది.

" ఒదవిన కింక సింహమునసుండి రయుంబున మీనరాశితోఁ
గదిసినయట్టి యుత్తముని గాదిలిపట్టిపయిన్ గమించు స
మ్మదమునఁ గుంభరాశినడుమన్ నడుకొత్తిన రాహువో యనన్
మదవతి కాకుచద్వితయి మధ్యమ మూరు దనర్చెఁ జూడఁగన్ "

(ఉ. 4–17)

శాస్త్రవిచారమున కాలంకారికమర్యాదతోడైన సందర్భ మిది.

ఛందో z విమానము

సూరన సామాన్యచ్ఛందములపై మక్కువ కలవాడే కాని విశేషచ్ఛంద ములపై మక్కువకలవాడు కాడు. గ్రంథకథాభాగమందంతటిలోను అతడు ప్రయోగించిన విశేషచ్ఛందము మానిని యొక్కటియే (ఉ. 3–11)

అదియును జమదగ్న్యాశ్రమ వర్ణన సందర్భమునందు మాత్రమే నన్నె చోడుడు కణ్వాశ్రమ వర్ణన మొనర్చిన సందర్భము సూరనను ముగ్ధు నొనర్చి యుండును. కణ్వాశ్రమమును దుష్యంతుడు దర్శించినట్లే జమదగ్న్యాశ్రమమును సహస్రానీకుడును దర్శించెను దుష్యంతు డచ్చట శకుంతలను చూడగలిగినట్లే సహస్రసానీకు డచ్చట మృగావతిని చూడగలిగెను. ఉభయత్ర కలిగిన లాభము మానినీ సందర్భమే కనుక మానినీ వృత్తము సమాదర ణీయమయ్యెను ఇది వృత్తౌచిత్యము

మానిని. ఏచి తనర్చి తలిర్చిన క్రొవ్వుల నిమ్మగు రావుల జొంపములం
బూచిన మంచి యశోకములన్ సురపొన్నలఁ బొన్నల గేదఁగులం
గాచి బెడంగుగఁ బండిన యామహకారములం గదళీతతులం
జూచుచు వీనుల కింపెసఁగన్ వినుచున్ శుకకోకిలసుస్వరముల్
(భా.ఆ. 4–20)

మానిని. వేడుకఁ జూచె నృపాలుఁడు నాలుగు వేదములం బరిపాటి మెయిం
బాడి పదక్రమరీతుల సుస్వర పాఠముతో మునినందనులం
గూడి గుణించుచుఁ బండి బెడంగగు కోవుల మోవుల మావులపై
నీడల నాడెడు కీరవనప్రియ నీలగళంబుల శారికలన్
(ఉ. 3–10)

ఈ యొక్క సందర్భము తప్ప సూరన విశేషచ్ఛందము వాడిన సందర్భమే లేదు. యతిమైత్రి 13వ అక్షరమునందు మాత్రమే పాటించి, నన్నయనే యనుసరించెను.

సూరనకుమారుడగు నారన కృతిపతివంశావతారవర్ణనములో కోనమాంబను గూర్చి 'సుగంధి' వృత్తము నొకతావునను (1–64) ఆశ్వాసాంత పద్యములలో 'స్రగ్విణి'ని రెండుతావులను (1–203) (2– 354) మిగిలిన యాశ్వాసాంత పద్యములలో 'పంచచామరము'ను రెండుతావులను (3–124) (4–189) 'మాలిని' నొక్కతావునను (5–147) ప్రయోగించెను.

సూరన ఛందోభిమానము మాత్రము సాధారణచ్ఛందములందే ప్రవస రించెనని నిస్సందేహముగ చెప్పవచ్చును.

సామాన్య చ్ఛందములందును ఉత్పలచంపకమాలా మత్తేభశార్దూల విక్రీడిత వృత్తములను 411 ప్రయోగింపగా దేశిచ్ఛందములైన కందము,

సీసము, తేటగీతి, ఆటవెలదులను 453 వరకు ప్రయోగించెను. వృత్తములలో మత్తేభ శార్దూలములకంటె ఉత్పలచంపకములకే అధికప్రాధాన్య మిచ్చెను. మత్తేభశార్దూలముల కున్నంత సంస్కృతవాసన ఉత్పలచంపకముల కుండదు. ఈ రహస్యము పంప నన్నయలే తొలుదొల్త గుర్తించి తమ భారతరచనలో ఛందోమార్గములను నిర్మించిరి. సూరన వానిని గుర్తించినట్లు తోచును. దేశిచ్ఛందములలో సూరన కందమును మిక్కిలియు సభ్యసించెను. గ్రంథ మందలి ఇతర పద్యసంఖ్యకంటె కందపద్యసంఖ్యయే (206) అధికము. దీనితరువాత ప్రాధాన్యము వహించినది ఉత్పలమాలా పద్యసంఖ్య (185). ఛందఃప్రవాహమును తెలుగుపాలమునకు మళ్లించు తీరు సూరన గుర్తించె ననుట కిది యొక నిదర్శనము.

ఛందో వ్యాయామములకు సంబంధించిన బంధ గర్భ చిత్ర కవితలు సూరనకు నంతయును రుచింపవనుటకు గ్రంథమే ప్రత్యక్షసాక్ష్యము. ముద్దు పలుకులు వలచిన ముక్కుతిమ్మనకూడ బంధగర్భ కవితా వ్యామోహమును చంపు కొనలేక పోయెను. సూరన భావనాప్రౌఢి కిచ్చిన ప్రాధాన్యము ఛందశ్చ మత్కృతుల కియ్యలేదు ఛందశ్శిల్పతత్త్వ మాయునకు తెలియనిది కాదు.

ఈ గ్రంథమున ఒండురెండుతావుల అరసున్నలేని పదములతో అరసున్న గల పదములకు ప్రాసస్థానమున మైత్రికలదు. సాధురేఫ శకటరేఫములకును ప్రాసమైత్రి పాటించుట కలదు. యతి భంగములు వాటిల్లిన తావులును గలవు. కుప్పతిప్పలుగానున్న వ్రాత తప్పులలో కవి బుద్ధిపూర్వకముగ వేనిని ప్రయోగించెనో వ్రేలెత్తి చూపుట కష్టము. కవిదోషమై యుండ దనిపించిన తావుల నట్టివి ముద్రితప్రతియందు పరిష్కరింపబడినవి. మాతృకా స్వరూప మధస్సూచికలలో చూపబడినది.

ఒక్కమాటలో చెప్పవలెనన్న సూరన ఛందస్సును భావవాహికగా నుపయోగించెనే కాని, భావమును ఛందోవాహికగా నుపయోగింపలేదు. ఛందస్తత్త్వమెరిగిన సత్కవిలక్షణ మిదియేకదా!

రచనా ప్రాగల్భ్యము

రచనా ప్రగల్భత యనునది కేవల పద్యశిల్పమునుబట్టి కాని, శయ్యా సౌభాగ్యమును బట్టి కాని నిర్ణయింపవీలుగానిది. కావ్య మాద్యంత మే రసమును

పర్యవసింపజేయునో దానికి పోషకములుగనే సర్వకావ్యాంశములు పొందుపడవలెను శృంగారప్రధానమయిన ఉదయనోదయ ప్రబంధము తదనుపోషక రచనా రీతిని పొందుపఱిచినదే సార్థకమగును. సూరన పద్యశిల్పనిష్ణాతుడే. పదాన్వయమైత్రీరూపమైన శయ్యాసౌభాగ్యము పుష్కలముగా నున్నవాడే. పద్యముల ఎత్తుగడలే యతని ప్రౌఢిని వక్కాణించును.

1. శ్రుతి గాంధములుగా వినంబడిన [ఉ. 3–67]
2 హేలాభంగి వినంగవచ్చె [ఉ 3 68]
3. నయిదోడుల్ శితికంఠకంఠసుషమా [ఉ. 2- 317]
4 ఘనమూలత్వ జిసార్వభౌమము [ఉ. 2 -170]
5. సవిత్రప్రాజ్యకరావళీఘటితవేశంతంబు [ఉ 3- 39]
6. చదిధాత్వర్థము నీకుసార్థమగుటన్ [ఉ. 2–72]
7. అతఁడేకాగ్రమనస్కుడై కని మె [ఉ. 4–70]

ఏకాగ్రమనస్కతతో కాంచిన ఇట్టి పద్య సందర్భము లెన్నేని కానబడును.

కథాకథన నందును తనకు చాతుర్యము గలదను నాత్మ విశ్వాసము సూరనకు కలదు. వసంతకుడు చెప్పిన రూపిణికథచే వాసవదత్త యొక్క 'ఆనన విధు బింబము నవవిలాసుధారసధారలతో' తోగెనట. (4--158) శ్రోతలను "పరిహాస కథా కథన రంజితాత్ము"ల గావించు శక్తి తనకు కలదని సూరనకు దృఢప్రత్యయము. దేవస్మితాకథాంతమున అట్లు "కథ మధుర వచోగుంఫనముగఁ జెప్పుటయును" అని ఉదయన వాసవదత్తలు ఆత్మల ననురాగ రసాబ్ధి నోలలాడిరట (5–64) అంగిరసమగు శృంగార మున కంగములుగా నడచిన కథల పరమార్థము నాయికానాయకుల ననురాగరసాబ్ధి నోలలాడించుటేకదా!

కథాకథన చతురత కిది తార్కాణ.

ఉదయనునకు వైతాళికులు పాడిన మేలుకొలుపులు "ప్రగల్భ చాటుతర వాక్యారంభ గంభీరగుంభనము" (5–100) తో నొప్పారె నని సూరన తనకు దానే యోగ్యతాపత్ర మిచ్చుకొనెను. కొంతవర కిది ఆత్మజ్ఞాని లక్షణము. స్తోత్ర పాఠకులు పాడిన పద్యములు (5 ఆ 91 నుండి 99 వరకు) వాక్యారంభగాంభీర్య గుంభితములై రచనాభావనా ప్రాగల్భ్యమునకు నిదర్శనములుగనే యున్నవి.

"జననాథోత్తమ నిద్రమేల్కొనుము! దోస్స్తంభంబు విశ్వంభరా
వనజాతాక్షికిఁ గేళి సౌఖ్యముగ నిర్వర్తింపు! శేషానిలా
శన దిగ్వారణగోత్రశైలములపన్ సంధింపు మానందమున్!
దిననాథారుణ దీప్తిపుంజ మిదిగో దీపించెఁ బూర్వాద్రిపై. [ఉ. 5–92]

ప్రౌఢభావనాపరిపుష్టములైన ఇట్టి పద్యములలో అటనట వాక్యాన్వయము కొంత క్లిష్టమై భావవ్యక్తికి బాధకముగ నున్నప్పటికిని రసికులకు కొండొకయెడ ఔచితీశంకయు కలుగకపోదు.

కొన్ని శంకాసంగతులు

జను నిద్రాసుఖఖేలనాపరవశుం దీక్షించె రే ఖండితాం
గనయుం బోలె రమావధూటి కడువేడ్కం గూడి వర్తించె నె
వ్వనితో నా హిమరోచి పశ్చిమదిశావ్యాలంబియై పోవఁగా
జననాథోత్తమ చేరె లక్ష్మి యిదె భాస్వత్తావకాబ్జాస్యమున్. [ఉ 5–94]

'నిద్రాసుఖక్రీడయందు పారవశ్య మనుభవించు లౌకికజీవి కనులు విచ్చి కమలాప్తుని చూచినాడు. రాత్రివేళ ఖండితనాయికవలె లక్ష్మీదేవి పరమాసక్తితో చంద్రునిగూడి వర్తించినది. ఆ చంద్రుడు పడమటి దిక్కునకు వాలిపోగా లక్ష్మి — ఓ రాజా! — నీ ముఖ పద్మమును చేరినది'. రాజు మొగము పద్మము వలె నున్నదనియు, లక్ష్మి పద్మాలయ యగుట రాజుయొక్క ముఖమనెడు పద్మమును చేరినదనియు, రాజు ముఖము తత్కారణముగా లక్ష్మీకళతో శోభిల్లుచున్న దనియు భావమోహనమైన అర్థము సిద్ధించుచున్నది. బాగుగనే యున్నది కాని లక్ష్మీదేవి తన సోదరుడగు చంద్రునితో లోకవిరుద్ధమగు వేడుకతో వర్తించె నను నపార్థ దోషము కలుగుచున్నది గదా! 'వేడ్క యనగా సోదరీసోదరులకు సహజమైన సౌభ్రాత్రపు వేడ్కయని యేల భావింపరాదు?' అను సంప్రశ్నము లేకపోలేదు కాని లక్ష్మీదేవికి ఉపమానముగా నున్న ఖండితాంగన మాటయేమి? ఖండితాంగన శృంగారనాయికలలో ప్రసిద్ధురాలు గదా! పోనీ 'ఖండితాంగన'ను రమావధూటి కుపమానముగా గ్రహింపక, 'రే ఖండితాంగనయుం బోలె' అనుభాగమును ప్రత్యేక వాక్యముగా గ్రహింపరాదా? అప్పుడు "రాత్రి యను స్త్రీ ఖండితాంగనను పోలియున్నదని చెప్పవచ్చునుగదా!" అనవచ్చును. 'రే ఖండితాంగననుం బోలె' నని యున్నచో పోలు ధాతువును భూతకాలిక సమాపక క్రియగా గ్రహించి

వాక్యసమాప్తి భావింపవచ్చును కాని 'అంగనయుంబోలె' నని యున్నది కనుక అసంపూర్ణవాక్యార్థమే ద్యోతకమగును 'రమావధూటి నిశాకాంతుడగు చంద్రుని గూడి వేడుకతో నర్తించుచున్నది కనుక నిశాకాంత (రే) ఖండితాంగనయైనది' అని చెప్పచో కారణము కంటె కార్యమే ముందు జరిగెనను వ్యుత్క్రమ మేర్పడును. అట్లుకాక 'రేయి ఖండితాంగన యగుటకు హేతువు — నిద్రాసుఖకేలనా పరవశుడై యెపుడు సూర్యుని దర్శించుటకై నిశాసుఖ ముజ్జగించుటయే' యని సమాధానింతమా? నిశాసతికి అన్యకాంతాసంసర్గముగల చంద్రునితోడి వియోగము ఖండితాంగనాలక్షణ మాపాదించును గాని పరులతోడి వియోగ మాలక్షణము నెట్లాపాదించును? ఇట్టి ప్రశ్న పరంపర కనిసమయౌచిత్య దృష్టివలన కలుగును. వైతాళికులు రాజు నుద్దేశించి "నిను నిద్రాసుఖకేలనా పరవశున్ వీక్షించె రే ఖండితాంగన యుంబోలె" అని యున్నచో ఆ రాజచంద్రుడు నిద్రాదేవితో సుఖించుచున్నాడు కనుక నిశాకాంత (రే) ఖండితాంగనను పోలియున్నదని చెప్పకొనవచ్చును. మూలప్రతియందట్లు లేదే! కనుక ఔచితీశంక కవకాశ మేర్పడినది.

మరి 'అబ్జాస్య' మనవలెనా? 'ఆస్యాబ్జ' మనవలెనా?" యను నంశము వ్యాకరణాంశములందు చర్చింపబడినది (పుట ౮౭)

సూరన కథా కథనమునందును నొక యసంగతి కానబడుచున్నది.

సహస్రానీకునకు మృగావతీ వృత్తాంతము తొలుదొల్త తెలిపిన పున్నెము పురందరునిది (1–153) సుధర్మసభయందా వృత్తాంతమును వీనులార వినివచ్చి మృగావతిపై మరులుగొని, విరహవేదన ననుభవించు సహస్రానీకు నొద్దకు నారదుడు విచ్చేసెను. మృగావతి కద దాదాపు 186 పద్యగద్యములలో గుక్కత్రిప్పకొనకుండ నారదు డుపన్యసించెను. సూరన నారదు నిందుకే సృష్టించి, రప్పించెను. వచ్చిన నారదు డుపన్యాసాంతమున అనన్వితమగు వాక్య మొకటి పలికెను.

"ప్రథమంబున నీకు నమ్మృగావతికి నేన యనురాగంబు దలిర్ప నీచిత్తం బమ్మత్తకాశినియందత్తు గొల్పిన పురందరుండు భవచ్చిత్రరూపంబు నిజదూతచేతం గలలోన నాకలకంఠికిం గానుపించి యయ్యిందుముఖి డెందంబు నీయందుం దగులు కొలిపితి ననియుం జెప్పి నారదుం డతనిచే నిమంత్రితుండై గగన మార్గంబునకుం జనియె [2–198]

సత్రాసాసీకుని చిత్తము స్వగాసతియుందు ప్రప్రథమమున నత్తు కొల్పినవాడు పురందరుడే కాని నారదుడు కాడు. సత్రాసాసీకుని మనసులో అప్పటికే రగుల్కొని యున్న వియోగాగ్నిపై ఆజ్యము పోసినవాడు మాత్రమే నారదుడు. 'పురందరుం [illegible] సియుందుంటగులు కొలిపె' నని నారదు [illegible] 'ఇగులు దెలిపితి' ననుట పూర్వాపరకథా విరుద్ధము [illegible]. [illegible] వాక్యాన్వయ విరుద్ధము. ప్రథమముద్రిత వచన [illegible] పునర్ముద్రిత వచస్సంక్రియ (ఏట నాలుగా ముద్రింపబడు తొలిపలి [illegible]) '[illegible]' - [illegible] 'తాస' లనియు 'కొలిపితి' ననుటకు 'కొలిపె' యనియు నుండుట యుచితము. కనుక నీరీతిగనే ముద్రితప్రతియందు సవరించి, [illegible] సారమును ఉపన్యాసికలో నిచ్చుట జరిగినది.

పై సందర్భము వంటిది కాక [illegible] వాక్యములును అటనట కొన్ని కలవు (ఉదా:- 4 40 వచనము) వాక్యాన్వయసిద్ధికై కొంతవాక్యభాగము చేర్పవలసివచ్చెను. 'చేర్పు' చేర్పుగా కుండలీకరించి చూపుట జరిగెను.

అస్తవ్యస్తములైన వ్రాతప్రతుల విషయములో పరిష్కర్త లొనర్చునిట్టి యుపచారములు -- అపచారములు కానంతవరకు — ఆవశ్యకములే యను కొందును

సూరన భామహాలంకారము నభిమానించిన కవి. ఉపమా రూపకోత్ప్రే క్షాదులగు నర్థాలంకారములను అనుప్రాసాది శబ్దాలంకారములను యథేష్టముగా వాడిన ప్రబంధకవి. వానిని లక్షణముతో సమన్వయించి చూడవలసినదే కాని ఈ పరిష్కారవేదిక అందు కుద్దేశింపబడినది కాదు. కావ్యాలోకన తాత్పర్యముతో నిప్పటికే పరిష్కారేతర విషయము కొంత చెప్పక తప్పినది కాదు.

తొలుదొల్త ముద్రితమై వెలుగుచూచు గ్రంథముల విషయమున ఈ మాత్రపు వివరణ మావశ్యకమని చొరవచేసికొంటిని. 'డా. K. అరుణకుమారిగారి సంపాదకీయ' వ్యాసమున కీవివరణముకూడ తోడుపడగలదు.

ఉదయనోదయ రచనకు ప్రేరకములైన యంశము లొకటిరెండు ప్రస్తావించి పరిష్కార వాక్యములకు ఫలశ్రుతి కావింతును.

సూరనపై సంస్కృతాంధ్రకవుల ప్రభావము

సూరనకు సంస్కృతకవులలో వ్యాస వాల్మీకి బాణ కాళిదాస భారవుల యందును, తెలుగు కవులలో కవిత్రయమందే కాక భీమకవియందును భక్తి తాత్పర్యములు గలవు [ఉ. (1–11,12)]. ఇందుకు తార్కాణగా పలుపద్యము లుదాహరింపవచ్చును. సూరన చెప్పకున్నను ఇతరకవుల ప్రభావము కూడ నాతనిపై లేకపోలేదు. బృహత్కథయందలి ఉదయన కథ భాసు నా కర్షించినట్లే సూరనను కూడ ఆకర్షించెను 'ప్రతిజ్ఞా యౌగంధరాయణము'నో 'స్వప్నవాసవదత్త'నో ప్రబంధీకరింపవచ్చునుగదా ! కథాసరిత్సాగరమందలి సహస్రానీక — ఉదయనుల కథయే గ్రహింపనేల? పెద్దనగారి 'స్వారోచిషమనుసంభవకథ' ప్రవరస్వరోచుల కథతో ఆ నాడు జేజే లందుకొనుచున్నది. ఆ మార్గమున ఉదయనోదయ కథను ప్రపంచింప వలెనను వేడుక సూరనకు కలుగుట సహజము. మీదు మిక్కిలి ఉదయన కథా ప్రసిద్ధి యెట్టిదో కాళిదాసు కంఠోక్తిగా మేఘసందేశమున గానము చేసియున్నాడు.

" ప్రాప్యావన్తీ నుదయనకథాకోవిదగ్రామవృద్ధాన్
పూర్వోద్దిష్టా మనుసర పురీం శ్రీవిశాలాం విశాలామ్ "[మే.సం. (1–31)]

దీనికితోడు సోమదేవుని 'కథాసరిత్సాగరము' ఉదయన కథకు మరింత రుచులు పెంచినది. ఇన్నింటి ప్రభావముచే సూరన ఉదయనోదయ ప్రబంధరచనకు పూనుకొనెను. ఉదయన కథను తొలుదొల్త ప్రబంధీకరించిన గౌరవము సూరనదే.

'ఉదయన' కథలో నారదప్రవేశమునకు, తిమ్మన 'పారిజాత' కథయందలి నారద ప్రవేశము ప్రేరకము కావచ్చును. 'పారిజాతము'లో నారదుడు కథాసూత్ర మాద్యంతము తనముక్కునకే తగిలించు కొనగా 'ఉదయనోదయము'లో నారదుడు పరిమిత ప్రయోజనమునే సాధించును.

కాళిదాసు నభిజ్ఞానశాకుంతల కథతో మృగావతీ సహస్రానీకుల కథకు కొంతకొంత సారూప్యము గలదు. సూరన కీకథపై మనసుపుట్టుటకు హేతు విదియును కావచ్చును.

శకుంతలకు దుర్వాసశ్శాపమువలె సహస్రానీకునకు తిలోత్తమ శాపము. శకుంతలా దుష్యంతులకు వలెనే మృగావతీ సహస్రానీకులకు వియోగసమాగమములు. శకుంతలకువలె మృగావతికిని మున్యాశ్రమమందే పుత్రోదయము. భరతునకు వలెనే ఉదయనునకును రాజ్యాభ్యుదయము. ఈ విధమైన ఉభయ కధాంశముల సాదృశ్యము సూరనదృష్టియం దున్నది సూరన కవితలో 'రచనాభ్యాస పాటవము' గోచరించినంతగా కధారచనాపాటవము గోచరింపదు. వర్ణనల కున్నంత ప్రాధాన్యము కథాకధనమునకు లేదు. ఇది తత్కాలపు ప్రబంధ సాధారణ లక్షణమన్నను తప్పులేదు.

సూరన శబ్దప్రయోగరహస్య మెరిగిన ప్రౌఢ. శ్రవణపుటపేయ మగు 'ఉదయనోదయ' మను పేరే అందుకు నిదర్శనము. 'వనమాలి విలాసము' నందును అట్టి ప్రౌఢతనము కనిపింపకపోదు.

శ్రీనాధుని శృంగార నైషధములో — దమయంతీ స్వయంవర సందర్భములో — అనేక రాజులను వర్ణించు పద్యముల నీడలు సూరన వనమాలివిలాస— ఉదయనోదయములు రెంటను కన్పట్టును. ప్రాచీనుల ప్రభావములేని ప్రబంధము లెచ్చట నుండి యూడిపడును? కనుక నిదిగుణమే.

పరిష్కార ఫలశ్రుతి

శబ్దార్థ సంయోజనా చమత్కృతితో అందని యెత్తులకు అవలీలగా నెగురగల కవితాగరుచ్చాలనకుశలుడు సూరన. కాని 'ఉచ్చోధకులైన భూవిభుల' అభిమానము చూరగొనలేకపోవుటచే తనజీవిత కాలములో కొంత ఆశోపహతుడు గాక తప్పలేదు. కన్నకొడుకు నారన పితృభక్తితో గ్రంధమును లోకమంత్రి కంకితమిచ్చి పితౄణము తీర్చికొన్నను ఉదయనోదయము మను చరిత్రాదులకు వలె బహుళ ప్రచారమందలేదు. అట్టి ప్రచారమే యున్నచో మరికొన్ని తాళపత్రప్రతులు లభ్యమయ్యెడివి. కుప్పతిప్పలైన తప్పులతో నున్న ఒక్క తంజావూరిప్రతియే శరణ్యమగు ఇబ్బంది తొలగెడిది. ఆ ఒక్కటి యైనను భద్రపరిచిన తంజావూరి తాళపత్రగంధాలయ సేవాదక్షతలు కొనియాడక తప్పదు. మానవల్లివారి పుణ్యమా యుని సూరన పునరుజ్జీవితుడయ్యెను.

మాటిమాటికి 'వ్రాత తప్పులు వ్రాత తప్పు' లని వ్రాయసకానిని వ్రేలెత్తి చూపుట పాపకార్య మనిపించుచున్నది. అతడే లేకున్న అనేకప్రాచీన

మహా గ్రంథములకు మన్నన లేదు. తప్పులన్నియు తనవేయని లోకులు ఆడిపోసికొందురేమో యను భయ మతనికి కలదు. అందువల్లనే కాపీలు, వ్రాయునకాడు వినయావేశముతో పతిత్పలోకము నెచ్చరించుచున్నాడు.

"ఒప్పుపుగ వ్రాయనేర, ననుకూలపదార్థ విభేదనోక్తి సం
విదితుఁడఁగాను, లక్షణ వివేక మెఱుంగను, మాతృకాకృతిం
జెదరక వ్రాసినాఁడ, నగుసేయక యక్కర తప్పులున్న నిం
పొదవఁ గఁగూర్చి దిద్దుఁడు బుధోత్తములార కృపాసమగ్రతన్ !"

(డి.నం. 1596 జి.ఓ.ఎమ్.ఎల్.)

ఉదయనోదయ గ్రంథములవంటి గ్రంథముల ప్రతిలేఖకులు దృష్టి యందుంచు కొనియే ఈ హెచ్చరిక చేసెనేమో! లేఖకశిల్పులందరి పక్షమున బుధోత్తముల నిట్లభ్యర్థించిన ఆ లేఖకశిల్పి ఆత్మసంస్కార వినయౌదార్యములు మెచ్చుకొల్పుచున్నవి. తమ్మెవరైన నవ్విపోయిన నవ్విపోదురుగాక! వారి సంద్నే బయటపడును. తనకు గలుగు చిన్నతనమేమియు లేదని గడుసుదనముతో లేఖకు డెచ్చరించినాడు. అతడు బమ్మోజు కావచ్చును, కంతోజు కావచ్చును, తిమ్మోజు కావచ్చును పేరేమైన నేమి? ఓజస్సుగల ఒజ్జ 'ఒజ్జ' శబ్దమునకును 'ఓజు' శబ్దమునకును గల సంబంధము కాదనలేము గదా !

వెనుకటి కాలములో కవికి కవిత్వమును చెప్పుటేకాని వ్రాయునలవాటు లేదు. వ్యాసునకు గణపతియో, తిక్కనకు గురునాథుడో వ్రాయసకాండ్రుగా తోడ్పడిన వారే. గంటముచేత పుచ్చుకొని కవులే తాళపత్రములపై గుప్పిలితో పాటు బొమముడికూడ బిగించి వ్రాయుట చిత్రకళ కెక్కిన చిద్విలాసము. ఇదే సర్వసాధారణ మైనచో 'ఏమిచెప్పుదుం గురునాథా' యనునది వట్టి కట్టుకథ కావలసి వచ్చును అది కట్టు కథకాదు. అక్షరసత్యము

శిలలపై శాసనములు చెక్కు తక్షణ శిల్పమువంటిదే తాళపత్రములపై గంటముతో తొలిచివ్రాయు లేఖనశిల్పము కని చెప్పుచుండగా వ్రాయునది మాతృక. మాతృకకు ఎన్నెన్నో పుత్రికలు. పుత్రికలే తిరిగి మాతృకలై మనుమ సంతానము గాంచును. 'ఉదయనోదయము'న కాభాగ్యము లేదు.

ఉన్న ఒక్క ప్రతి ఏకైకపుత్రికగా నవతరించి మనచే నేడు మాతృపూజ లందుకొనుచున్నది. లేఖకుడు మాతృకాకృతిని వ్రాసియున్నను కుదురుగ వ్రాయునలవాటున్నవాడు కాడు. 'అనుకూల పదార్థ విభేదనోక్తి సంవిది

తుడును' కాకపోవచ్చును కనుక అక్కరములతప్పులేకాక తక్కినవియు తలచూపెను. పులిమీద పుట్ట యన్నట్లు వ్రాతప్రతులకు కీటకముల యీతిబాధ. దానికి తోడు జాగరూకత చాలని చదువరుల అసడ్డ కొంత. ఫలితముగా పత్రములు తరిగి విరిగి ఒడలు చెడిన గ్రంధము మిగులును. ఇట్టి స్థితియందున్న 'ఉదయనోదయము' ను యధావకాశ మానాడు మానవల్లివారు కొంత, ఈనాడు మేము మరికొంత పరిష్కరించుట జరిగినది.

అపపాఠములు మొదలగువాని పట్టికలు సమకూర్చుచో నదే యొక పెద్దగ్రంధమగును. పూర్ణబిందువు మీది హల్లునకు ద్విత్వము (కేరజెంబ్బు 3–64, పొలంప్పుకారు, కుండ్డ 2–329, చంట్టికినై, కుంట్టు పడంగ్గ 3–83) అస్థాన పూర్ణబిందువు (దీనాళిం సకలార్ధ 1–31, కయిందు 3–64) ఖండబిందువునకు పూర్ణబిందువు (వేంటకారు 3–65) ఇట్టివి ప్రాతకాలపు వ్రాతప్రతులలో సర్వసాధారణమైన లేఖన పద్ధతులు. విను నప్పుడు చెవి కెట్లు తట్టునో దానికి దగ్గర రూపములు వ్రాతలోని కెక్కును. నేడు నూతన పరిష్కారముల కలవాటు పడియున్నాము కనుక ప్రాతపద్ధతులు వింతగానుండ వచ్చును. ఇటీవలి ముద్రణ యంత్ర సౌలభ్యముకూడ అక్షరలేఖన పద్ధతులను మార్చివైచినది కనుక వెనుకటి వ్రాతపద్ధతులను గూర్చి పెద్దప్రొద్దు చింతింప నక్కరలేదు.

ఉన్నప్రొద్దు చాల తక్కువ. ప్రొద్దుండగనే పలువురి కుపయోగించు పనిచేయవలెను. బుద్ధిశక్తి చాలినంతమేర గ్రంధ పరిష్కారము సాగినది 'ప్రౌఢ సారస్వత సర్వస్వ మకుటాయమాన' మని మానవల్లివారు మన్నించిన 'ఉదయనోదయము ' ఉదయరాగరంజితమైనది.

చిరకాలముగా చీకటి మరుగుననున్న నూరన సత్కృతికి ఇట్లు ఉదయ రాగశోభ సంతరించిన ఆంధ్రప్రదేశ ప్రభుత్వము అభినందనార్హము.

ఇట్లు

మార్చి, 1983 — వానిలి వేంకట లక్ష్మీనరసింహారావు

హైదరాబాద్–7 — డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత

గ్రంథాలయం—పరిశోధనాలయం

'ఉదయనోదయ' 'వనమాలి విలాస' ముద్రితప్రతులందలి అధస్సూచికలలోని సంకేతముల వివరణము

తా ప్ర. తంజావూరి తాళపత్ర గ్రంథాలయమందలి 'ఉదయనోదయ' తాళపత్ర ప్రతికి మైక్రోఫిల్మ్ ప్రతి ఆంధ్రప్రదేశ్ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ—పరిశోధనాలయమున గలదు.

వ్రా.ప్ర కళాప్రపూర్ణ డాక్టర్ నిడుదవోలు వేంకటరావు గారిచే ఆంధ్ర ప్రదేశ్ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ—పరిశోధనాలయమునకు విక్రయింపబడిన 'ఉదయనోదయము' కాగితపు వ్రాతప్రతి

తా.వ్రా.ప్ర పైరెండు ప్రతులందును సమానపాఠమున్న సందర్భము.

సా.ప. కాకినాడ—ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రతి. ఇది మానవల్లివారు సంపాదించిన తంజావూరు ప్రతినుండి, పరిషదుపయోగమునకై వ్రాయించిన 'ఉదయనోదయము' కాగితపు వ్రాతప్రతి. (తొలి 63 పద్యగద్యములకు వ్రాయబడిన విడికాగితపు ప్రతులు రెంటితో కలిసి)

ప్ర.మ.భూ మానవల్లివారు 'పూర్వకవిసంచితము' గా ముద్రించిన 'ప్రబంధ మణిభూషణ' మను సంకలన గ్రంథము.

సం.క.స సా సోమదేవ విరచిత సంస్కృత కథాసరిత్సాగరము.

ప్రా.సవ. ఆంధ్రప్రదేశ్ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ—పరిశోధనాలయమున సంచాలకునిచే చేయబడిన సవరణము.


ప్రా.పూర. ఆంధ్రప్రదేశ్ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ—పరిశోధనాలయమున సంచాలకునిచే చేయబడిన పూరణము.

ప్ర.సంపా. ప్రధాన సంపాదకుఁడు [సంశోధన పరిష్కార కర్త]

సవ. సవరణము.

పూర. పూరణము.

తంజావూరు మహారాజా శెర్ఫోజి సరస్వతీ మహల్ గ్రంథలయములోని 356 సంఖ్యగల ఉదయనోదయ తాళపత్ర గ్రంథముపై నున్న తొలి యాక గంధము ఎత్తి వ్రాసిన దినము నలనామ సంవత్సర చైత్ర శుద్ధ న రముగా ఇందు లిఖింపబడినది ఇది క్రీ శ 6–4–1856 కాదగియున్నది




[2]

2 ఉదయనోదయ తాళపత్ర గ్రంథమందలి మొదటి యాకు

గమనిక : రెండేసి ఆకులు ఒక్కొక్క బ్లాకుగా ముద్రింపబడినవి

3 పై తాళపత్ర గ్రంథమందలి చతుర్థాశ్వాసము చివరి గద్యతో కూడిన పుట

[3]



[4]

4 పై తాళపత్ర గ్రంథమందలి చివరి పుట

By courtesy of the Tanjore Maharaja Serfoji
Saraswati Mahal Library, Tanjavur

శ్రీరస్తు
ఉదయనోదయము

ప్రథమాశ్వాసము.

ఉ. శ్రీసతిక్రొమ్మెఱుంగు మణిచిత్రితశేషభుజంగశయ్య యు
ద్భాసితశక్రచాపలత తానసితాంబుదమంచు శంకఁ బ
ద్మాసనముఖ్యవైష్ణవసుధాబ్ధిదలంపుడు రట్టి దేవతా
గ్రేసరుఁ డిచ్చుఁ గాత జయకీర్తులు లోకయ బాచసౌరికిన్. ౧

శా. శ్రీలక్ష్మీపతిభక్తమానిజనసంసేవ్యుండు వేదాంతవి
ద్యాలంకారుఁడు పంకజాక్షుఁడు ప్రసాదాయత్తచిత్తంబుతోఁ
బాలించుం గాక కీర్తిచంద్రకిరణప్రాగ్భారసంఛన్నలో
కాలోకాచలు లోకమంత్రిమణి బాచామాత్యచూడామణిన్. ౨

చ. పరిణమనావధిన్నిఖిలభాగము చెమ్మెఱ యొత్తిన శర్వరీ
కరుఁ దిలకించి చారుసితకంజదళంబని మౌళిఁ గ్రమ్మఱం
జెరివి   డుచిన్నముత్తెఁపుఁ జిప్పై మఱల్చు నా
గ్గిరిజ నగుం శివుండాసఁగుఁ గీర్తులు లోకయ బాచమంత్రికిన్ ౩

ఉ. హాత్రిపితమ్మితేఁ బెంబెఁ బొందిన బిడ్డఁడు భారతీసతిం
బుత్రికఁ గాఁపురంబిడిన ప్రోడఁడు వెన్నెలవన్నె తేజిపైఁ
బెక్కైనమే పెరాతు జగమెల్ల సృజింపఁగఁ జాలు వేల్పు రా
జెక్కుడు(లెగ్గ) లోకసచివేంద్రుని బాచనిఁ బ్రోచుఁ గావుతన్. ౪

చ. తనుఁగనుఁబ్రామిపౌవికలరేదొ తతమ్ముంబున నాత్మజంబముం
గని గజముంచు మోదన దగన్ గరిగాదు కుమార! నీడగా
యనుచు భవాని గోఁచికొనయాని పిఱిందికిఁ దివ్వ గ్రమ్మఱం
బెనఁగు గజాస్యుఁడీవుత మభీష్టము లోకయ బాచమంత్రికిన్ ౫

ఉ. చేయొగిఁ జాచి పూజ యిడ సిగ్గునఁ బయ్యెద బాహుమూలముం
బాయక కప్పు మోచి మఱి పడ్డ యురోజ ముత్తెవ యెత్తుగాఁ
గా యెడఁ జూచి యుల్లసనగు నాత్మవిభుం గడకంటఁ జంకెనన్
సేయు భవాని లోకబుధసేవిరు బాచని ధన్యుఁ జేయుతన్ ౬

ఉ. పుట్టిన కూర్మి మచ్చు యను పాశ్చము నం   కాయఁ బట్టుముం
గట్టినవాఁడు గాక రముగప్పు నకుంగతె మేమె మయుం చు లో
నిట్టలమైన కెన్నెఁ బతె నెగ్గులు వప్పెడు లక్ష్మిఁ బ్రోచు నా
రట్టుజ(హో)రిపుత్రు బుధరంజను లోకయ బాచచంద్రునిన్. ౭

సీ. శ్రీలభియు నదత్సికిఁ బ్రవాళ్యమునను, గరనఖద్యుతికోరకములు లలిసఁ
గరములనంటు బూఁగంకరప్రగాణనంబు, వక్రనిర్వర్ణనిస్పూనముసేయ

(౧) దవినాయమునుండు (౨) లగల (౩) హాతి (౪) మెం హకరగా (౫) వెద (౬)
యు

కాకినాడ ఆంధ్ర పరిషత్కార్యాలయ మందలి 22/20 సంఖ్యగల 'ఉదయనోదయము'
కాగితపు ప్రతిలోని మొదటి పుట

ఉదయనోదయము - ప్రథమాశ్వాసము.

కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయ మందలి 22/20 సంఖ్య గల
'ఉదయనోదయము' కాగితపు ప్రతిలోని చివరి పుట

— వనమాలి విలాసము —

కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయ మందలి 158/20 సంఖ్య గల
'వనమాలి విలాసము' కాగితపు ప్రతిలోని గ్రంధారంభమునకు ముందరి పుట

ఉదయనోదయము

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతా ప్రార్థనము

ఉ. శ్రీసతి క్రొమ్మెఱుంగు మణిచిత్రిత శే[1]షభుజంగశయ్య యు
ద్భాసితశక్రచాపలత తాన సితాంబుద మంచు శంకఁ బ
ద్మాసనముఖ్యు లెవ్వని సుధాబ్ధిఁ దలంపుదు రట్టి దేవతా
గ్రేసరుఁ డిచ్చుఁగాత జయకీర్తులు లోకయబాచ శౌరికిన్ ॥ 1

శా. శ్రీలక్ష్మీపతి భక్తమౌనిజనసంసేవ్యుండు వేదాంత వి
ద్యాలంకారుఁడు పంకజాక్షుఁడు[2] ప్రసాదాయత్తచిత్తంబుతోఁ
బాలించున్ స్థిరకీర్తిచంద్రకిరణప్రాగ్భారసంఛన్న లో
కాలోకాచలు లోకమంత్రిమణి బాచామాత్యచూడామణిన్ ॥ 2

చ. పరినటనావధిన్ నిటలభాగము చెమ్మట యొత్తి శర్వరీ
కరుఁ దిలకించి చారుసితకంజదళం బని మౌళిఁ గ్రమ్మఱం
జెరివి (గళస్థలి న్నెగ)[3]డు చిహ్నము తేంట్లని[4] చేమరల్చు[5] న
గ్గిరిజ నగన్ శివుం డొసఁగుఁ గీర్తులు లోకయబాచమంత్రికిన్ ॥ 3

ఉ. పొక్కిటి కమ్మతేఁటి బలెఁ బొందిన బిడ్డఁడు భారతీసతిం
బుక్కిటఁ గాపురంబిడిన ప్రోడఁడు వెన్నెల వన్నెతేజి వీఁ
పెక్కిన మేటిరౌతు జగమెల్ల సృజింపఁగఁ జాలు వేల్పురా
జెక్కుడు లగ్గ లోకసచివేంద్రుని బాచనిఁ బ్రోచుఁగావుతన్ ॥ 4

1. చిత్రితశే—తా.ప్ర. లో లేదు. వ్రా.ప్ర. లోని పాఠము.
2. వినాయకుండు—తా.వ్రా.ప్ర.
3. ప్రా. పూర. —జెరివి వినీలకాంతు లి — సా.ప. పూర
4. ప్రా. సవ. చిన్నము తంటని—తా.వ్రా.ప్ర. చిన్నముతేఁటని—సా.ప.
5. వ్రా.ప.— చెమరల్చు— తా.ప్ర: సా.ప.— నగున్— తా. ప్ర.

చ. తనుఁ గనుఁ బ్రాఁకి పాఱి[1] కలధౌత తటంబున నాత్మబింబముం
గని గజమంచు మోదనరుగం[2] గరిగాదు కుమార సిందరా
యనుచు భవాని గోఁచికొనయాని పిఱిందికిఁ దివ్వఁ గ్రమ్మఱం
బెనఁగు గజాస్యుఁ డీవుత మభీష్టము లోకయబాచమంత్రికిన్ ॥ 5

ఉ. చే యొగిఁజాచి పూజలిడ[3] సిగ్గునఁ బయ్యెద బాహుమూలముం
బాయక కప్ప మోచి మఱుపడ్డయురోజము క్రేవ నొత్తుగో[4]
రాయెడఁ జూచి యుల్లనగు నాత్మవిభుం గడకంట జంకెనల్
సేయు భవాని లోకబుధశేఖరు బాచని ఒన్పుఁ జేయుతన్ ॥ 6

ఉ. పుట్టిన కూర్మిమచ్చయును పొచ్చెముసం దనదాయఁ[5] బట్టముం
గట్టినవాఁడుగా కురవు కప్పనకుం గత మేమిఁ యంచు లో
నిట్టలమైన కింకఁ బతి నెగ్గులు వల్కెడు లక్ష్మి ప్రోచు నా
రట్టడి (వై) రిపోత్రు[6] బుదరంజను లోకయబాచచంద్రునిన్ ॥ 7

సీ. కేల మీటినఁ దంత్రికిం[7] బ్రవాళమునకుఁ
గరనఖద్యుతి కోరకముల నీనఁ
గరముల నంటుచోఁ గంకణక్వణనంబు
చక్రనిర్యత్నని స్వనము సేయ
గాత్రంబు చూపుచోఁ గంఠంబు తంత్రికా
పంచమంబునకుఁ దోడ్పాటు నెఱపఁ
జెవిగట్టియల వెంతఁ[8] జెలఁగు లేఁదేఁటుల
మొరపం[9] బుపాంగంబు మురువు చూప

1. సా.ప—పాలి—తా వ్రా ప్ర
2. ,, —మోదునరగా—తా వ్రా.ప్ర.
3. ,, పూజలెద— తా.వ్రా.ప్ర.
4. ప్రా సవ —క్రేవయొత్తుగో—తావ్రా.ప్ర.
5. సా ప— (దల)కాయ—వ్రా.ప్ర.
6. ప్రా.సవపూర —నా రట్టజ(హా)రిపత్రు—సా ప —నారట్టడి( )రిపోత్రు—తా.వ్రా.ప్ర.
7. ప్రా సవ—కిలబిటినదత్త్రికి— తా.వ్రా ప్ర—కేలఘుట్టితతంత్రికిఁబ్రవాళమునకు—సా.ప.
8 ప్రా సవ జీవగలయచంత్ర వ్రా.ప్ర—జెవికర్ణికకుఁ జెంత—సా.ప.
9. వ్రా ప్ర—మూణపం—తా ప్ర

తే. సారె వీణావినోదంబు సలుపువాణి
సైకతశ్రోణి జలరుహాసనుసిరాణి
మహిమ ముడియము లోకయామాత్యచంద్రు
భాస్కరునిఁ జేయు భాగ్య సంపన్నుఁ గాఁగ[1] ॥ 8

ఉ. ఎవ్వనియాజ్ఞ మౌళిఁ బ్రియ నెప్పుడుఁ దాల్చిన వాఁడు శంకరుం
డెవ్వని మాయఁ జిక్కువడ కెక్కటి నింద్రునకైనఁ దోఁపరా
దెవ్వని పేర్మి వర్ణనల కెక్కు జగత్త్రితయైకధన్వి నా
నవ్వేడవిల్లు గొల్తుఁ గృతి యాదిఁ గవిత్వమహత్వ సిద్ధికిన్ ॥ 9

వ. అని యిష్టదేవతా ప్రార్థనం బొనరించి. 10

సుకవి స్తుతి

ఉ. వ్యాసమునీంద్రు భారతకథాంబుధిచంద్రు భజించి ధీరమో
పాసకు నాకుజుం బొగడి బాణుని కౌఁదల వంచి కాళికా
దాసు నుతించి భారవి ముదంబెసఁగం గొనియాడి మాఘునిన్
వాసిగఁ జూచి భామహుని వర్ణన చేసెదఁ గావ్యసిద్ధికిన్ ॥ 11

ఉ. చేతులమోడ్చి నెన్నొసలఁ జేర్చి తలంచెద నన్నపార్యు న
త్యాతత భక్తియుక్తిఁ గొనియాడెదఁ దిక్కన సోమయాజి ను
ద్గీత పచోనిరాఢి వినుతించెద నెఱ్ఱనమంత్రిశేఖరుం
బ్రీతి వహించెదన్[2] హృదయపీఠిక వేములవాడ భీమునిన్ ॥ 12

కుకవి నింద

చ. కుఱకుఱ పోకలం బొదలి కోపము గర్వము మున్నుగాఁగఁ దా
నెఱుఁగనిచోటు తప్పనుటయే కడునెమ్మిగఁ జూచు దుర్జనుం
డఱచిన సత్కవీశ్వరున కౌనె కొఱంతయు హాని[3] యాసునన్
మొఱుగద కుక్క గంధగజముం గని కర్ణకఠోర భాంకృతిన్ ॥ 13

వ. అని సుకవి నమస్కరణంబును గుకవి తిరస్కరణంబునుం గావించి— 14

1. ప్రా పవ — భాస్కరుని బాగ్యసంపన్నుజేయుగాత— తా.ప్రా ప్ర
2. వచించెదన్— తా.ప్రా ప్ర.— ఖచించెదన్—సా వ.
3. ప్రా.పవ.— వలాని — తా.ప్రా ప్ర.

కృతికర్త్రాత్మ ప్రజ్ఞ

సీ. కౌండిన్యగోత్రవిఖ్యాతుండు సత్కవి
మాన్యుండు నారనమంత్రిమణికి
వనిత యక్కాంబకు వరతనూజుఁడఁ గిసా
నాఖ్యునకును గూననాహ్వయునకు
గారాపు సయిదోడ నారాయణ పదార
విందసంసేవనా విమల మతిని
గావ్యనిష్ణాతుఁడ గజరావు బిరుదాంకు
లగు[1] రాచవారికిఁ దగు హితుండ

తే. సృష్టి (వాచామగోచర స్నిగ్ధ)[2] వర్త
నాభిరమ్యుండ[3] బంధులోకానుభావ్య
మానవిభవుండ నయకళామందిరుండ
సూరనాఖ్యుండ సత్త్వసంశోభితుండ॥ 15

ఉ. ఆధునికప్రబంధరసహావమనోహరభావరేఖ నీ
మాధురు లేమి తక్కువలె మాన్యచిరంతన కావ్యబంధనో
ద్బోధక హావభావరసపూర్తుల గ్రుచ్చి కలంచిచూడను
చ్ఛోధకు[4]లైన భూవిభులు చొప్పడకుండుటగాక యెయ్యెడన్ ॥ 16

వ. అని యీ ప్రకారంబున విద్యోతితాత్మ ప్రజ్ఞాధురంధరుండైన మాతండ్రి సూరన మంత్రి నిర్మించిన యుదయనోదయంబను మహాప్రబంధంబు తత్స్వామిండగు నారనామాత్యవరుం డుపలక్షించి యే తత్కావ్య కన్యకకుం దగువరుం డెవ్వండు గలఁ డొకోయని తలంచు సమ యంబున. 17

1. ప్రా.సవ — బిరుదాంకుఁడగు— తా ప్రా ప్ర
2 ప్రా.పూర
3 ప్రా.సవ — వక్రనాభిరామ్యుండ— తా.ప్రా.ప్ర.
4 ప్రా.సవ.— కచోధికు—తా.ప్రా.ప్ర. ; కుచ్ఛోధకు— సా.ప. లోని సవ.

కృతిపతిత్వ నిర్ణయము

సీ. తన కీర్తిలతకు నున్మత్త దిగ్వేదండ
గండమండలి కుడుంగంబు గాఁగఁ
దన కర మక్షుద్రతర రాజ్యలక్ష్మికి
విహరణప్రాసాదవేది గాఁగఁ
దన కటాక్షము దీనదారిద్ర్యముద్రాంధ
కారభాస్కరకరోత్కరముగాఁగఁ
దనహేతి రిపురాజవనజాననా నేత్ర[1]
నవబాష్పసలిలప్రణాళి గాఁగఁ

తే. దనరు మహనీయదానవిద్యావినోద
వంది[2] (వారి)[3]ద మందారవనధిధనద
సోమజీమూతవాహనకామధేను
భానుసూనుండు ముడియము భాస్కరుండు ॥ 18

మ. హరిణాంకోపల జాలకీలితవిశాలాస్థాన భద్రాసనో
పరిభాగంబున రాయబారులు సుధీపౌరాణికుల్ మేదినీ
శ్వరులున్ సత్కవులుం ప్రధానులు నటుల్ వారాంగనల్ గొల్వఁగా
హరిశౌర్యుండగు లోకయప్రభుని బాచామాత్యుఁ డత్యున్నతిన్ ॥ 19

వ. పేరోలగంబుండి నన్ను నారనామాత్యుం బిలిపించి బహుమాన పురస్స
రంబుగా నర్ధాసనంబునఁ గూర్చుండ నిడుకొని యిట్లనియె ॥ 20

క. నీజనకుఁ డుదయనోదయ
మోజం గావించె సురుచిరోక్తుల నది సం
యోజింపుము నా పేరట
భూజననుత నారధీర పుణ్యవిచారా ॥ 21

వ. అని సబహుమానంబుగా సారఘనసారామోదమేదురంబగు గంధసారం
బును బసిండికోరఁ గల్పూర తాంబూలంబును దివ్యాంబరాభరణంబులు

1. ప్రా సవ. - తా ప్రా ప్ర
2. ప్రా.సవ— వంద- తా ప్రా ప్ర
3. ప్రా.పూర.

మొదలుగాఁగల పదార్థంబు లొసఁగి యనిపిన నేను నట్లు చేసెదనని సూక దోఁచి మజ్జనక రచితంబగు నీ మహాప్రబంధంబునకు శ్రీకమ్రక్రమాభిరాముండును నగణ్యపుణ్యప్రావీణ్యుండును సంతతోదారస్ఫారగుణనిర్వర్ణ్యుఁడు తారాధీశ్వరాంబునిధినీరదుండును గర్ణాటక సింహాసన సామ్రాజ్య లక్ష్మీ సార్వభౌమ కారుణ్య లబ్ధకొండవీటి ప్రముఖ నిఖిల దుర్గాదిపత్యాఢ్యుఁడును నాయకాగ్రప్రధానసుత్రాముఁడును సర్వంసహాభారభరణ సందుర్గణదక్షిణ దక్షిణభుజాస్తంభుండును మహిత పటుప్రభాపూరస్ఫురదకటకాంగుళీయక కంకణ కంఠమాలికాభరణ భూషితుండును నవస్యసాహసాస్యలావణ్యతృణీకృత పంచబాణుండును దౌవారికాహూయమానావనినాథ రాయబారానేకాత్యుదగ్ర పరస్పరవ్యాహార సంకుల భువనబహిర్ద్వారుండును మదాంధ సింధుర గండ మండల స్రుత దానధారాగంధాఘ్రాణసంభ్రాంతాలయాన[1] ఖలీన సంఘాణఖుర నిక్షేపఘోషభీషణ మందురోపకంఠుండును రాకాపూర్ణచంద్రాననా కింకిణాలంకార లలితకరతాలవృంతోద్ధూత మారుతచలిత హరినీల నీలకుంతలుండును నవ్యసంతానాధీ[2]శ్వరుండును బంధురతర కులోద్ధారకుండును రాయప్రధానాగ్రేసరుండును కసుమబాణాగ్రభక్తి రాష్ట్ర ప్రహ్లాద కారణ సంపూర్ణచంద్రుండును శ్రీవత్సగోత్ర పవిత్రుండును నాశ్వలాయనసూత్రుండునునగు మడియము భాస్కరామాత్యశేఖరుం బలిగా నొసర్చి కావ్యాది మంగళాచారంబుగాఁ దద్వంశావతారం బభివర్ణించెద. 22

కృతిపతి వంశావతార వర్ణనము

శా. శ్రీవత్సాఖ్య మహామునీంద్రుని కృపాశిష్టాంతరంగుం దపః
ప్రావీణ్యాదికు నిశ్చలాత్ము[3] మనోరాజీవ విభ్రాజిత
శ్రీవామాధిపుఁ బుణ్యకీర్తనుఁ బ్రశంసింపం దగున్ ధన్యునిన్
దేవేంద్రాదినుతప్రభావమహిమాధిష్ఠానచారిత్రునిన్ ॥ 23

1 ప్రా. సవ సంభ్రాంతపంటాన—తా. వ్రా. ప్ర
2. ప్రా. సవ. నవ్యసంకానాటీ—తా. వ్రా. ప్ర
3 ప్రా. సవ నిశలాముద్రా—తా. వ్రా. ప్ర

క. ఆ మునితిలకుని కులమున
భూమిశ్వర[1] దండనాథపురుహూతుండు సం
గ్రామార్జునుండు
హేమధరాధరుఁడు[2] నరసురేంద్రుఁడు పుట్టెన్ ॥ 24

క. ఆ మంత్రిశేఖరునకును
శ్రీమంతుఁడు పుట్టె నాదసింహామాత్య
గ్రామణి నితరణగుణ చిం
తామణి గంభీరతాసుధాజలనిధియై ॥ 25

వ. ఆ ప్రధానదేవేంద్రుని కాపురంబు— 26

సీ. రచితాగ్ర[3]సంచంద్ర దానసాస్నేహ
సక్తసిద్ధాంగనా సముదయంబు
గోపురప్రాకారకుడ్యకీలిత రత్న
కిరణారుణీకృతాంబరతలంబు
సందీశవనప్రణాళీగళద్వారి
సంవర్ధమాన సస్యవ్రజంబు
చాముండేశ్వరీశిరశ్చంద్రమః కందళీ
చంద్రికాంచద్ధౌతసౌధవీథి

తే. లకుచపిచుమందమాకంద వకుళకుంద
చందనాశోక శసుర్యాక సరళతిలక
నీపఖర్జూరికారాను నిందనీయ
నందనోద్యానవాటంబు నందవరము ॥ 27

క. ఆ నందవరపురంబున
నానందిత బంధుమిత్రులై గుణధనులై
యేనూటిండ్ల గృహస్థులు
[illegible] ॥ 28

1 సా.ప. నవ.— భూమాశర— తా.వ్రా.ప్ర.
2. సా.ప. నవ.— హిమధరధరుఁడు— తా.వ్రా.ప్ర.
3. రజతాద్రి—వ్రా.ప్ర. పాఠాంతరము.

క. వీరు త్రయోదశగోత్రో
ద్ధారకు లన్యోన్య బంధుతా విస్రంభో
దారులు పారావార గ
భీరులు వెలయుదురు పాపభీరులు ఘనులై ॥ 29

క. వారలలో వసుధాస్థలిఁ[1]
బేరుం బెంపును వహించి పృథుసంబంధో
దారులు శ్రీవత్సముని
స్ఫారాన్వయజాతసదనశతకం బమరున్ ॥ 30

శా. ఆనూటెండ్ల సగోత్రజుల్ బుధులు నిత్యంబుం దనుం బ్రేమ స
న్మానింపంగను నారసింహమహిభృన్మంత్రీశుఁ డత్యంతముం
దీనాళిన్[2] సకలార్థసంపదలలోఁ దేలింపుచున్[3] దాన కా
నీనుండై కడు మంతుకెక్కె ధర నిర్ణిద్రోరుసత్కీర్తియై ॥ 31

క. ఆ నారసింహునకు ల
క్ష్మీనాథస్మృతి సనాథ చిత్తాబ్జునకున్
భూనాథమాన్యుఁ డురు స
న్మానాధికుఁ డగుచు లక్కమంత్రి జనించెన్ ॥ 32

క. పొందుగ లక్కనకును బెం
పొందిన సతి బేచమాంబ కుదయించిరి సం
క్రందననిభ విభవులు గో
విందుఁడు నన్నప్ప బాచవిభుఁడును నెలమిన్ ॥ 33

సీ. శేషాహిమూర్ధాభిషిక్తాంగనిర్మోక
కలిత ఖండముల కంచులిక దొడివి
దిక్కుంభికుంభ సందీప్త[4] దేశంబుల
మహితతాండవ విభ్రమంబు చూపి

1. ప్రా.సవ— వసుధాసరి— తా వ్రా.ప్ర
2 ప్రా సవ – దీనాళిం— తా వ్రా ప్ర
3. ప్రా.సవ.— నానందింపుచున్— తా వ్రా.ప్ర
4 ప్రా.సవ— చిటార్చు— తా వ్రా ప్ర. దిక్కుంభినీకుంభదీప్త— సా.ప.

భూతేశ్వరోదగ్రభూమీధరోత్తుంగ
శృంగాగ్రముల జిల్లజీర్కు లాడి[1]
శుభ్రశోభాదభ్ర సురవాహినీ లురో
ర్మికల మీఁదట జలక్రీడ సలిపి

తే. మెఱసి యేమంత్రికీర్తిభామిని చెలంగు
నట్టి మహనీయరూపమోహనవిలాస
భాసురశ్రీ పరాభూతపంచశరుఁడు
విభవవిజిత బలారి గోవిందశౌరి ॥ 34

క. కులిశాయుధగజ శంకర
కలశపయోనిధి సమాన ఘనకీర్తులచే[2]
విలసిల్లె నఖిల జగమున
సలలిత బలశాలి యన్నృపచివుఁడు మహిమన్ ॥ 35

క. ఖేచర తుహినమరీచి ద
ధీచిప్రతిమానదానధిక్కరుఁడై రా
కాచంద్రముఖీ సుమనా
రాచుఁడు బాచప్రధానరత్నము వెలసెన్ ॥ 36

క. అం దగ్రసంభవుఁడు గో
విందుఁడు బృందారకేంద్ర విభవాఢ్యుఁడు గో
విందుఁడు రమ నరియించిన[3]
యందమున వరించె గంగమాంబను వేడ్కన్ ॥ 37

గీ. అట్టి గంగాంబ నిత్యశీలావలంబ
లోకలోచననిభుఁడైన లోకవిభుని
నారదండాధినాథుని నాగవిభుని
ముగురుగొడుకులఁ గనియె సమ్మోదముననను ॥ 38

1 ప్రా సవ.— చిల్కజీర్కులాడి— తా. వ్రా. ప్ర.
2 ప్రా సవ.— కీర్తులచేతన్— తా. వ్రా ప్ర.
3 సా.ప.—విందుఁడు ఙురరమ రచిఁయుంచిన— తా వ్రా. ప్ర.

సీ. అలమె దిక్చక్రవాళాచలప్రాచీన
ఏతులితగుణశాలితాప్తిచేత
విరియించె శత్రవోర్వీనాథనీహార
ముగ్రాసి నవవసంతోదయమున
వాసించె బ్రహ్మాండభవనపేటికలను
సత్కీర్తికర్పూరసారమహిమ
నలరించె నాప్తమిత్రాననాంభోజముల్
ప్రచలితైశ్వర్య[1]ప్రభాతములను

తే. నతని వర్ణింపఁదగు మహోదాత్త[2]పటహ
భేరిభాంకారరవధావి తారినృపతి[3]
కామినీవేష్టితాహార్య గహ్వరుండు
ఘనుఁడు గోవిందమంత్రి నాగప్రభుండు ॥ 39

సీ. ఆరసాతలగభీరాంబుపూరములుగాఁ[4]
గట్టించెఁ జెఱువు లుత్కంఠతోడ
నందనోద్యానకాననమున కెనగాఁగ
నొప్పుగా నిర్మించె నుపవనములు
గగనకూలంకషాకారశృంగములుగా
నిలిపించె దేవతానిలయసమితి
పక్వశాకాపూపపాయసాన్నంబులఁ
దనిపె ధాత్రీసురోత్తముల భక్తి

తే ననఁగఁ గొనియాడఁదగు సమస్తావనీశ
సభల సత్కీర్తి లక్ష్మివిశాలుఁ డగుట
మహిమ గోవిందమంత్రి కుమారవరుఁడు
మారగుణహారి నారనామాత్యశౌరి ॥ 40

1 ప్రా.సవ — ప్రచాతతరైశ్వర్య— తా ప్రా ప్ర
2 ప్రా.సవ — మహోదారు— తా ప్రా.ప్ర.
3 సా.ప ప్రా సవ — ధావదరి నృపాల— తా ప్రా ప్ర.
4 సా ప ప్రా సవ — పూరములుగాఁగ— తా ప్రా.ప్ర

వ. అంత నగ్రజుండు 41

సీ. తూలించె యాచకస్తోమదౌర్గత్యాంధ
కారంబు దానభాస్కర గభస్తిఁ
దేలించె మదవతీనేత్రచకోరంబుల
సౌందర్యచంద్రికాసముదయమున
పాలించె నాశ్రితసత్యసంపత్
ఫలనాంబునకు నిజబాహుశక్తి
ప్రాలించె దశదిశాసనబాహ్వరంబుల
నిజకీర్తిహంసికానివహములను

తే. వేడ్క విరచించె శాంభవోర్వీకళత్ర
సత్స్థానంబులఁ బటుభోగభాంకరణము
లనఁగ[1] వెలుఁగొందు దండనాథాత్మజుండు
లోకనుతదానజితసౌరి లోకశౌరి ॥ 42

క. ఆ లోకదండనాథుఁడు
బాలేందుకళాధరుండు పార్వతిఁ బోలెన్
లీలం బరిణయమయ్యెను
బాలామణి కనువమాంబఁ బద్మదళాక్షిన్ ॥ 43

సీ. ఆత్మేశుఁ డొక్కచో నాగ్రహించినచోటఁ
గూర్మి యంతంత కెక్కుడుగ నడచుఁ
బని చెప్పునప్పుడు పతిమాట కడ్డంబు
కలలోన నైనను బలుక దెంత
యలవోకకైనను నాడ దెన్నఁడసత్య
భాషణంబుల నెంత పనికి నైన
నెమ్మితో భర్త మన్నించిన మదిలోన
గర్వింప నేరదు కడఁక మీఱి

1. ప్రా.సవ.— భాంకరముల ననగ—తా ప్ర

తే. ఉభయవంశపవిత్ర శ్రీయుతచరిత్ర
ధరణి ముడియములోకప్రధానవరున
కభిమతప్రీతిఁ జేయు నర్ధాంగలక్ష్మి
కలితసద్గుణనికురుంబ కసువమాంబ ॥ 44

క. ఆ కాంతామణియందును
లోకేశ్వరమంత్రి కీర్తిలోలుఁడు గనియెన్
లోకోత్తరచరితుల సు
శ్లోకుల నెనమంద్రుసుతుల సురుచిరయుతులన్ ॥ 45

సీ. మదవతీమదనుండు పెదతిమ్మనార్యుండు
భైరవశౌర్యుండు భైరవుండు
శ్రీకరాకారుండు చినతిమ్మధీరుండు
నాగేంద్రనిభకీర్తి నాగవిభుఁడు
భాస్కరతేజోవిభాసి భాస్కరమంత్రి
వినయధన్యుండు గోవిందశౌరి
హిమభూమిధరధైర్యుఁ డెల్లప్రధానుండు
ధీవిశాలుఁడు పాపదీయఘనుఁడు

తే. వీర లెనమంద్రుడు దిగ్గజాకారులగుచు
వైభవంబున వెలసిరి వసుధలోన
లోకనుతమూర్తి ముడియములోకదండ
నాథగర్భసుధాబ్ధిమందారతరులు ॥ 46

క. ఈదండనాథమణుల స
హోదరులై పుణ్యలక్షణోజ్జ్వలమూర్తుల్
మాదాంబయు గంగాంబయు
భూదుగ్ధపయోధిసుతలఁ బోలిరి జగతిన్ ॥ 47

మ. తనసత్కీర్తిలతామతల్లికలు దిగ్దంతావళోదగ్ర కుం
భ నికుంజంబులు తాఁక శౌర్యము రిపుప్రాణప్రయాణార్థిగా
ఘన దోఃస్తంభము కూర్మశేషమహిభృత్కోత్రాహలాహాదిగాఁ
దనరెన్ లోకయపాపదీయన సురేంద్రప్రాభవప్రక్రియన్ ॥ 48

సీ. వెలుచు నెవ్వని కీర్తి
గళమిళద్గరళోగ్రకల్మషంబుఁ
దొలఁచు నెవ్వనికీర్తి తుహినాంశునుండలి
లగ్నభవద్గాఢలాంఛనంబుఁ
దుడుచు నెవ్వనికీర్తి దుగ్ధాబ్ధిమధ్యస్థ
కైటభాంతకు[1] దేహకాళిమంబుఁ
గలఁచు నెవ్వనికీర్తి కకుబంతవేదండ
గండసరద్దానకర్దమంబు
తే. వాఁడు నుతిసేయఁగాఁదగు వైరివీర
నృపకులాధీశ[2]సీమంతినీలలామ
హారిసీమంతసిందూరహారి శౌర్య
ధనుఁడు లోకయయెల్లప్రధానఘనుఁడు ॥ 49

మ. వితతప్రక్రియ లోకమంత్రిమణి గోవిందప్రధానోత్తమో
ద్ధతధాటీసమయోగ్రఘోటకఖురోద్యద్ధారుణీరేణు శో
షితపాథోధికి సంతరింపు సుజనక్షేమంబు గంధేభసం
తతిభూత్కారవినిర్గతాంబువిలసత్కల్లోలినీవ్రాతముల్ ॥ 50

ఉ. అన్నలు దమ్ములుం దను మహానిధిగా గణుతింప నిత్యసం
పన్నత భోగభాగ్యముల భాస్కరమంత్రి ప్రసిద్ధి కెక్కె న
త్యున్నతకీర్తి వల్లిక[3] సముత్సుకతం దశదిక్తటంబులన్
సన్నుతిఁ బ్రాఁకు వేఁకువఁ దుషారమరీచి మహాఫలంబుగన్ 51

సీ. ఏమంత్రి కిలువేల్పు సోమశేఖరుపత్ని
చముడేశ్వరీ పూర్ణచంద్రవదన
ఏమంత్రి హృద్దివ్య[4]హేమపీఠంబున
భాసిల్లు శ్రీరామ భద్రమూర్తి

1. ప్రా.సవ — దుగ్ధాబ్ధి మధ్య సత్కైటభాంతకు— .ప్రా.ప్ర
2 ప్రా.సవ — ధారుణికలాధిశ—తా.ప్రా.ప్ర
3. సా ప.— వవిత— తా.ప్రా.ప్ర
4 ప్రా సవ.— చాటదివ్య— తా.ప్రా.ప్ర

ఏమంత్రి హస్తంబు హితపురోహితమిత్ర
కవిరాజకోటికిఁ గల్పశాఖ
యేమంత్రి కైశ్వర్యహేతువుల్ ముడివేము
లాగ్రహారశతోత్తరాస్త్యపాస్తు[1]

తే. లతనిఁ గొనియాడఁ దగు ననారతనితీర్ణ
మతివిశేషప్రతాపసామ్రాజ్యభోగి
విజితరాధేయ జీవారవిందబృంద
బాంధవేంద్రుండు లోకయభాస్కరుండు ॥ 52

మ. మహితత్యాగధురీణతాపహసితామర్త్యాగ రత్నాకర
గ్రహరాజాత్మజ రాజరాజశిబిరాకాచంద్రజీమూతుఁడై
మహితో లోకయనాగఁ డిచ్చును మనోవాంఛానుకూలార్థముల్
బహుమానంబుగ సత్కవీశ్వరులకుం బ్రఖ్యాతచారిత్రుఁడై ॥ 53

మ. స్మరసంకాశుఁడు లోకమంత్రి చినతిమ్మయ్యప్రధానేంద్రు స
త్వర ధాటీపటహారవశ్రవణధావద్వైరికాంతాళి కా
భరణాంగ ప్రకటప్రభాకర రజోభాతిం[2] బ్రతిప్పించు బం
ధురతన్ ఘోటకఘోటికాఖురపుటోద్ధూతోర్వరారేణువుల్ ॥ 54

మ. బహుధారీతులఁ బ్రస్తుతింతురు బుధుల్ భాషావిశేషాహిపున్
మహిళామన్మథు భైరవేశ్వరు మహామంత్రీశు సంధ్యామహా
ర్మ్మహారానర్తితశర్వరీశ్వరకథామూర్ధావతంసాపగా
లహరీ(జా)[3]త ఘుమంఘుమారవవిశాలప్రౌఢవాగ్వైఖరిన్ ॥ 55

సీ. కావించె నెవ్వండు కట్టుమెట్టుగ హస్త
తలము సంతతదాతృతాసురభికిఁ
బాటించె నెవ్వండు పల్వలంబుగ మాన
సంబు గోవిందాంఘ్రిజలజమునకుఁ

1. ప్రా సవ — శతోత్తర పెద్దఆత్తు—తా.ప్రా ప్ర.
2. ప్రా.సవ.— గవిరి ప్రకృత కరజోభాతిన్— తా ప్రా.ప్ర.
3. సా.ప

జేయు నెవ్వఁడు రంగసీమంబుగా జిహ్వా
కాంచలం బఖిలవిద్యానటికిని
ప్రకటించు నెవ్వఁడు పాదుగాఁ గడకంటి
పలుతిచూపులు కృపావల్లికలకు

తే. వాఁడు నుతిసేయఁగాఁదగు వైరివీర
మానవాధీశమేఘఝంఝానిలుండు
మహిమ ముడియములోకయామాత్యసుతుఁడు
మానధన్యుండు పెదతిమ్మమంత్రి ఘనుఁడు ॥ 56

క. వీరలలోఁ గృతినాథుఁడు
ధారాధరవాహ (నేందు)[1] ధారాధర మం
దారసమదానశూరుఁడు
ధీరాగ్రేసరుఁడు బాచధీమణి వెలసెన్ ॥ 57

సీ. పాలించెఁ బ్రజలెల్లఁ బ్రస్తుతింపఁగ నబ్ధి
వేష్టితాశేషపృథ్వీతలంబు,
నిలిపె నిశ్చలమనోనీరజాసనమున
పద్మలోచన పాదపద్మయుగళి
సదనముల్ గావించె శక్తి ధాత్రీపాలి
కహిసింహశార్దూలసహితగుహలు
విడియించె సత్కీర్తి విమలేందుముఖి సప్త
జలధిమధ్యక్షితి[2] వలయసీమ

తే. నతఁడు బయకారరామదండాధినాథ
రాజ్యలక్ష్మీశుకీ పద్మరాగరత్న
పంజరాయిత ఫణిసార్వభౌమదీర్ఘ
బాహుపీఠుండు లోకేంద్రు భాస్కరుండు ॥ 58

1. ప్రా.సవ. —పూర ధారాధర రాజ ( ) —తా.ప్రా.ప్ర
2. ప్రా.సవ. సప్తజలధి మద్వేష్టిత—తా ప్రా ప్ర

సీ. కుంభినీధర కుంభి కుంభీనసములకు
నేమంత్రి భుజదండ మేడుగడయు
రాజభానుజరాజరాజ ఖేచరులకు
నేమంత్రి వితరణం బీడుజోడు
సాహిత్యసాహిత్యసత్యసంపదలకు
నేమంత్రి ముఖపద్మ మిక్కపట్టు
నలకూబరజయంతనలవసంతాదుల
కేమంత్రిసౌందర్య మింతె[1] వాసి
తే. మందరాచల సురసానుమంతములకు
మహిమ నెయ్యంపుఁ జుట్టు మేమంత్రిధైర్య
మతఁడు రిపుయూధకుధరవజ్రాయుధుండు
ధర్మగుణశాలి బాచప్రధానమౌళి ॥ 59

సీ. అభయంబు వేఁడఁ గృతాపరాధులనైన
దయఁబ్రోచు నాత్మబాంధవులఁ బనిచి
యలవోకనైనను హాస్యంబునకునైనఁ
బాత్రుఁ నాడఁడు నోరఁ బరుషభాష
యర్థిమూఢత్వంబు నర్థలుబ్ధత్వంబు
నెఱుఁగండు మదిలోన నిచ్చుచోటఁ
జిత్తంబులో నన్యవిత్తంబు చూచుచో
గాజు రత్నము నొండుగాఁ దలంచుఁ
తే. బేటనైనను జేపట్టి ప్రిదులనీక
యాత్మ నూహించుకార్యంబు హరిహరాదు
లడ్డునిలిచినఃచోనైన నదియచేయు[3]
మంత్రిమాత్రుండె భాస్కరామాత్యవరుఁడు ॥ 60

---

1 మెంతొ—సా.వ. పాఠాంతర సూచి
2 ప్రా నవ. పద్మనించిన—తా.వ్రా ప్ర
3. ప్రా.నవ ననియుచేయు—తా.వ్రా.ప్ర

క. ఆ భాస్కరార్యవర్యుఁడు
ప్రాభవమునఁ గోనమాంబఁ బరిణయమయ్యెన్
శ్రీభామామణి నంబుజ
నాభుఁడు శంకరుఁడు శైలనందనఁ బోలెన్ ॥ 61

క. కరుణామణి కోనాంబయు
హరిశౌర్యుఁడు భాస్కరుండు నద్రికుమారీ
హరిణాంకధరుల విధమున
సురుచిరదాంపత్యమహిమ శోభిల్లి రిలన్[1] ॥ 62

సీ. గురుతరమె నటి పరమపాతివ్రత్య
గరిమచేఁ బార్వతీకాంతఁబోలి
పాలితానూన సంపద్భాగ్యమహిమచేఁ
గమలావధూటితోఁ గలసిమెలసి
విపులమాధుర్యోక్తివిభ్రమంబులఁ బల్కు
జవరాలితోడ బాంధవ మొనర్చి
లావణ్యరూపరేఖావిలాసప్రౌఢి
రతిదేవితోడఁ బోరామిసేసి

తే. వెలసె నేరీతి ధాత్రి సాధ్వీలలామ
బంధుసురశాఖి లోకయబాచమంత్రి
మౌళి యర్ధాంగలక్ష్మి సమస్తలోక
మానితోరుగుణాలంబ కోనమాంబ ॥ 63

సుగంధి[2]. కోనమాంబ కీర్తిఁ గాంచెఁ గోవిదార్థి కామధు
గ్ధేనువై ముఖప్రభావధీరితేందురేఖయై[3]
శ్రీనగేంద్రకన్యకాశచీసమాన మాన శీ
లానుకూల భాగ్యవైభవాభిరామమూర్తియై ॥ 64

1. పా.వ — శోభిదివిలను—తా ప్ర   2 ప్రా.సవ—మత్తకోకిల—తా ప్రా ప్ర
3. ప్రా.సవ గ్ధేను పముఖ ప్రభావ నింశ రేఖాను—తా ప్రా.ప్ర.

క. ఏవంవిధకోనాంబా
సేవాపరితుష్ట శుద్ధచిత్తాంబుజుఁడై
కోవిదవినుతోభయకుల
పావనుఁడై లోకమంత్రిభాస్కరుఁ డలరెన్ ॥ 65

క. ఏవంవిధగుణసుభగం
భావునకును నిత్యకలితభావునకుం జే
తోవనరుహలక్ష్మీ సం
భావితరామునకు బాహుబలభీమునకున్ ॥ 66

క. కసువాంబావరపుత్రున
కసిధారాదళితమదవదరిగోత్రునకున్
బిసరుహదళనేత్రునకును
రసికకవిస్తుతవికస్వర చరిత్రునకున్ ॥ 67

క. నాకాధిపగజరాజని
శాకరకోటీరనిభ యశస్సాంద్రునకున్
లోకామాత్యాన్వయ ర
త్నాకరచంద్రునకు మతిజితాహీంద్రునకున్ ॥ 68

క. కుటిలాలకాళినూత్న
స్ఫుటకటకఝుణన్నినాదశోభితకరసం
పుట తాళవృంతజ[1] మరు
న్నటదురుకుంతలున కధికనయవంతునకున్ ॥ 69

క. భీమభుజాసారునకున్
హేమాచలధీరునకును హృదయోద్దామ
ప్రేమవసంతోల్లాసిత
రామారామునకు శౌర్యరఘురామునకున్ ॥ 70

1. సా.ప.—ళ మృదంగ—తా.వ్రా.ప్ర.

క. శరణాగతజనరక్షా
కరణవిధా[1] జాగరూక కారుణ్యగుణా
భరణునకు నిత్యసత్యా
చరణునకును విమలకమలసమచరణునకున్ ॥ 71

క. అక్షయభాషాశిక్షిత
చక్షుఃకర్ణునకు భాగ్యసముదీర్ణున కా
ర్యక్షేమంకరవితరణ
సాక్షాత్కర్ణునకు వినయసంపూర్ణునకున్ ॥ 72

క. కోనాంబావల్లభునకు
నానమితమదారినృపమహత్తర కృతికిన్[2]
భూనాథమంత్రిమౌళికి
శ్రీనాథధ్యానచతుర చిత్తాబ్జునకున్ ॥ 73

క. అతులిత మధ్వాచార్యో
దిత మత సిద్ధాంతపటుమతి వ్యాసమహో
యతిరాయ గురుకృపా సం
తత వర్ధిత విష్ణుభక్తితాత్పర్యునకున్ ॥ 74

క. సారతర కొండవీటి మ
హారాజ్యప్రాజ్యవైభవైశ్వర్యకళా
ధౌరంధర్యనిరూఢ
శ్రీరామప్రభుకృపావిశేషోన్నతికిన్ ॥ 75

క. ధీచతురవచోవర్తికి
నాచంద్రార్కస్థకీర్తి[3] కభినవసుమనా
రాచమనోహరమూర్తికిఁ
బాచామాత్యునకు సరసపాండిత్యునకున్ ॥ 76

1. సా.వ. వధా—తా.ప్రా.ప్ర.
2. ప్రా.నవ. నానమితదురారి నృపమనోహరకృతికిన్—తా.ప్రా.ప్ర.
3. ప్రా నవ. నాచంద్రార్కస్థాయికీర్తి—నాచంద్రస్థాయికీర్తి—సా.వ.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధియు నభిమతార్థ సిద్ధియుంగా నాయొనర్పం బూనిన యుదయనోదయంబను మహాప్రబంధంబునకుం గథాప్రారంభం బెట్టి దనిన- 77

కథా ప్రారంభము

సీ. కమలాప్తరథరథ్యగమనఖేద విదారి
గోపానసీ లసద్గోపురంబు
ఘనసౌధశిఖరాగ్రగత పతాకాశాటి
కాచపేటోద్ధూత కంధరంబు
గంధవారణఘటాకటగళన్మదవారి
కర్దమీభూత శృంగాటకంబు
సవిధోపవనవికస్వరపుష్ప సౌరభా
వర్జితామరపురీవనముదాళి
తే. యగుచు రాజిల్లుఁ గ్రీడాచలాగ్రఖచిత
మరకతాంభోజరాగోరుమణి శశాంక[1]
కాంతకాంతిచ్ఛటా(నేక)[2] కల్పితేంద్ర[3]
చాపవిభవంబు కౌశాంబికాపురంబు ॥ 78

పురవర్ణనము

ఉ. అన్నగరంబుమేడల రతాంతపరిశ్రమఖేదఖిన్నలై
యున్న సమున్నతస్తనల కొయ్యనఁ[4] జెమ్మట లారవిచు నా
సన్న వియన్నదీజనితసారసరోరుహభూరిసౌరభ
చ్ఛన్నమరందబిందుపరిషత్సముపేత[5] సమీరపోతముల్ ॥ 79

1 ప్రా సవ నితాంత విటంక—తా వ్రా ప్ర
2. సా ప పూర
3 ప్రా.సవ—కార్వ్రికింద , కారితేంద్ర—తా.వ్రా.ప్ర
4 ,, స్తనల (కొల్వన)— వ్రా.ప్ర
5 ,, పవిషత్సముపేత— వ్రా.ప్ర.

ఉ. వీనులనించి వాద మొదవింతురు భేదము[1] సేయలేమినో
యానగరంబులోని మణిహర్మ్యతలంబున నాడుచేడియల్
మానితనందనోపవనమధ్యచరన్మరుదంబుజాననా
గానవిశేషఘోషకలకంఠవధూకులకంఠనాదముల్ ॥ 80

ఉ. ఉన్నతసౌధశృంగములనుండి చెరంగులు మెట్టి వంగి యా
సన్నవియన్నదీసలిలసంహతి నీడలు చూచి చేడియల్
చన్నులు జక్కవల్ కురులు షట్పదముల్ వదనంబు లబ్జముల్
కన్నులు గండుమీ లని తలంతురు మాటికి మానసంబులన్ ॥ 81

ఉ. వంచన మస్తరించుఁ బ్రతివారము బాహ్యవిహార కేళి కుం
కించిన వేళ నాకపతి గేరుకొనంగఁ[2] బురంబుమేడలం
దంచుల గండరించినయుదగ్రకరిద్విషదాననంబులం[3]
గాంచి భయంబునం బరచు గంధకరిన్ శిర మప్పళించుచున్ ॥ 82

ఉ అన్నగరోపకంఠముల నారఁగఁ బండిన రాజనంబు కా
పున్న జఘన్యరాజముఖు లుబ్బున చన్నులయున్నతిం గరం
బన్నువకొనుఁ దీఁగె లసియాడ శుకంబులఁ దోలు లీల లా
సన్నమహీచరత్పధికసంతతి కాత్మల నింపు నింపులన్[4] ॥ 83

చ. చలిపఁగరాదు చప్పటలు చన్నుల యున్నతి నూని వేగమై[5]
పలిపఁగరాదు వింతకటిభారము పెంపున మోవి విచ్చి తాఁ
జలిపఁగరాదు కీరముల సంతతి నిచ్చట నేల యంచుఁ గ్ర
మ్మఱుదురు చేలకావలులు మాని జఘన్యజభామ లిండ్లకున్ ॥ 84

చ. వెడలురసంబుతోఁ దాడిమ[6] వీడి రసాలఫలోత్కరంబుపైఁ
బడినఁ దునుంగునిక్షువులఁ బాయక క్రమ్మురసంబు వాగులై
బడి బడిఁ[7] బాఱఁగాఁ బెరుఁగు ప్రాసఁగు[8] చేలకు సారెసారెఁ గ
ప్పెదురు పౌరపామరప్పగేక్షణ లంబురుహోత్పలంబులన్ ॥ 85

1. సా ప. మొదవొదపింతురుభేదము—తా ప్రా ప్ర 2 నొక్కసతి శేరగొనంగ—తా.ప్రా.ప్ర
3. ,, కరిఁటిషదాననంబులన్—తా ప్రా.ప్ర 4. సా.ప. బెంపునింపులన్—తా ప్రా ప్ర
5. ప్రా.సవ—(సానిరేగమై)—తా ప్రా ప్ర. 6 సా ప మొడమవీడి—తా.ప్రా ప్ర
7 ప్రా సవ. బడి(పరి) పారఁగా—తా ప్రా.ప్ర 8. ప్రా.సప ప్రాసుగు—తా.ప్రా.ప్ర.

గీ. కలమసస్యవనంబులు గాచు దంట
వెలఁదుకల[1] సోయగంబులే ములుకులుగను
గూర్చి తరుణాధ్వనీనుల[2] గుండెలవియ
వ్రేయు మరుఁడను తక్కరివింటిజోదు[3] ॥ 86

సీ. పండ్లవ్రేఁగున వీఁగఁబడు మాదిఫలముల
కలిమి క్రపంబుల చెలిమి దడవ
నిండంగఁ బండిన నిమ్మల సామగ్రి
శృంగబేరమ్ముల చెలువు మెఱయ
ముదిరినయనఁటులఁ బోదలు[4] సారస్యంబు
ఖండశర్కరల చక్కటులు వెదుకఁ
గావు తట్టినను నీకడుముల విభవంబు
భోజనోత్సవముల పొందు లరయ

తే. దింప బరువైన పోఁకబోదియల పెంపు
వెల్ల[5]నాకుల సేమంబు విరికొనంగ
వఱలుఁ దద్దయు నప్పురవరము చుట్టు
కొని తనర్చెడు నందనవనచయంబు ॥ 87

చ. రవి యుదయించి యెత్తి పయిరాకకు బెగ్గిలి యిర్ల మన్కికై[7]
యవనిజముల్[8] శరణ్యమని యాడిన లో నెడ మిచ్చి[9] నిల్పె నా
(రవి)[10]కిరణాళికిం దఱిసిరా నవకాశము నీక చీఁకటుల్
గవియఁగ నుండు నెంతయుఁ బగళ్లను[11] నప్పురి నందనావళుల్ ॥ 88

చ. పలుకుల నేర్పు చిల్కలకుఁ బాటల తిన్నదనంబు గండుఁగో
యిలలకు మందయానముల యెత్తు నెమిళ్లకు వేణియొప్పిదం
బలులకుఁ బంచి పెట్టఁదగు నాఁ బురిలేమలు కానినాటికిం
గలుగవె యన్యమైన విహగంబులయందుల నివ్విలాసముల్ ॥ 89

1. సా.ప—పంట వేవిమెతల.
2. ప్రా.సవ—కరుణి ధనినుల— తా.వ్రా.ప్ర
3. ప్రా.సవ శక్కవి విటివెవిది.
4 ప్రా సవ.బోదెల— తా.వ్రా ప్ర
5. సా.ప—వెల తా.వ్రా.ప్ర
6. ప్రా సవ—వినికొనంగ— తా.వ్రా.ప్ర.
7. ప్రా.సవ—మన్కియుం—తా వ్రా.ప్ర
8. ప్రా సవ బవిసితముల్—తా వ్రా.ప్ర.
9 ప్రా.సవ— మిచ్చు ,,
10. సా ప—పూర.
11. ప్రా.సవ— బగళ్ళున(గ)— తా వ్రా.ప్ర.

చ. తిరిపెపుఁ గాని పొందొకటి[1] దేహమునం గొద యొక్కటయ్యు ద
గ్గఱు నను నంచుఁ దా ను[2]కరకచ్ఛపపద్మవరాంగలక్ష్మి ని
ర్భరతరరాగమొప్పఁ బురి బాహ్యవనంబుల నిల్చె నట్లయౌ
సరసులఁజేరు కమ్మవిరి చాలదె[3] యొక్కదినంబు లెక్కకున్ ॥ 90

శా. మాకందీసుమనోమరందముల తేమల్ సోకుచుం బుష్పితా
శోకానోకహవాటముల్ దటియుచున్ శుంభత్తమాలాటవీ
ప్రాకామ్యంబులు సూచుచుం బొలయు నొప్పన్ వీటిపై నందనా
నీకాంతర్వసుధానిరంతర చరన్నిస్తంద్ర[4] వాతూలముల్ ॥ 91

సీ. వేదవేదాంతాది విద్యావిశేషత
వనజాతసంభవు వినిమయములొ
భాసురభోగసౌభాగ్య భాగ్యోన్నతి[5]
వృత్రారి మాఱట విగ్రహములొ
బహుధనరత్నసంపాదనాసంపత్తి
యక్షనాయకుని ప్రత్యక్షతనులొ
ప్రకటబాహాబలప్రాభవప్రౌఢిమ
బలభద్రు సంబంధ బాంధవములొ

ఆ.వె. యనఁగఁ దత్పురంబునను ధరామరులును
క్షత్రవరులు నూరుసంభవులును
నరవి నవరవర్ణజనులు మహోన్నతిఁ
బొలుతు రనుపమానభూతిఁ దనర ॥ 92

చ. క్రతుశతకంబు శాస్త్రవిధి గైకొని సేయని బ్రాహ్మణుండు సం
తతమును శస్త్ర నైపుణి నుదారతనొందని పార్థివుండు నీ
హితమతిఁ గోటికిం బడగయెత్తని వైశ్యుఁడు బాహువిక్రమ
ప్రతిభ దొఱంగు శూద్రుఁడును బన్నిదమాడిన లేఁడు వీటిలోన్ ॥ 93

---

1. ప్రా.సవ— జొనిహదూకలు— తా.వ్రా.ప
2. సా.ప.—ద గరునకునంచు దా(వా)మ-తా.వ్రా.ప.
} — "తిరిపెపు జోగిహామికల దేహమునం గొద యొక్కటయ్యె సాగరునకునంచుఁ దామ"—ప్రా.సవ.
3. ప్రా.సవ— చాపదె— తా.వ్రా ప.సా ప
4. ప్రా.సవ— న్నీరంధ్ర—నిర్తంధ్ర— తా.వ్రా.ప.
5. ,, భోగోన్నతి— తా.వ్రా.ప.

చ. మగఁటిమి నింద్రనందనుని మాఱటరూపులు నిక్కువంపు సో
యగమునఁ బుష్పసాయకునియన్నలుఁ దమ్ములు ధైర్యసంపదన్
నగపతి జోడుకోడెలు ఘనంబగు నీవులఁ జందమామ లై
తెగువ లనం బురంబు నరదేవకుమారులు వొల్తు రున్నతిన్ ॥ 94

చ. చిలుకలయొప్పు క్రొమ్మెఱుఁగు చెన్ను పికప్రకరంబు చెల్వ మం
చల గరువంబు తుమ్మెదల చక్కదనంబును గూర్చి తెచ్చి యి
ప్పలుకులు మేనుదీఁగెలును బాటలు నాటలు గుంతలంబులున్
నలువ సృజించెనాఁ బురమునం గనుపట్టుదు రబ్జలోచనల్ ॥ 95

ఉ. కన్నులు గండుమీలకును గౌనులు సింహకిశోరరాజికిం
జన్నులు చక్రవాకఖగసంతతికిన్ నడయాడు టంచకుం[1]
జెన్నులు చిత్రరూపులకుఁ జేర్తురుపో యల సంయమంబుతో[2]
నన్నగరీవిలాసినులు హారి[3]మనోహరరూప వైఖరిన్ ॥ 96

ఉ. పెట్టనిసొమ్ము మోములకుఁ బిన్నట నవ్వులు మాటనేరుపుల్
పుట్టిన యిండ్లు తీపులకుఁ బుష్పశరాసను నాఁతపట్టు లే
పట్టునఁ గల్కి[4] కన్గొనలు బావమునం బరికించి చూడ న
ప్పట్టణభూమి రోచెలుల వాటిక[5] లేఁజిగురాకుఁబోండ్లకున్ ॥ 97

సీ. మవ్వంపుఁ గ్రొవ్విరి మల్లెల కాంతికిఁ
గలికిలేనవ్వులు గలు పమరిచి[6]
విచ్చిన చెంగల్వ విరుల నెత్తావికి
నిట్టూర్పు వలపులు నెలవుకొలిపి
మిగులంగఁ జవియైనపొగడపూఁ[7] దేనియ
కచ్చంపుఁ బలుకుతీ పప్పళించి
పురణించు[8] మించు లేఁబొఱల రాగమునకుఁ
కేతులకెంజాయఁ కీరఁద్రోఁ[9]

ప్రా సవ నంచకున్—తా వ్రా ప్ర. 2. ప్రా.సవ సయరీంబుతో—తా.వ్రా.ప్ర.
ప్రా సవ హార—తా వ్రా ప్ర 4 ప్రా.సవ పట్టునంగరి—తా వ్రా.ప్ర.
ప్రా.సవ. పట్టునళూలు రోచెలుల వట్టిమచూ—తా.వ్రా.ప్ర
ప్రా.సవ —పరిరీచి—తా వ్రా ప్ర 7 ప్రా సవ —య్యైనబొగడపూ—తా.వ్రా.ప్ర.
ప్రా.సవ—పురదించు—తా.వ్రా ప్ర 9 ప్రా సవ—జరద్రోసి—తా వ్రా.ప్ర.

తే. కొసరు టెలుఁగులుగా[1] నిత్తు రెసక మెసఁగ[2]
విలుచుచోఁబూలఁ[3] దనియాడు విటజనాళి
కింపు సేఁతలఁ దనివి రెట్టింపుఁ జేయు[4]
విరులయుంగళ్ల పుష్ప[5]లావీజనములు ॥ 98

మ. మదధారల్ జలధారలట్ల దొరుఁగన్ మత్తిల్లి లోహార్గళా
స్పదపాదంబులతోఁ బురోపవనికాభాగంబులం బొల్చు ను
న్మదనాగంబులు నందనోపవనికామధ్యంబులన్ శృంఖలా
స్పద బంధంబులతోడ నొప్పు విలయాభ్రశ్రేణిచందంబునన్ ॥ 99

ఉ. గండగళన్మదాంబువులు గ్రమ్మెడునేఁడులు కుంభపీఠికల్
గండశిలల్ రజించిన మొగంబులఁ జేగుఱు జేగుఱుల్గ నా[6]
ఖండలుచేతఁ జెట్టుపలు గ్రాఁగక తప్పిననాఁటి నీలపుం
గొండలొకో యనంగఁ బురిఁ గ్రుమ్మరు నెల్లెడ భద్రనాగముల్॥ 100

గీ. శాలిహోత్రునిశక్తిఁ బక్షములు దునిసి
పోక వృషయని చూపఱు వొగడుచుండఁ
బక్కెరలతోడ వాహ్యాళి బయలుపడు (చు)[7]
గవి దగం బాఱు నగరి పాగాచయములు ॥ 101

మ. వరణాభోగవిహారవాటములపై వర్తించు దేవాంగనల్
పరిఖానీరములోనఁ గానఁబడు వప్రస్థాపితప్రస్ఫుర
ద్వర[8] రత్నంబులనీడ లోలిఁ గని తద్భావంబులన్[9] సంఘటిం
తురు దర్వీకరరాజమస్తకమణిస్తోమానురూపంబులన్ ॥ 102

1 ప్రా సవ — టలుగులు— తా ప్రా ప్ర
2 ప్రా సవ — రెసఁగరాసఁగ— తా ప్రా.ప్ర
3 ప్రా సవ — విలుచుచోఁబుల— తా ప్రా ప్ర
4 ప్రా సప — శాంకలందని విరాట్టంపుంజయ— తా ప్రా.ప్ర
5 ప్రా సవ — పువ్వు—తా ప్రా ప్ర
6 ప్రా.సప — జెంగురులనా— తా ప్రా ప్ర
7 ప్రా పూర సవ— బయటపడు— తా ప్రా ప్ర
8 ప్రా.సవ — ద్దర— తా ప్రా ప్ర
9. ప్రా.సవ.— విగనిల్చుద్భావందులున్— తా.ప్రా.ప్ర.

క. పరిబింబిత వప్రోపరి
పరికీలిత వివిధ రత్న పంక్తులు వెలయుం
బరిఖకు సౌఖాద్రత్నా
కర మను నుత్ప్రేక్ష నిజముగా నొనరించున్ ॥ 103

సహస్రానీక వర్ణనము

క. ఈ కరణి నసమవిభవ
శ్రీకరమై యొప్పనప్పురీతిలకంబున్
లోకోత్తరుఁడు సహస్రా
నీకుం డనెడుపతి యేలు నిత్యవిభూతిన్ ॥ 104

సీ. ఎవ్వాని పటుహేతి కెదిరి పాఱక
పోరురాజన్యులు బారిగొఱియ
లెవ్వాని భుజశక్తి కిభ కిరి ఫణిపతుల్[1]
ప్రా పాసవడియున్న బంధువర్గ
మెవ్వాని దాతృతాహేవాకమున కింద్రు
పట్టణద్రుమములు బడిసివాటు[2]
లెవ్వాని సత్కీర్తి కీరేడుజగములు
కేళీనివాసనికేతనములు

తే. వాఁడు నుతిసేయఁదగు నిత్యవైభవుండు
చంద్రవంశాబ్ధిచంద్రుండు సవ్యసాచి
మనుమసంతాన మంగనాజనమనోహ
రాతిశయరూపవిభవమాయతనమూర్తి ॥ 105

శా. నానానేకపగండమండలవితానస్యంది దానోదక
స్నానక్లిన్న సభాంగణస్థలుఁడు విశ్వక్షోణిదోర్విక్రమ
శ్రీనిష్ణాత నిరూఢిఁగైకొని మహోత్సేకప్రపూర్తిన్ సహ
స్రానీకక్షితిపాలుఁ డేలె ననివార్యాఖర్వగర్వోన్నతిన్ ॥ 106

1 ప్రా.సవ — కిభకరి నిదిదతుల్ — తా.వ్రా.ప్ర. కినకరనివహముల్ — సా.వ.
2. ప్రా.సవ.— బడిసిరాటు — తా.వ్రా.ప్ర

శా. ఏలెన్ సజ్జన సాధురక్షణ కళాహేలన్[1] మహీమండలిం
బోలెం బూర్వనృపాలురన్ నృగు దిలీపున్[2] రాము నాభాగునిం
దోలెన్ వైరుల దిగ్విటంకములకున్[3] దోర్విక్రమప్రౌఢిచే
నా లీలావిభవాతిలోకుఁడు సహస్రానీకుఁ డత్యున్నతిన్ ॥ 107

సీ. వఱలెనన్న యప్పుడ వర్షంబు హర్షంబు
గొనసాఁగి మేఘంబు గుఱియుచుండఁ
గాఁపుపాలిటి కామగవియై వసుంధర
దండిమై ముక్కారుఁ బండుచుండఁ
బాలువెన్నలకు ప్రేపల్లె[4]వాడలఁబోలె
నవటుగాఁ బసులు చన్నవిసి పిదుక
జనములు తనపేరు వినినయంతనె మోడ్పుఁ
జేతు లౌఁదలలకుఁ జేరఁదిగువఁ

తే. గాలగతు లనుమాట లోకంబువారు
వినియు నెఱుఁగకయుండ సజ్జనవిభుండు
మెఱసి భుజశక్తి వారిధుల్ మేరగాఁగ
ధాత్రిఁ బాలించె నేకాతపత్రముగను ॥ 108

సీ. వెండియుఁ బైడియు వీడ్వడ[5] నిండ్లలో
నెమ్మది[6] నుండిరి నిఖిలజనులు
పుడమిమో పెడలించి భుజగాధినాథుండు
వేడ్కతో హాయిని విశ్రమించెఁ

1. ప్రా.సవ—సాధుక్షణకతిరిన్ చెలంన్—తా.ప్రా.ప్ర.
2 ప్రా.సవ—పాలురన్ నుగుటి విభున్—తా ప్రా ప్ర
3. సా.ప—తోలెన్ ప్రేఱురులటన్ని టంకములకున్—తా.ప్రా ప్ర.
4. ప్రా.సవ—పాండియత్నదల రెవల్లె—తా ప్రా ప్ర , బాఁడియెల్లెడల రేపల్లె—సా.వ.
5 సా.ప.— విడాడ— తా ప్రా ప్ర
6. ప్రా.సవ— నెయిది—తా.ప్రా.ప్ర. నెమ్మిమై— సా.ప.

బాదముల్ నాలుగు పదిలంబుగా మోపి
విహరించె ధర్మంబు వెఱపు దొఱఁగి
కలికాలకృత్యముల్ కడలకు విచ్చెసె
నుర్విలో నెచటఁ గా లూఁద రాక
తే. సేతువుననుండి మేరువు సీమగాఁగఁ
గలుగుదేశాధిపతు లరిగాఁపులైరి
యతఁడు సింహాసనం బెక్కి యతులభూతి
నవనిభారంబు భరియించు టాదిగాఁ గ ॥ 109

వ. మఱియును. 110

గీ. కలితవరనీతిశాలి యుగంధరుండు
మంత్రి రిపువాహినీవార్ధిమంధశిఖరి
సుప్రతీకుండు సేనాని సుభగహాస్య
హారి శాస్త్రార్ధకుండుఁ దోడై[1] చరింప ॥ 111

సీ. కస్తూరిరేఖలకైవడి మీసముల్
వదనేందునకు నంగపదవిఁ జేయు
వెలిదామరలవోలె[2] వెడఁదకన్నులు కృపా
లక్ష్మి కావాసస్థలములు గాఁగ
మేరువుచెలిమాడ్కి పేరురంబు వయో ని
ధానంబునకు గుప్తితలము గాఁగఁ
గులమహీధరశృంగముల భాతి భుజములు
ధరణికి విహరణస్థానములుగ
తే. మిమ్ముటంబగు[3] కండగర్వమ్ముతోడ
నతఁడు దక్కిన వ్యసనంబులందు జిత్తు
మిడక భూపాలనము నందె యిడి కడంక
నుర్విఁ బాలింపుచుండంగ నొక్క నాఁడు ॥ 112

1. ప్రా సప —శాస్త్రార్ధకుండుం చోటియ్యో— తా.వ్రా ప్ర.
2 ప్రా సవ —వెవిఁదాయిరల విశద— తా వ్రా ప్ర వెలిడాలుఁగదిసిను—సా.ప.
3. ప్రా సవ —మిమ్మిటంబగు— తా.వ్రా ప్ర.

మాతలి యాగమనము

ఉ. దివ్యవిమానదీప్తి నలుదిక్కుల దీటుకొనంగఁ గింకిణుల్
శ్రావ్యములై చెలంగఁ బృథులధ్వజలాంఛనమొప్ప శక్ర సం
భావ్యగుణుండు మాతలి నభంబున వెల్వడి సాద్భుతేక్షణా
భివ్యసనంబునం దవిలి పెల్లుగఁ[1] బౌరులు దన్నుఁ జూడఁగన్ ॥ 113

వ. వచ్చి మొగసాల ముందటిచాయ విసువీధి విమానంబు నిలిపి యవనీ
తలంబున నవతరించి. 114

సీ. అమితప్రవాహంబులై యామ[2] వేదండ
దానధారాంబువుల్ తళ్కు[3](లొలయఁ)[4]
దటిచ్చైన పల్లకి డండెల యెడ మాటు
మానికంబులు[5] కాంతు లీనుకొనఁగఁ
గడచూరు ముత్యాల గొడుగులపైఁ బైడి
కుండల దీప్తులు గొండ్లియాడ
మురువైన తేజీల ముఖపేనఖండముల్
క్రొత్త ముత్తెపు ముగ్గు కొమరు నీన

తే. మూఁపుమూఁపున రాయంగ మూఁగి నిలిచి
యవసరము గోరు వివిధ దేశావనీశ
సంఘముల సందడులతోడ జానుమిగులు
నసుఁగుమొగసాలకడ డాసియుండఁ గడచి॥ 115

వ ప్రతీహారోపదిష్ట మార్గంబున నడచి కక్ష్యాంతరంబులు గడచి
ముందట. 116

1. ప్రా సవ — భౌవ్యనినంబునం దనిరి పెల్మగ— తా ప్రా ప్ర
2 ప్రా. సవ.—అయుత ప్రవాహంబు ద్వయామ— తా ప్రా. ప్ర., అసిత ప్రవా
హంబుతో—సా ప
3,4 ప్రా సవ —తళు తూళట్మ— తా ప్రా ప్ర , తళ్కులొత్త—సా ప
5 ప్రా సవ —మానికంబుల— తా. ప్రా ప్ర

సీ. సింహాసనమునకుఁజెంతల నిరుగడ
బిసలతాకరలు సీవిరులు వీవఁ[1]
గొలువనేతెంచురాజులఁ బేరుపేరున[2]
వేత్రహస్తులు విన్నవించి పలుకఁ
దనుమీఁద నలవోక తిలకొను[3] చూడ్కికి
జనపతుల్ మౌళి నంజలులుసేర్ప
దిగ్దేశపతులు పుత్తెంచిన కానుక
లానతిఁ బనివార లందుకొనఁగఁ

తే. జేరి సేవించు మూర్ధాభిషిక్తవితతి
నడుమఁ గులపర్వతంబుల నడుమఁ దనరు
మేరుగిరివోలెఁ గొలువిచ్చి మెఱసియున్న
ధారుణీవల్లభునిఁ గాంచి చేరఁబోయి॥ 117

వ. వినయోత్థానపూర్వకంబుగా విభుం డాచరించునాతిథేయసపర్యల నాద
రించి యుండునంత నమ్మహీకాంతుండు మాతలి నవలోకించి. 118

క. అనఘాత్మ నీవు వచ్చిన
పనిఁ దెలియఁగఁ బలుకు దేవపతికిన్ సుఖమే
దనుజావళి క్రొంగోల్తల[4]
పని గలిగెనొ మమ్ముఁ బంచి పనిగొనుటలకున్ ॥ 119

క. అనవుడు మాతలి వినయం
బున జననాథా సుఖంబ పురుహూతునకుం
బని యొండు లేదు నందన
వనలీలాసక్తుఁడగుచు వాసవుఁ డొప్పెన్[5] ॥ 120

---

1. పా.వ.— కిసలయాధరలు సీవిరులు వీవ— తా.ప్రా.ప్ర.
2. ,, కొలువనే తెంచురాజులు వేరవేరన— తా.ప్ర.
3. ప్రా సవ — కలకూన— తా ప్రా.ప్ర.
4. ప్రా.సవ — కొంగోలల— తా.ప్ర
5. ప్రా.సవ.—డప్లెన్, డంప్పెన్— తా.ప్రా.ప్ర.

గీ. నిన్నుఁ దోడ్కొని రమ్మన[1] నెమ్మి నాదు
రాక విచ్చేయు మనవుడు రాజు నొప్పి[2]
చనఁగ సమకట్టి మంత్రుల సమ్మతమున[3]
మాతలియుఁ దాను దివ్యవిమాన మెక్కె ॥ 121

వ. ఉత్తరాభిముఖుండై వియత్తలంబునం బోవుచు నెడనెడం గడచు నదీనదంబులు జనపదంబులు గిరికాననంబులు నవలోకించి తత్ సృష్టి విశేషంబులు మాతలి నడుగుచు వచ్చివచ్చి యమరావతీపురంబు చేరం జనుదెంచి తదుపకంఠంబున— 122

శా. అంగంబుల్ పులకింపఁ గన్గొనియె వత్సాధీశుఁ డంత న్నభో
గంగన్ మంగళనాదమేదురతరంగం గేళిలోలాభ్రమా
తంగన్ మంథరగంధవాహవిచలత్పద్మోల్లసచ్చారుసా
రంగన్ మంజుల భూరివంజుల[4] వనీరమ్యాంతరంగం దగన్ ॥ 123

ఉ. బంధురలీలఁ గర్ణపుటపర్వముగాఁగ మదాంధభూరి పు
ష్పంధయగానముల్ వినుచు సమ్మతితోఁ జనుదెంచి భూమిభృ
త్సింధురు సేద దేర్చె[5] నెడసేయక నిర్ఝరసింధుజాత సౌ
గంధిక కంజపుంజవనగంధలసత్తనుగంధ వాహముల్[6]॥ 124

సీ. వెన్నెల పూఁదాల్పు వేలుపునోఁదల
మల్లెపూదండ యే మంజులాంగి[7]
బొడ్డున ముదివేల్పుఁ బుట్టించుహరిపాద
కమలంబుపట్టి యే కలువకంటి
మహివధూమణికటీమణిసూత్రమగు వార్ధి
పట్టంపురాణి యే పద్మగంధి
కపిలుచేఁ గ్రాగిన నృపకోటి మీఁదికిఁ
బోవునిశ్రేణి యే పూవుఁబోణి

1. ప్రా సవ. రయన—తా.ప్రా.ప్ర.
2. ప్రా.సవ. వొస్సి—తా.ప్రా.ప్ర
3. ప్రా.సవ. సయతమున—తా.ప్రా.ప్ర.
4 ,, భూవిదరన్‌జాల—తా.ప్రా.ప్ర.
5. ప్రా.సవ. స్సింధురసిదందేర్చ—తా.ప్రా.ప్ర
6. ప్రా.సవ. గంధణతుముల్ ,,
7. ప్రా.సవ. మాటినంగ— తా.ప్రా ప్ర. మానితాంగి—సా.ప.

తే. ముజ్జగంబులు పావనంబులుగఁ జేయు
దేహ మెత్తిన తల్లి యే దివ్యమూర్తి
యట్టిగంగకు సాష్టాంగ మాచరించెఁ
గేలు ఫాలంబుఁ జేర్చి భూపాలవరుఁడు ॥ 125

చ. కడలికి రాణివాస మనఁ గైటభవైరికిఁ గూర్మి పట్టినా
మృడునకుఁ బూవుదండయన మేటి నుతుల్ గని ముజ్జగంబు లి
ట్లెడపక శుద్ధిసేయఁ దనువెత్తిన తల్లివి నిస్తరింతు రే
ర్పడ[1] భవవార్ధి నార్యులు నభ్రస్రవదాపగ నీవు దేవగన్[2] ॥ 126

వ. అని కొనియాడుచు. 127

సీ. ఎసకంపుఁ బసిడి చిట్టిసుకతిప్పలమీఁదఁ
గవగూడియాడు జక్కవకవలును
గమ్మని పైఁడికెందమ్మిమాడువుటిండ్లఁ
గ్రీడించు నెలదేటి చేడియలును
దఱచైన నిద్దంపుఁ దరగయూయెలలను
దూఁగు బెగ్గురురాచతొయ్యలులును
బంగారుటెలదూండ్లఁ బట్టి చంచులఁ ద్రుంచి
మెసఁగు చక్కని హంసమిథునములును

తే. దరుల సురపాదపముల చెంతల నెమిళ్లు
పెట్టు కొకరిక గుట్టల[3] తట్టియలును
గాంచి సంతోష రసవార్ధి గడలుకొనఁగ
నుత్తరాపగ దాఁటె నృపోత్తముండు ॥ 128

సీ. తలఁపురామానికంబులఁ గట్టు సోరణ
గండ్లఁ జెన్నగు మాడుటిండ్లతోడఁ
బండి నేలకు వ్రేల[4] బడువేల్పు వ్రాఁకులఁ
దనరు పెందోటల తఱచుతోడ

1. సా ప. నీతశృంకలేర్పడ— తా వ్రా ప్ర
2 సా.ప. న భ్రసతదాపగ నీవు దంపగన్— తా వ్రా ప్ర.
3 ప్రా సవ. కుట్టల— తా. వ్రా. ప్ర 4. సా.ప కల్పుతూకుల- . వ్రా. ప్ర

నెదురుగాఁ బిరికొని[1] పొదుగులు ప్రేల నొ
ప్పెసఁగ నిల్చిన పాడిపసులతోడ
రసరసాయన సిద్ధ రససుధారసముల
లలినొప్పు తుమ్మికొలఁకులతోడ

తే. వయసువేలుపుఁగొమ్మలపైఁ దలంపు
మరలిరామిని నిండ్లఁ[2] గొఁపురములకును
జాలి పర్తించు నప్సరః స్త్రీలతోడ
వఱలు సమరావతీపురవరము డాసి ॥ 129

సీ. ప్రోలెల్ల[3] మందార భూరుహంబులయున్న
నెలదోఁటల విశేష మెన్న నేల
శిల్ప[4] కృత్యములెల్ల చింతామణులెయున్న
నచ్చుటిండుల యొప్పు[5] మెచ్చ నేల
వీడెల్ల నచ్చరవెలచేడియలె యున్న
నలరుఁ బోఁడులచెల్వ మడుగ నేల
ధేనులెల్లను గామధేనువులే యున్న
పాఁడి సౌభాగ్యంబు వేఁడనేల

తే. రాజు దేవేంద్రుఁ డన నేల తేజ మడుగఁ
జెంతఁ బ్రవహించునది సిద్ధసింధు వనినఁ
బావనత వేఱ కొనియాడఁబోవ నేల
సురపురికి సీడె తక్కిన పురవరములు ॥ 130

సీ. ఈపురిచేడెల యుఱుగౌఁగిళులు గోరి
కాదె పోరుల నిల్చు ఘనులపూన్కి
యీపురికాపురం బెద నాసపడి కాదె
పాయక జన్నముల్ సేయుపనులు

---

1 పా. నెదురుగాంచిరికొని—తా ప్రా ప్ర.
2. పా. మగుడిరామి నిండ్లలో—తా ప్రా ప్ర.
3. పా. పోయెల్ల, పొలయెల్ల—తా ప్రా.ప్ర.
4 ప్రాపా. శిల్పికృత్యము—తా ప్రా ప్ర.
5. ప్రాపా. మచ్చుటిండ్లయొప్పు—తా.ప్రా ప్ర.

నీపురివసతి[1] యూహించికాదె సమస్త
ధర్మశాస్త్రములకుఁ దనరె శంక(1) (2)
యీపురి కేపురు లీడురామినిఁ గాదె
యిది పూర్వదిశ యంచు నెన్నఁ బడుటఁ[2]

తే. యుతరపురముల వర్ణించునెడలఁ గవుల
కిప్పురముకాదె యుపమయై యొప్పఁజూపు
సకల ధర్మార్థ కామమోక్షముల కెల్ల
పుట్టినిల్లు తలంప నీపురముకాదె॥ 131

మ. అని డెందంబున కద్భుతంబును బ్రమోదావేశముం జేయ నా
తనవస్తు ప్రకరంబు గాంచుచును నుద్యచ్చాటువాక్యంబులన్
వినుతుల్ సేయుచు వచ్చి భాసురసురోర్వీజాతజాతప్రసూ
న నవీనాయత[3] వాసనాయుతమునం దన్నందనాగారమున్[4]॥ 132

వ. చేరి తద్ద్వారప్రదేశంబున విమానావతరణంబు గావించి మాతలియుం
దాను నభ్యంతరంబు ప్రవేశించి నడచునప్పుడు— 133

సీ. తలిరులొత్తిన కల్పతరువుల పొరువులఁ
గొసరి కూయిడు మత్తకోకిలములు
ననిచిన హరిచందనంబుల చేరువఁ
గెరలి పల్కెడు రాజకీరములును
బూచిన మందార భూరుహంబుల పొంత
దొమ్ములాడెడు గండుతుమ్మెదలును
జాదుకో విరిసిన సంతానముల చెంత
దుముకు రేఁపెడి నాలితెమ్మెరలును

1. ప్రాసవ—ఈవు పరసతి—తా ప్రా ప్ర
(1) ధర్మశాస్త్రమ్ములుద్భవము నొందె—సా.వ.
(2) ధర్మశాస్త్రమ్ములు దడవికొంట— సా వ
2. ప్రాసవ. యాడు యున్నబడుట—తా ప్రా.ప్ర యాడుయని యెన్నబడుట.
3. ప్రాసవ. ననలీనాయత—తా ప్రా.ప్ర
4. యుతమగుందన్నంద నాగారమున్—తా.ప్రా ప్ర.

తే. దనియ బరువైన పారిజాతముల నీడఁ
బొదలియాడెడు నెడ కేకిపోతకంబు[1]
నంతకంతకు నగ్గలం బగుచు వచ్చు
వేడ్కఁ దేలించె నమ్మహీవిభు మనంబు॥ 134

చ. అలితతి నీలముల్ ముదురుటాకులు పచ్చలు లేఁజిగుళ్లు కెం
పులు దళరాజి వజ్రచయముల్ కలికావళు లాణిముత్తియం
బులుగఁ బొసంగు చంగఁజూని బొక్కసమో యన[2] నాత్మలోన నిం
పులు పొదలించె రాజునకుఁ బూచి బెడంగగు పొన్న లున్నతిన్ ॥ 135

చ. జలధులనీరు ద్రావునెడ సారెకు నీరునఁగూడి వచ్చు కెం
పులు నునుగెంపు బిందియలఁ[3]బోసి దృఢంబుగఁ బక్వదాడిమీ
ఫలముల పేర నిల్పి బహుభంగులఁ గావలులున్న వారిదం[4]
బులొ యనఁ జూడ్కి కింపొసఁగఁ బొల్పగు దోహదధూపధూమముల్ ॥ 136

ఉ. గుత్తపుఁ జన్నుదోయి పుపుగుత్తులు చేతులు పల్లవంబు లు
ద్వృత్తర వాసనల్[5] పిరులతాపులు మోవులు తేనియల్ కురుల్
మత్తమధువ్రతంబులయి మానుగ రాజిలు తీవ లోరి భూ[6]
పోత్తమునాత్మ కింపొసఁగె నొక్కట నవ్వనలక్ష్మలోయనన్॥ 137

ఉ. పూవుంతేనియన్ మధుపపోతములన్ జిగురాకుమేఁతలం
గోవ పికవ్రజంబులను గ్రొత్తఫలంబులఁ గల్కిచిల్కలం
జేవదలిర్ప మన్పుచును జేరికలం దని గాలి నిల్పుచున్
భావజుసీడలై పొదలు ప్రాయపుమావు లొనర్చె నింపులన్॥[7] 138

1 ప్రా నవ యడకెక్కి పోదకంబు—తా వ్రా ప్ర
2 సా.ప. లాఁడిముత్తియంబులుగ హసంగు చంగజుని బొక్కస మెల్లన—తా వ్రా ప్ర.
3. ప్రా నవ వచకిం పులుకున కెంపు బింటియల— తా.వ్రా.ప్ర
4. ప్రా నవ గావళులన్ను వాలిదం—తా వ్రా.ప్ర
5. ప్రా.నవ. ద్వృత్తరు వాసకముల్—తా వ్రా.ప్ర.
6. ప్రా నవ. లోవి భూ—తా వ్రా.ప్ర.
7. ప్రా నవ—పూవుల తేనియల్ మధుప పోతములున్ పికురాకు మేతలున్ గోవపిక వ్రజంబులును గ్రొత్త ఫలంబులు గల్గి నిల్కలున్ జేవదలేక మన్పుచును చేవి కలన్దనుగాని నిల్పుచున్ భావజుని డండైం పొదలు ప్రాయపు మావులొనర్చె నింపులన్— తా వ్రా.ప్ర.

ఉ. సారెకుసారె క్రామ తరుశాఖలఁ బ్రాకి తనర్చు మాధవీ
వీరుధు లర్థిఁ జేరువుల వెల్వడు భూవరు మీదఁ గ్రొవ్విరుల్
బోరన రాల్చు టొప్పె నళిపోత గరుత్ప్రవిచాలనంబులం
గోరి వనాంతలక్ష్మి యొసగుం గుసుమాంజలి చంద మందమై ॥ 139

గీ. ఈడ పండుల[1] సామగ్రి యీడఁదక్క
నొండు వనముల లేవు సుండో యటన్న
యట్లు పికరాజి పెంగూఁక లాడుచుండఁ
బొల్చునీడలఁ జూచు నాభూవిభుండు ॥ 140

గీ. అక్కఱకుఁ బూవు లొదవని యపుడు చెలుల
చేతఁ దన్నింప మరుని దాసియును బోలెఁ[2]
గరము రాజిల్లుచుండు నీతరు వటంచు
నగుచుఁ గంకేలిఁ జూచె భూనాయకుండు ॥ 141

సీ. ఆరఁబండిన క్రొత్తయల్లనేరెడు పండ్లు
కుంతలంబుల యొప్పు నంతరింపఁ
గమియఁబండిన పెద్ద గజనిమ్మపండులు
పాలిండ్ల చెలువంబు ప్రస్తరింప
ముదురఁ బండిన మంచిమాతులుంగపుఁ బండు
లంగంబు కాంతి చె న్నవధరింపఁ
దనియఁబండిన తీయద్రాక్షా ఫలంబులు
కలికివాతెఱ సోయగంబునాఁగఁ

తే. బలుచఁ బాఱిన లతవికా పల్లవములు
గండపాళుల విభవంబు గమ్మిరింపఁ[3]
బొలుచు వనలక్ష్మి యవయవంబులనుబోని
వనవిశేషంబు వీక్షించె మనుజవిభుఁడు॥ 142

1. సా.వ.—ఈడపండ్లు— తా.వ్రా.ప్ర.
2 ప్రా.నవ.—పురుడుని దానియునుబోలె— తా.వ్రా.ప్ర
3. ప్రా.నవ - గమ్మురింప— తా.వ్రా.ప్ర.

వ. ఇట్లు నన్యవననిర్విశేషంబులగు నవ్వనవిశేషంబు లన్నియు విలోకించుచు వచ్చి వచ్చి ముందట— 143

సహస్రానీకుఁడు సుధర్మసభయందుఁ బ్రవేశించుట

చ. హరిమణిసాలభంజికల హారి విధూసల కుట్టిమంబులన్
మరకతభిత్తిభాగముల మానిత వజ్రమయైకవేదులన్
సరసిజరాగజాలములఁ జారుతరంబయి యంబరంబుతో
నొరసి సుధర్మయన్సభ సమున్నత సన్నుతశృంగభాతిగన్॥ 144

వ. కనుంగొని— 145

క. చేరఁజని తత్సమీప
ద్వారంబున నిల్చి యింద్రుదువచనమునఁ బ్రతీ
హారుఁడు దను దోడ్కొని పో
నారాజవరుండు తత్సభాంతరభూమిన్॥ 146

సీ. నాభాగమాంధాతృనలదుంధుమారాది
నృపకోటి యొక్కచో నిలిచికొలువ
నతిరాత్రవాజపేయాది మహాక్రతు
పొరగు లొక్కచో బలసికొలువఁ
నారద కౌండిన్యనాగదంతశుకాది
మునిముఖ్యు లొక్కచో మొనసికొలువఁ
జిత్రలేఖాఘృతాచీమేనకాద్యప్స
రోంగన లొక్కచో హత్తి కొలువ

ఆ.వె. సప్తమాతృకలును సప్తదిక్పాలురు
సప్తమునిగణంబు సాధ్యసిద్ధ
యక్షరాక్షసోరగామరప్రవరులు[1]
నలరి రంత నింద్రు[2] నలమికొలువ॥ 147

వ. మఱియును— 148

1. ప్రా.సవ— సోరగాదురద్రివరులు— తా.ప్రా.ప్ర.
2. ప్రా.సవ— నలలుసాత— సంక— ,,

సీ. మంద్రమధ్యమతారసమాన సంశ్రుతుల గం
ధర్వకామినులు గీతములు పాడ
రత్నకంకణఝణారావంబు లులియంగ
సురవిలాసినులు వీచోపు లిడఁగ
మేనకాద్యప్సరోమృగనేత్ర లాయాయి
యుడిగంపుఁ బనులకు నోలి నడువ
నఖిలపురాణేతిహాస గోష్ఠివినో
దంబుల మునిజనుల్ దనరియుండ

ఆ. వె. నున్నతాసనమున నున్న వాసి సురేంద్రుఁ
గాంచి యాత్మ వేడ్క గడలుకొనఁగ
యవనిజాని మ్రొక్కి యప్పరందరు నాజ్ఞ
నుచిత పీఠ మెక్కి యుండు నంత ॥ 149

వ శతముఖుండును నతని కభిముఖుండై కుశలం బడిగి కాలోచితంబులగు
కథాకలాపంబులు నడుపుచుండునంత మధ్యాహ్నంబగుటయు నమ్మహీ
కాంతున కవ్వనాంతరంబున నొక్క మణి సౌధంబు విడిదల యిడి
మజ్జన భోజనంబు (లు)[1] నడపునట్లుగా మాతలిని నియోగించి
తానునుం గొలువు విడిసి యభ్యంతరంబునకుం జని సముచిత వర్తనం
బుల నద్దివసంబు గడపి మఱునాఁడు మొదలుకొని—— 150

క. ప్రీతాంతరంగుఁడై పురు
హూతుం డచ్చరులుఁ దాను నుద్యా
జాత సురపాదపములకు
జాతర గావించికేళిసలుపుచు[2] నుండన్ ॥ 151

వ. వత్సాధీశ్వరుండును నమ్మహోత్సవంబు గనుంగొనుచు డెందంబునఁ బర
మానందంబు గందళింప నుండునంత నొక్కనాఁ డప్పురందరుం డొక్క
యెడ సుఖాసీనుండై సముచిత సల్లాపంబులు జరుపుచు నంత[3] నమ్మహీ
విభునకు భావిశుభం బెఱింగించువాఁడై ప్రసంగవశంబున నతనితో
నిట్లనియె ॥ 152

1 ప్రా పూర 2 సా వ — గావించెఁ గేళిసలుపుచు— తా ప్రా.ప్ర.
3 ప్రా.సవ— జరుపుచుండి రంత— తా.ప్రా ప్ర.

పురందరుండు వత్సాధీశునకు భావిశుభం బెఱింగించుట

మ. క్షితినాథోత్తమ చెప్పెదన్ వినుము సాకేతప్రభుండైన యా
కృతవర్ముం డను రాజుపుత్రి నిలసద్రేఖాకలాపన్ మృగా
వతియన్ కన్యకఁ జెప్ప నొప్పు దరుణీవర్యాలలామంబుతోఁ[1]
బ్రతిసేయన్ మఱిలేరు ముజ్జగములన్ రాజీవపత్రేక్షణల్ ॥ 153

ఉ. మోహరసాబ్ధికిం దరఁగ మోహన బాణుని యాజికేలి స
న్నాహము యౌవనోద్గమ ధనంబునకున్ నిధి లోకలోచనో
త్సాహ నవాంకురంబునకు శంబర పూరము బంధురాగ సం
దోహ మహీరుహంబునకు దోహల మయ్యెలనాగ చూడఁగన్. 154

క. భూమి నలంబున యను సుర
భామిని యుదయించి మనుజ భామినియగుచున్
భూమీశతిలక నీకా
కామిని యిట మీఁద భార్య గాఁగలదు సుమీ ॥ 155

వ. ఆవృత్తాంతం బాకర్ణింపుము. 156

సీ. ఒక్కనాఁ డక్కరభోరువు పరమేష్ఠి
యోలగంబున కేఁగియున్న తఱిని
వాయువశంబున వనితాలలామకు
నూరుమూలము దాఁక చీర తొలఁగ
నచ్చట నున్నవా రందఱు వదనముల్
వాంచి నిల్చిరి ప్రత్యవాయభీతి
వారిలో నొక్కఁడు వసువు విధూముఁ డన్
వాఁ డింతిఁ జెఱవెట్టు వాంఛఁ జూచెఁ

1. ప్రా.నవ— దరుణీ వత్సాలలామంబుతో— తా. ప్రా ప్ర
— దరుణిన్ వామాలలామంబుతో— సా.వ.

తే.గీ. జీర దొలఁగుట యెఱుఁగమిఁ జేసి యతివ[1]
వాంఛఁ జూచుటఁ జేసి యవ్వసుని పుర్ర్య
యోని జనియింపుఁ డనుచుఁ బయోజగిర్భుఁ
డెరుపురకుఁ గోపమున శాప మిచ్చుటయును। 157

క. బిసరుహభవునాజ్ఞ నలం
బుస యిట్లుదయించె వసువు భూవర నీవై
ఎం ధ జనియించి తనవుడు
వసుధేశుఁడు కౌతుకార్ణవము నడ రెంఁగన్ ॥ 158

ఉ. ఆ లలితాంగిఁ జూచుటకునై యురియాడెడునెమ్మనంబుతో
వాలుమగండు కంతుఁ డనివారణ సిల్గులఁ బెట్టి యచ్చటం
గాలుకొనంగ నీమికి పగం దురపిల్లుచు నింద్రుఁ డంపె భూ
పాలుఁడు ధాత్రికిన్ విరహభారమునం జనుచుండ ముందఱన్ ॥ 159

తిలోత్తమ సహస్రానీకుని శపించుట

సీ. కబరిపైఁ జెరివిన కమ్మని చెంగల్వ
విరులతావికిఁ దేంట్లు వెనుకొనంగఁ
దారహారంబుతోఁ బారిజాతపుదండ
కుదురుఁబాలిండ్లపై గొండ్లియాడఁ
బదపల్లవంబులపై జాఱఁగట్టిన
చీనాంబరము వింత వెలుపు చూప
నిర్జరాధిపుఁ డిడ్డ నెలవంక యొత్తులు
చెక్కుటద్దములకు సిరిఘటింప

తే.గీ. గతులు రాయంచమురిపంపు గతులఁ దెగడ
నెదురు చనుదెంచుచున్న రాకేందువదన
నాకపురిమెట్టు చెంతఁ జిన్నారిచేడె
నల్లఁ జూచెఁ దిలోత్తమ నప్సరసను[2] ॥ 160

1. ప్రా.నవ— తిమ— తా.ప్రా.ప్ర— యూమె— పా వ.
2. పా.వ.— దిలోత్తమా ప్సరసను.— తా.ప్రా.ప్ర.

క. చూచియుఁ జూడని[1] విధమున
పాచిగొరుంబోఁడి మాటలాడింపక హృ
ద్గోపరమ్మై తరి దీకొల్పెడు
రాచకుమారిటుఁ గనం బరాకునఁ[2] బెనఁగన్ 161

చ. .దవిన కోపమున్ నిలు ... శాపము వెచ్చ నొరి ని
హృదయములోన నుఱ్ఱయిది యెవ్వటె యుప్పరకుఁబోఁడిలోఁ
బదియును నాలుగేండ్లు లెంబాయెనుగా కని యూప్పగాక్షి హో
మది నభిరామరాముల కమాస్యత కోపము సేయుచుండునే ॥ 162

క. కోపించున ని ట్లాసతి
శాపం బిచ్చుటయు నాత్మ సెరకుఁగొనక ...
దీపిత చింతాపరుండై
భూపాలకసుతుండు వేగఁ బురవరమునకున్ ॥ 163

వ. వచ్చి తత్పురవవచ్చిన సమాతలి నుపత్ప్రాకారంబున నిద్వారలిపి యనంత
రంబ యభ్యంతరంబునకుఁ జని యేకాంతం బిందుమణిసౌధం బెక్కి
చింతాభరంబున— 164

కోలుకొనంగలేని ధృతిఁగూరిన యుల్లము దల్లడింప నే
నేల విరాళిఁగొంటి విబుధేశ్వరునాటలు నమ్మియున్మహీ
పాలతనూజ చేకురునె యాయము నాకిఁక యెద్ది యొక్కొ యా
జాలి యడంచి పుణ్యముల జాఁడఁ జనంగ దయాళుఁ డెవ్వఁడో ॥ 165

మ. అని చిత్తంబున నంతకంతకుఁ గడున్ హత్తించు చింతాభరం
బున మేనన్ విరహజ్వరానలశిఖల్ పుంఖింపఁ బూవింటిజో
దనుకంపాగుణ శూన్యుఁడై తొడరి చేయం జాలకృత్యంబులన్
జననాథుం డటు గూడి యొక్కెడ[3] సజేచ్ఛన్ నిల్వరా కెంతయున్॥ 166

1. ప్రా.నవ— చూచింజూడని— తా ప్ర పా.ప
2. ప్రా నవ— కుమారితగనూ పరాకున— తా. ప్రా.ప్ర
3. ప్రా.నవ— జననాథుఁడు గూఁటి యొక్కడ— తా. ప్రా ప్ర.
జననాథుండు కలంగి యొక్కడ— ప్ర.మ. భూ, 462

క. వెనుకఁ బడియున్న[1] పరిచర
జనవర్గము కన్నుమొఱఁగి సదనారామం[2]
బునఁ కేఁగి యచట నొక్కఁడు
మనసిజదోదూయమాన మానసుఁ డగుచున్ ॥ 167

సీ. కోయిల లెలుఁగిచ్చు ప్రాయింపు టెలనావి
మోఁకలన్నను మోము ముడిచికొనుచుఁ
గొదమతేఁటుల గమిల్ గూడి వినోదించు
పసిఁడి బొన్నన్నను[3] గసరికొనుచుఁ
దెంకిపట్లనకయ[4] తెమ్మెరల్ విహరించు
తీవెయిం డ్లనినను దిట్టుకొనుచు
లేచి కీరసమితి లీలఁ బ్రవర్తించు
వనఁటు లన్నను జాలిఁ గినిసికొనుచు[5]

ఆ.వె. జాలిఁబొంది మిగుల దోలాయమానుఁడై
క్రమ్ముకొన్న విరహ ముమ్మలింప[6]
మున్నచోట నుండ నుల్లంబు గొలుపక
వచ్చి వచ్చి రాజవల్లభుండు ॥ 168

మ. కలయం బూచిన మాధవీనవలతాగారంబులో సైంధవో
పల లీలామణి వేదికాంతరమునన్ భ్రామ్యన్మిళిందాంగనా
వలిగానంబున కోడుచుం బయి పయిన్[7] వర్తించు పూఁదేనె సో
నలకున్ లోఁగుచుఁ బవ్వడించె మదనోన్మాదంబు రెట్టింపఁగన్ ॥ 169

---

1. సా.ప — వెనున్ బడియుచున్ నుంచు —తా.ప్రా.ప్ర
2. ప్రా.సవ— సరి నారామం— తా.ప్రా.ప్ర
3. ప్రా.సవ— పసిడిపొన్నెన్నను— తా.ప్రా.ప్ర.
4. సా.వ— తెంకి పట్లకయ— తా.ప్రా.ప్ర
5. సా.వ— నిలిన్ని కొనుచు— తా.ప్రా.ప్ర.
6. ప్రా.సవ— ముమ్మరింప— తా.ప్రా.ప్ర.
7. ప్రా.సవ— మనితులు లీననోడుచు పైపైయిన్— తా.ప్రా.ప్ర.

వ. తలపోఁతలకుం జొచ్చి యిట్లనియెం— 170

సీ. నెమ్మది నుండంగ నిర్జరాధిపుఁడు సూ
తలిచేత నన్నేల పిలువఁ బంపెఁ
బంపి యేటికిఁ జెప్పె బలభేది నాతోడ
సాకేతపతిపుత్రి జననవృత్తిఁ
జెప్పిన నే నేల చెవియొగ్గి వింటి త
త్పరబుద్ధి[1] నాలాగ తప్పవడితి[2]
విన్న నేమిటి కుండె విధుమాధరరూపు
నిల నాయనాత్మ నిర్మించెనెట్లు[3]
ఆ.వె. యదియు[4] నుండుగాఁక నసమాస్త్రుఁ డత్యుగ్ర
సాయకములపాలు సేయఁదొడఁగె
నేమిసేయువాఁడ నీ తనూతాపంబు
నెట్లు మాన్పువాఁడ నోకొ ॥ 171

సీ. ఆరాజముఖిముఖాంభోరుహం బెన్నఁడు
కనుబండువుగఁ జూడఁ గలుగునోకొ
యాయింతి బిగిచన్నుదోయి కౌఁగిటికిని
గూర్ప నా కెన్నఁడు గూడునోకొ
యాలేమ నునుమోవి యమృతంబు తనివారఁ
గ్రోల నెన్నండు చేకూరునోకొ
యాకొమ్మ మధురోక్తు లాలించి యెన్నఁడు
వీనుల విన సంభవించునోకొ

1. పా.వ— తత్పరఁబుట్ట— తా.వ్రా.ప్ర.
2. ప్రా.సవ— జరియ— తా.వ్రా.ప్ర.
3. ప్రా.సవ— విరించినట్లు— తా.వ్రా.ప్ర
4. ప్రా.సవ— అవియ— తా.వ్రా.ప్ర

ఆ.వె. యాలతాంగితోడ ననువాసరంబును
గూడివాడి వేడ్క[1] గొనలు సాఁగఁ
గడవ నెఱుఁగ[2] రాని కడ లొత్తు రతివార్ధి
నెలమి నోలలాడు టెన్నఁ డొక్కొ ॥ 172

శా. ప్రాలంబంబుం జిక్కొడల్చు[3] కుటోపాయంబునం జొక్కపుం
బాలిం జల్లనఁ గేల నంటునెడలం బ్రాపించు రోమాంచముల్
బాలారత్నము భావరత్యనుమతిం బైపై నెఱింగింపఁగా[4]
నాళీలావలిఁ గౌఁగిటన్ మెలపుమై హత్తించు టిం కెన్నఁడో ॥ 173

ఉ. అద్దములోన మాటికి నిజాధరపాళిక మీటి నెయ్యపుం
దిద్దులు చూచుచున్న తఱి నేఁ జిఱునవ్వునఁ జేరవచ్చినన్
ముద్దియ సిగ్గునం జిగురుమోవికిఁ గే లెడ మాటుసేయుచుం
దద్దయుఁ గన్నుఁ గోనల నదల్పఁగ నెన్నఁడు చూడఁగల్గునో ॥ 174

ఉ. చేతి విలాసపద్మమునఁ జేడియ వ్రేసినఁ గంటిలోనఁ గం
జాతపరాగ మొల్కె నని సారెకు మాయలు సేసి చేరి య
వ్వాతి నిజాననానిలమునన్ నయనాంబుజ మూఁద నవ్వుచున్
వాతెఱ ముద్దువెట్టుకొను వైభవ మెన్నఁడు నాకుఁ గల్గునో ॥ 175

ఉ. హారము లెవ్వరైన వెలయాడఁగఁ బిల్చిరో[5] నిన్ను నీదు వా
లారునఖంబు చూచి వెఱ పయ్యెడు నిప్పటినుండి చాలు నీ[6]
బేరము లట్లయుండు మని బింకపుఁ జన్ను లలంతి నవ్వుతోఁ
జేరవెఱుంగునం బొదువు చేడియ నెన్నఁడు చూచువాఁడనో ॥ 176

1 ప్రా.సవ— గూడిరూఢిలెడ్డ— తా.వ్రా.ప్ర
గూడి కూర్మియొడ్డ— ప్ర.మ.భూ— 463
2 ప్రా.సవ— కడవఱుంగ— తా.వ్రా.ప్ర ,,
3. సా.ప— చిక్కొడల్చి— తా.వ్రా.ప్ర ప్ర.మ.భూ 464
4 "బైపై నిరూపింపంగా— ప్ర.మ.భూ. ,,
5. ప్రా.సవ— లెవ్వడైన వెలయాడగబిల్చిరె— తా.వ్రా.ప్ర.
6 ప్రా సవ— నప్పుడు నుండిచాట— తా.వ్రా.ప్ర.

ఉ. నిక్కము నిద్రవోయె నని నేఁ గనుమోడ్చినఁ జేరి మక్కువం
జెక్కిలి ముద్దువెట్టికొని చేడియ నాపులకించు చందముం
గ్రక్కునఁ జూచి సిగ్గువడి కన్నుల ఱెప్పల వ్రేలవైవ నే
నక్కలినవ్వుతో[1] సరసిజాననఁ గౌఁగిటఁ జేర్చుకొన్నఁడో ॥ 177

వ. అని కోర్కుల్ బహురీతులన్ మనములో నంతంత కెక్కించుచున్
వనితారత్నము వ్రేల లీల మెఱయన్ వర్తించునట్లైనఁ బై
కొని పట్టంజని మిథ్యయైన వగలం గుందున్ భయంబందు స
జ్జననాథుం డురియాడు[2] డెందమున హృజ్జాతోదితోన్మాదుఁడై ॥ 178

సీ. కనుమూసి కల నిశిఁ గనుఁగొన్నయట్లైనఁ
జేరి సంభాషింపఁ జిత్తగించు
మేల్కాంచి సతి వ్రేల మెలఁగినయట్లైనఁ
గడఁగి సారెకు బయల్ గౌఁగిలించుఁ
జెలువ మిన్నక దన్నుఁ జీరినయట్లైన
విను నప్రమత్తుఁడై వీను లొగ్గి
కొమ్మ కౌఁగిటఁ దన్ను గూర్చినయట్లైనఁ
బరవశంబున మ్రానుపడుచు నుండు

ఆ.వె. లలన దన్నుఁ గేళి కెలయించినట్లైనఁ
జాల నెమ్మనమున సంతసించు
మనుజవల్లభుండు మగువపై వలవంత
నంతరంగతాప మగ్గలింప ॥ 179

సీ. నెలఁత చిత్తంబులోనికిఁ జేరఁదిగువఁ జో
తులు సాఁచినట్లు చింతలు విగుడ్చు
వెడ నిందుముఖి తెప్పవిధము (మెచ్చుటఁ)[4] బోలెఁ
బ్రమదబాష్పములు నేత్రముల నించు

1. ప్రా.సవ— సక్కడి నవ్వుతో— తా.ప్రా.ప్ర
2. సా.ప — నీజననాథుం— తా.ప్రా.ప్ర
3. ప్రా.నవ.— చెరఁ విగుర— తా ప్రా.ప్ర.
4. ప్రా. పూర.

వెక్కసంబగు వెచ్చవేసంబాకం (బుఁ)[1]
బూనగ నోపిమిఁ బోలెఁ నూర్చు
మదినిండి తొలఁకు కోమలిమీఁది ప్రేమ న
ల్ల కొర్చుగతిఁ జాదుకొనఁ జెమర్చు

తే.గీ. మనసు గులిసేసి మరుఁ డేయు మార్గణంబు
లచట వర్తించు సతిఁ దాఁకు ననెడు భీతి
మాటిమాటికి మాటుమనాడ్కిఁ గెలు
డెందమునఁ జేర్చు నారాజనందనుండు ॥ 180

మ. తను నిద్రాసుఖసక్తుగా నెఱిఁగినం దన్వంగి భూపాలనం
దన కోపాతిశయమ్మున న్నిజమనోధామంబులో నిల్వ కేఁ
గునో యెందేనియు నన్నుబీతిబలెఁ గూర్కుం గంటికిం జేరనీ
క నృపాలుండు[2] చలించు నాత్మ సుమన కాండప్రకాండాహతిన్ ॥ 181

వ. ఇవ్విధంబున నుల్లంబున నతిశయిల్లు నాయల్లకాంబుధిం బడి తల్లడిల్లుచు భూవల్లభుం డుండె నంత నంత:పుర పరిచారికాజనంబు భూకాంతుం గేళి సౌధంబులోనం గానక యచ్చెరువడి యచ్చేరువ విలాసవనంబులోనికి నొకరుండు[3] చనిన హలకలశకులిశాంకితంబులగు పదంబుల చొప్పుం దప్పక వనంబుం గలయవెదకుచు వచ్చి మాకందతరుమధ్యంబునం బ్రకాశించు మాధవీలతా మండపమున— 182

సీ. సంకల్పభవశాత[4]శరపాతహతిఁ బోలెఁ
దటతట నదరు[5] డెందమ్ము వాని
శిత[6] మారమార్గణచ్యుత మకరందంబు
గతిఁ గ్రమ్ము ఘర్మోదకంబు వానిఁ

1. పా.వ— నవ, పూర, వెక్కసంబగు లెమచ్చశందనఁ బాకం— తా.ప్రా.ప్ర.
2. పా.వ. మేల్కని పాలుండు— తా.ప్రా.ప్ర. ప్ర.ము.భా. 472
3. ప్రా.నవ— నూకెదుండు— తా.ప్రా.ప్ర.
4. ప్రా నవ— సంకల్పభవపాత— తా ప్రా ప్ర
5. ప్రా.నవ— దటతట సలరు— తా.ప్రా ప్ర
6. ప్రా.నవ. సితమార మార్గణ— తా.ప్రా.ప్ర.

బుష్పసాయక రజఃపుంజంబు క్రియ మోముఁ
దమ్మినొప్పెడు పెల్లఁదనమువానిఁ
బూఁబోఁడిఁ నేకాగ్ర బుద్ధి లో నీక్షించు
నోజ కన్నులు మూసియున్నవానిఁ

తే.గీ దొడరి గుటిసేసి మరుఁ డేయుతూపులకును
దప్పఁ గ్రుంకెడి విధమునఁ దాపవశతఁ
బూవుఁ బాన్పున నిట్టట్టుఁ బొరలువాని
జనవరాగ్రణిఁ గాంచి ససంభ్రమముగ ॥ 183

వ. చేర నేతెంచి శుభలక్షణలక్షితుండగు విశ్వక్షమాధ్యక్ష తనుతాప లక్షణం బుపలక్షించి పక్ష్మలాక్షు లాక్షణంబ యక్కుమారోత్తము చిత్తము చిత్తజాశుగాయత్తం బగుట చిత్తంబుల నెఱింగి తత్తరంబునం దత్తనుతాపంబు మరలించుటకునై శిశిరోపచారంబులు సేయం దలంచి— 184

శిశిరోపచారములు

మ. కచభారంబులఁ గ్రొత్తచెంగలువలం గైసేసి పూఁబయ్యెదల్
కుచకుంభంబులపై మృణాలవలయం గూడం బ్రతిష్ఠించి లేఁ[1]
త చిగు ళ్లంతటఁ గావిపుట్టముల మీఁదం జేర్చి లీలావతీ
ప్రచయం బల్లన వచ్చి రాజసుమనోబాణానలం బార్పఁగన్ ॥ 185

వ. సమకట్టి- 186

సీ. మానితాకృతియని మామహీపాలుపైఁ
గుచ్ఛితంబులు మాను కుసుమబాణ
భాషావిశేషాహిపతియని పవమాన
మాను మారాజుపై మత్సరంబు

1. సా.వ— బ్రతింపించి — తా.ప్రా.ప్ర

దావమున్నిబిడిన రాయిళ్లఁ బెట్టకుఁ
గులుక వ్రాపితుని గోకిలములార
భువి వినిర్మలకీర్తిఁ[1] బోలు నిన్నుని చంద్ర
వదువు మారాజాస్తై విరసబుద్ధి

ఆ.వె. ధన్యులార మీకుఁ దప్పేమి సేసె మా
ధరణివిభుని సంత బదలిదొంప[2]
నను మ దయమ్ము ప్రియము నవలారఁ గ్రొంబావు[3]
బెత్తు రోలి[4] సీఁమవెత్తి మ్రొక్కి ॥ 187

సీ. మొగమోడి నిలువుండి మొగమెత్తఁ జేయక
కీరంబులార మ్రొక్కెదము మీకు
దయలాత్మఁ బెనుపుఁడి దాంట్లు వేయక యెలి
దేటులారా మీ కిదే జోహారు
వల్లదెల్లనకు మన్నన సేయుండి[5] మీకు
నంటలు లివె కలహంసలార
పక్షీకరింపుఁడి పలువమాఱుఁ గూయక
ప్రియభాష లివె మీకుఁ బికములార

ఆ.వె. అయ్యలార మీర లతనురాజ్యమునకు
నేడుగడయు లోక మెల్ల నెఱుఁగ
మీరు కలిమి గాదె మేనితోఁబాసియు
శంబరాంతకుండు సబలుఁ డగుట ॥ 188

వ. అని యనేకప్రకారంబులం బ్రియములు వలికి యనంతరంబ— 189

1. ప్రా సవ— భూవినిర్మలకీర్తి— తా.ప్రా.ప్ర.
2. ప్రా.సవ— దసరిదొంప— తా.ప్రా.ప్ర
3. ప్రా.సవ— నవలారగ్రొత్త పూ— తా.ప్రా.ప్ర.
4 సా.ప— లోరి— తా ప్రా.ప్ర
5. ప్రా.సవ— నల్లదెల్ల తమనన్నసేయుడి— తా.ప్రా.ప్ర

సీ. మంచునఁ జేరిచి[1] మలయజాద్రవ మొక్క
తరళాక్షి మేన నంతట నలందెఁ
దోడ్తోనఁ బూఁదేనెఁ దోఁచి[2] యల్లనఁ ద్రిప్పి[3]
వెలఁది యొక్కతె వట్టివేళ్లసురటి
వడిగొన్న పన్నీటఁ దడిపి పుప్పొడి మెత్తి
నడుగుఁదమ్ముల నొక్కయలరుఁబోఁడి
కరపుటంబులఁ బచ్చకర్పూరము నలంచి
కాంత యొక్క మసకమున నించెఁ

తే.గీ. బేరురంబున నొక చంద్రబింబవదన
కమలినీబిసకాండహారములు చేర్చెఁ
గలువక్రొవ్విరి[4] మొగ్గల కంకణంబు
బాలయొక్కతె దొడిగె భూపాలుకేల ॥ 190

భారపుఁబయ్యెదం జిగురుఁబయ్యెద మాటి మృణాలవల్లరీ
హారములం ఘటించి ధవళాయతలోచన యోర్తు రాజబృం
దారకభర్త పాదనలినంబున మెల్లనె యొత్తిపట్టె వి
స్ఫారనవప్రవాళములఁ బాణిపుటంబుల కెత్తు సేయుచున్ ॥ 191

చ. కువలయనేత్ర యోర్తు నృపకుంజరుముందట నిల్చి భస్త్రికా
వివరముఖంబునం దనదు వ్రేలు గదల్చుచుఁ బట్టె[5] మోముపై
నవిహతలీల మంచు గురియం బృథులస్తని యోర్తు నూత్నప
ల్లవముల వీజనంబు పటలంబుగఁ గేలఁ దెమల్చి త్రిప్పఁగన్ ॥ 192

వ. మఱియును- 193

1. సా.వ.— జేరినిడి- తా.ప్రా.ప్ర
2. ప్రా.నవ— తోరోతనంబూఁదెనందొంచి— తా.ప్రా.ప్ర.
3. ప్రా.నవ— త్రిప్పి— తా.ప్రా.ప్ర.
4. సా.వ.— కమల గ్రొవ్విరి— తా.ప్రా.ప్ర.
5. సా.వ.— బట్టి— తా.ప్రా.ప్ర.

సీ. మెత్తంగఁ దోడ్తోన మృగమదాకృతి నొందఁ
జందనం బెలదూండ్ల జార్చికొనుచుఁ
జిలుక గొజ్జగనీరు చివ్వనఁ బొగలెత్త[1]
సెగలకు మొగ మోరసేసికొనుచుఁ
బూఁదేనెఁ దోఁచి లేఁబొఱ చుయ్యుచుయ్యన
సారెసారెకు మేనఁ జమరికొనుచుఁ
జిటపొట నుడుకుచోఁ జెదరిపైఁ బడు ఘర్మ
బిందుసంహతికిఁ దప్పించుకొనుచు

తే.గీ. సోఁకుచోఁ వేఁడిమికి వ్రేళ్లు చుఱుకులీన
విదిర్చికొని[2] భీతి నాకులు వెదకికొనుచు
వేసటలువాసి మఱపును వెఱపులేక
చెలులు శిశిరోపవిధులట్లు[3] సేయునపుడు ॥ 194

సీ. చిగురున మొగమింత సేసియు లోఁదాల్చు
వనిత హస్తతలంబువంటి దనుచుఁ
బుష్పమంజరు లన బొమ ముడించియు మానుఁ
బూఁబోఁడి పాలిండ్లఁ బోలు ననుచు
నలరు లన్నను జివ్వమని యంత నేతెఱు
నువిద మైమెలుపున కుసమయనుచుఁ
గెందమ్మి లనఁ గంటగించియు సైరించుఁ
దరుణిమోమున కన్నుదమ్ములనుచుఁ

ఆ.వె. దీవ లన్నఁ గ్రోధదృష్టిఁ జూచియుఁ దోన
మనసు తిరుగఁబట్టు మదమరాళ
యాన మెఱుఁగుమేని కనుఁగుఁజుట్టము లన
విభునకేల యందు ద్వేషమగును[4] ॥ 195

1. ప్రా.పవ— జిలుకగొజ్జిగనీరు చ్చివనఁ బొగతిత్తు— తా.ప్రా.ప్ర.
2. సా.ప.— విట్టిచికొని
3 ,, శిశిరోప చారముల్
4. ,, విభున కుళయేలయందు ద్వేషియగును— తా.ప్రా.ప్ర.

వ. అంతం గాంతాజనంబు భూకాంతుమేని కావంతయుం దెలివిగాన కంత
రంగంబుల నెంతయు సంతాపం బగ్గలింపం దమ సేయు శైత్యకృత్యంబు
భపితంబునం బ్రహితంబగు ఘృతంబునుం బోలె నిరర్థకంబై చనుటకుం
గటకటపడి— 196

సీ. పరికింప నెల లాఁఛుఁ బాయని పలుగాకి[1]
క్రించుఁగోయిల కేల ప్రియముఁ జెప్ప
మంచిమాటలె కాని మరఁగ దెన్నటికైనఁ
గిరంబునకు నేల క్రిందువడఁగ
గతి దీలువడి యల్లఁగడలఁ బ్రవర్తించు[2]
నీ మరాళంబున కేల వెఱవ
మధుపాయి మెయి మలీమస మళిపోతంబు[3]
మేటీఁగ దీని[4]నేమిటికిఁ జూడఁ

ఆ.వె. బోఁడి మొదలఁగాను బూతమై తిరుగు నీ
విషమశరుని నేల వేఁడికొనఁగఁ
బాదములను బడుట మీఁదు మిక్కిలి గాక
యూవిహీనమతుల కేడ కరుణ ॥ 197

చ. తను ననయంబు రాజనుచు దత్పరతం గొని యుంట[5] మౌళి మం
డనముగ నాచరించు హరు నాఁ డసమాయుధుతోడఁ గూడి నొం
చిన బలితంపు[6]దోసమునఁ జేసియు గాసిలు[7]చున్నవాఁడు నేఁ
డును గుముదాప్తుఁ డేటికిఁ గడుంగడు వేఁడఁగ నిద్దురాత్మునిన్ ॥ 198

1 ప్రా.నవ— బయొని పలుగాకి— తా.ప్రా.ప్ర.
2. ప్రా.నవ— యల్లఁ గదల ప్రివర్తించు— తా ప్రా.ప్ర.
3. ప్రా.నవ— మలీమలీ మనమరిపోతంబు— తా.ప్రా.ప్ర.
4. సా.ప.— మోటేఁగటివి— తా ప్రా.ప్ర.
5. ప్రా.నవ— గొనితంట— తా.ప్రా.ప్ర
గొనికంట— సా.ప. యందలి సవరణము.
6. సా.ప.— వలితంపు— తా.ప్రా.ప్ర
7. సా.ప.— నాసెలు— తా ప్రా.ప్ర

వ. అని నిందించుచు నిందీవరాక్షు లందఱుం జేయునదిలేక డెందంబులం గొందలించి బలు సందేహించుచున్న సమయంబున— 199

సహస్రానీకుని కడకు నారదుఁ డేతెంచుట

సీ. తెరువిచ్చి యంతంత దివి దేవసంఘంబు
మ్రోడ్పుఁజేతులు ఫాలముల ఘటింపఁ
దనుపాండురప్రభాధాళధళ్యంబులు
పరిపూర్ణచంద్రమః ప్రభలఁ జెనక
వీడి నల్గడఁ దూలియాడు[1] పాటలజటా
సటలు[2] నూతనవికాసంబు చేయ
వ్రేల నంటకమున్న కేలఁ బట్టిన వీణె
హరినామకీర్తనం బాచరింప

తే.గీ. నఱుతఁ బునుకపేరులు[3] భుజంగాధిరాజ
హారములు దాల్చు శివునిపెం పలవరింప
వేడ్కఁ నేతెంచె నాకాశవీథి డస్సి
నారదుఁడు తత్త్వవిద్యావిశారదుండు ॥ 200

శా. గోకర్ణాంక దయాపయోనిధి[4] మరుద్గోకర్ణధారపురీ
గోకర్ణాభరణాప్త వారరథికా[5] (?) గోభూజ విశ్రాణనా
లోకామాత్యకుమారశేఖర కృపాలోకావలోకాంచలా
లోకాలోకపరీత విశ్వవసుధాలోకావలోకావనా[6] ॥ 201

క. భాసుర కీర్తినటీ హ
ల్లీసక భవనాయమాన లేఖాహి నరా
వాస విలాసమనోభవ
వాసవసమభోగ భోగివచనాభోగా[7] ॥ 202

1. ప్రా.సవ— వీజనలడఁ దూలియాడు— తా.వ్రా.ప్ర.
2. సా.వ.— తటలు : . . . . తా.వ్రా.ప్ర.
3. ప్రా సవ— యంతియు పడిశములు— తా.వ్రా.ప్ర.
4. సా.వ—రియః పయోనిధి— తా.వ్రా.ప్ర.
5. సా.వ— నారరధికా— తా.వ్రా ప్ర.
6. ప్రా సవ— లోకాగ లోకావనా— తా.వ్రా.ప్ర.
7. ప్రా.సవ— భోనితనుభోగా— తా.వ్రా.ప్ర. భోగివచననుభోగా— సా.వ.

స్రగ్విణి. దీనరక్షాపరాధీనహృత్పంకజా
దాన పాండిత్య బృందారకానోకహా
మానముద్రా కురుక్ష్మాతలాధీశ్వరా
గానవిద్యాకళా గంధవాహాత్మజా ॥ 203

గద్యము

ఇది శ్రీమదింద్రేశ్వరవరప్రసాదలబ్ధ కవితాసార నారనామాత్యపుత్ర
సూరిజన విధేయ సూరన నామధేయ ప్రణీతంబైన
యుదయనోదయం బను మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

ఉదయనోదయము

ద్వితీయాశ్వాసము

క. శ్రీమహిమాస్పద తిమ్మయ
రామామాత్య ప్రకృష్ట[1]రాజ్యాంగభరా
క్రామితనిజభుజవిభవో
ద్దామ శ్రీకేశ[2] బాచదండాధీశా ॥ 1

వ. అవధరింపుము— 2

ఉ. అప్పుడు తద్వధూజనము లందఱు నద్భుతముల్ మనంబులం
జిప్పిల నొండొరుం గడవఁ జేరి రణన్మణి[3]కంకణారవం
బొప్పఁగ మౌళి నంజలులు యోజనసేయుచుఁ జేసి రర్చనల్
ముప్పిరిగొన్న భక్తి మదలోలవిలోచనపంకజంబులన్ ॥ 3

మ. మునినాథుం డరుదెంచెనన్న వచనంబుల్ తేనెలై వీనులం
జినుకన్ సంభ్రమ మొప్ప లేచి మహిభృత్సింహుండు లీలాగతిం
జని తత్పాదసరోజముల్ ప్రమదబాష్పక్షీరపూరంబుచే
నొనరం డాఁచుచుఁ జాగిఁ మ్రొక్కె నిటలం బుర్వీస్థలిన్ మోవఁగన్॥ 4

ఉ. అమ్మునివల్లభుండు కరుణామృతవాఃపరిషేచనంబుచే
నమ్మనుజేంద్రు మేని మదనానలతాపము నుజ్జగింపుచుం
బమ్మిన భక్తి హేమమయ పాత్రికచే నతఁ డిచ్చు నర్ఘ్యపా
ద్యమ్ములు నెమ్మిఁ గైకొని ముదమ్ముగఁ దత్కృతదండమూఁతగాన్ ॥ 5

వ. నారదుండు[4] వీణె[5] నిజకరారవిందంబున నవలంబించి యల్లనల్లనఁ బాదపల్ల
వంబుల సోఁకున వసుంధరావధూటి కానందం బొనర్చుచు నేతెంచి యున్నర

1. ప్రా.నవ— ప్రతిష్ఠ— తా.ప్రా.ప్ర; ప్రతిష్ఠ—సా.వ
2. ద్దామాలోకేశ—సా.వ.నవ.
3. సా.వ. నవ— రవన్మణి— తా.ప్రా.ప్ర.
4. సా.వ. పూర.
5 సా.వ.నవ— వణే— తా.ప్రా.ప్ర.

నామం డుండు నున్నతమణిమయాసనంబునం గూర్చుండెఁ దదనుమతి
నా రాజకంఠీరవుండు నుపకంఠంబున నాసీనుండయ్యె నప్పుడు— 6

మ. కరభూషావళి మ్రోయకుండ నలఁతుల్గాఁ జామర ల్వీచు చొం
దారులన్ సన్నల శైత్యకృత్యములకున్ యోజింపుచున్ లోచనాం
బురుహంబుల్ సదరస్మితంబులుగ సమ్మోహాబ్ధు లుప్పొంగి లో
గరుసుల్ మీఱఁగ నుండి రూరక కడంకల్ దక్కి లీలావతుల్ ॥ 7

క. స్మేరము లగు నిజనేత్ర చ
కోరములు మునీంద్రవదన కుముదాప్తరుచిం
బారణలు సేయఁగాఁ బృథి
వీ రమణుం డుండె వినయవినతాననుఁడై ॥ 8

ఉ. ఆ సమయమ్మున న్మునిజనాగ్రణి కోమలదంతకాంతిరే
ఖా సుకుమారకేసరముఖస్ఫురదంబురుహంబు చూడ్కి కు
ల్లాసము చేయ నన్న కుశలంబె కుమారకయన్నఁ గౌతుక
శ్రీసముపేతుఁడై నృపతి సింహుఁడు చేతులుమోడ్చి యిట్లనున్ ॥ 9

చ. త్రిభువనవంద్య మద్భవనదేహళి నీపదపంకజద్వయం
బభిమతలీలఁ దోఁకొనిన యప్పుడ ధన్యుఁడనైతి సర్వమున్
శుభములెగాక యన్యములు చొప్పడునే భవదీయ సత్కృపా
విభవవిశేషలబ్ధి పదివేల కనం[1] గుశలంబె నా కికన్ ॥ 10

క. మునినాథ మీపదాబ్జముఁ
గనుఁగొనుట న్నన్ను ధన్యుఁగాఁ జేయుట ద
క్క నఘ మఱి మీవచ్చిన
పని యన్యం బెద్ది పంచి పనిగొనవలయున్ ॥ 11

చ. అనవుడు లేఁతనవ్వు వదనాబ్జమున న్మొలతేర నాతఁ డి
ట్లనె జననాథ లేవు మఱి యన్యము లెవ్వియు నాదురాకకుం
బనులు యథేచ్ఛమై భవన పంక్తులలో విహరించు నే నిలన్
వినినవిశేష మిప్పు డవనీధవ నీ కెఱిఁగింప వచ్చితిన్ ॥ 12

1 సా.ప.సవ— పదివేలకునుం— తా.ప్రా.ప్ర

మ. ధరణీనాథ ప్రసిద్ధ మిమ్మహి నయోధ్యాపట్టణం బప్పరిం
బరిపాలించుచు నున్నవాఁ డిపుడు శుంభత్ప్రౌఢ బాహాబల
స్ఫురణం దాఁ గృతవర్మనా నృపతి యుర్వీపాలు గారాపుఁబ
ట్టి రమానందను రాజ్యలక్ష్మియనఁ బాటిల్లున్ మహోజ్జ్వాకృతిన్ ॥ 13

గీ. దానిపేరు మృగావతి మానవేంద్ర
లాలితానన్యరేఖావిలాసబుద్ధి
సతి మనోజాతు నాఁడువయస్త్ర పోలెఁ
జూడ్కులకు వేడ్క నొదవించుఁ జూపఱకును ॥ 14

ఉ. ఆ యెలదీఁగఁ బోఁడి వినయంబుఁ బ్రియంబు విజాప్తకోటికిం
జేయుచుఁ దల్లిదండ్రుల కశేషమనోభిమతైకసిద్ధినా
నాయతనంబులోనఁ దనరారుచు శైశవబాలస్థితిం
ద్రోయఁగ నాఁడునాఁటికిని దూఁకొనె జవ్వన మంగవల్లికన్ ॥ 15

ఉ. భోగనిహారవాటి పరిపూర్ణకళామణిపేటి గర్వరే
ఖాగుణజన్మభూమి మదగౌరవమల్లఖిళారి బంధుహ్వా
ద్రాగరసాబ్ధివేల రతిరాజమనోహరసిద్ధి యౌవన
శ్రీ గనుపట్టె మానిని కశేషవిలాసవిశేషలబ్ధితోన్ ॥ 16

సీ. నీలనీలంబులై నిటలభాగంబు కై
సేసిన కుంతల శ్రేణితోడ
భారభారంబులై బాహుమధ్యంబున
గిరిగొన్న గురుకుచగిరులతోడ
శోణశోణంబులై సుకుమారతాప్రౌఢిఁ
దనరెడు పాణిపాదములతోడ
నవ్యనవ్యంబులై నాసికాహ్లాదంబుఁ
బాటించు తను సౌరభములతోడ

ఆ.వె. నాతి యొప్పె యౌవనస్ఫూర్తిరోలంబ
వల్లరీలసత్ప్రవాళకుసుమ
సురభిగంధములను జూపట్టుచును[1] వైభ
వమున మీఱు పుష్పవల్లివోలె ॥ 17

సా.ప.నవ— జూపట్టిమను- తా.ప్రా.ప్ర.

ఉ. ఆయలినీలవేణికి మదాలసగామిని కివ్విధంబునం
బ్రాయము వృద్ధిగైకొనఁగఁ బల్మరుఁ గన్గొని దండ్రియాత్మలోఁ
జేయు విచార మీమదసిందురయానకు నెవ్వఁడొక్కొ భూ
నాయకకోటియం దనుగుణంబగు వల్లభుఁ డెంచు నెంతయున్ ॥ 18

అంతట నొకనాఁ డా సీ
మంతవతీమణి విహారమణిమయసౌధా
భ్యంతరమున మృదుశయ్యా ని
రంతరసుఖలీల నిద్ర నందుచు నుండన్ ॥ 19

మ. కలలో నాకలకంఠి నంబుజముఖిం గన్యాలలామం బ్రియం
బలరం డగ్గరి యొక్కదివ్యపురుషుం డావేళ చేనున్న యు
జ్జ్వలపుంజిత్రపటంబుఁ జూపి సతి యీక్ష్మాపాలు వీక్షింపు మో
పొలఁతీ యీతఁడు నీకు భర్త యనుచుం బోయెం దిరోధానమై ॥ 20

పోవుడు నంతలోపలనె భూవరనందన మేలుకాంచి యు
బ్భావభవోపమానుఁడగు పార్థివనందను చిత్రరూపమున్
భావములోనఁ దార్కొలుప భావభవుం డది సందుగాఁ దనుం
గేవలనిర్దయుం డగుచుఁ గెందలిరమ్ముల పాలుసేయఁగన్ ॥ 21

క. కలవలపడుచు మృగావతి
కల మును గనుఁగొన్న రాజకందర్పుని యు
జ్జ్వలమూర్తి నెమ్మనంబునఁ
బలుమఱుఁ గనుఁగొనుచు రాగపరవశ యగుచున్ ॥ 22

ఉ. ఎక్కడి వేధ వచ్చెఁ బరమేశ్వరుఁ డేమి ఘటించె మాయనే
నెక్కడ యక్కుమారవరుఁ డెక్కడ లే దిదియన్న నిక్కువం
బిక్కల మర్లగొల్పి విధి యీక్రియ వాఱిడి వంతలం దనుం
జిక్కులఁ బెట్టి పూవిలుతు చేత[1] నలంప దలంపుసేసెనో ॥ 23

1. సా.వ నవ— సేత— తా.వ్రా.ప్ర

మ. అని బిట్టార్చుచుఁ[1] బోటికత్తియలతో నామాట జెప్పంగ సి
గ్గున వంచించుచు నన్నుహంబు మదిఁ గోర్కుల్ బ్మారిఁబోవంగ వి
ల్పినచో నిల్వఁగరాని వేదనలచేఁ జీకాకునంబొందుచున్
వనజాతాయతనేత్ర యుండె మదనోన్మాదంబు రెట్టింపఁగన్ ॥ 24

వ. ఆ సమయంబున— 25

వసంతర్తువర్ణనము

మ. విరహిగ్లానికరంబు భూజన సుఖావేశంబు నానావనీ
తరువల్లీతనుసిద్ధి షట్పదసముత్సాహంబు నిర్జీవిత
స్మరసంజీవనసిద్ధవిద్య పికవాఙ్మౌనవ్రతోద్యాపనం
బరుదెంచెన్ మధుమాస మంచితలతాంతామోదితాశాంతమై ॥ 26

సీ. కోకిలకాకలీకోలాహలంబుతోఁ
బొలుపొందె మాకందభూరుహములు
మధుమత్తరోలంబమధురస్వనంబుతో
భాసిల్లెఁ బున్నాగపాదపములు
కుసుమసౌరభభరాలస సమీరములతోఁ
గనుపట్టె వాసంతికాగృహములు
వాచాలమదకీరవావారవంబుతో
దీపించె బరువులై తియ్యమావు

తే.గీ. అలరుఁదేనియ యజ ల్లేరులై గమించె
రాలి పుప్పొడి సైకతరాసు లయ్యె
నిఖిలవనికాభినవరామణీయ మగుచు
వసుధఁ జెన్నొందు మధుమాసవైభవమ్ము[2] ॥ 27

మ. పునరుజ్జీవనమంత్రముల్ మృతమనోభూ భూమిభృన్మౌళికిన్[3]
స్తనితంబుల్ మధుదుర్దినంబులకు భాస్వత్స్వామిధేనుల్ వియో
గినికాయస్మరవహ్నికిన్ మధుమహీక్షిత్సేనకుం గాహళుల్
వినవచ్చెం గలకంఠకూజితము లుద్వేలంబులై తోఁటలన్ ॥ 28

1. ప్రా.నవ— బిట్టార్పుచు—తా.వ్రా.ప్ర 2. సా.వ.నవ— వైభవముల—తా.వ్రా.ప్ర.
3. ప్రా.నవ— భృన్మౌళికల్— తా.వ్రా.ప్ర.

సీ. జొంపంబులై కెంపుసొంపు సంపాదించు
చిగురాకు లెఱనింగిసిరి ఘటింప
శ్రేణులై యుద్యానసీమల కేఁగు కీ
రము లైంద్రచాపవిభ్రమ మొనర్ప
మూఁకలై యెలమావిమోఁకలపై వచ్చు
కోదమతేఁటులు[1] మొగు ల్గములఁ జేయ
సోనలై వెలువక జోరునఁ గురియు క్రొ
వ్విరులతేనియ వృష్టిగాఁగ

ఆ వె. గొనలు మీఱి మీఁదికిని బ్రాఁకునవలతా
వలుయు వానకాలవైభవంబు[2]
నంతరింప నవ్వసంతాగమం బంబు
దాగమం బనంగ నతిశయిల్లె ॥ 29

మ. అలిఝంకారరవం బుపొంగనినదంబై యింపుఁ బాటింపఁ గో
కిలబాలాకమనీయకోమలకుహూగేయంబులం గూడ మం
జులమందానిలనర్తకుండు మదనక్షోణీశు ప్రోలం గళల్
విలసిల్లన్ మధువేళఁ జూపె వనవల్లీలాసికాలాస్యముల్ ॥ 30

శా. ధమ్మిల్లంబుల బొండుమల్లియ విరుల్ దైవాఱఁ బాలిండ్లపైఁ
గమ్మందావుల పొన్నమొగ్గల సరుల్ గంపింప లీలారసం
బిమ్మై మీఱఁగఁ గర్ణపర్వములుగా హిందోళరాగంబులన్
సమ్మోదంబునఁ బాడి రిందువదనల్ చంచల్లతాడోలలన్ ॥ 31

ఆ.వె విరియు బొండుమల్లెవిరులలో నెలదేంట్లు
ప్రాలి చూడ్కి కుత్సవం బొనర్చె
విషమశరునిరాజ్యవిభవంబు వనలక్ష్మి
కన్ను విచ్చి చూచుచున్నమాడ్కి ॥ 32

1 సా.ప సవ— తేటులి— తా.ప్రా.ప్ర
2. వాకకాళ్ల వైభవంబు— సా.వ.

మ. కలకంఠస్ఫుటకంఠకాహళులతో గర్వించు రాచిల్కతే
జాలతోఁ గేకినదేభబృందములతో శుంభద్ద్విరేఫావళీ
బలసంఘమ్ములతోడ వచ్చి విడిసెం బర్యంతకాంతార వీ
థులఁ జైత్రాగమయామ్యదిక్పవనముల్ తోరా మరుం డుద్ధతిన్॥ 33

క. ఈగతి మధువిభవైక స
మాగమ మొప్పగుచు నుండ నత్యంతమనో
వైగుణ్యంబున నయ్యేల[1]
నాగదశల్ మేన నాఁడునాఁటికిఁ బొదలన్ ॥ 34

చ. చెవి కవతంస పల్లవవిశేషము చేయఁగ గండపాళికం
జివురును బోని మించుటఁజేయి ఘటించి మొగంబు వంచి గా
రవమున దాది పిల్చినఁ[2] బరాకునఁ బల్కనెఱుంగ కమ్మహీ
ధవసుత[3] యుండుఁ గొంతవడి ధాత్రిఁ బదాంగుళి నల్ల
వ్రాయుచున్ ॥ 35

నెలవులఁ బాఱు లేనగవు చెక్కులపైఁ దళుకొత్తఁ గుండలా
మలమణిదీప్తులం బెనఁగి మాటికిఁ జిత్రితగంధసారకో
మలనవపత్రవల్లికల మానితవిభ్రమ మావహింప నౌఁ[4]
దలఁ గదలించుచున్ వికచతామరసేక్షణ యూర్చు నెవ్వడిన్ ॥ 36

ఉ. బాలిక ప్రొద్దుపోకకయి పాటకుఁ జొచ్చి[5] పసిండివీణియం
గేలఁ దెమల్చి తంత్రులు బిగించి నఖంబుల మీటి యింపుమై
నాలతి సేసి పాడుఁ బ్రమదాశ్రుకణంబు లురోజపాళిపై
రాలఁగఁ జాలఁ గోకిలవిరావవిరోధితకాకలిశ్రుతిన్ ॥ 37

1. ప్రా. నవ—నయ్యాల— తా.వ్రా.ప్ర
2. సా.ప. నవ— దాడి పిల్చిన— తా.వ్రా.ప్ర.
3. ప్రా. నవ— మహీధమినుత— తా.వ్రా.ప్ర.
4. ,, ఆవగింవ— తా.వ్రా.ప్ర.
5. ,, పాటగు జొచ్చి— సా.ప.

ఉ. ఏమని చెప్పవచ్చు ధరణీశ్వర తత్తనుతాపగౌరవం
బామదిరాక్షి మేన నిగురారెడు[1] తాపభరంబునన్ గృహా
రామ (సమీరముల్ సెగలు గ్రక్క పనీర్షలి కేఁగె నెచ్చెలుల్
వేమఱుఁ బోకు పోకు మని)[2] పెక్కుతెఱంగుల బుద్ధిచెప్పి (నన్)[3] 38

జీవము వచ్చి చైత్రరససిద్ధిఁదగ న్నడయాడు కమ్మఁ బూఁ
దీవల ప్రోవులో యన రతిప్రియమూర్తిమదస్త్రవిద్యతో
నావని కాదిదేవతలొ నాఁ దను గూడి విలాసవిభ్రమ
శ్రీ వెలయించి రింపెసఁగఁ జేడియ లవ్వనమెల్లఁ దారయై ॥ 39

సీ. మొకరితుమ్మెద మూతి ముట్టని నవకంపుఁ
గ్రొవ్విరుల్ మేలేర్చి కోసికొనుచు
గండుఁగోయిల నోరఁ గమిచి త్రుంపని మంచి
చెలువంపులేఁబొరల్[4] చిదిమికొనుచుఁ
బికకీరములు నాలిఁ బెనఁగి మూచూడని[5]
తనిగమ్మపండులు దరిగికొనుచు
నొలసి తెమ్మెరలు తావులు గమ్మరింపని
ఎఱలు పూఁదేనియల్ వడిచికొనుచు

తే.గీ. భానుకిరణంబుచే నంటుపడని పుష్ప
కేసరంబులఁ బుప్పొడికిసలయంపుఁ
బుట్టికలఁ బెట్టికొనుచు నింపులు దలిర్ప
సమదగజగామినులు కేలి సలిపి రపుడు ॥ 40

1. సా.వ నిగురాడెడు— తా.ప్రా.ప్ర
2,3. 31వ, ఆకు నిలువులో సగం చిరిగింది. ఆముక్క కానబడదు. 1921వ, సంవత్సరంలో లైబ్రరీలో వ్రాయించిన ప్రతిలో ఆ భాగములు లుప్తములే. అంతకుముందే కవిగారు కాపీ వ్రాయించారో తెలియదు''— ప్రా.ప్రా.ప్ర. యందలి అధస్సూచిక కుండలీకరణములు ప్రా. పూరణములు.
4. చెలువంబు లేఁబొరల్— సా వ.
5 ప్రా.సవ— బిక కీరములు గాటువెట్టి మూచూడని— సా.వ.

సీ. తిలకంబుఁ గడగంటఁ దేఱఁజూచుచుఁ గేల
నలవోక యెలమావి నంటికొనుచుఁ
బొలుచుఁ బ్రేంకణముల పొంతఁ బాడుచు సారె
చిఱునవ్వు పొన్నపైఁ జిలికికొనుచుఁ
బొగడపై మద్యంబు పుక్కిలింపుచుఁ బాద
తలమెత్తి కంకేళి దాచికొనుచు
సిందువారమ్ముల చెంతల నూర్చుచుఁ
గొండగోగులనీడ గొణఁగికొనుచు
తే.గీ. నెమ్మిఁ గౌఁగిటఁ గ్రోవి మన్నించికొనుచు
హేమపుష్పంబు మ్రోల మో మెత్తికొనుచు
నల్ల విహరించె విరులాస నతివయోర్తు
విటుల ధనమాస భ్రమియించు వేశ్యవోలె ॥ 41

చ. తనియఁగఁ బూచె నొక్క సతి దన్న నశోకము నవ్వఁ బొన్నయుం
గనఁ దిలకంబు ముట్ట సహకారము పల్కుల గోఁగు పాటఁ బ్రేం
కణ మదలింపఁ జంపకము కల్లుమియ న్వకుళంబు కౌఁగిటం
బెనుపఁ గురంటకం బలత పెంపున[1] నూర్చఁగ సిందువారమున్ ॥ 42

మ. మొడహారమ్ములు దూలఁ గుండలరుచుల్ మీటింపఁ జెక్కిళ్లపై
బడుగున్గొను వడంక నొండొకటితోఁ బాలిండ్లు రాపాడఁ గ్రొ
మ్ముడి వీడంగఁ బదాంగదంబు లులియ న్మన్నాడి వూఁబోఁడులం
గడవంబాఱి యొకర్తు గోసె మదివేడ్కల్ మూరిఁబోఁ గ్రొవ్విరుల్ ॥ 43

చ. కురు లలిపంక్తి చేతులు చిగుళ్లు దరస్మితముల్ ప్రసూనముల్
గురుకుచకుంభము ల్గనుముగుచ్ఛము లంగము పూవుఁదీఁగె మైఁ
దొరఁగు శ్రమాంబుపూరము మధూళిక యన్ విచికిత్సఁ జేయఁ జా
పర కొకలేమ గోసెఁ గనుపట్టు వనాంతలతాలతాంతముల్[2] ॥ 44

మఱియును— 45

1. సా.ప. — పాఠము. బనుపగురంటకంబు లత పెంపున— తా.వ్రా.ప్ర.
2. ప్రా.నవ— గనుపట్టున తాంతలతాలతాంతముల్— తా.వ్రా.ప్ర; సా.ప.

సీ. కట్టిన పూవన్నెపుట్టంబు కెంజాయ
కమనీయ సాంధ్యరాగంబు గాఁగ
ముడివీడి వ్రేలు క్రొమ్ముడి సోగవెండ్రుకల్
కడలొత్తు చిమ్మచీకటులు గాఁగ
సురవడి నూఁగుచో నుప్పరం బెగయు ము
క్తాహారములు తారకములు గాఁగ
నిగుడుకాంతులతోడ నెమ్మోము నెత్తమ్మి
ంబు గాఁగ

తే.గీ. వికచలోచనరుచులు చంద్రికలు గాఁగ
యామవతి యను విచికిత్స నావహింప
నతివ యొక్కర్తు తీఁగయుయ్యాల నూఁగె[1]
వింపు లిగురొత్త నొకసాదరింటిలోన ॥ 46

ఉ. అందపుతెప్పలం జెమట నంటిన పుప్పొడియున్ మొగంబునం
జిందిన పూవుఁదేనియల చిత్తడియున్ వెడజాఱు వేనలిం
జెందిన పుష్పకేసరవిశేషములున్ సిరిఁ జేయఁ గోసె రా
కేందునిభాస్య యోర్తు పొదరిండులు సొచ్చి ప్రసూనగుచ్ఛముల్ ॥ 47

చ. బలువిడి వయ్యెదం దొడిసిపట్టుచు నేర్పునఁ బాయఁద్రోయు వే
నలిఁ గబళించుచున్ మెలపునం గడకొత్తినఁ గొంగువట్టుచుం
జలమునఁ గంటకంబు దిగుచందమునం దను నాఁగఁగా లతా
నిలయము సొచ్చి కోసె నొకనీరజలోచన కమ్మక్రొవ్విరుల్ ॥ 48

సీ. పదపాణితలముల పగదలంచియుఁ బోలెఁ
దలిరుటాకుల బాదుఁ దలలువట్టి[2]
మేనిమార్దవముల మెఱపు తప్పను బోలె
విరు లూఁచముట్టుగా వెదకి త్రుంచి

ప్రా సవ— తీగయుయ్యల నూగె— తా.ప్రా.ప్ర.
తీఁగె యుయ్యలల నూఁగె— ి.ప.
ప్రా.సవ— పదపాణి తలములు పగ దలంచియుఁ బోలె తలిరుటాకులఁ బాదుఁ
దలలువట్టి— తా.ప్రా.ప్ర. సా.ప

కెమ్మోవి కెంప యను కినుకఁజేసియుఁ బోలెఁ
దనిగమ్మఁబండులు దరిచివైచి
పలుకుసౌరస్యంబు పచరించు నని పోలెఁ
బూవుఁదేనియ మూరిఁబోవ విడిచి

ఆ.వె యొప్పు మేనుఁదీఁగె కుపపూన పని పోలె[1]
ఎఱులు లతల యార్జవంబుఁ జెఱచి
వనముఁగలయ నన్నివంకలఁ దానయ్యె
కేళి సలిపె నొక్క కిసలయోష్ఠి ॥ 49

సీ. చెలులఁ గేలికిఁ జేరఁ జీరుచోఁ బలుకాంతి
భ్రమరసంచారవిభ్రమముఁ జేయు
నలఁతమై యూర్చుచో నడరునిట్టూర్పుల
తావి తావికి వింతతనముఁ జేయు

ఆ.వె. కోయఁబూని నట్టి కుసుమంబుఁ గోయక
మగుడఁ దిగుచు నెగుచు[3] మాటిమాటి
కించుకైన నాత్మ నిదియను నిశ్చయం
బూననేర కొక్కయుత్పలాక్షి ॥ 50

వ. మఱియుం బెక్కువిధంబుల నవ్విలాసిను లివ్విధంబున విలాసంబులు నెఱపుచుఁ గుసుమంబులు గోసి యంతఁ గేళి చాలించి వచ్చి కమల కల్హార కుముదకువలయామోదమేదుర దశదిశాభాగంబును, నిష్యందమరంద ధారాబిందుతుందిలమదవదిందిందిర సందోహఝుంక్రియాసంకులంబును దనువాతూలచాలనాచరిత వీచీడోలాకేళీవినోద (పి) హా(రా) లోల[4] మరాళ

1. సా.ప. పారము కవమాన మనివోలె— తా.వ్రా.ప్ర.
2. తక్కిన రెండు చరణములు మూలమునందే వ్రాయఁబడలేదు
3. ప్రా.సవ— మగుడ డిగుచు నెగులు— తా.వ్రా.ప్ర
మగుడి డిగుచు నెలుఁగు— సా.ప.
ప్రా.పూర. సవ— వినోద హా—లోల — తా.వ్రా.ప్ర; సా.ప.

మిగులసంబున గోకకోయష్టిక క్రౌంచచక్రాండవప్రముఖనిఖిలజలపక్షిపక్ష విక్షేపణాక్షీణనిరాగనిరాజితస్ఫాటికస్థలంబును నిరంతరసంచరమానమీన వాల యాలాక్షే (ప)[1] ణ క్షిప్తవారిశీకరాసార సంవర్ధితప్రతీరతరులతావితా నంబును నగు నొక్కసరోవరంబు సమీపస్థలంబునం గనుపట్టిన [illegible] కారవం [illegible] తమకొని [illegible] ద్రవ్యంబులు పూరు గట్టునందునంగులునాం బెట్టి స్వేదపనోదనార్థంబు జలావగాహంబులకుం [illegible] పద్మాకరంబు ప్రవేశించి— 51

జలకేళివర్ణనము

సీ. పరతలంబుల కొటుపడియుంబోలె విలోల
జలచరంబుల సరోజములు వడఁకఁ
గలికికన్నుల యోయగమున కుల్కియుం బోలె
[illegible] నెఱిచఱవి నజవ
నొప్పు [illegible] కోపించియుం బోలె
నెలఁతుకెమ్మొగంబు మీఁద నెగసి ప్రవాహ
గతి [illegible] గళవళించియుం బోలె
బెదరి [illegible]

తే.గీ. బిగువుఁ జన్నుల కలిమికి వెగడిపోలెఁ
దలఁకి జక్కవ లిసుకతిప్పలకుఁ జేరఁ
గొలను గలయంతయును గలగుండు వెట్ట
యొంమిఁ గ్రీడించి రపుడు రాకేందుముఖులు ॥ 52

సీ. తోరంపు వలిచన్నుదోయి సోయగమునఁ
దమ్మిమొగ్గలమీఁద దాడివెట్టి
కలికిబిత్తరికన్నుఁగవ విభ్రమంబుల
నిందీవరముల పెంపెల్లఁ జెఱచి

1 ప్రా సవ— మూలక్ష (   ) రోక్షప్త— తా.ప్రా.ప్ర, సా.ప.
2 సా.ప.సవ- లకు జార— తా. ప్రా ప్ర

పొలుపొందు నగుమొగంబుల చక్కఁదనమున
సరోజాతముల గౌరవం బెడల్చె
తేటఁ గొప్పించు వాతెఱల వెల్గుంబున
బంధుజీవసుమ బాదినసారి

తే.. మొలకనవ్వుం బిచ్చనము గరఁగు
విచ్చుకెంపమ్మిసిరింబ్రెఁ బెచ్చు నడఁచి
తీరవర్తించు మనఁజాపికముఖంబు
సత్ప్రసూనంబు జలకేళి సల్పి యప్పుడు ॥ 53

అనంతరంబ— 54

సీ. ప్రథమంబునను జొప్పునేసి రాయంచల
గను బాహాంబనములఁ గ్రమ్మజిలప
మును నోఁడి కొసిన నొకరితమ్మోరంబు
మోహముఁ బిసమ్ముల లావి పనడఁ బిలువఁ
గడముల్మెఁ జిగురిన పలువ క్రొవ్విరులను
దెలిచూడ్కిఁగను పునఃస్థితికిఁ దేరఁ
బొంగుచు వెడలిన పులినవేదికలను
స్పృథునితంబంబులు పెద్దసేయఁ

తే.గీ. గేళి చాలించి పరిసరిలీల లడర
జన్మకాలంబునను దుగ్ధజలధి వెడలి
వచ్చు నయ్యప్సరోంగనావలియుఁ బోలెఁ
గమలలోచన లంబుజాకరము వెడలి ॥ 55

మ. దరులం బెట్టిన మూఱుఁ గట్టుమణుఁగుల్ తన్వంగు లుల్లాసముల్
మెఱయం బింజలువోసి కట్టి వెస ధమ్మిల్లంబు లింపొందఁ గ్రొ
వ్విరులం గూడఁగఁ దీర్చి మేలితొడవుల్ వేవేగఁ గైసేసి చి
త్తరువుల్ వోలెఁ దనూవిలాసరససౌందర్యంబు లుప్పొంగఁగన్. 56

వ. శంబరారాతి నారాధింప సమకట్టి 57

మదనారాధనము

సీ. ఎండ కన్నెఱుఁగని యెలమావిమోఁ కల
నడుమఁ జెన్నొందు పున్నాగవిటపి
క్రిందఁ జల్లనినీడఁ గెందలిరాకులఁ
జేసిన చారుసింహాసనమున
రతిదేవితో వలరాజు నామంత్రించి
యొప్ప నంభోజకుంభోదకముల
నభిషేక మొనరించి యందంద కడివోని
పూవుటెత్తులఁ జాలఁ బూజసేసి

తే.గీ. మొకరితుమ్మెదచే మ్రోఁతి ముట్టఁబడని
విరులఁ గమ్మనితేనె నైవేద్య మిచ్చి
ముదిత లెల్లరు సాగిలిఁ బ్రొక్కి లేచి
మోడ్పుఁజేతులు ఫాలముల్ మోపి నిలిచి ॥ 58

చ. మనసిజ పంచబాణ యసమాన పరాక్రమ నీదు విక్రమం
బనుపమ మంతకాంతకుని యంతటి వాఁడును బారుపంతమై
నిను నని దెంపుమైఁ గదియనేరక నేఁడును నీళ్ళమోవఁగా
జను లోక లక్ష్యమా కుసుమసాయక నీపటుబాణశక్తికిన్ ॥ 59

స. వనజాతభవు నంతవాఁడును నీయాజ్ఞ
కేమని చెప్ప నోరెత్తవెఱచుఁ
గనువిచ్చి నిను నాజిఁ గనుఁగొను నంతనే
మృత్యుంజయుని తలమీఁద వచ్చె
మదికి వ్రేఁగై యుండు మధుకైటభారికి
వర్ణింప భవదీయవర్తనంబు
వేయేల పొగడ నీవిభవ మింద్రునియంత
వానిఁ జేసితి డాఁగువానిఁ గాఁగ

తే.గీ. మఱియుఁ బెక్కులు గలవు నీమహిమ లెన్న
నిట్టి నీపెంపుఁ గొనియాడ నెవ్వఁ డోపు
నాత్మ మాచేయు నర్చన నాదరించి
వఱలుకృపఁ జూడుమా చంద్రవదన మదన ॥ 60

సీ. మదన మా రాకేందువదన కుంతలములు
భ్రమరంబులకుఁ బ్రోచు[1] బలగ మౌటఁ
గుసుమాస్త్ర మా నీలకుంతల కంఠంబు
కలకంఠముల కేడుగడయు నగుటఁ
గందర్ప మా గంధగజయాన పలుకులు
శుకరాజికినిఁ గూర్మిచుట్ట లగుట
వలరాజ మా మానవతి మందగతు లంచ
బోదల నెత్తురుఁబొత్తు లగుటఁ
తే.గీ. పుష్పకోదండ మా పూవుఁబోఁడి బొమ్మ
లయ్య నీతియ్యసింగిణి కనుఁగు లగుటఁ
దలఁచి దయతోడఁ జూడు మా తలిరుఁబోఁడి
నింతి నీమన్ననకుఁ బాత్ర మెన్నియెడల ॥ 61

సీ. బలభేది గౌతముభార్యకై నడురేయిఁ
గోడిఁ గావించిన ప్రోడతనము
కుముదబాంధవునకు గురుకళత్రంబుపైఁ
గనుమరుల్ గొలిపిన కలికితనము
మధువైరి నాభీరమానినీమణులకై
జారుఁ జేసిన యట్టి జాణతనము
కమలగర్భునకును గారాపుఁగూఁతుపై
వలపునించిన ప్రౌఢవర్తనంబు
తే.గీ. శక్తి నెయ్యంపుసుతుఁ బరాశరుని దాశ
నందనకు జాలిగొలిపిన నైపుణియును
నీక కా కెవ్వరికిఁ గల్గు లోకములను
వినుత గంధర్వ గీర్వాణ విషమబాణ ॥ 62

ధారుణి తేరు మేరుగిరి ధర్మ మహీంద్రుఁడు నారి బాణ మం
భోరుహనాభుఁ డయ్యుఁ బురముల్ గుఱి మూఁడఁట రాజమౌళికిం
దేరు శుకంబు వి ల్చెఱకు తేఁటి గుణం బల రంపకోల నీ
కారయ ముజ్జగంబు గుఱి హా హరుఁ డెట్లైన నీకు మన్మథా ॥ 63

1. మోచు— పా.వ.

మృగాంకవతి చెలికత్తెలు చైత్రుఁ బ్రార్థించుట

వ. అనియొప్పం గోయిలవాడి యనంతరంబ— 64

సీ. [illegible] రాయిళ్ళ
[illegible]
[illegible] [1] [illegible]
[illegible]
[illegible]
నాకలి పెర్చు రాజాంచగుడు
సరియుతేనియయుంచే గొడుగులెత్తించ్నుడు వేస
నేల కీలించి నవవృద్ధి నెఱపి

తే. వందనము కేలుమోడ్చియు సేయ్యు
యునిచేసి కాదె [illegible] సిజింప
నబలఁ దనుమఁ భూరిజయుదమాసిద్ధిలఁ
గాంచి యుట్లు మసికిఁగనుట చైత్ర ॥ 65

సీ. వదుశిదురసముల నుదుగ యోగినులకు
బత్తి గపించుచు ప్రేమ్యాప కు
కిరగ్విజ శ్రేణికిం దియ్యనౌ పిండ్లఁ [2]
దృప్తి నొందించు సత్కృత్యము
వాకంటలరు(ల)[3]తో మాధవీలతికల
నానవార్చ నేర్పిన యు ప్రతికని
బరభృతంబులకు వాగ్బంధనంబులు మాన్పి[4]
పలుకనేర్పిన సుహృద్భావమునకు

1 పా వ పారను— మొత్తలచే— తా(ళ) వా(ళ) ప్ర
2. (ప్రా నవ— కిరద్విజ(శ్రే)ణికేసిఁ దియ్యం..ండ్ల—పా వ
3 (ప్రా పూర
4 మాని-- పా వ.

తే.గీ. నిన్నటికిఁ (గడతరము)[1]వా యుండుమనుచు
ప్రాణములు గాచి రక్షింపు [illegible]
వెఱుగ నే [illegible]
పావడిని బేరుగలవాఁడ [illegible] ॥ 66

ఉ. ప్రాణము [illegible]
[illegible]
[illegible]
ప్రాణము లెత్తుకొ[illegible] పాతకమున్ [illegible] బట్టి కొల్వఁగన్[2] ॥ 67

సీ. [illegible]
నటుల వేదము చూప నర్హుఁ డగునె
ప్రాణదాతవైనట్టి ప్రాణికోటికి వాని
ప్రాణంబుపై యుల్కి[3] పాడి యగునె
[illegible] శాంతులలోన నిహితమ్మై యుండుదు[4]
పరివేణియెడఁ [illegible] వగుట [illegible]
యుత్తరక యొకమూల నొదిగియుండెడి నీకు
[illegible] నాపడి బెట్టు టుచిత మగునె

తే.గీ. యెన్ని విధముల నీ విధం బెన్నిచూడ
లోకహితకారియయ్యు నరా లాలోచనకు న
హితము సేయుట నతిభాగ్య సేను సెప్ప
జనహితాకార దక్షిణాశానమీర ॥ 68

క. కలశాంబోనిధి కూర్మిపట్టి వి లసన్మాకందశాలాలవాలంబు గో
దిరి సోదర్యుఁడు సద్గిజాపతి శిరోదివ్యస్మరుప్రత్నకం
దళి వీ వంగము కేవలామృతరసోదారంబు నీ కర్మమే
దళదిందీవరనేత్ర ని ట్లలరఁ జంద్రా యామినీవల్లభా ॥ 69

1. ప్రా.నప— నిన్నటికినిఁ (గడతరము) పా.ప
2. ప్రా.నప— లెత్తుకొ కొనుపాతకమున్మదిఁ బట్టికొల్వఁగన్ — పా.ప.
— లెత్తికొ కొనుపాతకమున్ మదిఁబట్టి కొల్వఁగన్—తా.ప్రా.ప్ర
3 ప్రాణంబుపై ల్కి— పా.ప
4. ప్రా.నప— నియత శాంతులలోన ని(లి)తమ్మై యుండుదు—తా.ప్రా.ప్ర పా.ప

మ. జగదానందనకారణంబ వగు నీ చంద్రాఖ్యఁ బాటింతు నీ
కగునా మా యబలన్ శశాంకముఖి నాయాసంబు నొందింపఁగాఁ
దగునా యోషధిభర్తవయ్యును లతాతన్వంగి నిక్ష్యేప లో
క గరిష్ఠుండవు[1] చందమామవలె నాక్రౌర్యంబు మా బాలపైన్ ॥ 70

గీ. కువలయానందకరుఁడవు భువనవంద
నీయుఁడవు నీవు నేరము నిన్నుఁ బొగడ
నబలలము మేము మమ్ముల నాదరించి
చెలువఁ జలిగాలిఁదన్ని[2] రక్షింపు చంద్ర ॥ 71

మ. చది ధాత్ర్యర్థము నీకు సార్థమగుటం జంద్రాఖ్యఁ బాటింతు నీ
యుదయం బభ్యుదయైక హేతు వయి సేయున్ వార్ధికానంద సం
పద నీ కాయము కేవలామృతరసప్రాయంబు నీ రాకలం
బొదలున్ లోకము చంద్ర నిన్బొగడ మాబోం ట్లెంతవారల్ మహిన్॥ 72

సీ. కలహంసలార మా కలహంస గమనకు
గతిమీర యాబారి గడపరయ్య
కీరంబులార మా కీరసంభాషణ
పలుకులు ముద్దుగాఁ బట్టరయ్య
మధుపంబులార మా మధుపనీలాలక
కొప్పు దప్పిడక నేలొందుఁడయ్య
కలకంఠులార మా కలకంఠిఁ గన్నెట్టి[3]
వారిచూడక యాఁచి పలుకరయ్య

ఆ.వె. ధన్యులార పుష్పధన్వు సావడిఁ బేరు
పడిన యట్టి వీరభటవరేణ్యు
లార మా యొనర్చు భూరిసంప్రార్థన
లాదరించి కావరయ్య చెలిని ॥ 73

వ. అని మఱియును— 74

1. ప్రా.నవ— లోక గరిష్ఠుండగు— తా ప్రా ప్ర;
2. సా.వ. పారము— చెలువ చలి గాలిదన్ని— తా.ప్రా.ప్ర
3. సా.వ. నవ— కల కంఠికన్నీట— తా.ప్రా ప్ర.

శిశిరోపచారములు

సీ. కోకిలంబుల కేటికో ళ్లిత్తు మిభరాజ
గామిని కీబారి గడచెనేని
యెలమావులకుఁ జేతు మొలచి జాతర లిందు
ముఖి నేలఁ బాదంబు మోపెనేని
బోండుమల్లెల బోనములు వోతు మెఱుంకు
బడలి యీసారెకు బ్రతికెనేని
కీరసంతతికిఁ జక్కెరకాన్క లొసఁగుదు
మలివేణి ప్రజలలోఁ గలిసెనేని

తే.గీ. యనుచు గోకిలమాతపోతాళికీర
విసరముల కిట్లు వేవేలు విధుల మ్రొక్కి
సంభ్రమంబున నా సరోజాతముఖులు
చెలువశిశిరోపవిధు లిట్లు సేయఁగడఁగి ॥ 75

సీ. తనుగాడ్పు దూరని దట్టంపు లేమావి
ప్రసూనకుల నడిమి యారమునఁ జంద్ర
కాంతంపు మణులచేఁ గట్టిన కుట్టిమ
స్థలి బాలకర్పూరతరులు దెచ్చి
కంబముల్ పరువులు గావించి పై నంద
ముగ లేఁత మరువంపు మొలక ద్రిప్పి[1]
తిరిగిరా నెలదమ్మి విరుల రేకులతోడ
దవనంపుఁబోరకల దళ్లు గట్టి

తే.గీ. తమ్మిపూఁదేనెఁ దడిపి చందనము మెత్తి
కలయ నంతట సిరిపచ్చకప్పురంబు
నెఱపి వివిధాంతరములుగా నేర్పు లలర
సఖులు గల్పించి రపుడు పూఁజప్పరంబు ॥ 76

1. ప్రా నవ— మొలకటిప్పి— తా ప్రా ప్ర; సా.వ.

సీ. మేలి గొజ్జంగపూ మేలుకట్టునఁ గూడ
సతియోర్తు ముత్యాలచవికెఁ గట్టె
పన్నీరు నున్నగ సేసె నొకతె యోర్తు చందన
కర్దమంబునఁ గరకావితద్దె
కాంత యొక్కతె గాజుకంబాల మెఱయించె
నొప్పు కస్తూరిచేఁ గొప్పలంగు
ఉదుటి యొక్కతె చేర్చెఁ బిరిగొను సొన్పుపై
సిరిక్రొత్తవెంగల్వ చిరివలాగ

తే.గీ. వరశిలాగర్భదళభద్రపత్రికాహిమాంబు
సిరముఖమున నాడించు క్రేవఁ ద్రుంచి
పెట్టినట్టుగ నొకతెను నిల్చె నపుడు
చారుశశికాంతమణిశిలాసాలభంజి ॥ 77

ఉ. కాంతయొకర్తు వన్నె[1] బిసకాండమునం గుసుమాంబుదీర్ఘికా
ప్రాంతమునందుఁ బ్రోదికలహంసలఁ బూనెడి వారియంత్రముల్
పెంపుగ గాంగనొప్పున నెల్లెడఁ జందనసౌధవీథికా
భ్యంతరచంద్రపుష్కరిణియందుఁ బడన్ వడి వారిపూరముల్ ॥ 78

ఉ. చందనగంధియోర్తు ఘనసారముచేఁ గఱ చీర్చె లోనఁగం
జెందొగతీపులన్ గసులు చేర్చి బిసప్రసవంపు మొగ్గలం
బొందుగఁ బూయిలిడ్డహిమపూరతటాకము క్రింద లీల నా
టించుదుగ దన్ను సేసిన పటీరములో మరుపంపుమొగ్గలన్ ॥ 79

చ. వికసితమాధవీభవనవీథిని నిర్మలచంద్రకాంత వే
దికపయిఁ గొత్త(లేఁ)[2] బొరలఁ దీర్చిన పానుపుమీఁద ఫుల్లహ
ల్లకదళరాజి నిచ్చి పదలాలసగామిని యోర్తు చల్లెఁ గొం
చక హిమవాలుకామిళిత చందనశీతలవారిపూరముల్ ॥ 80

1 వన్నె— ప్రా.ప్ర, సె ప పాఠాంతరము
2 ప్రా పూరణము

చ. పిలుపులు సన్నగాని [illegible]
ర్మలహిమప్రూరముం [illegible]
ప్పల నిడి [illegible]
జలుపకు [illegible] గంధసా[illegible]స్ ॥ 81

సీ. తేమయొక్కతె [illegible]
[illegible]
నిలువుంతల [illegible]
గిరిగించె [illegible]
సురసి [illegible]
[illegible]
[illegible]
దీపించె [illegible]

తే.గీ. చామయొక్కతె [illegible]
సన్న [illegible]
బాలయొక్కర్తు హ్రీబేరము [illegible]
సవరగాఁ జేసె సవరంబు [illegible] ॥ 82

వ. ఇవ్విధంబున నవ్వధూజనులు [illegible] సర్వంబును
సమీచీనంబు గానించి [illegible] నెచ్చెర
నమ్మచ్చెకంటియుప్ప [illegible]---- 83

ఉ. వాడినమోముతోఁ [illegible]
వీడినకొప్పుతో వెడలు వెచ్చనియూర్పులతో [illegible]
గూడినమేనితో నయనకోణ [illegible]
వేడుకలేది పూవిలుతువేదనలం [illegible] ॥ 84

వ. కనుంగొని చేరంజని- 85

1 వారితో— వ్రా.ప్ర.

ఉ. అక్కట పాలపాపవు గదమ్మ మొదల్‌తుది[1] లేని చింత నీ
కెక్కడఁ గల్గెనమ్మ మఱఁ డెంతయు ద్రోహి గదమ్మ వేదనం
బొక్కట కోర్వవమ్మ[2] మును పోకలఁబోయి యెఱుంగవమ్మ మే
మెక్కడఁ జొత్తుమమ్మ యిఁక నే క్రియఁ బారము చేరెదే చెలీ॥ 86

ఉ. ఇచ్చట నిన్ను నొంటి నిడి యేఁగినఁ బాపము వాకు దద్దయున్
వచ్చుట నిక్క మమ్మ రతివల్లభుఁ డీశ్వరులోచనాగ్నిచే
వెచ్చి యనంగభూతమయి వేమఱు నీయెలఁదోఁటలోఁ గరం
బిచ్చఁ జరించుచున్న తలఁ పెవ్వరి కప్పుడు దోఁపదే చెలీ॥ 87

వ. అని పలుకుచు-- 88

ఉ. అల్లన లేమఁ బట్టి మెయి నంటిన పుప్పొడిఁ బాయఁదట్టి ధ
మ్మిల్లము చక్క దోపి పలిమించు చనుంగవఁ దారహారముల్
మెల్లనఁ జిక్కు లోలి నెడలించి నితంబమునందు నేర్పు సం
ధిల్లఁగ జీరఁగట్టి సుదతీజను లెంతయు సంభ్రమంబుతోన్॥ 89

క. చిగురుంబోఁడికి రక్షగఁ
జిగురు సురాళించి వైచి శీతాంశుకళం
దెగడు చెలినొసలఁ దిలకం
బుగ వడిఁ బుప్పొడి ఘటించి ముదము దలిర్పన్॥ 90

వ. పల్లవకోమల నల్లనల్లన నిజ పాణి పల్లవంబులు కైదండ లిడుచు నడిపించు కొని వచ్చి మును చెప్పినచొప్పునఁ బూఁజప్పరంబులో నప్పటప్పటికిఁ గప్పురగంధులు పన్నీరు గుప్పళించి కిసలయతాళవృంతంబుల విసర నంత కంతకుం జలువయెక్కి చల్లనై వడగల్లువలె నివతాళించు చంద్రకాంతశిలా వేదిపైఁ బఱచిన చిగురాకుం బఱుపుమీఁదఁ బువ్వుఁబోఁడిం బవ్వళింపఁ జేసి శిశిరోపదకంబులు సేయం దొడంగి— 91

1. వ్రా ప్ర— మదాతుది— తా. ప్ర
2 ప్రా సవ— కోర్వరమ్మ— తా వ్రా. ప్రః సా.వ.

సీ. తలిరుఁగై దువుజోదుఁ దలఁచి పుప్పొడి పూవుఁ
బోఁడినెన్నుదుటిపై బొట్టుపెట్టి
కొదమతుమ్మెదఁ బేరు గ్రుచ్చి క్రొవ్విరి బాల
కబరికాభరముపైఁ గదియఁజేర్చి
ప్రోదకోయిలలఁ దూపొడిచి లేఁజిగురాకు
లీలావతికి సురాళించి వైచి
యుదుటి కీరములపే రుగ్గళించి యనఁట్ల
మేలి తీయనిపండ్లు మీఁదులెత్తి

తే.గీ. యుంచునెలదమ్మితూండ్లు రాయంచలకును
బక్ష్మలాక్షికిఁ జుట్టిరా బడిసి వైచి
యామినీభర్తకును జూపి హల్లకంపు
టలఁతి పూదండ పూఁబోఁడి యఱుతఁగట్టె ॥ 92

సీ. మేన నంతట నొక్క మృగలోచన యలందె
కమనీయచందనకర్దమంబు
పడఁతియొక్కతె సారె పన్నీరు చిలుకుచు
విసరెఁ బల్లవతాళవృంతములను
వేనలిజడయంటు విచ్చి పాపటమీఁదఁ
బూఁబోఁడి యోర్తు కప్పురముఁ జల్లె
విరితేనెఁ దడిపి క్రొవ్విరుల పరాగంబు
సకియోర్తు హత్తించెఁ జరణములను

తే.గీ. జెలువయొక్కర్తు తడిపె ముంజేతఁ గ్రొత్త
కమ్మనెత్తావి గొజ్జంగి కంకణంబు
తమ్మిలేఁదూండ్ల పుంజాలదండ యఱుతఁ
బెట్టె నొకలేమ యా చంద్రబింబముఖికి ॥ 93

సీ. చేరుచోఁ దనువల్లి సెగలకు భయపడి
చిగురాకు లెడమాటు చేసికొనుచు
మేనంటుచో వేఁడిమికిఁ గాఁక సారెకు
మునివ్రేళ్లు పన్నీట మోపికొనుచుఁ

దెలుగువెన్నెలు [illegible] బుట్టినచో[1]
[illegible] ప్రేలికొని [illegible]
[illegible] చెక్కిళ్లు [illegible]
[illegible]

ఆ.వె. [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 94

ఆ.వె. ప్రాణసఖులు వెరె [illegible] దల్లు
నప్పుడు [illegible] లంగి
కాంచి [illegible] సెకలతోఁ
బొలుచు [illegible] పోలె ॥ 95

ఉ. [illegible] పిసులు [illegible] గడల వెల్వడు బాష్పపయఃప్రవృద్ధితోఁ
[illegible] వినికిం గనుదోయి కర్ణ సా
థోనిధులందునుండి అగిలోడుల వెల్వడి బాష్పసిద్ధిగా
హీనతగ [illegible] చరంబులో యునన్ ॥ 96

క. పెనుపుపైఁ [illegible]
మేనన్ నిగులింటి [illegible] గోపసపుం
గానంబడెఁ గట్టు నేసిన
మానసభవు ప్రసవశరము [illegible] పోలెన్ ॥ 97

ఆ.వె. పద్మవదన మేనఁ బన్నీరు [illegible]
నసుబాలికలు [illegible]
హవ్యవాహుని మీఁద [illegible] నెన్నఁ
జల్లనగునె [illegible] ॥ 98

1. ప్రా.సవ— కపుము చుట్టనిచో— తా.ప్రా.ప్ర.

ఉ. పూసిన పుష్పపాంసు ససబూతి విశేషముతో సుమంకస్థలో
ద్వాసి బసోరగా[illegible] పంక్తులతో జడగొన్న వేణిచే
నాసరసీరుహాక్షి సుధాధర యొంతయు నొప్పెఁ బుష్పబా
ణాసన[illegible] [illegible] హసించెనో యనన్ ॥ 99

ఉ. ఇంకెటి పంకనుద్యానమున నెండఁ దలంకెడు మీనువోలె నే
కొంకిచిదాస్య యుందాల [illegible] జేసి [illegible] సఖుల్
శంకిం కప్పుటప్పలి [illegible] చందనకర్దమంబులోఁ
[illegible] మనోజతాపమున గుందుచు నొల్లమ తల్లడిల్లఁగన్ ॥ 100

వ. అప్పుడు సఖీజనంబులు తమ సేయు హిమోపచారంబు లనలంబునం
బోసిన యాజ్యాభిధారలుంబోలె నై యగ్గజగామిని మేని యగ్గి యగ్గలం
బగుటకు బెగ్గిలి కళవళించు సమయంబున నొక బోటికత్తియ
యక్కోమలాంగియగు [illegible] మేని యంతస్తాంతం [illegible] వారితో
నిట్లనియె. 101

ఉ. చందన గంధసార ఘనసారములన్న బయంబు నొందెడిం
గుందెడుఁ బువ్వులన్న [illegible] కెడిఁ బొప్పొడియన్న లోఁగెడిం
గెంటుఁ దలిరాకులన్న సరసీరుహ[illegible] నేటి చందముల్
కుందసుగంధ[illegible]! కనుగొంటిరె యేటికి శైత్యకృత్యముల్ ॥ 102

ఉ. కంజదళాక్షి నిన్నఁ గరకంజమునం జిగురూది వేడ్కఁ జూ
డ్కిం జనుదోయిమీఁదఁ దులకించిన భావము నిట్లకాదె యా
కుంజరరాజయానకు కుచకుంభములం జిగురాకు చూలికన్
మంజువిలాస విభ్రమ సమంచితునిన్ మరు వ్రాసెఁ జూడరే ॥ 103

పోయెడ సంచు లేచి తలపోసి మదిం దుదిలేని నెవ్వగం
దోయుచు గప్పెఁ గన్నుఁగవ తొంగలిఱెప్పల వేడియూర్పుతో
నీయలివేణి రూపయుతు నెవ్వనినో కలఁగాంచి వానికై
కాయజవేదనం బడెడుఁ గావలయుం బరికించి చూడఁగన్ ॥ 104

వ. ఇబ్బోటి భావంబు నీటిలో ముల్లై యున్నయది[1] మదిరాక్షిలోని తలం
పెవ్విదంబునసైన నప్పన్పించోడిస యడిగి తెలియక యుట్లు మిన్నక
మన యులంబులం దల్లడిల్లనేల యని యుల్లసల్లన నప్పల్లవాధర
పల్లవశయ్యం జేరంజని నిజపాణిపల్లవంబునం దనా వంటి యిమ్మెచ్చె
కంటి నుపలాలించుచు— 105

ఉ. తల్లి భవన్మనోరథము ధర్మమె దాఁచుట మాకు నెట్లు నీ
యుల్లము చందముం దెలియనోపమికై దురపిల్లుచున్న నా
రెల్ల సఖీజనంబులు మృగేక్షణ నీమదికోర్కిఁ జెప్పి మా
తల్లడ మెల్ల మాన్పి విదితంబుగఁ బుణ్యముఁ బ్రోవఁ బోవవే. 106

ఉ. కన్నులు విచ్చి మమ్ముఁ జెలికత్తెలఁ జూడఁగదమ్మ యమ్మ నీ
యున్నవిధంబుఁ గన్గొనిన నుల్లము పొక్కెడినమ్మ యిందులోఁ
గిన్నెరకంఠి నీకుఁ బరికింపఁ బవిత్రల మెవ్వరమ్మ నే
మెన్నఁటికమ్మ[2] మాయెడ మృగేక్షణ సిగ్గు వహింగ నేటికే. 107

ఉ. మచ్చికచేసి యేపనికి మాటిడకుండుటసూవె నెచ్చెలుల్
వచ్చి బహుప్రకారముల వద్దఁ జరించుచు నున్నవారు పి
రొచ్చల[3] నీవు వీరి నొకయోవని వారలఁజేసి యింక్రియం
బొచ్చెపు వరనన్ మరలుబుద్ధులఁ బోయునఁ జేరవతు రే. 108

ఆ.వె. నీ మనోరథంబు నెలంత నా కెఱిఁగింపు
మెంత కార్య మైన నే ఘటింతు
నీకు నే ననుంగు నెచ్చెలి నుండ నీ
ప్రసవశరుని బారిఁ బడఁగఁ దగునె. 109

చ. అని బహురీతులం బ్రియవయస్య తనుం బలుకంగ లోలలో
చన కనుదోయి విచ్చి యలసంబుగ నెచ్చెలి యాననాబ్జముం
గనుఁగొని కంఠకాకలిక గద్గదికం దగులంగ నొయ్య ని
ట్లను నయనాంబుపూరము లపాంగములన్ నిగుడంగ నూర్చుచున్. 110

1. ఇజ్జోటి భావంబు నీటిలోని ముత్తైయున్నయది— సా.ప.
2. ప్రా.సవ— నేమెన్నటి కమ్మ— తా.ప్రా.ప్ర.
3. సా.న— నున్నవార లిపోచ్చల— ,,

మృగావతి తాను కలగన్నవిధంబు చెలుల కెఱింగించుట

ఉ. పైటరి నీవు చెప్ప మని పల్కుటయుం బల్కఁగ నెవ్వకుండుటన్
కటన చెప్పఁ బూనుటలుగాన లతాంగి వడిఁయు వాంచకున్
తేటటి యుప్పమెర పటి తేఁనుముం దలయూరి దైవ మీ
వాఁకబెట్టి ప్రాణముం బెన్వఁడ జేయు దలంపుతే చెలీ ॥ 111

ఉ. ముద్దియ యొక్కఁడో యొఱఁగి మున్నఁ బగల్ సౌధవాటి నే
నిద్దురవోవ వచ్చె నల పిల్చెరుఁ డొక్కఁడు చిత్రశాటి నా
యొద్దన వచ్చి రూపంబును నొక్కసిఁ జూపి యితండు నీకు నో
ముద్దియ పెల్లటుం డని సముద్ధతి వేగ పియుత్సుపటంబునన్ ॥ 112

చ. వల నలకూబర త్రిదశనాథ వసంతజ మన్మథాదిగాఁ
గల సుమనోయువాంతరసుగాత్రులఁ జెప్పఁగ విన్నదాన దో
[illegible] నారి [illegible] ప్రాభవముఁ జాటుఁగాని నా
[illegible] గలగొన్న మార్తి [illegible] గున్నల కం పొదవింపరే చెలీ 113

క. కలలరా నడిగిన నీకుం
గలరా [illegible] కుసుమ గడసి [illegible]
గల రూపంబయుఁ జెప్పితిఁ
[illegible] పెర్వుతి [illegible] నెలి ॥ 114

ఉ. కుదిరి యొడియున్న నిశ్చయమునతోఁ జని నాయపుఁ జిత్రరూపుపై
[illegible] పగులఁగఁ జేసె వెడమాయంబు దైవము నన్ను నీక్రియన్
మదనుని బారిఁ ద్రోచె మఱి మానుముఁ బ్రాణముఁ బాపు వొప్పఁగా
కిది ఫలసిద్ధి గాంచు పలపే తలఁపంగఁ జకోరలోచనా ॥ 115

క. కలఁగాంచిన చిత్రములకు
వలపంతలఁ జింతనొందు వారెందైనం
గలరమ్మ తల్లి ధాత్రీ
స్థలిలో నే నొక్క పాపజాతిం దక్కన్ ॥ 116

చ. కలఁ గనుఁగొన్న చిత్రములఁగన్గొని యిట్లసమాస్త్రు చెయ్వులన్
నిలుపఁటి తూలిన న్నగరె నీరజలోచన యెల్లవారు నా
త్మలఁ గడుఁ గుందరే సఖులుఁ దల్లియుఁ దండ్రియుఁ బందుకోటియుం
గులమున కివ్విధంబు సమకూర్పదె[1] యెన్నఁడు లేని సందలన్ ॥ 117

ఉ. నిందకుఁ బాత్రమై బ్రదుకు నీచపు జీవన మిచ్చగించె న
ల్లం దను పుజ్జగించెడ విలాసిని లే దనుమాన మిందు కే
నిందుకరాంకురంబు లుదయించు తటిం దరియంగఁజొచ్చి యా
కందువ మావిమోఁకలకుఁగాఁ జని నీడల నిల్చి యోచెలీ ॥ 118

చ. చిలుకకుఁ జెప్పఁడమ్మ కొదసేయక[2] మాటలు రాజహంసికిం
బలుమఱు నేర్పుఁడమ్మ మురిపంపుగతుల్ నవచూతశాఖికిం
జలములు పోయుఁడమ్మ పనిసందడి దీఱ ఏటాక[3] నన్నె కాఁ
దలఁపుచు నుండుఁడమ్మ సతతంబును సన్మణిసాలభంజికన్ ॥ 119

క. అని పలికి వెచ్చనూర్చుచు
వనరుహముఖి యూరకుండె వ్రాల్గన్నులఁ జ
ల్లన జాఱునీరు చెక్కులఁ
జినుకఁగ జోటియును కరుణ చిప్పిలు మదితోన్. 120

ఉ. బాలిక యేటిమాటలుగఁ బల్కెద వేఁ గలుగంగనీకు నిం
తేల విచార మెట్లయిన నెల్లిట నేటనొ రాజహంసి దాఁ
బాలును నీరు నేర్పఱచుభాతిఁ జతుర్జలరాశిమధ్య భూ
పాలకకోటిలో మధురభాషిణి నీపతి నేర్పరించెదన్ ॥ 121

ఆ.వె. అనుచు నూరడించి యల్లనఁ గెంగేలఁ
గన్నునీరు దుడిచి కౌఁగిలించి
నెలఁత యోర్చియుండు నీమనోరథసిద్ధి
నే ఘటింతు నెల్లి నేఁటిలోన ॥ 122

1. ప్రా.నవ— సమకూర్చెదె— తా.వ్రా.ప్ర.
2. సా.ప. పారము — రొదసేయక— తా.వ్రా.ప్ర.
3. సా.ప. పారము— ద ా క — తా.వ్రా.ప్ర

వ. అని యనంతరంబ సఖీజనంబు సంతోషించి విరహిజనమారణకారణంబులైన
చంద్రాదుల నిందించు తెఱంగు — 123

మదన దూషణాదికము

సీ. మరుని నెమ్మిగఁ జేసి మానడఁ జేయుమి వాఁడు
మృడుని కెక్కుడు తలమీఁద వచ్చెఁ
గోయిలఁ గడమిట్టఁ గూయుట మాన్పఁగా
మెఱుఁ గట్టిరే రాముమేదినిశు
విధు ప్రింగి క్రమ్మఱ వెడలింపకున్న నె
క్కుడు రాహువెదమీఁదఁ గత్తివచ్చెఁ
జలిగాల మొదతేరఁ జవిగొన్న[1] విలువరా
కొఱుం కెక్కుడ గ్రుచ్చు కొలఁది యయ్యె

తే.గీ. ధాంతసముగాఁగ వధి పుష్పచాల మొల్ల
సంసుగులుసేయ కళికేల జయమొసర్చె
నాఁడె నె రెల్ల కొటమాన[2] నడచిరెని
వీసిచే నట్లు వడుసమ్మ విరహిజనము ॥ 124

సీ. తుహినాంశుఁ డెవ్వఁడు దోషాకరుండౌట
తెలయరే[3] సతిఁ గావి తిరుగుఁడమ్మ
మదనుఁ డెంతయు మంటమారియౌ మెఱుఁగుడు
రుచిదప్పఁ గనుగల్గి యుండరమ్మ
కీరపోతమ్ము మిక్కిలి నావటూకని
మదినూఁడి బాల నేమిటికోఁడమ్మ
పికము దాఁ బలుగాకిపిల్లౌట విన్నారె
యు ప్రమత్తతఁ బ్రోవుఁడమ్మ ఁ

1. జలిగాలిఁ గొదతేరఁ జవిగొన్న— సా.వ
2. ప్రా నవ— కొడమాన— తా.ప్రా ప్ర. — సా.వ.
3. సా.వ. పారము— తెలుతురే— తా.ప్రా.ప్ర.

తే.గీ. బుట్టుబడి సెట్ట తే[1]పహావిహాంతుఁబెట్టుచు
జెట్లఁబడి పోకుమని బుద్ధి సెప్పఁ డసమ్మ
తేఁటి మధుపాని యౌ మెల్లఁ దేటు సనఁగ
దరుణిఁ గాపాడి నడుపుఁడీ తల్లులార ॥ 125

సీ. కాపుండు నెలమావి గండుకోయిలసిందు
పోసీకుఁ దచటి కంభోజమువసి
గురివెంద[2]పొదరింటఁ గొదమతుమ్మెద యుండు[3]
పిందానఁ జననీకుఁ డందు సఖిసి
బసుఁబొన్న రతిమనోభవుఁడు గాపురమున్న
నెల వేఁగనీకుఁడీ నెలఁత నచటి
కంచ లుండెడికందు వంబుజాకర మందు
విహరింప బాలఁ బోవిడువ కుండుఁ

ఆ.వె. డిందువదన మీకు నిల్లడ సుండమ్మ
యనుచు నప్పగించి యవ్వయస్య
గొంద ఱిందుముఖులఁ గొరలి చేదోడుగాఁ
గొని రహస్యసౌధమునకు నరిగి ॥ 126

ఉ. ఆ దళదబ్జలోచన ప్రయత్నమునం గనుసీయ నీల పీ
తాదిగుణంబులం గడు సమగ్రముగా నమకూర్చి కౌశల
శ్రీ దిలకింపఁ జారుతరచిత్రపటంబున వ్రాసె దేవధా
త్రీదయితాహివర్యుల నుదీర్ణవయోగుణరూపధుర్యులన్ ॥ 127

మృగావతికిఁ బ్రియసఖి వివిధ పురుషవరేణ్యుల చిత్రపటంబులు చూపుట

ఆ.వె. వ్రాసి యాక్షణంబ వనజాక్షి కుతుకాబ్ధి
పూర మంతరంగమునఁ దొలంక
నెమ్మి నృపతనూజ నిల్చిన పూఁ జప్ప
రంబుకడకు సత్వరముగ వచ్చి ॥ 128

1. ప్రా.సవ— సెట్టుతే— తా వ్రా.ప్ర.
2. సా.ప. పారము— గురువింద— తా.వ్రా.ప్ర.
3 ప్రా సవ— యుండ్డ— తా వ్రా ప్ర.

వ. నిఖిలభువనైకగణ్యులగు పురుషవరేణ్యుల నెల్లఁ జిత్రలేఖనాపాటవం బేర్పడ లిఖియించిన చిత్రపటంబు చెలికత్తియలచేత నమ్మత్తకాశిని మ్రోల నిలుసం బట్టించి మందస్మిత విరాజమానంబగు ముఖారవిందబుతో నృపనందనమొగంబున నిజావలోకనంబు నిగుడ్చి వారిం బేరుపేరున కుం నామధేయ గుణసర్తనంబుల నేర్పరించి చెప్పం దొడంగి యిట్లనియె — 129

మ. మొదల రేకంబగుమూర్తియందుఁ దనువుల్ మూఁడై విరాజిల్ల నా
ప్రిదపున్ బూర్వుల నిత్యమంటయును గల్పింపం(గ రక్షింపఁ)[1]గా
నుడయుంబ్రాఁ మహాత్ముఁడం గపులగర్భోపేంద్రజబూతేశులన్
బుడసట్టుంజరయాన నీరిఁ గనుఁగొన్మా నీ కటాక్షంబులన్ ॥ 130

సీ. పాక్కట నెత్తమిమ్మపూపు పేరురమునఁ
గౌస్తుభాభరణంబు గలుగువాఁడు
శ్రీవత్సమాఁడు మౌళిఁ జిన్నిక్రొన్నెలతేకు
మణిశిరోధమున భోగికుండలంబు
గలవాఁడు గిరిరాజకన్యామనోవిభుఁ
డాననంబులు నాల్గు నలువొప్ప విమల
పరమేష్ఠి యజ్ఞసూత్రంబులు గలవాఁడు
వాగ్వధూనాథుండు వనజభవుఁడు
తే.గీ. వీర లేడుముహీభారభరణ
హరణ నిర్మాణచాతురీహారిమతులు
నీరి మువ్వుర వీక్షింపు విధునిభాస్య
యొప్పిదము లైన తొంగలిరెప్ప లెత్తి ॥ 131

మ. కలశాంభోనిధిలోనఁ బుట్టుక వియత్కల్లోలినీతీర క
ల్పలతాపుంజనికుంజపుంజములు లీలావాటముల్ కాంచనా
చలకూటంబులు కాపురంబు నెలవుల్ చర్చింప నీనిర్జరా
వళి కెల్లప్పుడు వీరిఁ దేరకొన నోవామాక్షి వీక్షింపుమా ॥ 132

1. సా.వ. పారము— గల్పింప. గా- తా.ప్రా.ప్ర.

సీ. తనివోవ నిన్నుఁ జూచుటకె నా [illegible]
యని సహస్రాక్షుఁడై [illegible]కున్నె
జలజాక్షి నీమోవి చవిఁ గొనుచో నాకి
వరుడఁ జేయకయున్న యమృతరసము
నిదురఁబాయుట వేల్పులకుఁ దే నీకి
తేఁప నిన్ గేలఁ దేలించుటకునుగా
రతుల నిస్తూర్ణముల్ [illegible] నీ [illegible]చోఁ
గాంక్షించునె నాఁడు కల్పలతల

తే.గీ. యిందుబింబాస్య సిరిలో నెవ్వఁ డైన
నీదు కలఁగన్నధన్యుఁ డుండిన యెడల
వీరి వీక్షింపు ముఖ్యబృందారకులను
లలితలావణ్యరేఖావిలాసమయము ॥ 133

నాళికానన నీదు దెలిపితివి [illegible] వాక్ప్రౌఢిచే
బాలించుఁ ద్రిదివంబుఁ బేర గెలచెం బాక [illegible]
క్వాలశ్రేణికి ముఖ్యుఁ [illegible]
వాలుఁగన్నులఁ గాంక్షదీర సతనన్ [illegible] ॥ 134

సీ. మేనక నెమ్మోము [illegible] చేరి [illegible]
ముదిత నీసొగసుగట్ల [illegible]
హరిణి సందిటనిద్ర హరిణాంక[illegible]
బాల నీకొనగోరఁ బాయు[illegible]
నిండుఁగౌఁగిట రంభ నెంకోల్పు [illegible]
లలిస [illegible]
రతులఁ గైకొల్పు సార్వభౌమని నెవ్వ[illegible]
తరుణి నీచెంతటబిల్లడిఁ దొలంచి

తే.గీ. కేళి నోలార్చునే యింద్రుఁ గీరవాణి
వీఁడె నీకలలోఁ జూచు ప్రమాధి
రామ రమణీయరేఖావిరాజిత[illegible]
హావభావాతిశయమూరి యయ్యెనని ॥ 135

సీ. తెఱంబులకు గని దివిజావళి మొగంబు
వైశ్వానరుం డబ్జవదన వీఁడు
తరణికూరిమిపట్టి ధర్మైకనిరతుండు
వనజాక్షి వీఁడు వైవస్వతుండు
రాత్రించరులకెల్ల రా జేలుఁ గోణంబు
వీఁడు నైరృతి పూర్ణవిధునిభాస్య
పతి పయోనిధులకుఁ బాలించుఁ బడమరఁ
బల్లవాధర వీఁడు పాశధరుఁడు[1]

తే. గంధగజయాన యీతండు గంధవాహుఁ
డితఁ డలినీలవేణి యక్షేశ్వరుండు
చెలువ యీతండు విధుకళాశేఖరుండు
బాల వీక్షింపు వీరె దిక్పాలవరులు ॥ 136

తే.గీ. నీలకుంతల కంటె నీవు గన్న
వరుఁడు దిక్పాలురం దొక్కఁ డయ్యెనేని
విబుధకుల్యాలవాస్త్యవితలిలోన
రమణి సాఫల్య మగు వాని రాజ్యలక్ష్మి ॥ 137

శా. నిలక్ష్మీధరోపాసకు లున్నిద్రప్రతాపాఢ్యు లా
భీలోదగ్రకృపాణపాణులు సమిద్భీతామరశ్రేణు లా
శాలాన్యాయవిశాలకీర్తులు తపస్సంప్రాపితైశ్వర్యు లో
బాలా చూడుము వీరె దైత్యులు భవద్భాస్వత్కటాక్షంబులన్ ॥ 138

ఏకలఁ గాంచినపురుషుం
డో కోమలి దైత్యులందు నొక్కఁడ యేనిం
గైకొనఁడు వాఁడు మనమున
నాకపురస్త్రీల మోహనశ్రీమహిమన్ ॥ 139

గీ. వీరు సిద్ధులు సాధ్యులు వీర లతివ
వీరు యక్షులు రాక్షసుల్ వీర లబల
వీరు గరుడులు గుహ్యకుల్ వీరు వీరు
రమణి గంధర్వవిద్యాధరప్రవరులు ॥ 140

1. పాశపాణి— వ్రా.ప్ర.; సా.ప.— పాఠాంతరము

చ. [illegible] దనిసవేద్య సీ త్రిపుశయ్యా [illegible]
పుది [illegible] గుణా [illegible]
జ్యుదయము [illegible] ॥ 141

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 142

క. నీ కన్నానిన [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 143

మ. [illegible]
బ్రథనత్కాజయు [illegible]
[illegible]
[illegible] ॥ 144

ఉ. [illegible]
ఘోరమనేత్ర [illegible]
ఏరి సిరానసంపదలు పీరి [illegible]
పారము ముట్ట [illegible] భారతి [illegible] ॥ 145

మ. హరిణీలోచన చూడు పీరి [illegible]
చ్ఛరణాగ్రంబుల సుత్ప్రాంజలులం[2] [illegible]
వరసుధ్యంబునం జంచరీకముల [illegible]
బురుహా [illegible] చొప్పల్ చెప్ప నెయ్యంబునన్[3] ॥ 146

1 ప్రా సన— [illegible] — తా ప్రా ప్ర పా ప
2 ప్రా సన— సుత్ప్రాంజలులు— తా ప్రా ప్ర, పా ప.
3. ,,— చొప్పల్ చెప్ప నెయ్యంబునన్— తా.ప్రా.ప్ర.

మ. రమణీ స్త్రైణ యువంశమంఘ వృః డుదార ప్రౌఢ బాహాబలా
క్రమితారాతిధరాధినాథ నికరన్నాత్ర్యుండుగా ...
ర్యమతేజస్సు ... కీర్తి నిర్యాణ నారా ... నాగె దు
...ర్ప్యముం బటువార్మికటు లోద్యత్ప్రభద్వారమున్ ॥ 147

ఉ. ... సంచు నే
... సేటు ... యాలం దేలు వే
... ఇతి ... గాల్మవైన గాం
బాపము ... బాయుం దురంగక మక్షణంబునన్ ॥ 148

ఉ. ... సొరె ను
త్ప్రాతి ... గుణభూషణాం ... సత్యభాషణుం
... దేలక తొ... ని
ర్ధితమదాం... నిముషాషనిరీక్షణంబులన్ ॥ 149

క. గ్రీష్మర్తు ... మహా
హిమ్మతంబున పురందరుం డేలు నితం
డ్రిపుత్రంతుండు తోడుగ ...
భీష్మబలి ... నిరబ్బందము నోర్వన్ ॥ 150

మ. కసినక్ ... సమ్మోహాభుడు భుజాఖ... సభాభాను భా
నపు యుష్మాంగి చెలంగఁగా సికమనాసందస్థితిం జెందు ...
నడునత్యంత ... సిర్మలయశశ్శాభ్రయూసితాబ్జంబు తే
తదుదగ్రప్రథితప్రతాప మహితోదాత్తోదయస్ఫూర్తిచేన్ ॥ 151

క. తరుణీ నికరం ...
నెరసిరి యుత్తరదేశ ప్రదోషవేళన్ వైశ్వా
నరుం ... రించుం బురి నెలి
నిరుపమరుచి నీ కయిత్తు నీరాజనమున్ ॥ 152

గీ. ఇంతి వీక్షింపు వీఁడె యవంతివిభుండు
త్రిదశనాయకుం డమరావతీపురంబు
వోలె నత్యంతవైభవ శ్రీలు మెఱయ
నెలఁత యుత్తరం దేలు నుజ్జయినీపురంబు ॥ 153

క. ధరణిం గెలుగుట యొఱుఁగరు
వరవర్ణిని యుప్పరంబువారు తనుంబుల్
పురబహిరుపవనమధ్య
స్థిరహారజాటీ శశాంకదీప్తులచేతన్ ॥ 154

మ. తరుణీ ధర్మగుణానుయుక్తుఁడగు నీ వత్సాయకం బుగ్రతం
బరభూపాల కపాలపాటనవిధిం బాటించుటన్ చిత్రమౌ
నరనాథాత్మజ వీనిదోరసి కృపాణాఖ్యాలిఁ బ్రాకించియుం
గరిమం ద్రుంచుఁ బరావరోధసుహితా కల్యాణసూత్రావళుల్॥ 155

ఉ. లోలతరాక్షి వీఁడు కలలోపల నీకనుఁగొన్న పుణ్యుఁ డీ
శీలుఁడ యేని నీరతుల చెన్ను మెలారఁగ నల్ల నీడు శ్రీ
ప్రా లలితాంతికోపవనపాదపకుంజకుటీరవీరు దు
న్మీలిత పుష్పసౌరభసమేత వినూతనవాతపోతముల్ ॥ 156

మ. శతపత్రోపమనేత్ర వీఁడు మగధక్ష్మామండలాఖండలుం
డితనిం జూడుము చెప్పెలెల్ల ప్రమదం బింపొందు డెందంబులో
శతశోన్యక్షితినాథు లున్న నిల రాజద్రాజబింబాస్య యీ
రతిరాజాకృతిచేత నందు నెపుడున్ రాజన్వతీ నామమున్ ॥ 157

క. సుగుణాశ్రయుఁ డితఁ డేలఁగ
మగధక్ష్మామండలంబు మానిని భూలో
క గతంబగు నాకంబనఁ
బొగ డొందుఁ బ్రసిద్ధభూరిభోగాస్పదమై ॥ 158

మ. హరిణీశాబవిశాలలోచన యితం డంభోధివేలామహీ
పరిఘాతీరము మేరగా ధరణి దోఃప్రౌఢిఁ బ్రశాసించు ది
క్కరు లుత్సాహమునన్ మదాతిశయముం గైకొల్పఁ జెక్కుళ్లపై
నెరవెట్టన్ సుఖనిద్రఁజెందు ఫణిరా జిచ్ఛానురూపంబుగన్ ॥ 159

క. వనజాక్షి వీఁడు నీకలఁ
గనిన ఘనుండే ప్రదోష[1]కాలముల విలో
కనపరులను పుష్పపురాం
గనలకుఁ గావించు నేత్రకౌతూహలమున్ ॥ 160

1. సా.ప — ప్రవేశ- తా.ప్రా.ప్ర.

గీ. చెలువ యాతండు పతి శూరసేనములకు
నీన్నపోత్తమునకు రాజధాని మధుర
దీని వీక్షింపు పూర్ణిమాసిధువిభాస్య
యుంచితములైన నీకటాక్షాంచలములు ॥ 161

ఉ. వారి విహారవేళలను వ మనిరోచన గాని నెయ్యపున్
వారిరుహాయతేక్షణల వ్రమ్ము చన్నుల గంధసారపుం
బోరపు టంగరాగములతోడ జెలంగి కళిందకన్యకా
పూరము [illegible] మధురసంతసె నిర్ఝరసింధుసంగమున్ ॥ 162

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 163

మ. [illegible]
[illegible] నిజయమహారంభసంభూత కీ
[illegible] గూడి కావించు రా
జ [illegible] సౌభాగ్యమున్ ॥ 164

ఉ. [illegible] నిజాస్యమునీడ జూడ ఎం
[illegible] సింధురగామిని వీని వైరి రా
ట్పుంపలవారు [illegible] బాసి వనంబులందు వ
[illegible] ॥ 165

క. బృందా [illegible]
నంద్రశమ [illegible] మొనర్చున్
సుందాసిలబృందము లర
వింద్రానన వీని గారవించెద వైనిన్ ॥ 166

ఉ. ఈతఁడు పాండ్యభూరమణుఁ డిందునిభానన వీనిఁజూడు ల
జ్జాతతద్భ్రుక్పసారముల నధ్వరవేళల నేగుదెంచి సౌ
స్నాతికుఁడై చరించు సుదసామజగామిని యుల్వలాసురా
రాతి యగస్త్యసంయమి తిరంబుగ వీని సభాంతరంబునన్ ॥ 167

క. హేలావతి విను మీతం
డేలావృతచందనద్రుమ హిత సుందరమై
రాలోల కుంతలుండై
కేళిం బ్రకటించు మలయగిరికూటమునన్ ॥ 168

క. వారిజముఖి నవముక్తా
హారంబులచేత వీని యందపు టురమొ
ప్పారుం దారావృతబ్బం
దారకగిరిసార్వభౌమతటమును బోలెన్ ॥ 169

మ. ఘనమూలత్వఘనిసార్వభౌమ మధిక స్కం[1](ధబ్ద్య)[2] భాగంబు శో
భనశాఖాచయదాశ ముల్లసితపుష్పత్తార మద్యత్ఫల
ద్వనజాతాహితబింబ మొప్పెసగు నే [3]తత్కీర్తికల్పద్రుమం
బనయంబున్ బుధసాధుసంస్తుతిపదంబై రాజబింబాననా ॥ 170

క. మదిరాక్షి వీనిఁ బతిగా
మదిఁ దలఁచెదవేని వింధ్యమధనవధూటీ
పదకుంకుమ మొదవించెడి
మదికింపుల మలయసానుమత్కటములన్ ॥ 171

గీ. అంగపతి వీఁడు పీరుకురంగనయన
వీని వీక్షింపు నీచారునీక్షణములఁ
భూరిభారతరణహేతుభూతుఁ డైన
కర్ణగారాపుమనుమఁ డీఘనుఁడు తరుణి ॥ 172

ఉ. పంత మెలర్ప నాజికిని బైకొనె నెవ్వని బాహువిక్రమం
బెంతయు నమ్మి కౌరవమహీపతి కృష్ణసహాయ మాత్మ నా
వంతకుఁ గోక పాండుతనయావళితోఁ బగవూనె భానుజుం
డంతటివానికిన్ మనుమఁ డంగన వీని నుతింపఁ బోలదే ॥ 173

1 ప్రా నవ— మధికచ్ఛి— తా. ప్రా. ప్ర.
2 ప్రా పూర —
3 ప్రా. నవ, పూరణం— మొప్పిననె — తా ప్రా. ప్ర

క. నెల సిఖులఁగుఱ సిరి
పాలుయుగం బాక్రమింపఁ బద్మనిమీలో
న్మీలనములఁ బ్రబల తెలుఁగుడు
రోలి సహవాసరంబు లుత్పలనయనా ॥ 174

మ. ద్విపకుంభస్తని పిని దోరసి రజోర్విన్ మున్నుగాఁ గొన్న కా
చ పరిష్కారముపెంతొ నిప్పు మగుడన్ సౌఖ్య మంపొందఁగా
నిపతత్సంజనబాష్పబిందుకణికానీకంబు పేరన్ విరో
ది పురంధ్రీకుచకుంభకూటములు కర్ద్దిన్ నిలవుంబేరులన్ ॥ 175

క. రతిఁబోఁడి యుమ్మహీపతి
పతి నీ కగునేని మిగుల భాగ్యం బయ్యెం
బ్రతిలేని యంగరాజ్య
క్షితిపతిగం గాఁపురంబు సేసెదవేనిన్ ॥ 176

గీ. వ్రజుఁ డభిధానమునఁ జంద్రవదన వీఁడు
శౌరిగారాపుఁబౌత్రుఁ డనఁగ శంబరారి
పుత్రుఁ డనిరుద్ధునకు బాణపుత్రికకును
నెయ్యపుంబట్టి వీక్షింపు నెలఁత వీని ॥ 177

క. స్వస్థంబుగ నితఁ డింద్ర
ప్రస్థం బనుపట్టణంబుఁ బాలించు భుజో
రుస్థితయై మహి యుండ సు
ఖస్థితిఁ గులకుధర దిగిభ కమఠము లొందన్ ॥ 178

మ. కలహాకోష్ఠముల వీని(దీర్ఘ)[1] భుజఖడ్గంబెచి[2] విద్వేణ్మదా
వళకుంభంబులఁ బ్రచ్చి ముత్యములు లిలన్ వర్షించుచో నత్తటిన్[4]
దళనంబొందుఁ దటీయ[5] దారకుచముక్తాహారనేపథ్యముల్
వలిచన్నుల్ గజ[6]కుంభకూటములఁ బోల్పం బోలుటంజేసియో ॥ 179

1. ప్రా. పూర
2 ప్రా.నవ— ఖడ్గంబెత్తి (చి)— తా.వ్రా.ప్ర.
3. ప్రా.నవ— దెంచి — తా.వ్రా.ప్ర.
4. ప్రా.నవ— నత్తటీ - తా.వ్రా.ప్ర.
5. ప్రా.నవ— దళనంబొందితదీయ — తా.వ్రా.ప్ర.
6 సా.ప— కుచ — తా.వ్రా.ప్ర.

మ. వనజాతేక్షణ దానవాంతకున కీన్ర్రెండు గారా ల్మగున్
మనుమం డన్న సుతేంద్ర ంటుతు బుల్ వర్ణింప నేతద్భుతా
మనకౌక్షేయు విభానిభంబు[1] దివిషద్గంగాతరంగావళీ
జననం బొందఁగఁ జేయు నాజలి యశశ్ఛాయాసితాబ్జంబునన్ ॥ 180

గీ. విమతరాజన్యసేనపై వీఁడు వాజిఁ
జూటి వీదులవెంబడి సేనగురియు
విరులతోఁగూడ వర్షించు వీరవైరి
పుష్పగంధుల తురుములు పుష్పవృష్టి ॥ 181

క. మచ్చిక నీమదికోరిక
నెచ్చిరి యీరాజుమీఁద నెలకొల్పెదవే
నచ్చుట వేడ్కలఁ జేయున్
నిచ్చలు నీచూడ్కి కింద్రదనిర్మితగృహముల్ ॥ 182

మ. దివి గంధర్వులఁ దోలి పాపెఁ గురుధాత్రీపాలుబంధం బఘో
భువనావాసుల నోర్చి మెచ్చఁగ జగంబుల్ కాలకేయాదులన్
శివుతోఁ బందికినై పెనంగి జయమున్ జేపట్టె నప్పాండవ
ప్రవరుం బార్థునిఁ జెప్ప నిందువుకదా పద్మాక్షి లోకోత్తరున్ ॥ 183

క. ఆతని కొడు కభిమన్యుఁడు
స్తోత్రవ్యుం డాజి వానిసుతుఁడు పరీక్షి
ద్భూతలపతి తత్సూనుఁడు
నాతి[2] జనమేజయుం డనం బొగడొందున్ ॥ 184

క. ఆ కురుకులమణికి శతా
నీకుఁడు జనియించె నట్టి నృపతిలకునకున్
శ్రీకరమూర్తి సహస్రా
నీకుం డితఁ డుదయమయ్యె నీరేజముఖీ ॥ 185

1. ప్రా.నవ— నిభానిభంబు — తా.ప్రా.ప్ర.
2. ప్రా.నవ— నాతో — తా.ప్రా.ప్ర.

క. కించిద్విళదబ్జదళలో
దంచల్లీలావిలోచనాంచలములఁ బ్రే
క్షించు నితని రతిఁబోఁడి స
మంచిత లసద్విభ్రమావిలాసితరతీశున్ ॥ 186

క. వనజాక్షి! వీనిచక్కం
దన మెన్నఁగ నేల దేవతానకు? వీనిం
గనుఁగొని మనమున మనసిజు
చనవులలోఁ బడని దేవసతి లే దన్నన్ ॥ 187

క. లోకాలోకం బవధిగ
లోకోత్తరుఁ డేలుచుండు లోలాక్షి మహీ
లోకం బఖిలంబు దయా
లోకనసామగ్రి సాధులోకం బలరన్ ॥ 188

మ. కరఖడ్గం బౌరఁ బాపి వీఁడు సమరక్ష్మావీథిఁ దన్వంగి ని
ర్భరరీతిన్ ఝుళిపింప రాలు రిపురాట్పద్మాననావేణికా
భరగర్భంబున నున్న కమ్మనివిరుల్ భావించిచూడంగఁ ద
త్కరఖడ్గంబు మెఱుంగో[1] క్రొమ్ముడి పయోదంబో విరుల్
సోనయో ॥ 189

చ. కరిపురి రాజధానిగ నృగావతి వీఁడు చతుస్సముద్రదో
పరిధిపరీతమైన మహి పాలనసేయు భుజైకశక్తి వా
రిరుహదళాక్షి యాతని వరించెదవే భవదీయకల్పనా
పరుఁడగు భారతీరమణు ప్రౌఢిమకున్ సఫలత్వ మేర్పడన్ ॥ 190

చ. అని బహురీతులం బ్రియవయస్య నిసుం గొనియాడుచుండ నీ
యనుపమచిత్రరూపము దృగంబుజపర్వము సేయ నవ్విలా
సిని హృదయంబు కంపమును జెందెఁ జెమర్చెఁ గపోలపాళికల్[2]
చనుఁగవ క్రేవలం బొడమెఁ జాదుకొనం బులకాంకురంబులున్ ॥ 191

---

1. పా.వ.— మెఱుంగు- తా.ప్రా.ప్ర.
2. పా.వ.— పాళియుం- తా.ప్రా.ప్ర

క. అప్పుడు సిగ్గునఁ గనుఁగొని
చెప్పులు వెఁ బ్రాలపైచి వ్రేల[1] చిత్రం
బెప్పుక వ్రాయుచు నిలిచిన
నప్పడఁతుకఁ జూచి పోటియుల్లస మెసఁగుచున్ 192

ఉ. కంటి లతాంగి నీమనసుకందువ నీకులలో పూసమ
బంటిన రాకుమారుఁ డితఁ డౌటయు నిక్కము తప్పదప్ప
ల్గంటి యలంతినవ్వు ముఖకంజమునం దొలుకంగ నాత్మలో
నంటిన భక్తి మ్రొక్కె నయనోత్పలసంజ్ఞ సఖీలలామకున్ ॥ 193

వ. మఱియును సన్నుతులు చేసి బహుప్రకారంబుల. 194

ఉ. చేసి మదిన్ ముదంబొదవఁ జేరికఁ గౌఁగిటఁ జేర్చి తల్లి నీ
చేసినకార్య మెవ్వరికిఁ జేయఁగ వచ్చునె చిత్రసాధనా
భ్యాసము నీక యొప్పె మరుబాలికిఁ దప్పఁగఁ ద్రోచి ప్రాణముల్
వే సమకూర్చి తే క్రియఁ జెలీ యిఁక నీఋణ మీఁగుదాననే ॥ 195

చ. పలుకును బంత మొక్కటిగ బాలికి[3] నాకలఁగన్న చిత్రముల్
జలధిపరీతభూభువనచక్రమునం గల రాజకోటిలో
నలవడ నేర్పరించితిని హంసిక నీరును బాలు వోలెఁ గో
మలి మఱి నీసమానలగు మానిసు లెవ్వ రిలాతలంబునన్ ॥ 196

క. కన్నులఁ బ్రొక్కిన మనమునఁ
బన్నుగ దీపింపనేర్పు వడయుదు[4] కరుణా
సన్నమతిఁ గడమ పనులను
గ్రన్నన నీడేర్పు[5] నేర్పుకలిమి లతాంగీ ॥ 197

1. ప్రా.సవ— వ్రేలె— తా.వ్రా.ప్ర
2. సా.ప.— వ్రాల్గంటి— తా.వ్రా.ప్ర
3. ప్రా.సవ — బాలకి— తా.వ్రా.ప్ర.
4 ప్రా.సవ — సన్నుగ దీపింపనేర్పు వు— తా.వ్రా.ప్ర.
5 సా.ప.— నీడేర్తు: నీడేర్చు— తా.వ్రా.ప్ర.

అని పలికి యిట్లు రాజవదన లజ్జావనతవదనయై యూరకుండె నచ్చెలి కత్తెయుం జెలువునవ్వు చిగురొత్తం దననెయ్యంపుంజూడ్కి రాజనందన ముఖారవిందంబున నోలయింపుచుం జంచలాక్షి యఘటనాఘటన చాతురీధురీణునగు నేం గలుగంగం దమ పనుల కేమి విచారంబు తుదమొదం దేర్ప జాలరాని భవన్మనోరథార్థసిద్ధికై యిట్లు చతుస్సముద్రముద్రితంబగు మహీమండలంబునంగల మహనీయ విలాసవిభవైకభాజనులగు రాజకుమారులం జిత్రపటంబునం జిత్రలేఖనాపాటవం బేర్పడ నిర్మించి దానిలో నిజమనోవల్లభునేర్పఱించిన నాకు నారాజకుమారు నిచ్చటికిం దెచ్చుట యేమి యచ్చెరు వీక్షణంబ యీ వృత్తాంతంబంతయు భవజ్జననీజనకుల కెఱింగించి యమ్మహామహీపాలు నిచ్చటికి రప్పింతు నొండురెండు దినంబులు నీయుల్లంబున ధైర్యం బవలంబించి యుండు మని చెప్పి యప్పుడు కొందఱు సఖీజనంబులతో నమ్మహీపాలుపాలికిం జని యేతద్వృత్తాంతం బాదిమధ్యాంతంబుగా నమ్మహీకాంతున కెఱింగించిన నతండును నిజతనూజ నీయందు బద్ధానురాగయగుటకు మనంబున మిగుల ననురాగంబు నొంది నిఖిలసామంత సీమంతినీ హిత పురోహితామాత్యానుమతి మృగావతి నిచ్చువాడై నిశ్చయంబుతో వివాహంబునకు సంభ్రమింపుచున్నవాం డీసంతోషవార్త ముందఱ నీ కెఱింగించువాడనై వచ్చితి ననియును ప్రథమంబున నీకు నమ్మృగావతికిం దాన[1] యనురాగంబు దలిర్ప నీచిత్తం బమ్మత్తకాశినియం దత్తుకొల్పిన పురందరుండు భవచ్చిత్రరూపంబు నిజదూతచేతం గలలోన నక్కలకంఠికిం గానుపించి యయ్యిందుముఖి డెందంబు నీయందుం దగులుకొలిపె[2]ననియుం జెప్పి నారదుం డతనిచే నిమంత్రితుండై గగనమార్గంబునకుం జనియె నాసమయంబున యుగంధరుండు నగరి కేతెంచి సముచిత ప్రకారంబున సమ్ముఖంబై తదనుమతి నుచితాసనంబునం గూరుచుండి విన్ననై (యున్న)[3] యన్నరనాథునాననం బవలోకించి— 198

1. ప్రా.సవ.— నేన— వ్రా.ప్ర.
2. ప్రా సవ.— కొలిపితి తా.వ్రా ప్ర.
3. సా.వ.— యుందలి పూరణము.

క. దేవరవదనాంబోజము
భూవర కైవ్రాల పన్నెబోయినయనినీ
బావింప నెద్ది హితవో
యావిధము దెలియ నాన తిమ్ము నరునున్ ॥ 199

గీ. విబుధపతినారదులు[1]చేత విన్నవిదియు
సచివునకు న విపథ్యానసామునను
జెప్పి మంత్రివరేణ్య యాచివురుటోడి
నాకుఁగూర్చు విరంబుగా నడపవలయు ॥ 200

క. అని విని యామంత్రివరుం
డనుమోద రసార్ద్ర హృదయుఁడై దేవా యి
ప్పని కింత యేల మనమున
వెనుబడ మటియింతు నింత వేగంబుగనున్[2] ॥ 201

(క.) చెఱకునకుఁ బండు నండిన
తెఱఁగున సుబియాన్వయము లభియు దైవం బీ
తెఱఁగున ననుకూలంబై
నెఱయన్ మటియించె నీకు నృపవంశమణీ ॥ 202

యుగంధరామాత్యుండు మృగావతీ సహస్రానీకుల
పెండ్లికై ప్రయత్నించుట

వ. అని సముచితంబుగాఁ బలికి కృతివర్మ ప్రబుధులం బనుపు వాఁడె సిశ్రయంబుతో సమ్మంత్రివరుండు నగరు వెడలి నిజనివాసంబునకు వచ్చి యొక్క శుభముహూర్తంబున నయోధ్యకుం బనుపవలయువారిం బయనంబు సేసి పనుపుటయు వారును శుభముహూర్తంబులు ననుకూలశకునంబులుం గైకొనుచుఁ జని యప్పురంబు ప్రవేశించి కృతవర్మం గని తమ వచ్చిన తెఱం గెఱింగించిన— 203

1 ప్రా.సవ— నారదుని— తా ప్రా ప్ర
2 ప్రా.సవ— యింతవేగంబునకున్— తా.ప్రా.ప్ర.

చ. [illegible] నాత్మ[illegible]
[illegible] గార్చి వారి [illegible]
[illegible]
[illegible] 204

వ. [illegible] తన వివాహంబునకుఁ దగిన
[illegible]
[illegible] సకల
[illegible] ప్రయాణంబులం
[illegible] 205

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తే.గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 206

[illegible] రాజనందనుండు [illegible] చంద్రబింబా
[illegible] రాజమార్గంబున నగరి కేతెంచి శుభ
[illegible] 207

1 ప్రా. పూరణము [illegible]
2. ప్రా. పూర.
3 ప్రా. [illegible]
4. ప్రా. పూర- [illegible]
5. [illegible] యుండదు పూరణము.

మ. కృతబుద్ధిన్ హరి సింధురాజసుతలక్ష్మిం బెండ్లియై లీల నా
క్షితినాథేంద్రుఁ డవంతిరాజసుత రాజీవాయతాక్షిం గుణో
చితకృత్యంబులతో వివాహమయి నిశ్చింతంబునం జెంది యు
క్కృతవర్మం దొనరించు పూజనల కంగీకారమునం జేయుచున్ ॥ 208

వ. మృగావతి ననిపించుకొని కుతూహలాయత చిత్తుండై కౌశాంబికా
నగరంబునకుం జనుదెంచి— 209

చ. హరియును లక్ష్మియున్ హరుఁడు నద్రిజయున్ ద్రుహిణుండు వాక్సతో
దరియును శక్రుఁడున్ శచియు దర్పకుఁడున్ రతియున్ విభావరీ
వరుఁడును రోహిణీసతియు వార్ధియు గంగయుఁ బోలె నమ్మహీ
శ్వరుఁడును నవ్వధూటియు నవారిత దంపతితానుకూల్యులై ॥ 210

వ. ప్రవర్తించునప్పుడు— 211

శా. ఆ లీలావతితోడఁ గూడి హృదయాహ్లాదంబు రెట్టింప భూ
పాలగ్రామణి కామభోగకలనాపారీణుఁడై రేపులున్
రేలుం ద్రోచుచునుండె గేహవనికానీకాంతరాళంబులం
గేళీసౌధతలంబులన్ మణిమయక్రీడాద్రిశృంగంబులన్ ॥ 212

సీ. తలఁపుల వెలితి నొందని కోర్కు లలయు నం
గనలపైఁ బొడము నక్కటిక లెడపఁ
గామభోగంబుల కడలేసి కడలందు
నిదురలు[1] కన్నుల పిదప చనఁగ
దనివోవ నధరామృతము గాను[2] జిహ్వాల
కన్యభోజ్యములపై నాస డలఁగఁ
బొంగు నెమ్మనముల పూనిక లలుకల
విరివిసేఁతలకును విడివడంగ

తే.గీ. పారవశ్యంబు లప్పటప్పటికిఁ దనువు
లలముకొనఁ గేళినృత్యంబు లంతనంత
వీడువడ మేర లిడరాని వేడుకలకుఁ
బాలుపడి యుండి రమ్మహీపతియు సతియు ॥ 213

1. ప్రా.నవ— రునిమరలు—తా.వ్రా.ప్ర 2. ప్రా.నవ—లావరెడు—తా.వ్రా.ప్ర.

ఇట్లు దినదినప్రవర్ధమానకేళీలాలసులై యుండునంత నొక్కనాఁ
డేకాంతంబున సక్కాంతాలలామ భూకాంతున కిట్లనియె. 214

సంతానకాంక్ష

మ. బలశౌర్యోన్నతి వైరివీరధరణీపాలావళిన్ సంగర
స్థలులన్ గెల్చి భుజార్జితంబునన్ ధరిత్రీసామ్రాజ్యముల్
బలిమిం జేకొని కీర్తిగాంచితివి భూభాగంబునం బుత్రుఁడు
జన్మింపడేటి విధి నిల్చె నాయందు నీ సౌభాగ్యసంపత్తికిన్ ॥ 215

ఉ. కలవు తురంగముల్ కలవు గంధగజేంద్రఘటా సహస్రముల్
కలవు రథాంగముల్ కలవు గర్వితవీరమహాభటోత్తముల్
కలవు మణీమయ గణికామణి కాంచనరమ్యహర్మ్యముల్
గలిగియు నేమి పండువులు గావె కుమారుఁడు లేని సంపదల్ ॥ 216

ఆ. ఎన్ని గలిగి యేమి యిహపరంబులకును
బుత్త్రు డొక్కరుండు గలుగఁడేని
తీరుబోదు మంటఁ గుడుచురు పితృదేవ
తలు పుత్త్రుతోడ ధరణినాథ ॥ 217

ఉ. తేఁటి పిండు కుసుమకేసరపుంజముల్ హిమవారిపూరముల్
... రసారసములుం బరిపూర్ణచంద్రికల్
... గ్రుచ్చి కౌఁగిట సుతం బరలం దగఁ జేర్చునట్టి యా
... జనంబులకున్ జననాథశేఖరా ॥ 218

సీ. చిన్నారి ముత్యాలచేరు పోడ లలామ
కంబు నెన్నొసలిపైఁ గదలియాడ
మీఁగడ పసనల్పు మెఱుఁగుబుగ్గలమీఁద
మకరకుండలరుచుల్ మలసియాడఁ
బులిగోటిపసిఁడి జాలతళుకుల క్రొమ్మెఱుం
గులు చిన్నయురముపైఁ గునిసియాడఁ
బొసరకాయలఁబోలు నెసకంపు నును వ్రేళ్ల
నుంగరంబుల చాయ లొలసియాడఁ

తే గీ. గుణితటంబున మొలకూరి గండు యెండు
నడుగుడుమ్ముల మున్నెల్ల యందియుండు
జప్పు డొప్పంగ మురువుఁ బుట్టుచును
లీల యమాదిపుఁ గుమ్మెక్క కదలిపోదె ॥ 219

ఉ. ఇంటికి నేఁడుదెంచు నల పెద్దలు నెవ్వరి నాంతుడై
ల్లింటను ధూళిచేఁ బొరలు నందనుఁ జేరి కడిగి పెద్దల
న్వెంటనుఁ బట్టి యెత్తునని చూడఁ దయాల్ప్రగల్భ్య లేగిరోఁ
గెంటక చేర్చు యాల్మఁ బరికించ నదానియగన యప్పుడుం ॥ 220

ఉ. చె య్యొగనెత్తి చెట్టె యెదదని యందెంచుచుఁ దిట్టి పెట్ట నా
యయ్యలయేసి నిజమని యించుఁ బ్రియంబున గిల్లిగిలిగా
జిల్యార్యాఁయాదిపాళిక్యలఁ జెందు యాల ఎదిచుచుఁ
గ్రొయ్యఁ దిట్టుపట్టు యందొట్టులు లట్టిడి పెద్దగా నెంచి ॥ 221

క. కావున సికొడయొప్పలి
యేనిధనమున నపాస్పిలు నెపు గాకుండి
భూసర యాభాగ్యమునకు
దైవం బనుకూలమైనఁ దనయుఁడు గల్గెన్ ॥ 222

క. అనవుడు విని సతి కోమలి
మున పూర్వతపఃఫలంబు మన పెల్లాకుండు
దనయుఁడు గల్గ నమ్మయు
నని యూడుడఁ బలికి యుపిదు యాడుచు నెంచెన్ ॥ 223

సీ. అభ్యాగతావళి నన్నదానంబుఁ
దనుపుచు నెదరైన తల్లిదండ్రు
సలిలసత్రంబులు సారింపుచును పెద్ద
సరుల బెల్లముల్లను యొసగు లచ్చిఁ
జేయుచు గుళ్లను చెఱువులు సిల్పుచు
వనముల బెంచుచు ననిధులకు
సరిగంగలాడుచు సకల దైవతములఁ
గొలుచుచు సుత్సవంబులను భోగ

ప్రా సన- ఎట్టు- తా ప్రా ప్ర
ప్రా సన- (జిను) పుమ నసిరుసు- తా ప్రా ప్ర.

తే.గీ ననలు వెట్టుచు ప్రవలములు సవుప్పుకొనుచు
[illegible] దుమ్మెద[illegible]లకును [illegible] యీట్లు
పు[illegible] [illegible]
గన్నియయును యవ్వనములు సేగ దై[illegible] ॥ 224

[illegible] తన [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]కాంతి
గండ[illegible] [illegible] ॥ 225

గర్భగౌరవ వర్ణనము

సీ. గతుల మందత్వంబు గైకొనెఁ బునరుక్తి
[illegible]ారుకాంత[illegible] భారమునను
[illegible] వేదను [illegible] గడకొల్తి కటిపీడ
కేలుఁ [illegible] గల్మి వానఁబడియె
మొగములు నలుపెక్కె బిగువెల్ల సడలించి
[illegible]ఁ బాలిండ్లు కదలుసూపె
[illegible] నోరెడు నడుము కన్పింప[illegible]
మోహమున నెలివాయు మొలకలెత్తె
ఆ.వె. [illegible] విరిగె [illegible] యేర్పడె
[illegible] నాభిని [illegible]
గోర్కు [illegible] గొన్కు వానాఁట
గర్భగౌరవంబు [illegible] ॥ 226

ఉ. [illegible] బలుసూళును గేలి నగ గ్రసీమలం
గ్రొ[illegible] పెన్నడలఁ గెకి వధూటుల హంసబృందముం
బ్రోదంజేయు రాచిలుక బోదకు బుద్ధు లుపన్యసింపఁగాఁ
జేడియ గర్భభారమునఁ జేసి భరంపడు నాఁడు నాఁటికిన్ ॥ 227

క. ఆయాయి నెలలఁ జేసిరి
శ్రీ యలరం బుంసవనము సీమంతంబుం
దోయిలికిం బుత్త్రెంచెను
వేయువిధంబులను దల్లి వేవిలి కోర్కుల్ ॥ 228

శా. పాలింపంగఁ దలంచు మేదిని మహాబాహాబలప్రౌఢిచేఁ
గీలింపంగఁ దలంచు మజ్జగమ్ముఁ గీర్తిప్రసారోత్కరం
బాలీలాపతి గర్భగేహమున లోకానందకందంబునన్[1]
బాలుం డత్యభివృద్ధిఁ గైకొనఁగ స్వప్నల్ భావిసంసూచనల్ ॥

వ ఇట్లు తేజోధికుండై యర్భకుండు గర్భగేహంబునఁ బెరుఁగుచుండె నా
సమయంబున యుగంధర సుప్రతీక శాస్త్రార్థకర మంత్రిపాలికలకుం
గుమారు లుదయించిన వారలకుం గ్రమంబున యుగంధరాత్మజునకు
యౌగంధరాయణుం డనియును, సుప్రతీకసుతునకు రుమణ్వంతుం
డనియు శాస్త్రార్థకర తనూజునకు వసంతకుం డనియును నామకర
ణంబులు సేయ నక్కుమారులు దినదినప్రవర్ధమానులగుచుండి రంత
నమ్మహీకాంతుండు కులకాంత పాలి కేతెంచి— 230

ఱేఁడు గర్భిణియగు భార్యకోర్కి దీర్చుటకై కుసుంభరాగ జలాశయమున కేతెంచుట

గీ. మదవారణగమనా నీ
హృదయంబున నున్న కోర్కి యెఱిఁగింపుము నా
కది యిప్పుడ కావించెద
నిది కర్తవ్యంబు శాస్త్ర మిట్టిద యనుచున్[2] ॥ 231

చ. ఆ యెలదీఁగఁబోఁడి దరహాసము చెక్కుల జాలువాఱ ల
జ్జాయుతమైన నెమ్మనము సారెకు (సారెకు)[3] డాఁచిడాఁచి భూ
నాయకుతోడ నిట్లనియె నాకు నృపాల కుసుంభరాగస
త్తోయసరోవరంబునను దోఁగ మనంబునఁ గోర్కి యయ్యెడున్ ॥ 232

1. ప్రా సవ— కందంబగున్ — తా ప్రా ప్ర
2 సా.ప— శాస్త్రమిట దయసుండన్— తా ప్రా ప్ర
3. ,, పూరణము

క నానృపు డెందంబున ధా
త్రీవరుఁ డానందమందె ప్రియమయ్యుం[1] దానుం
బోవసనుపట్ట(న)[2] చటికి
దైవిక మెవ్వారికైనఁ దరమే కడవన్॥ 233

వ అప్పుడు — 234

చ. కదలెను దైలపాలుఁ డుపుంగట్టిన పుట్టము లేర్చి కట్టి మై
తొడవు లెడర్చి క్రమ్మఱలుదుర్వి వృథంబుగ వెంటఁ గీలుగం
బడకొని పెమ్మసిలు[3] బదనిచ్చు ముందునుపర్ణసంబులం
బెదరగు ప్రాతివిరాగ నుయిఁ జెన్నుగ బోంట్లును[4] వెంటఁ
గొల్చిరాన్॥ 235

క అల్లంతనఁ గలదొకెడ
పల్లవవలు వల్లవిరు పుర్వీశ్వరుఁడుం
బల్లవపాణిం గనకపుఁ
బల్లకిలోఁ గాంచు వలయుపరిజనములతోన్॥ 236

వ. పసుదెంచ —— 237

సీ. తలఁ బెక్కి బంపక్షితలిమేలిలాడంగ
వెలరి రాల్చు ఖుత్తశోభనములును
పూఁతుఁడు[5] గవ్వగొమ్మల బుట్టుటుడలను
వెలరొప్పు కలసింక నీడయులును
మొకరిటువెన్నడల తుమ్మెల పాత్తు బెడఁబాపి
కొసిపుచ్చు నవలతాకుంజములును
వటువెలువ్యరుజటావళుల సందులు[6] సొచ్చి
తిరుగుళ్ళ నడుచున్న తెమ్మెరలును

1. ప్రా.సన తెలియున్ తా.ప్రా.ప్ర.
2 ప్రా.సవ పూర పనుకట్టి ... చటికి— తా.ప్రా.ప్ర
3 సా.వ కమ్మరిట— తా.ప్రా.ప్ర
4. ప్రా.సన సెల్లు బోంటు .ప్రా.ప్ర.
5 సా.వ— మోఁకల— తా.ప్రా.ప్ర.
6. సంధులు— సా.వ.

తే.గీ. గలిగి కొనుర ప్పుచున్న ప్రాఁగొలని దరిసి
మగుపయును డాను ఎల్లకుల జిగి నిభుండు
మాఱుగట్టు మణుంగుడు మహిరిన్ని
తములు గదియించి కట్టుదులంబుతోఁ ॥ 238

చ. జలజిను లెండరేఁ గిల రట్టరణస్థల లస్యవాదు గుడ
పులుగొని రాణుంపటు సారెరిహోడేసఁ దేయుటుండె రి
సలిలమలోన నున్న సుటి ఎణశయు మోలికి నిర్వంక్తి యం ,
బొలయుట కంచు సక్కలసి యొప్పెదమం గొనియాడు
నెంతయున్ ॥ 239

ఆ.వె. పిడులు గొలుసుఁ గేరి కడరు భద్రేభంబు
కరణి నెంటుఁ గరణిగినును టరుగఁ
గడఁక దేవి కల్లఁ గైదండ లిచ్చుచుఁ
గొలను దరిసె రాజకుంజరంబు ॥ 240

అప్పుడు——— 241

సీ. తొడరి సల్లడలకు దుడుకాడఁ గొట్టుచు
చెలరేఁగి యాఁదెడు చిగురుఁబోడ్కు
కడవెళ్లనీడుచుఁ[1] బెడమర్ల పోఁటుల
సిందు రమ్మని పిల్చు నందుముఖులు
పదముల పారెడు నుదకముల్ సీఁడిక
జల్లుచు సీఁదెడు నల్లనాఁకు
లిందందుఁ దిరుగుచు నీరి[2] యాఁడుచు నీర
ముమియుచు నిలుచు[3] శాతోదరులును

తే.గీ. గడచి తెచ్చినం బందెంబు గల దటంచు
దూరమున గుర్తుచేసిన తోయజంబుఁ
గూర్చి నిడు బార లిడి యాఁడు గుబ్బెతలును
నైరి కమలాకరము గల్గు సంత మేర ॥ 242

1 పా.వ— కడవేళయాడుచు— తా.ప్రా.ప్ర
2 పా.వ— లిందిందిరు సుడిలో యాఁత— తా.ప్రా.ప్ర
3 ప్రా.పవ— పారె నీరజముఖి యుచునిలుచు— తా.ప్రా.ప్ర.

సీ. [illegible]
[illegible]
[illegible] (ప్రసూరిన
[illegible]
[illegible] (ఎ) [illegible]
[illegible] విడిచికొనుచు
[illegible] వాఁడి [illegible]
[illegible] నేర్పు కొసికొనుచు

తే.గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 243

సీ. [illegible]
[illegible] కొనుచుఁ
[illegible]
[illegible] దోలికొనుచు
[illegible] విరులెంచు
[illegible]
[illegible]
[illegible] వుటలించుకొనుచుఁ

తే.గీ. జెలులఁ గేళికిఁ బిలుపుచుఁ బిరిచిరి
చెన్నొందలయఁ గొప్పంటి చిల్కు యనుచు
వనటఁ గొండెగొప్పైఁ గార్కి సలిగికొనుచు
సల్లసల్లన విహరించె సతివ యోర్చు॥ 244

1 సా.వ. యుండఁబి ఎవ యన్నెం— తా.వ్రా.ప్ర
2. ప్రా. పూర 3 నంటకు (కెం)గేల నావువ్వు—సా.వ
4. ప్రా.సప. గిడం నాడుచు— సా.ప. జేడ నాడుచు— తా.వ్రా.ప్ర
5. ప్రా సప సుడితెం(మ)లంశార— తా.వ్రా.ప్ర.
సుడియు తేటులుఁ బార— సా.ప

చ. వెలినడయాడుచో మిగుల వ్రేకదనంబు సహించునింతి గు
బ్బలు కడులాఘవంబునను బాటిలుచున్నవి నీటిమీఁద హా
తెలిసెను వర్ణకుంభములు దీనికుచంబులు పేని[1] ప్రాఁపునం
జెలకఁగఁ దేలియాడు నన జోటి యొకర్తుక యీఁదె నీటిపైన్॥ 245

ఉ తేలి సురాళులం గొదనుతేఁటుల జక్కవఁ దోలిఁ గ్రుంకి లో
మీలను గచ్ఛపంబులను మీటి తదీయవిలాససంపదల్
దూలఁగఁ దోలుచుండె నొకతోయరుహానన యానకుంతల
శ్రీలఁగుచాంబకద్వయవిశేషములఁ బర[2] విభ్రమంబులన్ 246

చ లలికులవేణి యొక్కతె రయంబునఁ గ్రుంకిడి యుల్ల లేచుచో
వెలుపలి కించు కించుకయ వెల్వడుకొప్పును నెమ్మొగంబు నిం
పుల నొదవించెఁ జాపఱికఁ బొల్తులమోసుల కోసరిల్లి యం
బులఁ జొరఁబడ్డపంకజముఁ[3] బూని యళుల్ వెలి కీడ్చునట్టిపై॥ 247

ఉ. ఓల మదాళిమాలికల కోల మరాళవధూచయంబుపై
నోల రథాంగదంపతుల కోల చలత్తనువీచిపంక్తిపై
నోల సమీపభూజముల కోలని గీటున నోలపుచ్చుచున్
బాలికయోర్తు లీలంకుఁ బైకొన నుండె నలంతసెంపునన్ 248

స. వలుదచన్నులు చక్రవాకదంపతులకు
ననుకూలదాంపత్య సఖలవరింపఁ
గలికివాలారుకన్నులు గండుమీలకు
మురిపంబు[4] నొరసంబు బుజ్జగింప
నీలాకంబులు రోలంబపంక్తుల
కొప్పుతారళ్యంబు చొప్పు[5] దెలుపఁ
బదపల్లవలంబులు కొదమరాయంచల
కచ్చంపుగతుల నేర్పచ్చుపఱుపఁ

1 ప్రా సవ— దీని— తా వ్రా ప్ర 2 ప్రా సవ— బడ— తా.వ్రా.ప్ర.
3 ప్రా సవ— దొరబడ్డ పంకమును— తా.వ్రా.ప్ర.
4 ప్రా.సవ— పెరపంబు— తా వ్రా.ప్ర పొరపంపు— సా.ప.
5. ,, — కొప్పు — ,,

తే.గీ. (జేతులు కెంపమ్మిరేకులకును
మేలిమార్దవరీతులు మేళవింప
గొంతు బొక్కిలిపుడికింపఁ జింతనొసఁగఁ
గలయుపిహారించె వెలి రోన లలనయోరు ॥ 249

వ. అట్టియెడ మృగావతి యవగాహంబునకుఁ దొడంగి 250

సీ. గుత్తంపుఁ బాలిండ్లయొత్తునఁ బులకించు
వరునిహస్తములపైఁ బ్రాలికొనుచు
గర్భభారము నాఁగఁగా లేక కెంగేల
పతిభుజం బూఁతగాఁ బట్టికొనుచుఁ
గడలతాఁకునకును గళవళపడ (వూ)[1] ట
కధిపుఁ గౌఁగిటఁ జిక్క నలమికొనుచు
భయమునఁ బ్రియు కంఠభాగంబు కరములఁ
బెనఁచి యొయ్యన నీట మునిఁగికొనుచు

తే.గీ. నేనె యీఁదెద నని తెంపునెఱపి యూఁత
విడిచి గజగజ వడఁకుచు విభుని మగుడఁ
బట్టి నవ్వుచు మఱియును బహువిధముల
నలసభావంబుతోఁ గేలి యాచరించె ॥ 251

మృగావతిని విహగుఁ డెత్తికొని పోవుట

ఉ. తొవ్వఁగఁ దోఁగి హస్తములఁ దోరపుఁ జన్నులుఁ జెక్కు లక్కునుం
గప్పి వడంకుచుం (డఁ[2]) జెలికత్తెలు వాటికిఁ జిట్టకాలకుం
జెప్పెడునోలకున్ మగుడఁ జిల్లొయటంచుఁ గరాంగుళంబులం
గొప్ప దెమల్చుచుం గుసుమకోమలి సైకతవేదికాస్థలిన్ ॥ 252

ఉ. ఉండఁగ నంతట న్విహగుఁ డొక్కఁడు దైవగతిన్ ఖగేంద్రు పౌ
త్రుండు శరీరగౌరవవిధూతనగేంద్రుఁడు వచ్చి మాంసపున్
ఖండ మటంచు శోణరుచిగల్గ పడంతి (ని బట్టి)[3] వైనతే
యుండును బోలె నెత్తికొని యుగ్రతఁ బాఱె వియత్పథంబునన్ ॥ 253

1. ప్రా. పూర ;— నాఁటి— సా వ.
2. ప్రా. పూర ;
3. ప్రా.పూర.— నివేగ— సా.వ. యందలి పూర

వ. అంత—— 254

శా. భూకాంతుండును నవ్విలాసినులు సంభ్రాంతాద్భుతవ్యాప్తి హా
హాకారంబులతోడ వృష్టి[1] వలనం బానంతసర్యంబు ప
ట్లాకాశంబునఁ బాఱుపక్షిఁ గని వేయం గార్య[2]మే వెంబడిన్
లేకుంటన్ గుఱిలేని నెవ్వగల నీ లింబాలెమ్మచుం గ్రమ్మఱన్ ॥ 255

వ. పురంబునకుం బోయి రవ్విహంగంబునుం బ్రాపింపుఖండై ఎఱచి యుద
యాచలంబు చేరి యుగ్గి రశిఖరంబున నొక్కెడం దలంచుచు నాయుశ్శేషం
బునం జేసి మూర్ఛాపరవశయగు నక్కన్య నపోహలిం గనుగొందకుండ
విడి చనియె నమ్ముగ్ధయుయును మూర్ఛదేఱి వైవాసన్యశరణ్యంబగు
నయ్యరణ్యంబుం గనుంగొని దిక్కుమొకంబువలె నలుదిక్కులుం జూచి
మిక్కుటంబగు దుఃఖాతిశయంబున—— 256

ఉ. చన్నుల జారునీరు వనుకట్టున నూత్రవిహీనహారభా
తి న్నెలకొల్ప బీతిఁ మది న్నలుదిక్కులు నేత్రకాంతు ల
భ్యున్నత శక్రనీలశకలోపలతోరణశంకఁ జేయుచుం
డ న్నళినాక్షి యేడ్చె నగటుం బికకాకలికాకలధ్వనిన్ ॥ 257

క. నాతుక యేడ్పు చెలుంగులు
బ్రాంతిం జేయంగ విపినభాగమృగంబుల్
మేఁత లుడిగి వెస మీఁదికి
మూతులు చాపుచు నుపాంతముల వినుచుండెన్॥ 258

వ. మఱియుం బలవింపం దొడంగి—— 259

మ. కలలోఁ బాయు చెఱుంగనక్కటకటా కాంతున్ననుం బాపి తె
క్కలి దైవం బిటఁ దెచ్చె నీయడవి నింకన్ దిక్కు నా కెవ్వ రో
చెలులారా మిముఁ గూడ కెట్లు నిలుచున్ జీవంబు లియ్యాపదం
దలుగం జేయునె దైవ మంచు నను నత్యన్వంగి దైన్యంబునన్॥ 260

1 ప్రా సవ— క్రదిష్టి— తా వ్రా.ప్ర
2 ప్రా. సవ— చెయుగార్య— తా.వ్రా.ప్ర.

ఆ.వె. కేల నేల పుడుకు ఫాలంబు మోటికిఁ
జూపి కర్మములను నొలయుఁ గూర్మి
చెలులఁ బేరువేరఁ జీరుఁ బ్రాణేశ్వరు
నాత్మఁ దలఁచి మూర్ఛనందుఁ దేఱు ॥ 261

క. ఏటికి తన కీ బ్రదుకు కని
మాటికి వనటయుదప్పుగనమాటము ప్రోలం
దూఁటుం దన్నది చంపక
దాఁటి వెసం జనిన రోసి దైవముఁ దిట్టున్ ॥ 262

జమదగ్ని యను ముని మృగావతి నాదరించుట

వ. ఇట్లత్యంతకరుణంబుగా నయ్యింతి యేడ్చుచుండె దైవవశంబునం జేసి
యయ్యడవికి సమిత్కుశఫలార్థంబు చనుదెంచినవాఁడు జమదగ్ని
యను సంయమివరుం డయ్యేడ్పు వెలుంగు విని యిది నిర్మనుష్యంబైన
యరణ్యం బిందు మనుష్యస్త్రీరోదనంబునకుం గారణం బేదియో
తెలిసెదంగాక యని వచ్చి యంతనంత నయ్యింతి కౌమారవయో
రూపవిలాసంబులు వినుతింపుచుఁ జేరం బనుదెంచి— 263

శా. పాపా యెవ్వరిదాన వేమిటికి నిప్పాటన్ విలాపించెదే
రూపం బీదెస నిన్నుఁ జెందుటకు నీరూపంబు వీక్షించినన్
భూపాలాన్వయజాత వంచు నడుగం బూఁబోఁడి దైన్యంబుగా
నా పుణ్యాత్మునితోడఁ జెప్పె నిజవృత్తాంతంబు నాద్యంతమున్॥ 264

చ. చెప్పిన మౌనితల్లజుఁడు చిత్తమునం జిగురొత్తు ప్రేమతో
నప్పువుఁబోఁడి యేడ్పు విని యంగన నీటు మనోరథావళుల్
చొప్పడు నెన్నిజాడలను శోకము దక్కు మటంచు నూరడం
జెప్పి నిజాశ్రమంబునకుఁ జెచ్చెరఁ దోడ్కొని పోయెఁ దొయ్యలిన్॥ 265

వ. తోడ్కొని పోయి యొక్క పర్ణశాలాభ్యంతరంబున నయ్యింతి నునిచి గర్భ
సంరక్షణార్థంబు వృద్ధాంగనలను మజ్జనభోజనంబులిడి ప్రొద్దు
వోకకుం గూడియాడుటకు మునికన్యల నియోగించి యతం డాత్మతనూ
భవకం బోలె విశేషంబుగా నడుపుచుండ నంతట— 266

ఉదయనుఁ డుదయించి దినదిన ప్రవర్ధమానుఁ డగుట

క. నవమాసంబులు పూర్ణము
లవుచుండగ మంచివేళ నాసతికిఁ దనూ
భవుఁ డుదయమయ్యెఁ బ్రాచిని
ధవళాంశుం డుదయమగు విధంబున నంతన్ ॥ 267

క. ఉదయాచలశిఖరంబున
నుదయించుటఁ జేసి పేరి కుచితము నామం
బుదయనుఁ డని యువ్వేళను
విదితంబుగ దివ్యవాణి వినిపించెఁ దగన్ ॥ 268

క. మునుకొని జమదగ్నిమహా
మునివరుఁ డాయాయి దివసముల నన్నప్రా
శనచౌలోపనయనవిధు
లొనరించెన్ రాజసుతున కుచితక్రియలన్ ॥ 269

మ. ప్రతిపచ్చంద్రకళావిభాతి నెలమిం బ్రాపించుచున్నట్టి యా
క్షితినాథాత్మజు భాగ్యచిహ్నములు భక్తిం జూచి శౌర్యోన్నతిం
జతురంభోధిపరీతభూభువనమున్ శాసించు భాగ్యాన్వితుం
డితఁ డౌనంచును నిర్ణయింపుదురు మౌనీంద్రుల్ మనోవీథులన్॥ 270

ఉ. ఈడిచి తెచ్చి కాననమదేభములన్ మునిపల్లెప్రాఁకులన్
గూడఁగఁగట్టుచుం బులులకూనలఁ గేసరిశాబకంబులన్
వేడుక నెక్కియాడుచును నిచ్చలు రాజసుతుండు శైశవ
క్రీడ లొనర్చు శౌర్యబలఖేలన కచ్చెరువందఁ దాపసుల్ ॥ 271

క. వేదంబులు నంగంబులు
వేదాంతము నభ్యసించి వినె శాస్త్రంబుల్
కోదండవిద్య లెఱిఁగెను
భూదయితుని[1]సుతుఁడు మౌనిపుంగవు నొద్దన్ ॥ 272

1 ప్రా.నవ. భూదైవత— తా.వ్రా.ప్ర., భూదారక— సా.ప.

వ. ఇవ్విధంబున ప్రబుద్ధుండై[1] ప్రవర్తించుచుండి యొక్కనాఁ
డక్కుహరోత్తముం డయ్యాశ్రమప్రాంతంబున-- 273

క. వ్యాధి బుటదండమునఁ గొని
చా నడిచెద నంచు నచ్చు జరదాటవికున్[2]
వానిఁగని భీతిఁ బాఱెడు
దాని భుజంగంబుఁ గాంచి దయ దళుకొత్తన్ ॥ 274

ఆ.వె. ఎఱుక నేయు టుడుగు మేమైన నిచ్చెద
ననుచుఁ ఎక్కి వాని యాగ్రహంబు
బాప్పికొనుచువచ్చి మాతకేయూరంబు
నిచ్చి యనుప వాఁడు నేఁగుటయును ॥ 275

ఉ. ఆ భుజగోత్తముండు సహజాకృతిఁ గైకొని నిల్చి నమ్రుఁడై
యో భువనైకపుణ్య కరుణోల్లసితేక్షణ నన్ను నిత్తఱిన్
బ్రాభవమొప్ప నీయెఱుకు బారికిఁ దప్పఁగఁ ద్రోయు నీ కృపా
వైభవ మేమి చెప్ప మఱవందగునయ్య మహోపకారముల్ ॥ 276

గీ ఖేచరుఁడ తొల్లి యురగంబుఁ గాచి యనుచు
నట్టి పుణ్యంబు సిద్ధించె నన్ను నీకుఁ
జెంచుచేఁ జావకుండ రక్షించునట్టి
నీకు నుపకార మొనరింపనేర నేను ॥ 277

క. అన్న ధృతరాష్ట్రుఁ డనియెడి
పన్నగపతికూర్మిసుతుఁడఁ బరివాదినిఁ జే
రెన్నికఁ గాంచనవాఁడను
గిన్నరుఁ డను పేరివాఁడఁ గ్రీడార్థంబై ॥ 278

ఉదయనుఁడు రసాతలమున కేఁగి లలితయను కన్యం బడయుట

వ. ఇటు వచ్చి కిరాతుబారిం బడి భవత్కృపావిశేషంబున నాయుశ్శేషంబు
నొందఁగంటి నని చెప్పి యతనితోఁ గృతసఖ్యుండై యమ్మహీపాలు

1. ప్రా.నవ.— బబ్బుధుండై— తా.ప్రా ప్ర.
2. సా.ప ప్రతియందు కందమందలి పూర్వార్ధము లేదు.

రసాతలంబునకుం దోడ్కొని చని నిజనివాసమునం దించి యర్ఘ్యాది
విధుల నభినందితుం జేసి. 279

సీ. కాయజు మోహనసాయకంబు గరంచి
గండుమీలుగ నచ్చుగట్టి పోసి
యిభకుంభ గౌరవం బెల్ల నూరిచితెచ్చి
కనకకుంభంబులుగా నొనర్చి
తొలుకరి క్రొమ్మెఱుంగుల కాంతి మెలపించి
పువ్వారు దీఁగెగాఁ బ్రోదిసేసి
చిమ్మచీఁకటిలోని చెలువంపుఁగొనతేర్చి
కొదమతుమ్మెదలుగాఁ గూడపఱిచి

గీ. యతివకన్నులుఁ జన్నులు నంగకంబు
నలకలను గాఁగఁ జేసెనో యబ్జగర్భుఁ
డనఁగఁ జెలువొందు నవయౌవనాభిరామఁ
దన సహోదరి లలితాభిధానఁ గన్య ॥ 280

సీ. మొగమున కెగసెడు[1] బిగిచన్నుఁగవ క్రేఁక
వడవడ వడఁకెడు నడుముదాని
మెఱుఁగు చెక్కుళ్లపై మెఱుపుఁదీఁగెల మించు
దులకించు కనుదోయి చెలువుదాని
లేఁతవెన్నెలఁ బుక్కిలించు లేనగవుం
మొలపించు చిగురుఁ గెమ్మోవిదాని
ననవిల్తు మదనాగమునకు నెన్నడ నేర్పుఁ
గల్పించు మురిపెంపు గతులదానిఁ

గీ. బోలుమ ముఖచంద్రరుచి భోగిభువనమునకు
నించు రేయెండ రేలఁ బుట్టించుదాని
వేడ్కఁ గొనివచ్చి యధిప యావిద్రుమోష్ఠిఁ
బ్రీతిఁ గైకొను మనుచు నర్పించుటయును ॥ 281

1 ప్రా సవ. కెగరెడు- తా.వ్రా.ప్ర.

ఉ. ఆనలినాయతాక్షి గుణశాలిని మన్మదరాజ్యలక్ష్మియుం
బోసి లతాంగి గైకొని ప్రభాతకుతూహలపూర్ణమానసుం
డై నరనాథనందనుఁ డహంబులు రేలును గేళిమందిరో
ద్యానసరోవరాటికల హారిహిరణ్మయహర్మ్యవీథులన్॥ 282

శాపవిముక్తయై లలిత విద్యాధర లోకంబునకేఁగుట

ఉ. కామసుఖంబునం దగిలి కాలము పుచ్చుచునుండునంతటన్
భామినివాంఛితంబు పరిపాకదశన్ వసియింప గర్భల
క్ష్మీమహిమంబు దోఁచుటయు శ్రీఘను యత్నము పూడ్చి దివ్యతే
జోమయపుష్పకంబుపయి శోభనకాంతివిలాస మొప్పఁగన్॥ 283

వ. విద్యాధరయై వియత్పథంబున నిలిచి గర్భాధానపర్యంతంబునుఁ బూర్వం
బున దనకుం బ్రాపించిన శాపంబు వినిపించి యుయ్యభరాజగామిని
విభునిచే నిమంత్రితయై నిజలోకంబునకుం జనియె నంత నమ్మహీ
కాంతుండును. 284

ఉదయనుఁడు తలిదడకు వచ్చుట

గీ. వాఁడు చూపని తాంబూలవల్లితోడి
ఘోషవతి యను వల్లకి కూర్మి బావ1
వేడ్క నర్పించి యత్యంతవినయ మొప్ప
ననిపి పంపంగ నాశ్రమంబునకు వచ్చి॥ 285

ఉ. ఊరడివోసివాక్యముల నుల్లమునం దనరాక యెప్పుడుం
గోరెడు తల్లి నాదర మిగుర్పఁగఁ గాంచి ప్రభూతమోద సం
భారపయోధిఁ దేల్చుచును బాదములం బడి యా పురంధ్రియుం
గారవమొప్ప (ఁజూడ2) నిడు కౌఁగిట సంభరితానురాగుఁడై॥ 286

గీ. ఆత్మసంప్రాప్తిచే నంబ యనుదినంబు
బుద్ధిచే సంపదయుఁ బోలెఁ బొదలుచుండ
గానవిద్యానిరూఢి నమ్మౌనివరుల
యుల్లముల వేడ్క నొందింపుచుండె నంత॥ 287

1. ఇందలి తొలిరెండు పాదములు సా.ప. యందు లేవు 2. ప్రా. పూర.

గీ. ఒక్కనాఁ డక్కిరాతుఁ డయ్యుర్వరేశ
సుతునిచేఁగన్న పచ్చల సూడిగంబు
వెలకుఁ గొనువారు పురములోఁ గల రటంచు
నమ్మకొనుబుద్ధిఁ గౌశాంబి కరుగుదెంచి ॥ 288

స. పట్టనంబున రాచబచ్చగు ధనగుప్తు
నింటిలోపలి కేఁగి యేకతంబ
సూడిగం బతనికిఁ జూపిన నాతండు
జననాథుపై విలాసంబుగాంచి
యిది రాజుదేవి మైనిడియుండు సతితోఁ
బోయిన సొమ్మని బుద్ధి నెఱిఁగి
నృపతికిఁ జెప్పక యిది నేనె కైకొన్న
నపరాధ మగు నని యప్పళింద

తే.గీ. వరునిఁ దోడ్కొని నగరికి వచ్చి యోల
గమున నున్న మహీపాలుఁ గాంచి మ్రొక్కి
సమ్మదంబున నప్పుడు సమ్ముఖమునఁ
గంకణము వెట్టి యబ్బోయవంకఁ జూపి ॥ 289

ఉ. అంగడియింటి కీతఁడు ధరాధిప యింతకు మున్న వచ్చి యీ
యంగద మమ్మెదం గొనెదవా యని చూపినఁ దద్విలాసయు
క్తిం గని స్వామిపే రునికికిన్ వెర గందుచుఁ బోంగి దేవి భ
వ్యాంగముతోడ నేఁగిన కరాభరణం బను నిశ్చయంబుతోన్ ॥ 290

క. కొనివచ్చితి సమ్ముఖమున
కన విని పతి దేవి కంకణాభరణంబుఁ
గని పొంగెఁ బ్రాక్పయోదము
గని యానందించు చాతకంబును బోలెన్ ॥ 291

కంకణాభిజ్ఞానంబున సహస్రానీకుఁడు దేవి నన్వేషించుట

గీ. దేవి యనుమాట చెవిఁ దేటతెల్లముగను
గూడినంతన మై జాదుకొని (యెల)[1]ర్పఁ
గంకణం బందుకొని పతి కలయఁజూచి
నిక్కముగ దేవితొడ వని నిశ్చయించి ॥ 292

1 ప్రా. పూరణము.

ఉ. మక్కువ పెక్కునం బొరయు మానినిఁ జూచినయంతకం బె వే
నిక్కపువేడ్క నెమ్మనము నిండి తొలంకఁగ నవ్విభూషణం
బక్కునఁ జేర్చుఁ గన్నుగవ నద్దు నురంబునఁ బెట్టు మాటికిం
జెక్కులఁ జిక్క మోపు విధి చేతలకుం దలయూఁచు నూర్చుచున్॥ 293

ఉ. ముంచిన నెవ్వగన్ మనసు ముంపుచుఁ దేల్చుచు సారె సారె హా
చంచలనేత్ర హా విమలచంద్రనిభానన హా పయోధ రా
కుంచితమధ్య హా కుసుమకోమలి యెచ్చట నున్నదానవే
యంచు విలోచనాంతముల నశ్రువులన్ వెడలించు ఝల్లనన్ ॥ 294

వ ఇవ్విధంబున సోత్కంఠుం డగుచుండి కొంతవడి కజ్జనాయకుం
డబ్బోయ చి క్కవలోకించి— 295

ఉ నిక్కము చెప్ప నున్న యిది నీ కగపడ్డతెఱం గెఱుంగ నీ
వెక్కడివాఁడ వేమి కత నింటుం రాకకు నింత నిక్కువం
బిక్కటకంబు మాసగిరి దెద్ద వడం కెడలింపు నావుడున్
మ్రొక్కి కిరాతుఁ డవ్విభుని ముందట నిల్చి సముంచితోక్తులన్ ॥ 296

ఉ. ఓ యుర్వీవరవర్య పూర్వగిరియం దుండంగ నాకిచ్చె నీ
కేయూరం బొకరాజనందనుఁడు దాక్షిణ్యంబునం దీన ర
క్తాయత్తం బగుచిత్తమొప్ప నిలయం బప్పూర్వశైలంబు మా
కీయుద్యన్మణిభూషణంబుఁ గొనువా రెచ్చోట లేకుండుటన్ ॥ 297

క. బచ్చులు గల రిచ్చట నని
వచ్చుట నారాక మనుజవల్లభ నీ మే
నచ్చున మెత్తినకై వడి
నచ్చుపడం జూచుమాడ్కి నానృపసుతుఁ డుండున్ ॥ 298

క. నావుడు విని యబ్బోయకు
భూవరుఁ డుదయాచలంబు భూమికిఁ గడ నీ
వేవిధమునఁ జనుదెంచితి
వావిధ మెఱిఁగింపు మనిన నతఁ డిట్లనియెన్ ॥ 299

గీ. సూనగనాధీశ మా దీని సుహీమ వెంచు

విషసుభూముల ఖేచరస్ఫూర్తి తోడ
సమతలంబుల బాదసంచారములను ॥ 300

చ. అన విని యవ్విభుండు ... యంతయు ...
ట్లను విను మోకిరాట యుదయాద్రికిఁ బోవ్వనిపోవఁ జాలదే
నను నెటులైన ...
వన ఇది దీనితోడ కటియుంబును ... ॥ 301

వ అతండు నవ్వుచు— 302

ఉ నెమ్మది రాజ్యమేలు ధరణీశులు ...
ర ... ధరంబు ...
న్యమ్ములతోడఁ గూడి యుదయాద్రికిఁ బోవ్వనిపోవు ...
గ్రమ్మఱ నీశిరంబునిది ... ॥ 303

వ అనినం బరమానందంబు డెందంబున ...
శిందునకుం ... తమపదిష్టమార్గంబు ...
... రాజ్యభారంబు ...
యునిమించి వారలయను మతిం ...
... వాడు చతురంగబలసమేతంబుగా ... 304

సీ. ఘనధారాలసద్దంతావళశ్రేణి
నడచినమార్గంబు లడుసు గాఁగ
హయఖురోద్ధూతంబు లగు రజంబుల ...
వాహిని పిండలి పిండు గాఁగ
బహుళపదాతుల పదఘట్టనంబుల
నొక్కపంకకు నేల యొడ్డిగిలఁగ
రథనేమినిష్ఠురారవములఁ బాతులు
వెకలి కొండలు వకావకలు గాఁగ

1. ప్రా సవ మహిమ ంటి — తా ప్రా ప్ర
2 ప్రా.సవ. విహరింపుఁడు వచ్చి - తా.ప్రా ప్ర.

తే.గీ. భేరినిస్సాణపణవాదిభూరివాద్య
రవము లాశాంతమదసింధురముల కర్ణ
పుటము లెంతయుఁ జిందరవోవఁజేయఁ
బ్రాచి కభిముఖుఁడై మహీపాలవరుఁడు ॥ 305

వ. నడచునప్పుడు— 306

క. నాగశిరస్సిందూర ప
రాగంబు లకాలసాంధ్యరాగములుగఁ దో
డ్తోఁ గొడుగుల నీడఁగ నభో
భాగంబునఁ జేసెఁ దిమిర[1]బాహుళ్యంబున్ 307

ఉ. పాటితదిక్తటంబులయి భాంకృతులం బొడమించు దుందుభుల్
కోటులసంఖ్య లోకము (ల)[2] గుబ్బటిలన్ నిగుడించు హేషలన్
ఘోటకఘోటికాతతులు కొండలు బిట్టుగలంగ ఘీంక్రియా
పాటవముల్ జంపల్పులాచు భద్రకరుల్ దివి తల్ల డిల్లఁగన్[3] ॥ 308

వ. ఇవ్విధంబునఁ బిలియుచు నెత్తమం బుడుపుతో డక్కురాతవరు సామర్థ్యం
బున సైన్యంబులతోడఁ గూడి సాగరంబులు గడచి శైలంబులు దాటి
ద్వీపంబు లుల్లంఘించి వచ్చి వచ్చి యుదయాద్రి కనతిదూరంబున
నొక్క విశాలస్థలంబున నొక్కనాఁడు చతురంగబలంబులు విడియించి
యుండునంత—— 309

సూర్యాస్తమయ వర్ణనము

మ. పలుకంబారుచు నెండవాటు నడియెం బద్మంబు లొక్కింత మో
ములు మోడ్వంగఁ దొడంగెఁ గోకమిథునంబుల్ చిత్తవైకల్యముల్
వెలికిం గ్రమ్మఁగ నుమ్మలించెఁ జరమోర్వీభృద్దరీకేళికా
స్థలయాత్రోన్ముఖుఁడై విభాకరుఁడు పశ్చాదాశకుం జేరఁగన్ ॥ 310

1. ప్రా.సవ.— జేసితిమిర— తా.వ్రా.ప్ర.
2. ప్రా. పూర.
3. సా.ప.— దిడితల్ల నెల్లెడన్— తా.వ్రా.ప్ర.

ఉ. భిల్లియొకర్తు కిందమని పేర్కొని యుం డొక భిల్లరాజు ఎద
ఫుల్లసరోజలోచనకుఁ బోరచి యా నెగనెత్తుజేగురుం
బల్లరమో యనం జరు భాగసుహాధరశృంగవీథి శో
భిల్లఁ బయోజినీరమణబింబ ముదంచితపాటలాకృతిన్ ॥ 311

ఉ. పాటలవర్ణమె కరులబాంచి ... ...
త్కూటమునుఁ బాసి తొయనిధికుక్షికి సల్లన జాతె ధాత నో
మోటమునం జకోరగ్రాస... ...
న్నీటఁ దొలంచి[1] యార్పుటకు నేరుపుసం దిగబార్చుకైవడిన్ ॥ 312

క. బోరనఁ బడె నినుఁ డపరాం
భోరాశిం గాంసిద్ధపురుషుఁడు ... ...
నాటఁ బయఃపతి కొంగిన
పారదసిందూరముటికఖాపం బంరన్ ॥ 313

చ. ఇనులినిఁ బాసిపోయెఁ బడగన్[2] సిలుపోవత భానుఁ డస్తశై
లమునుపయినుండి తోయధి జలంబులలోఁ బడుచుండు సన్నగా
గ్రిమతట ... ... మొనర్చెడి రక్తనారి ...
దము క్రియ సాంధ్యరాగరుచి దార్కొనె బశ్చిమదిక్తటంబునన్॥ 314

ఉ. పొంగెఁ గరంబు సాంధ్యరుచిఁ బొనిచుచుం ... ...
సంగమదోషశంక ... ...
త్తుంగశిఖాగతుం డగుచుఁ దోయధిలోఁ బడఁగాఁ బదింపు ప
ప్తాంగను శాంతినొంద నెరి సంతటఁ బర్విన ... యున్॥ 315

మ. హరిసంచారభయంకరంబులు ... ...
గ్గిరిరాడ్గహ్వరవీథులన్ సిలిచి త... ...
బరమాహ్లాద మెలర్ప వెల్వడు ... ...
హరిదంతంబులు గాఢమై నిగుడె నుద్యద్ధ్వాంతసంఘాతముల్ ॥ 316

1. పాఠ, దెలంచి— తా. ప్రా. ప్ర
2. ప్రా.సవ — దడగన్ – తా. ప్రా. ప్ర.

మ. సముదోడ్డుల్ శితికంఠకంఠసుషమాసంభాతికిన్ (సంతత)[1]
ప్రియబంధుల్ లయకంధరంబులకు నీరేజాధిరాట్ప్రాప్తి క
ద్వయరూపంబు లనం దమంబులెసఁగెం దట్టంబులై యెల్లెడన్
వియదాశా వసుధావకాశముల దృగ్విస్ఫూర్తిరుద్ధ్వాంతముల్॥ 317

సీ. వెడవిచ్చుచోఁ బల్వనిరికోలంకులమీఁదఁ
బఱతెంచునెలదేఁటి పరియనంగఁ
బాఱీ నేడివెలుంగు పశ్చిమాంబుధి నీటఁ
బడిన నెల్వఁబడుధూమపటలి యనఁగ
యామిని[2] పలిరాక కలరి కైసేయ వి
చ్చున సితేతరకచ[3]వేణి యనఁగ
నపరసంధ్యాకాంత యాత్మసంకమహీ
సురులపై దయఁ జల్లు చూడ్కి యనఁగ

తే.గీ. సమధికాంధ్యబంధురసాంధ్యరాగ
బాలసహకారకిసలయపంక్తి మెసవి
నెరసి విహరించుకోకిలానీక మనఁగఁ
జిమ్మచీఁకటి దిక్కులఁ గ్రమ్మకొనియె॥ 318

ఉ. వారుణిఁ గ్రోల్చి యుల్లమున నారణ రేకెసఁ దస్తసానుమ
ద్భూరిగుహోపసాహోరగృహభూములకుం జనియుండ నానవాం
భోరుహముల్ మిణించికొనెఁ బొల్పరి పద్మిని దీనవృత్తితోఁ
దోరపు నేడ్కి నాతలపు దోడికుముద్వతి యుల్ల నవ్వఁగన్॥ 319

చ. శరధిఁ బ్రవాసియై యినుఁడు చన్నఁ దదాగమనంబుఁ గోరి ని
ర్జరులను వేఁడికోఁదొడఁగె సంకుచితాంబుజకైతవంబునం
గరములు మోడ్చి యబ్జిని ప్రకల్పితగర్భవిలీనభృంగరుం
కరణముచేతఁ బద్మినుల కట్టెడి యొట్టిద కాదె యెయ్యెడన్॥ 320

చ. కమలిని చిన్నఁబోవుచు మొగంబు మడుంచుట కొంత దనంగ నే
ల మగఁడు తన్ను డించి యవలం[4] గడు దూరము పోవఁ దోడి య
క్కుముదిని యువ్వలన్ వలపు గుల్కెడి మోమున నవ్వఁ జేయుచుం
దమిఁ బడు తేఁటి యన్విటుఁడుఁ దామరసస్థితిఁ గూడియుండఁగన్॥ 321

1. ప్రా. పూర
2. ప్రా.నవ—యామినీ— తా.వ్రా.ప్ర;
3. ప్రా.నవ- శితేతర కట— తా.వ్రా.ప్ర
4 ప్రా.నవ— యడలం— తా.వ్రా.ప్ర.

చ. చలులని[1] రోసి పద్మిని నిజచ్ఛదకుంచనకై తనంబునం
దలు పిఱియుంగఁ బెట్టికొనఁ దద్విరహంబు సహింప కుజ్జ్వల
జ్జ్వలనము మీఁదఁ దార్కొనిన[2] చందము దోఁచెఁ బ్రాతెఁ దుమ్మెదల్
నలినవనంబులం దొలఁగి[3] నవ్యవికస్వరహల్లకంబులన్॥ 322

చ. జలజినిఁ బాసి రేల జలజప్రియుఁ డయ్యు నినుండు (శుద్ధ)[4] చం
చలుని మలీమసాంగుని సజాతిఁ గుముదిణుం డనె సేసుకల్
నలిసెడు దుర్జనున్ మధుపజారుని లోఁచు బగల్లె కూడి వి
ప్పులవిడి పుంపు పాంసులల సంగతి మిత్రుఁడు కింపుఁ జేయునే॥ 323

సీ. పరమేష్ఠి[5] మిన్నేటఁ జరపు సంధ్య యొనర్చు
మార్జనాంబు[6] ప్రపత్సమూహ మనఁగఁ
బతిరాకలకు యామవతి గృహాంగణభూమి
జల్లిఁ జల్లు నాచారలాజ లనఁగ
దిమిరవాయసములఁ దిగుచఁ గాలంబను
మృగయుఁ డొల్కిన కూటిమెతుకు లనఁగ
జడలేటిలోఁ గ్రీడ సల్పు నిర్జరహస్తి
త్రుంచివైచిన నిచ్చుఁ దొగ లనంగ

తే.గీ. పూర్ణవిధుమండలామృతాంభోధి నడుమ
సురలు లాంఛనమందరక్ష్మాధరమునఁ
ద్రోయఁ జిలికిన యమృత బిందువు లనంగఁ
గాంతిఁ దిలకించె దివి తారకాగణంబు॥ 324

1. సా ప — చెలులని— తా.వ్రా.ప్ర
2. సా ప — దాకొనిన- తా.వ్రా.ప్ర.
3 సా ప.— దొడఁగి— తా.వ్రా.ప్ర
4 సా.ప.— యందలి పూర
5. సా.ప.— పరమేటి— తా.వ్రా.ప్ర.
6. సా ప — మానాంబుర్జ— తా.వ్రా.ప్ర.

చంద్రోదయ వర్ణనము

ఆ.వె విధుని రాకఁ దెలిసి వేగంపుఁ బటులకాఁ
దెచ్చి జారసతులఁ జూచి ప్రాచి
నవ్వెనోయనంగ వెగిరించె దిశల
దెల్లనగుచు లోకు నెటుగాతె ॥ 325

చ తొలఁగెను జొంపమ్ము వెలిగెఁ దోచు నిర్మల కాంతిపుంజముల్
గలయఁగఁ జూచి చిత్తములఁ గొలుకులల్ చిగురొత్తఁ జేరి కో
ములు కిరణాంకురాగ్రములు మాటికిఁ బంటుల నేర్చి త్రుంచి మోఁ
తలు గొనెఁ బొచ్చె నెటుటఁ జిల్కలఁ గోరెఁ జకోరదంపతుల్ ॥ 326

ఆ. కోకమిథున చిత్తశోకసంతాపాగ్ని
రాజు పొగలు నట్లు ప్రాగ్రచిత
మైన మణుల చోటు నరుణ పడిపితోఁ
దోఁచె నంత వెలిఁ గుహాంతరోప ॥ 327

మ. సుమనస్సాయకకీర్తికందళి యశోరేఖాగుణాంబుజ్ఞపి
ప్రసమన్నోది రంధ్రగన్పృచ్ఛఖచిహ్నాపాణించినం బంధుకా
ర సుధాంధర్వ్యు పొటలం బున్నతిధారాకుల్య యా (శా[1]) న వి
భ్రమసామ్యంబు నిశాకరుండు నొడమెం బ్రాక్శైలశృంగంబునన్॥ 328

బరితాపాళి ఖండ్ర మోతసును జాలన్ రాలి చూపట్టు న
జ్జ్వలతారాగణయామినీ నుముల నాంథన్ పుష్పు సుద్యత్తమో
బలభుఙ్మందిరిఁ జూఁపు నోలకుఁ జనన్ ప్రాక్శైల శృంగోపరి
స్థలిఁ జూపెన్ హరిణాంకుఁ డాయత కరాపారప్రసారంబులన్ ॥ 329

క. ఉత్తరకరుసముల నించిన
గుత్తపుఁబటికంపు టొంటి కుండయుఁ బోలెన్[2]
మొత సఁ దనరకి ము వో
నొత్తి కళానిధి వహించె నొగి పాండురుచిన్ ॥ 330

1. ప్రా. పూర
2. ప్రా.సవ— నొటికిండ్డయు బోలె- తా ప్రా ప్ర

ఆ. వైజయంత మెక్కి వాసవు కూరిమి
పట్టి వెండి త్రాటఁ గట్టి తిగుచు
విమల దంతచక్రవిధమున దివిఁ ద్రాకె
రాజబింబ మంశురాజి నిగుడ ॥ 331

మ. కుముదోజ్జీవనకారణంబులు దిశాకూలంకషంబుల్ తమ
స్తిమిసంఘాతతిమింగిలంబులు నిశాతేజస్కరంబుల్ చకో
రమనోవాంఛితసీధు లంబురుహసంద్రాసంద్రికామూలికల్
విమలాంశుద్యుతిజాలముల్ వొలిచె దిగ్వీథీవిటంకంబులన్ ॥ 332

సీ. వెలిపట్టుపుట్టంబు విబుధాధిపతిదేవి
కనలురాణికిఁ దారహారయష్టి
చందనద్రవచర్చ సమవర్తిమహిషికి
బలభ్రాశిలేముకుఁ[1] బాలెతథ్య
వరహారవలయంబు వరుణునిల్లాలికి
మారుతాంగనకుఁ గర్పూరరజము
విరిమల్లెపూబంతి విత్తేశుసింతికి[2]
శశిభృత్పురంధ్రికిఁ జానురంబు

తే.గీ. గగనలక్ష్మికి దంతంపుఁ గమ్మదొడవు
రత్నగర్భకు ముత్యాల[3] రంగవల్లి
యగుచు దిక్కులఁ గలయంగ నలముకొనియె
హరినిర్మలసాంద్రచంద్రాతపంబు॥ 333

మ. కనదూర్మిస్ఫుటభస్త్రికోద్ధిత పరాగంబుల్ సమగ్రస్ఫురిం
గ నికాయంబుగఁ బొల్పు చెంగలువపూగర్భంబనుంగొల్మిలో
నన గేహంబునఁ గారకుండు[4] విధురు జ్యోరాచనుల్ గాచఁ బో
సిన యంగార సమూహమో యనఁగఁ బొల్చెన్ భృంగసంఘాతముల్ ॥
334

1. సా.ప — రేకము— తా.వ్రా.ప్ర.
2. ప్రా సవ— నిరచికి— తా.వ్రా.ప్ర
3. ప్రా సవ— ముత్తెల్ల— తా.వ్రా.ప్ర.
4. ప్రా సవ— బనుంగొల్మిలోనన నేహంబను గారకుండు— తా.వ్రా.ప్ర

ఉ. తుందిలపుల్లహల్లకమధూళికఁ బొట్టలనిండఁ బోసి ప్రే
మం దరశోర్మివాతహతి నాటికిఁ జంచల మందు నందపుం
జెందొగపూవుఁ దొట్టియలఁ జేర్చి కిశోరకరాజిఁ బాడె నిం
దిందిరమానినీజన మనిందిత ఝంకృతిచారుగీతముల్ ॥ 335

సీ. జిగురు వెన్నెలగుంపుఁ జించి చంచులఁ బట్టి
ప్రీతితోఁ బతినోరఁ బెట్టుకొనుచు
మెసఁగుచోఁ జవియైన మేలివెన్నెలగుంజు
మచ్చికఁ బ్రియసఖి కిచ్చుకొనుచు
ముక్కుల గంగ్రించి[1] ముదురువెన్నెలగుంజు
ప్రేమ నొండొంటి కర్పించుకొనుచు
మెత్తగా నమలిన మిసిమివెన్నెలగుంజు
తెఱచి[2]పిల్లలకు వాతెఱల నిడుచు

తే.గీ. నెమ్మి నిద్దంపు ముద్దవెన్నెలలు తోఁడి
యనుఁగుఁ జుట్టంబులకుఁ బోరచి నిడికొనుచుఁ[3]
కొలఁదియిడరాని వేడ్కలఁ గూడిమాడి
రమణఁ గ్రీడించె మదచకోరంపుఁ గవలు ॥ 336

ఉ. దిక్కులఁ బిండిచల్లిన గతిం దెలుపాఱెడు తేటవెన్నెలల్
ముక్కుల ముంచి త్రావుచును ముమ్మరమైన మదంబు పెంపునన్
మక్కువ రేచి తొయ్యలుల మాటికిఁ గేలికి నిల్పు సేయుచున్
నెక్కొను వేడ్కలం బొదలె నిండు మనంబులతోఁ జకోరముల్॥ 337

వ. ఇవ్విధంబునం జకోరంబులకుఁ బండువై పండువెన్నెల బ్రహ్మాండకోశంబు నిండి కాయుచుండఁ గుసుమకోదండుండును గోదండం బెక్కుద్రోచి కరకాండంబుల శరకాండం బేర్చిపట్టి విరహిమండలి గుండె లగల నేయుచుండె నప్పుడు. 338

1. ప్రా.సవ — ముక్కులఁ గ్రడించి— తా.ప్రా.ప్ర
2. సా.వ — తెరపి— తా.ప్రా.ప్ర, తఱపి— ప్రా.సవ.
ప్రా.సవ.— బోరట నిటికొనుచు— తా.ప్రా ప్ర

ఉ. ముద్దియమీఁద నెక్కొనెడు మోహపరంబునఁజేసి కంటికిన్
నిద్దురరాక లోన దపు నెవ్వగలన్ గురిసెల్ల జేనికిం
దిద్దయు హాసభాసురకథాకథనంబుల దక్షులై సఖుల్
ప్రొద్దులు పుచ్చుచుండిరి ప్రభాతరతిన్ నిశ వేగునంతకున్॥ 339

అంత — 340

తే. రవిసుతోదయ కాలగర్భప్రసహ్య
భారవశతను దొడవు లేర్పడ నెడల్చి
ప్రాచి కైకొన్న నాసికాభరణ మనఁగ
సురుచిరస్ఫూర్తితో వేగుఁజుక్క పొడిచె ॥ 341

క. బలు వెడలె రాజతేజము
కులపతి నిశ తెల్లఁజేసికొనె మొగ మనఁగాఁ
దెలతె లనగుచును దూరపు
వలనం దా వేగుఁ జుక్క పడెఁ గనుపట్టెన్ ॥ 342

మ. నిశయెల్లం బ్రథమాద్రిగహ్వరములో నిద్రించి వేఁబోకలన్
దశ త్ర్యంశు మృగేంద్ర మొద్దవిడి మీఁదన్ వచ్చునన్ భీతి దు
ర్దశమైఁ బాఱుతమోగజంబులు త్రుటద్దంతాగ్ర ముక్షుద్ర ఖం
డశతభ్రాంతి వహించెఁ జూపఱకు మింటన్ శేషనక్షత్రముల్॥ 343

క. తరుణారుణకిరణకరాం
కురపారావతము లేరుకొని తిన శూన్య
స్ఫురణం బైకొను లాజల
పరుసునఁ దారక లడంగెఁ బరిపాటి దివిన్॥ 344

ప్రభాత వర్ణనము

పాహి రమేశ పాహి మురభంజన పాహి ముకుంద యంచుఁ ద
న్మోహభరంబునం బలుకుముఖ్యజనంబుల వాక్క్రియార్థ సం
గ్రాహకశకి వోలెఁ బలుకం దొడఁగెం బలుమాఱు కాక సం
దోహము కావుకావు మని తొల్త్రొలి యల్లన నిండ్ల ముంగిటన్॥ 345

చ. వర పరవర్ణినీరతిపరిశ్రమఖిన్నత సన్నగించుచుం
పొరిపొరి వచ్చెఁ గేళివనపుష్పలతాంతరమధ్యకేళి కా[1]
దర దరదారితాబ్జగళదామగళన్మకరందవాసనా
భర భరణాలసంబులు ప్రభాతసమాగతవాతపోతముల్॥ 346

చ. అలుకలమాని కైకొనిన యంగనలం బతు లంగజ క్రియా
కలనలఁ దెల్పుచోఁ బొడము ఘర్మకణంబులఁ బారఁబట్టుచుం
బొలిచెఁ బ్రభాతవాయువులు పుష్పవనోల్లసనాచరిష్ణువుల్
కలితవికాసకేళివనికాంతరమధ్యసదాచరిష్ణువుల్॥ 347

మ. మదభారంబులఁ బిచ్చలించి ప్రథమ[2]క్ష్మాభృద్దరీసంచర
త్త్రిదివేభంబు తదీయశృంగతటధాత్రిం గ్రుమ్మి చెండాడుచున్
రదనాగ్రంబున మీఁదికి న్వెగసి పాఱం జిమ్ముధాతుస్థలీ
పదరేణుప్రసరంబువోలెఁ బొలిచెం బ్రత్యూషరాగచ్ఛటల్॥ 348

మ. ఎలదమ్ముల్ దలలెత్తి జక్కవకవల్ హేలారసైకస్థితిన్
నెలకొల్పం గుముదంబు లాననముల న్నెక్కొల్ప మ్రాన్పాటు ది
క్కులకాంతిం దిలకింపఁ దోఁచె నుదయక్షోణీధరోత్సంగ వీ
థులఁ బాథోరుహబంధుఁ డంధతమసద్రుహ్యత్ప్రభాభాసియై॥ 349

ఉ. కైరవి యవ్వలన్ ముఖవికాస మెడల్పఁగ నివ్వలన్ మనో
హారిణి యైన పద్మినికి హాసవిలాససమృద్ధి చేయుచుం
దోరపుటంగరాగరుచితో విటధూర్తుఁడువోలె[3] నొప్పె నం
భోరుహబాంధవుం డుదయభూధరసానువిహారభూములన్॥ 350

వ. ఇవ్విధంబునం జక్షురుత్సవకరుండై జగచ్చక్షుం డుదయశిఖరి శిఖరాభోగంబు నలంకరింపుచుండె మఱునాఁడు దండెత్తి మహీవల్లభుండు. 351

1. ప్రా సవ.— గేళికా.— తా.ప్రా.ప్ర.
2. యుదయ—సా.వ సవ.
3. ప్రా.సవ.— ధూర్తునుబోలె— తా.ప్రా.ప్ర.

శా. ప్రత్యక్షామరభూజ భూజనసుతప్రాకామ్య కామ్యార్థకృ
న్నిత్యోదారకటాక్షవైభవ భవానీభర్తృచూడాతటి
న్యత్యార్యజస్వితరంగఘుంఘుమఘుమవ్యాహార హారాహి పా
దిత్యాహారపటీరహీరనిభకీర్తిస్ఫారదిఙ్మండలా॥ 352

క. జన్యాపరఫల్గున సౌ
జన్యగుణాభరణ దిగిభసముదయ మద మా
లిన్యాపహకీర్తీశ్వర
కన్యాదానాదిచతుర ఘనపుణ్యనిధీ॥ 353

స్రగ్విణి. మానినీమన్మథా మానభద్రాసనా
సీన కీర్తిప్రియాసింధువేలావృతా
నూనసర్వంసహాయుక్తబాహార్గళా
దానవిద్యావనీదైవతానోకహా॥ 354

గద్యము

ఇది శ్రీమదింద్రేశ్వరవరప్రసాదలబ్ధ కవితాసారసారస్వత నారనామాత్యపుత్ర
సూరిజనవిధేయ సూరయనామధేయ ప్రణీతంబైన
యుదయనోదయ మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

ఉదయనోదయము

తృతీయాశ్వాసము

క. శ్రీరామదండనాథకృ
పారంజితసకలభోగభాగ్యాన్విత మం
దారసమదాన బాంధవ
పారాయణ లోకమంత్రిబాచామాత్యా ॥ 1

ఉ. కన్నులకాంక్ష దీరఁ గలకంఠి నజస్రవియోగవేదనా
పన్నను జూచు టెన్నఁడో యపారకృపాపరు శస్త్ర శాస్త్ర సం
పన్నుఁ డనూజుఁ గౌఁగిటికిఁ బాటిలఁ జేయుట యెప్పుడొక్కొ యం
చున్నతిమై మనోరథము లుల్లము లువ్విళులూరఁ జేయఁగన్ ॥ 2

సీ. ఏగిరిలక్ష్మికి నినమండలంబు నె
న్నొసటఁ దీర్చిన నవ్యఘుసృణతిలక
ముదయించు నేగిరియుపరి భాగంబునఁ
గమలాప్తుఁ డాదిగాఁ గల గ్రహంబు
లేగిరితటమున నేప్రొద్దుఁ గ్రీడించుఁ
గామధేనువు నింద్రసామజమును
బాలించు నేగిరి పరిసరంబగు దిక్కు
బలభేది యతులవైభవము మెఱయ

తే.గీ. గ్రహవరేణ్యుని రథనేమిఘర్షణముల
నఱువుడై యుండు నేగిరి చరులవెంట
మింటితో రాయు నేగిరి మేటి గుండు
లట్టి యుదయాచలము పొంత కరుగుదెంచి ॥

ఉ. మానవభర్త దానిమహిమంబు నుతించుచుఁ జేఁబోవుచో
నానగకందరాంతర (శయాత్మ)[1]త గైకొనియున్న సింహముల్
సేనల మోఁపునం జెవులు చీఁదఱవోఁవఁగ మేలుకాంచి యా
సీనములై మెలంగి వెఱఁ జెందక కన్గొనుచుండె నత్తఱిన్ ॥ 4

క. దండు వళావళిఁ బొదలన్
గొండగుహల్ ప్రతిరవంబుఁ గూడెఁ జమూ వే
దండముల కుల్కి తద్వన
చండకరుల్ మొఱలు వెట్టుచందము దోఁపన్॥ 5

వ. ఇట్లు చనుదెంచి జమదగ్ని యాశ్రమంబు గనుంగొని దానికి బాధకంబు గాకుండ సైన్యంబుల నెడగలుగ విడియించి వలయునమాత్యవర్గంబుతో మహీవల్లభుండు— 6

సీ. మెడలపై నిడుకొని మృగరాజశిశువుల
భక్తితో నాడించు భద్రకరటి
పులికూనలకుఁ దల్లి పాల మేఁగినప్పుడు
లేపి చన్నిచ్చు బాలెంత హరిణి
మక్కువ రెక్కల మఱుగున[2] నిడి బాల
నాగంబులను బెంచు నెమి
పోరచి రాచిల్క ప్రోయాలు కొనిపోవు
ఫలముల మార్జాలబాలికకును

తే.గీ. గూర్మి వాటించి చనుచుండుఁ గొండగొఱియ
వానరంబులు నిల్చు నావాసములకు
నఱమఱలు లేక యమ్మౌని యాశ్రమమున
యజ్ఞి జమదగ్ని యాశ్రమం బర్థిఁ దఱిసి॥ 7

సీ. మలువ చెంగలియు సోమసి మేసివచ్చి మ
త్తిలి నెమర్లిడు హోమధేనువులను
బొడతెంచు వేలిమి పొగలు మొగుళ్లని
పొదలి యాడెడి కేకిపోతములను

1. ప్రా. పూర. 2. ప్రా సవ — మఱుగుచు— తా.ప్రా.ప్ర

జదివెడు హోతల సామగానంబులు
చెవులొడ్డి విను మృగశిశుకములను
బలులిడ్డ కబళముల్ భక్షింప ముంగిళ్ల
మూగిన మార్జాలమూషికములఁ

తే.గీ. గలిగి యరుతాఖలను వ్రేలఁ గట్టినట్టి
గోణంబుల కెంజాయ కొమరుసుంజ
నావహింపుచు నొప్పు నయ్యాశ్రమంబు
గౌతుకం బాత్మఁ గడలొత్తఁ గాంచె విభుఁడు॥ 8

సీ. బలిమి వేలిమికుఱ్ఱఁ బట్టి యేయాశ్రమ
మునఁ గార్తవీర్యుండు మోడువడియెఁ
బుట్టె నేయాశ్రమమున రాముఁ డనుపేర
హరి రాజవంశసంహరమునకు
జనకునానతి పూని జనని ప్రాణంబుల
కలిగె నారాముఁ డేయాశ్రమమున
నేయాశ్రమంబున నేకవీరాత్వంబు
పాటించె జమదగ్ని ప్రాణదయిత

తే.గీ. మహిమ నేయాశ్రమము వొల్చు[1] మహిని గల్గు
నాశ్రమంబులలోఁ దాన యధిక మగుచు
నట్టి జమదగ్నిమునిరాజునాశ్రమంబు
కలిగె వీక్షింప నని పొంగె నెలమి విభుఁడు॥ 9

మానిని. వేడుకఁజూచె నృపాలుఁడు నాలుగువేదములుం బరిపాటిమెయిం
బాడి పదక్రమరీతుల సుస్వర పారము[2]తో మునినందనులం
గూడి గుణించుచుఁ బండి బెడంగగు కోవుల మోవుల మావులపై
నీడల నాడెడు కీరవనప్రియనీలగళంబుల శారికలన్॥ 10

వ. మఱియును: 11

1. ప్రా. నవ.- గొల్చు- తా.వా.ప్ర.
2. ప్రా. నవ.— పథక్రమరీతుల సుస్వర పాఠ్ఠల— తా.వా.ప్ర.

శా. నేమం బొప్ప దృఢాసనస్థలవయిన్ నెక్కొన్న వల్మీకముల్
పాముల్ సొచ్చి నిజాంగవేష్టనములం బ్రాపించియుండం దప
స్సామర్థ్యంబున భోగిభూషణుని సాక్షాద్రూపముల్ దాల్చిన
ట్లై మౌనస్థితి నుండు తాపసవరేణ్యశ్రేణి నీక్షించుచున్ ॥ 12

ఉ. మౌనము నొంది నిశ్చలసమాధి దృఢంబుగ నాసనంబుపై
నానన మెత్తి దృష్టికపాలాప్తుపయిన్ నెలకొల్పి నిర్భరా
నూనతపోనలంబు వెలినొందినకైవడి చుట్టునన్ బృహ
ద్భానుఁడు వెలఁగాఁ దపమువడ మునీంద్రుఁడుఁ గోరిచూచుచున్॥ 13

వ. వచ్చి పర్ణశాలాభ్యంతరంబున మునిసభామధ్యంబున 14

ఉ. వేలిమిబొట్టు భాలతలవీథిఁ దనర్చిన కన్నుగా మెడన్
వ్రేలెడు జన్నిదంబులు ఫణిప్రకరంబుగ నక్షమాల వా
క్పాల కపాలదామకముగా మునివేషము దాల్చుశంభుడుం
బోలెఁ జెలంగు మౌనికులపుంగవు నాజమదగ్నిసంయమిన్ ॥ 15

జమదగ్ని సహస్రానీకునకు సుతసహితంబుగా మృగావతి నప్పగించుట

వ. కని వినయపూర్వకంబుగా సాష్టాంగం బెఱఁగి తదనుమతిం గుశాసనం
బునం గూర్చుండి యతం డాచరించు నర్ఘ్యాది విధుల నభినంది
తుండై యుండె నప్పు డమ్మునివరుం డాతని రాక సుందర వైదేశి
కులచేత విన్నవాఁడై యతనితో నిట్లనియె— 16

క. భూపాలక నీవచ్చిన
యీపని వైదేశికోక్తి నే విన్నాఁడన్
నీపత్నియు నీపుత్రుఁడు
మాపల్లియ నున్నవారు మచ్చిక నధిపా ॥ 17

వ. అని యక్కొమ్మ తమ్ముం జేరిన వృత్తాంతం బాదిమధ్యాంతం బమ్మహీ
కాంతున కెఱింగించి వారలం దోడ్కొని రమ్మని యచ్చట నున్న ముని
కన్యలం బనుపుడు వారునుం జని యట్ల కావించిన— 18

ఉ. మౌనియనుజ్ఞచే ముదితమానసుఁడై సఱతెంచి పాద ప
ద్మానతుఁడైనవాని విపులాంసు మహీభుజు నాత్మబింబముం
బోని తనూజు నెత్తి పరిపూర్తిగఁ గౌఁగిటఁజేర్చి తోఁచె నా
మానవవల్లభుం డతనిమస్తకముం బ్రముదాశ్రుధారలన్॥ 19

క. తనయుని మూర్ధాఘ్రాణం
బొనరించి నిజాంకసీమ నునిచి కరాబ్జం
బున మేను నివురుచుఁ బునః
పునరాలింగనము సేసె భూవరుఁ డంతన్ 20

చ. చిరవిరహంబునం గృశతఁ జెందిన మేనునఁ గ్రొత్తచెల్వమం
కురములనొత్త మించుపలిగుబ్బలపైఁ బ్రముదాశ్రుపూరముల్
దొరుగఁగఁ సిగ్గున స్వవదనతోయరుహం బరవాంచి మౌని సుం
దరుల మెఱుంగునన్ నిలిచి తన్ను ముదంబునఁ జూచు ప్రేయసిన్॥ 21

క కనుఁగొని యానందాశ్రులు
గనుఁగవ రెట్టింప దైవగతి దప్పింపన్
జన వెంతటి నేర్పరులకు
నని యూర్చుచు నూరకుండె నంతట మునియున్॥ 22

వ. భోజనసమయం బగుటయు నమ్మహీభుజునకు నతని పిఱుంద వచ్చిన పరిజనంబుకుం గందమూలఫలంబుల నాహారంబు లిడి సంతుష్టులం గావించి యనంతరంబ యమ్మునివల్లభుం డప్పల్లవాధరి సుతసహితంబుగా రాజున కర్పించి మునిజనులుఁ దానును వారలం గొంత దవ్వనిపి వారలచే నిమంత్రితుండై మగిడి నిజాశ్రమంబునకు వచ్చె నట్లు భూకాంతుండును నత్యంత సంతోషసంభరితాంతఃకరణుం డగుచు దిన దిన ప్రయాణంబులం జనుదెంచి కౌశాంబికాపురంబు ప్రవేశించి తన్ననుప వచ్చిన పుళిందునకు నత్యైశ్వర్య ద్వితీయకరకంకణంబు మొదలుగాఁ బదార్థంబు లిచ్చి సంతుష్టుంజేసి యనిపి యొక్క శుభముహూర్తంబున హితపురోహితామాత్యసంమతంబున నక్కుమారు యౌవరాజ్యాభిషిక్తుం జేసి— 23

యౌవరాజ్య పట్టాభిషిక్తుఁడై యుదయనుఁడు రాజ్య మేలుట

సీ. పాడి దప్పక భూమిప్రజఁ గన్నప్రజవోలెఁ
బాలింపు పూర్వభూపాలు రట్లు
న్యాయంబుచే సముపార్జితంబగు ధనం
బాయంబుకొలఁదిని చేయు వ్యయము
నప్రమత్తుండవై యనువాసరంబును
నరసి రక్షింపు రాజ్యాంగములను
హితుల దక్షులఁ గాఁగ నెఱిఁగి నియోగింపు
పాటించి తగు కార్యభారములను

తే.గీ. జాల నిర్జింపు వెలి లోని శాత్రవులను
వ్యసనముల పొంతఁ బోనీకు వాంఛితముల
దయయు సత్యంబు వ్రతముగాఁ దలఁపు మనుచు
బహువిధంబుల బుద్ధి నుపన్యసించి ॥ 24

వ. అతని కమాత్యుగా యౌగంధరాయణు సేనాపతిగా రుమణ్వంతు నర్మ
సచివుంగా వసంతకుని నియోగించి తాను మృగాపతియు నఖిలసుఖ
భోగంబు లనుభవించుచుండె నక్కుమారుఁడును— 25

మ. ధరణీచక్ర మవక్రవిక్రమకథాధౌరేయతాప్రౌఢి ది
క్కరటీంద్రానభుజంగరాజులకు వేడ్కల్గా నొసంగంబ రా
భరణస్ఫూర్తి వహింప నేలెను యశఃపద్మాక్షి హేలాగతిన్
హరిదంతద్విపకుంభవాటముల నాట్యక్రీడ గావింపఁగన్ ॥ 26

మ. ముదమందెం బ్రజ సర్వసంపదలచే మోదింప నభ్యాగతుల్
మదభారాతిశయంబుఁ గైకొనె దిశామాతంగముల్ నేడ్కలం
బొదలించె న్మది భోగిభర్త ప్రమదంబుం జెందెఁ గూర్మంబు నె
మ్మది నుండెన్ గిరు లక్కుమారకుఁడు సామ్రాజ్యంబు పాలింపఁగన్ ॥ 27

మ. అతఁ డేకాతపవారణంబుగ సవేలాంతంబుగా న్యాయప
ద్ధతిఁ బాలింపఁగ నాల్గుపాదములతో ధర్మంబు వర్తించె దు
ష్కృతముల్ దవ్వులఁ బాఱె నొవ్వనిరిపుల్ సేవించి రుగ్రాటవుల్
క్షితి వాంఛాప్రద యయ్యెఁ గాసుగవి పాడ్కిన్ సస్యసామగ్రిచేన్ ॥ 28

సీ. తనయాజ్ఞ చతురంతధరణీమండలిఁ గల
భూపాలకుల మౌళిభూషణంబు
తనకీర్తి దిక్పాలవనితాజనముల క్రొ
వ్వేదలకు మల్లెల విరులదండ
తనచరిత్రము పురాతనరాజనిర్మల
చరితంబులకు బంధుపరికరంబు
తనదోఃకృపాణంబు దర్పాంధపరిపంథి
కాననంబులకు వైశ్వానరుండు
ఆ.వె. నాఁగ వినుతి కెక్కె నరువింటినేర్పును
ధర్మసూతిసూనృతంబు నీము
భుజబలంబు రూపువొందిన యట్టిఁడై
యుత్తమైకగణ్యుఁ[1] డుదయనుండు ॥ 29

వ. ఇవ్విధంబునం బ్రాజ్యంబగు సామ్రాజ్యం బప్రతిహత ప్రతాపంబునఁ బాలింపుచుండ నంతఁ గొంతకాలంబునకు సహస్రానీకునకు వార్ధకంబు ప్రవేశించుటయు—— 30

సహస్రానీకుఁడు వార్ధకంబున సతీసమేతముగఁ బుణ్యలోకంబునకుఁ జనుట

చ. కదలఁదొడంగె దంతములు కంపముఁ గైకొనె మూర్ధ మంగముల్
వడలె శరీరలక్ష్మి గుబ్రవాలెఁ గపోలములందుఁ దుండముం
గదిసె వళీవిభంగములు గన్నులపైఁ బడఁబొల్చె భ్రూకుటుల్
పొదలు జరాభరంబునను భూపతికిన్ మఱి నాఁడునాఁటికిన్ ॥ 31

చ. అమలచరిత్రకీర్తివిజయాంగనమీఁది ప్రియంబు కల్మిలో
కము తెలుఁగంగ మున్నయనుగర్వమునన్ వెడలంగఁ గొట్టి ప్రా
యము కయ్యవాలిపోక గని హర్షమునం దలఁ[2]దాల్చెనో యశో
రమణి నితం డనం దల నరల్ గనుపట్టె జరాప్రసంగతిన్ ॥ 32

1 ప్రా. సవ.— యుత్తమైన గణ్యు— తా.ప్రా.ప్ర
2. సా.ప.— గదని అహః హముందల— తా.ప్రా.ప్ర

వ. ఇట్లు వార్ధకంబు దినదినప్రవృద్ధంబై చనుదేర సహస్రానీక జనవిభుండు విషయోపభోగంబులవలని వేడ్క లుజ్జగించి వనంబునకుం బోవ సమకట్టి సుతహితపురోహితామాత్య పౌరజనానుమతంబున యుగంధర సుప్రతీక శాస్త్రార్థకరులు ససతీకులై తోడ రా మృగావతియుం దానును వనంబున కేగి పుణ్యాశ్రమంబుల బుణ్యమునింగలిసి బుణ్యావర్తనంబుల గొండొకకాలంబు జనుచుండ గ్రమక్రమంబునం గాలగోచరులై పుణ్యలోకంబునకుం జనిరి వదంపడి యుదయనుండు--- 33

ఉదయన ప్రాభవ వర్ణనము

సీ. చాటించె విజయశాసన ముదయాస్త్రాద్రి
శీతాచలసీమములను
మాయించె వినతాభిమాన సంతానంబు
లుద్యత్ప్రతాపసూర్యోదయమున
వడగించె గీర్తిచే గడలి యంబ్యున కాప్యు
నగు కళానిధి మేనియంకరేఖ
నిండించె సత్యవాక్స్నిత్యవ్రతంబునం
దాత ధర్మజు సన్నుతంబు వెలితి
ఆ.వె. వేలె వేల నాల్గు మూలలు మోవంగ
వంగవంగకేరళాంధ్ర మద్ర
చోళపాండ్యరాజసుతులు సేవింపంగ
బ్రబలె దిశలం దనదు ప్రభుత వెలయ ॥ 34

సీ. ఇంద్రు నర్ధాసనం బెక్కె నేనవతాత
యర్జునుం డఖిల దివ్యాస్త్రవేది
యెక్కటిం గురుసేన నేర్చె నాలవ తాత
యభిమన్యుం డభిమాన విభవశాలి
చదివెం గేవల తత్త్వశాస్త్రంబు మూడవ
తాత పరీక్షిన్మహీతలేశుం
డురగాధ్వరముసేసె నోపి రెండవతాత
జనమేజయుండు లోకసన్నుతుండు

తే.గీ దైవకార్యార్థమై దైత్యులుం బోర్వఁ
జాలి తాత శలానికిఁ జనినిటుండఁ
దలఁచి చూడంగఁ గేవలధరణిపతియు
యుదయమందు మృగాంకవంశోత్తముండు ॥ 35

చ. ధరణిఁ బడియుక్కి సింధుసుతుఁడు గర్గుఁడు రేల యెంచు నాఁ[1]
తరగతతారకాలిఖవమునన్ బజప్తైచి యథామరీచిఁ బం
కరుహదప్రుంచ గప్పు రీతిగఁ బయిరాజు కప్పగాఁ వి
స్ఫురదభిస్ఫుతస్ఫురత్ప్రకరాఁ జొప్పడునే నియమం బడకమ్ముల్ ॥ 36

ఉ. నాసి కృపాణపక్తి నెఱయుప్పు కృపాణిక యొందఁదొయఁగాఁ
బూని చతుర్ముఖుండు దినమున్ రసపొహాము ప్రాగుదస్వ దో
ర్న్యాసలకేలఁ గ్రాంచి యుయ యాత్రిపతటంబున వేసి పట్టిసాం
భోనిధి సీట వాగ్భునెడఁ బొమ్మెడు ధూమము లంధకారముల్ ॥ 37

క. ఉదయమునఁ దీప్తిఘనమునఁ బగ
పదునెనిమిది విద్యలందుఁ బరిణతుఁ డగుచుం
బదునెనిమిది దీవుల ...
ముదితోత్సాహమున నేలుచుండఁగ సంతన్ ॥ 38

గ్రీష్మర్తు వర్ణనము

మ. సవితృప్రాజ్యకరావళిక్షపితవేశంతంబు కాలానలో
ద్భవకీలారణి పంథసౌఖ్యదసధ్రపాంతక్షమాజంబు ది
గ్వివరవ్యాపిధరాపరాగము మృగాకీర్ణాంబునాటంబు డ
గ్ధవనవ్రాతము వచ్చె గ్రీష్మము కనత్కాదంబ హృన్మోదమై ॥ 39

ఉ వారిరుహాప్తదీప్తి ధర వ్రస్సిన లాఁగల వెంట మీఁదికిన్
ఘోరవిషాగ్నికీలములఁ గూడఁగ వెల్వడి వచ్చు శేషపూ
త్కారసమీరణంబుల విధంబున నీఁదొడంగె గాడుపుల్
దారుణదావవహ్నిసముదగ్రశిఖానివహంబు పెల్లునన్ ॥ 40

1. ప్రా.నవ — రేల యంచు నం — తా.ప్రా ప్ర.

ఆ.వె. వనరుహాప్తదీప్తి వ్రయ్యలయ్యె ధరిత్రి
గాఁడి నెఱలవెంటఁగా వెడలిన
పాఁపతేనివేని ప్రాఁగుప్పసంబుల
పాఁడిక్కి దిశల నెండమావు లెసఁగె. 41

ఉ. అమని యేఁగుదెంచిన దయాదిగఁ జక్రకరుండు చూపు ను
ద్దామతరానలార్చులకుఁ దా నది బెగ్గిలి యుష్ణభంబు ను
గ్రాముగ కర్థిఁ జెప్ప వసుధాసత పంపెడు దూతలట్ల వా
త్యాపరియధూళిపాళు లెగయందొడఁగెం దలుపరాలు మింటికిన్. 42

కం. సురగాడ్పుల రాకకు ది
క్తరుణీమణు లలిగి మొగములందమ్ములకు నిటాం
బరములు మాలుగఁ జేసిన
కరణిని దిఙ్ముఖములందుఁ గసిరు లెసఁగెన్॥ 43

సీ. వాసంతవిభవంబు వనవాటికం బాసె
వెడవిల్తుతేజంబు వెల్తిపడఁగఁ
తరువులు పల్లవోత్కరసమృద్ధి దొలఁగెఁ
గోకిలంబుల రొదల్ కొదలుపడఁగ
బుష్పలతాకుంజపుంజముల్ పొలుపేదె
నెలఁదేంట్ల నిబ్బరము[1] లేపు దొలఁగఁ
బద్మాకరంబులు పంకశేషము లయ్యెఁ
గలహంసల విలాసగతులు దప్ప

ఆ.వె. వల(ర[2])సంబు లింకవచ్చె దంపతులకు
సురతసంభ్రమములు సుక్కిపోఁగ
నించువిల్తుఁ డెక్కుడించెఁ గోదండంబు
దాఁ బాదుకొను నిదాఘవేళ. 44

వ. ఇట్లత్యంత భీష్మంబైన గ్రీష్మంబు మహీచక్రంబు నాక్రమించియుండ
నొక్కనాఁ డక్కుమారుదాప్తకులుండు మందిరారామసీమంబునం దమ్మి

1. ప్రా.నవ— మదమృదు— తా.ప్ర మదరుతు ప్రా.ప్ర.
2. ప్రా పూర.

కొలంకుల నవసహకారపాదపంబుల సదుమం జంద్రకాంతోపల కుట్టి మంబునం గట్టిన ఎట్టిద్రవేళ్లి చప్పరంబులో నెడ నెడం గపురంపుఁ బలుకులు చల్లిన చల్లని సువ్వంపుం బ్రొవ్విరిసెజ్జం బవ్వడించి యుపరి భాగంబునం గిలుపన్నిన సాలభంజికంచేత పన్నీరుతిత్తి తుషారంబు లభిషేకింప నప్పటప్పట సుదిగొంపుఁ[1] గప్పురగంధులు కుప్పళించిన కప్పురంబుతోడి చందనం బుపయుసంబుం సలంది కరకంకణంబుల మొరపంబు మురిపంబు చూపం గొకిలంపునం గలుసురుటులు విసరుచు శైత్యోపచారంబులు సేయుచుండు సమయంబున— 45

ఉ. అచ్చపు విల్లునుక్ శలపుటమ్ములుఁ[2] గట్టిన నీలి దట్టియుం బచ్చసనన్నెమైమయిలపు భావము జేగురుకొట్టుఁ గ్రొమ్ముడిం[3] గ్రుచ్చిన జింకకొమ్ము సురుగొండియు హేతియు[4] నొవ్వఁ జేయగా నచ్చెఁ గిరాతుఁ డొక్కఁ డనివారణ సజ్జనపాలు పాలికిన్ ॥ 46

వ. వచ్చి యిముఖం బ్రకారంబు సమ్ముఖంబై మ్రొక్కి తన వెంటం బట్టించుక[5] వచ్చిన పన్యంబులగు పదార్థంబు లుపాయనంబులుగా సమర్పింపం దలంచి— — 47

ఉ. కప్పుజవాదివంకిణులుఁ గస్తురివీణెలుఁ బిల్లిగడ్డలుం గొమ్ములు జల్లులుం[6] బులులకూన లెలుంగులుఁ గారుకోళ్లుఁ బా ర్వమ్ములు నోరణంబులును లావుకటుల్ కయిదుల్ నెమిళ్లు సా రమ్ముగు నింగుపన్[7] వెదురుఁబ్రాలును దేనెయుఁ జాఅబియ్యమున్ ॥ 48

వ. ఆదిగా సుఱియుంగల పదార్థంబులు వేఱు వేఱున సమ్ముఖంబున మోడ్పుఁ గేలు భాలంబునం గీలించి- 49

1 సా వ.— ప్పడెరంగొప్ప— తా.ప్ర.
2 ప్రా సవ.— శలముటంమ్ములు— తా ప్ర . దలమునమ్ములు— సా.వ.
3. ప్రా సవ - క్రుమ్ముడిన్— తా వ్రా ప్ర
4 ప్రా.సవ- గీఁతయు— తా వ్రా.ప్ర
5 బట్టించుకొని— సా వ యుందరి సవ.
6. సా.వ — జెల్లులున్— తా వ్రా ప్ర
7. ప్రా సవ— హారమ్మగు నింగువున్— తా.వ్రా.ప్ర.

మ. జననాథోత్తము వేట కేఁగుటకు నుత్సాహంబు మీాయాత్మలో
మునికిం దెల్పిన[1] యాజ్ఞ చూచుకొని నే పల్లంబునం బొంగి కా
ననముల్ పెక్కులు ద్రొక్కిచూచి మృగసంతానంబులం బొల్చు ప్రా
గ్వనధిప్రాంతమునందునుండి మృగయావ్యాసంగసత్క్రీడకున్ ॥ 50

వ. తగునని నిశ్చయించి—— 51

చ. మనుకులఁ గాసి తెంకులను మాటికిఁ గ్రుమ్మరుచున్న పెంట్లతోఁ
బెనఁగెడుచోట్ల నీడలను బ్రీతిఁ బగిల్లఁ బసించునిక్కులం
గనుఁగొని మొళ్లఁ బగ్గములఁ గాలుపలం బడిగండ్లలా గురుల్
పనుపడ నిల్వ దొడ్డ నిడు భాతి మెకంబులఁ గూడఁ బారఁగన్[2] ॥ 52

వ. వెలిచి కొన్నియెడలం దిరిగిరాఁ బోంగు సారించి స్వామికి విన్నవింప
వచ్చితి నవధరింపుము—— 53

క దేవా యే మని చెప్పుదు
సేవంకం దాము మన్ను లేకలనులునుం
గావరమున నై యెలుఁగక
యావనముల నుండు దొడ్డ నాగినయట్లై ॥ 54

ఉ. క్రొవ్వునఁ జేసి జీవ మెసకొల్పిన కైపడినున్న పందులుం
జివ్వకు దంతి నైన నరసేయక పోర్క్యెను కారుపోతులుం
దవ్వులనైన జూపుటకుఁ దద్దయు ఘతిన్ సర్పు నున్నులుం
ద్రవ్వినతండముల్ ప్రపంతంబు తదీయవనాంతసీమలన్ ॥ 55

సీ. దంతిదానవు మస్మసంతాన ముక్కాన
నంబున నొలఁగు దంతావళములు
యమునిలాయము లులాయములకు గారాబు
సె దోడులై నసనె రిభములు

---

1 ప్రా నవ.— తోనాత్మలో మునిరంబల్పన— తా ప్ర ప్ర
మీాయత్మలో నొనరం బుట్టిన— సా ప

2. ప్రా నవ — మనికులగాసి తెంకులను మాటికి గ్రుమ్మరు వల్లబెంట్లతో
బెనగెడుచోట్ల నీడలను ప్రీతిబగళ్ళు పసించు నిక్కులం
గనుగొని మళ్ళు, మొగ్గములు కాలుపలవ్ బడిగండ్ల లాగురుల్
పనుపడ నిల్పదొడ్ల నిడు భాతి మెకంబుల గూడ పారగన్॥ —తా.ప్రా.ప్ర.

వైకుంఠకంఠీరవంబు మాఱుటరూపు
ఁ బయ్యెరణ్యంబుపంచాననములు
కుహనావరాహంబు కూర్మినెత్తురుఁబొత్తు
మట్టంబు లక్కాన సూకరములు

తే.గీ. భల్లుకస్వామి పెయ్యంపు బంధువర్గ
మల్లఁ బరికింప నందలి భల్లుకంబు
లనిలదేవుని పట్టి ప్రత్యక్షతనులు
తర్క మొనరింప నందలి మర్కటములు ॥ 56

మ. సమదానేకపదానపుష్కరఘురీసంకీర్ణములే గాని మా
ర్గములుం గేళిమిళల్లులాయి[1]సుయముల్ గాకుండు వేశంత కూ
లములున్ సూకరకంధరాసనతవల్కవ్రాతముల్ గాక పొ
ల్చు మహీజంబులుఁ గిల్గ వయ్యడవి నాలోకింప భూవల్లభా ॥ 57

క. తాళీతమాలవటహిం
తాళీఖర్జూరఖదిరతరుపద్యమహీ
కేళీపరవశభూరిమ్రు
గాళీగణ్యంబు[2] లమ్మహారణ్యంబుల్ ॥ 58

క. లీలాతమాలతరుకృత
శాలాంతరకేళిలోలషట్పదజాలో
ద్వేలారవసంశోభిత
వేలాసీమంబు లచిరవిశ్రామంబుల్ ॥ 59

మహీకాంతుఁడు వేఁటకు వెడలుట

వ. అని విన్నవించిన వేఁటకాని మాటలకు సంతసించి యమ్మహీకాంతుం డతనికిం గట్టనిచ్చి పురంబు వేఁటకుం జాటింపం బడవాళ్లఁ బనిచి మఱునాఁ డరుణోదయ సమయంబునఁ గృతసన్నాహుండై వెడలునప్పుడు- 60

1 సా.ప.— గేతిమి గల్గులాయ. తా.వ్రా.ప్ర
2. ప్రా.సవ.— మృణిసెగణంచు— తా.వ్రా.ప్ర
3. ప్రా.సవ.— లదిర— తా.వ్రా.ప్ర. లధిప— సా.వ.

చ. మొగసెడుబూదిబొట్టు[1] తుమ్ముల్లను సీమెల ఉండనూళ్ళ మె
చ్చుగ నెడనీలిదుప్పులు జడలెక్కేపులుం జెలువారుచున్నవు
న్మగటిమి దంతితో సయిన పూర్కొన జాలెడునట్టి పోటుతా
అగణితలీల వెల్వడిరి పల్వుడు పిదుకం దండతండమై ॥ 61

ఉ. మ ట్టువియంగ నేల వలుపూటలను ద్రవ్యము జూమచూపెదుల్
బె ట్టులుకంగ భాంకృతులం బె ల్లొదపించుచు వేటకాండ్రు బ
ల్పట్టెడలం దెమల్చి తమ్ము బట్టి సిటిందికిం ద్వి ప్పూంకలన్
ముట్టి యదల్చుచు న్నడచె మొల్లములై పుడు సారమేయముల్ ॥ 62

ఉ. పన్నిన సన్నపుంగొలుటబండ్లసయిం గొని ఎచ్చు సివ్వంగుల్
పిన్నటక్రత్తాళ్లం బట్టి నడిపింపంగం జూపడు నెడ్ల నీటలున్
మున్నుగగల్గు సాధనసమూహములందరి వేటకాండ్రలుం
గన్నులపండువై వెడలెం గట్టలు కట్లలు గట్టి క్రంతలన్ ॥ 63

ఆ.వె. కయిదుకేరజంబు కక్కెర పూరెడు
కారుకోళ్లు మొదలుగాగం గల్గు
వేట కొదుగు పక్షివితతితోం బాటుల
పిట్ట వేటకాండ్రు పట్టి వెడలె ॥ 64

సీ. మిడియున్నతిని మన్కి నిడిచన్న[2]యుసిమెకం
బుల యుక్కు లెత్తిగిన పాలసెకాండ్రు
పొలసి నల్లకు రేంగి పోకుండ మెకముల
వెలిచి తేనేర్చిన వేటకాండ్రు
కెరలి పైవచ్చిన కేసరినైనం జూ
వెడలక పడంగ్రుమ్ము సీకెకాండ్రు
నిలిపి మోటిడినట్ల నెటింకులు గాడంగ
నేయు నేర్పరియైన యేటుకాండ్రు

ఆ.వె. వెడలం దొడంగెం బురము వీధులవీధుల
గములు గట్టి వేడ్క గడలుకొనంగం
గన్నెవలలు మెళ్ళ గసులును (వసులును)[3]
మొరలుకొన్న వేటమూట్ల తోడ ॥ 65

---

1 ప్రా.సవ.— మొగసెడి బూదిబొట్ట— తా.ప్రా.ప్ర.
2. ప్రా.సవ.— యుడియున్నతినికి నివిమన్ని— తా.ప్రా.ప్ర. 3. ప్రా.పూర.

వ. ఇట్లు వచ్చు మృగయువర్గంబులం గలిసికొని నడచి పుడమిఱేఁ డడవి
చేరం జనునప్పుడు 66

మ. శ్రుతిగాఢంబులుగా పిసింబడియె జేరుండోరువాదంబు లు
ద్ధతకంఠీరవ కంఠగర్జనము లుద్యద్వ్యాఘ్రముసిర్న్ద్ర బాం
కృతు లాబిల వరాహఘర్ఘురము లక్షీణాచ్ఛభల్లోగ్ర ఘూ రం
కృతు[1] లుద్దీపితసైరిభస్వనము లుద్రిక్తేభ ఘీంకారముల్ ॥ 67

శా. హేలాభంగి వినంగవచ్చె మఱియున్ హృద్యప్రచారంబులై
యేలా మోహన కాకలీకల కలా హేలా సుధా సాద్వసో[2]
ద్వేలామందకురంగ శాబముల కర్ణింజూపు భిల్లాంగనా
లీలాకృష్ట ధనుర్విముక్త సితబల్లీ భూరిటీత్కారముల్ ॥ 68

క. వెండియు నెల్లెడ వీనుల
పండువులై తోఁచు బహుళ పక్షిరుతంబుల్
నిండుమదితోడ వినుచుఁ బ్ర
చండభుజుం డడవి దఱిసి చనిచని ప్రోలన్ ॥ 69

చ. బలువిడి క్రొన్నెలల్ గఱచిపట్టిన రాహువులఁ బోని కొమ్ము పం
దుల నిలువెల్లఁ గ్రాలుకొను తోయదపంక్తులఁ బోని కారుపో
తుల విడివడ్డపోసనముతోడి హయంబులఁ బోని మన్నులం
దెలివిపడంగఁ జూచి జగతీవరుఁ డుల్లసితాంతరంగుఁడై ॥ 70

వ. పట్టెడలు దూయించి సారమేయంబుల విడిపించిన. 71

ఉ. కుక్కలు గొన్ని మూట్టుకొని క్రోడములన్ ధరఁ గూల్చి కొన్ని వెన్
ద్రొక్కి లులాయపోతములఁ దుండగిలం బడ నీడ్చి కొన్ని పే
రుక్కున మాఱుకొల్పి యెదురొడ్డి[3] యెలుంగులఁ గొన్ని మన్నులం
జెక్కులు చీలఁగాఁ గఱచి చిందరవందర సేసె మాంసముల్ ॥ 72

వ. అప్పుడు 73

---

1. ప్రా.నవ.— ఘీంకృతు— తా.వ్రా.ప్ర.
2. ప్రా నవ.— సుదా సోద్వసో— తా.వ్రా.ప్ర
3. ప్రా.నవ.— మాలె గొల్వెయెదురుండి— తా.వ్రా.ప్ర.

చ. విడుపని యుచ్చులంబునను వెన్కొని వేఁపులు కొన్ని క్రేఁకనై
విడిగవితోడ నొక్క కిటిఁ బెద్దయుఁ బ్రొద్దులయించి త్రిప్పి పెన్[1]
మెదుగునఁ దోలి నల్గడల నాటికి వేయుచునుండె భాంకృతుల్
చిడిముడిపాటుతో నదియు చెలుఁ బెట్టెఁద నెనె నుక్కులన్ ॥ 74

చ. కనుగొనకున్న ముందరికిగా నడుగొత్తుచుఁ గ్రేళ్ళు దాఁచినన్
వెనుకకుఁ బోవుచున్ మొఱుఁగు వేఁపులఁ జీరికిఁ గోకఁ దోఁక యు
ల్లనఁ గదలించుచున్ సెలవులన్ సిగుదారెడి లాలతోఁ జెం
దినదగ నుండె నొక్క పులి తేఁకు వెడల్పక క్రోఁకుడాపునన్ ॥ 75

ఉ. వచ్చెడు పూఁపుతోఁ బిఱుదుఁబాఱు శునిన్ వెడమొర్లి కొమ్ము మైఁ
గొట్టె నొకండు సూకర సుకుంఠితకోపభరంబు పెంపునం
గొట్టెడువేగమై ధరణిఁ గూలెఁ దదంగము నష్టశాఖమై
చెట్టున వ్రేలుచుండెఁ దమ విత్తమునన్ వెఱగంది లుబ్ధకుల్ ॥ 76

ఉ. కన్నులు విస్ఫులింగములు గ్రమ్మఁగఁ బూనుచు బెట్టు మిట్టియున్
మన్నువియుంగ నేల పలుమాఱులు ద్రొచ్చుచు ఘుర్ఘురధ్వనుల్
మిన్నులుమోచి పాఱ నదలింపుచు నొక్క వరాహ మేఁగె డీ
కొన్న శునివ్రజంబు వెరగూడ మగంటిమిఁ బెంట్ల వెంబడిన్ ॥ 77

క. వెడలిన ప్రేవులు నేలన్
వడిగొని జీరాడ నొక్క వనమహిషం బే
ర్పడ నడచె భయముఁ బోఁబె
ట్టెడి క్రొవ్వున బిరుదు మాసటీఁడును బోలెన్ ॥ 78

వ. అంత— 79

సీ. మొకము నల్లకు రేపి మొకమొక పోవునా
క్రోఁడు మనపాలఁ గలిగియుండ
నేఁడుగా నెఱుఁగము నిలువుఁడు[2] మేలురా
నెక్కటిఁ బడ దిఁక నేకలమ్ము[3]

1. పా.వ— తివిచెడెన్— తా.ప్రా.ప్ర
2. ప్రా.సవ.— నెడుగా నెరుంగ్గము నిగడు— తా.ప్రా.ప్ర.
3 ప్రా.సవ.— నెక్కడి బడదిశనెకర్తమును— తా.ప్రా.ప్ర

బడివోటుసకు నందుబడి గమించెనుగాక
సురిపోవ నత్తునా మన్నుపిడిని
బ్రలికేత మాన్ము నిభాగ్యానఁ బులివెట్టు[1]
గలిగె నివేఁపులకతను సైన

తే గి వెంటబోవనివా లేద ఏరికబ్బెఁ
గ్రొప్పులప్పంతోడి యాకుంటిదుప్పి
ననుచు నొండొంటఁబలుకుచు నలుక మృగయు
వర్వ[2] మేచి మెకంబుల వదయొనర్చె ॥ 80

సీ. ఒదలినల్లకు రేయుకుండ దప్పఁగ నొక్క
కడకుఁగాఁ బండ్లను నడపనిచ్చి[3]
తెరకొంగదుప్పిపై దృష్టిపారఁగఁజూపి
మెడల శృంఖలికలు విడుచు టదియు
పన్నుఁగా ధరణికిం జాటరించు కరంబు
తీవ్రంబుగాఁ దీఁగెదీసినట్లు
వారిచేరువ సూచుభంగి సంగములాఁచి
మెలఁతవెంబడినున్న మెకము నెఱిఁగి[4]

తే.గీ. బిట్టు లంఘించి పై వ్రాలి బెలుకురంగఁ
బట్టి పరిమార్చెఁ జిప్పంగు బలుమెకముల
వెన్నుదన్ని నిరీక్షించు విభుమనంబు
విపులసంతోషరసవార్ధి వేలఁదేల ॥ 81

వ. అంత —— 82

ఉ. చంటికినై పదంబులను సారెఁ బెనంగుచుఁ దల్లియానముం
గుండమవడంగఁజేయు శిశుకోటులతో మునుపేఁగునేర్పుతో
వెంటఁ బథంబునం గరమువెల్గ ముఖచ్యుతకీర్ణదర్భతో
నొంటిగ మేయుచున్న మృగయూథము గాంచె విభుండు వేడుకన్ ॥ 83

1. ప్రా.నవ.— బులి వెట్టు — తా.వ్రా.ప్ర 2. ప్రా.నవ.— గర్వ— తా.వ్రా.ప్ర
3. ప్రా.నవ —ఒదలి నల్లకు రేయుకుండ దవ్వునొక్క కడకుగా బండ్లనాడనిచ్చి—తా.వ్రా.ప్ర.
4. ప్రా.నవ. — వారిచేరువ సూడ్తుభంగి సంగమ్ములాంచి మేలంత్తు వెంబడినున్న మెకము నెరింగ్గి — తా.వ్రా.ప్ర.

క. విల్లెక్కు ద్రోచి సాయక
మెల్లన సంధించె మృగము లపుడు భయముతో
తల్లడిలి[1] దృష్టి దిశలకు
ఫుల్లోత్పలతోరణప్రభూతిం జేయన్ ॥ 84

క. నెరి సరిఁబోసిన బాణము
మరలన్ దొసవైచె మొదలి మార్గణమునకున్
గుఱియగునేటికి సూటుగఁ
బిరియిడి మెడచాచు లేటిపై నక్కటికన్[2] ॥ 85

చ. ఎడనెడ గాలి చూడ్కులకు నింపొదవింపుచునున్న ముస్తలున్
గడ వెడలంగ నార్ద్రపదకల్పన లంటినకర్దమంబులున్
మడువుననుండి సూకరసమాజము వెల్వడిచన్న త్రోవ లే
ర్పడ నెఱిఁగింపఁగా ధరణిపాలుఁడు వెన్నడి సుట్టి పంటరన్ ॥ 86

తే.గీ. క్రొవ్వునను బోఁతవోసి పైకొసరునకును
నేత నూనినక్రియ మేను నిగ్గు దేరఁ[3]
గడుపు ముందఱ నిడుకొని కదియఁ బిఱుఁద
లలితగతి యగు నొకయేకలంబుఁ గాంచె. 87

క. ఉరక మహీపతి హయముం
బఱపి సముద్ధతిని మారుపఱఁజూచు కిటిన్
గుఱిసేసి వైచెను (బలా)
బరులిచ్చి[4] సమీపపాదపంబునఁ గట్టన్ ! 88

చ. పిఱిఁది(కి వచ్చి)[5]నిల్చి తగుపెంపున[6] వాతెర విచ్చి లాల పైఁ
దొరుగ వగర్చుచున్ వెనుకఁ దోఁక గదల్చుచునుండె నొక్క గ
ద్దరిపులి పొలిమండ గాని తన్నిఁక జెంతలఁ జేరనోడి చె
చ్చెర రొదసేయు వేఁపులను జీరికిఁగైకొన కంచితస్థితిన్ ॥ 89

1. ప్రా సవ.— లప్పుడు భయలోతో తల్లకి— తా ప్రా ప్ర
2. ప్రా సవ — లేటిపై యక్కటకున్— తా ప్రా.ప్ర
3. పా.వ.— చిగురుదేర— తా ప్రా.ప్ర
4. ప్రా.సవ. పూర.
5. ప్రా.సవ. పూర.
6 ప్రా.సవ .- తగుమొప్పన- తా ప్రా.ప్ర.

సీ. హరిణశాబములపైఁ గరుణఁ జేసియుఁబోలెఁ
గింక బెబ్బులుల నుక్కించివైచె
దంతావళములపై దయపెంపుననుబోలెఁ
బంచాననంబుల బారిసమరె
సింహపోతములపైఁ జెలిమికల్మియుఁబోలె
భేరుండముల ముట్టి బెట్టుగెడపెఁ
బన్నగప్రకరంబుపై నక్కటికఁబోలె
రేసి ఖగముల మన్నివోసికొనియె

ఆ.వె. వానరములమీఁది వాత్సల్యమునఁబోలె
గుప్పగూల్చెఁ గొండగొఱ్ఱియలను
మన్నుఁబిళ్ళ మారిమసఁగె గండకముల
బారిఁ దెంచె[1] ధరణిపాలుఁ డేచి. 90

వ. అంత- 91

ఉ. చీటికిమాటికిన్ విభుని చెమ్మటలారఁగ నల్లవీచె నా
ఖేటవిహారసంజనితఖేదభరం బెడఁబాయఁబట్టుచుం
బాటితహాటకప్రసవపాదపకుట్మలమంజరీ నిరా
ఘాటమరందబృందగణకందళితుందిల మందవాయువుల్. 92

వ. ఇవ్విధంబున నఖిలసత్త్వసంహారంబగు మృగయావిహారంబు ప్రవర్తిల్లె నంత దనివి చాలించి మహీకాంతుండు మృగయు వర్గంబునకుం గట్టు నిచ్చి సకల సంభారసమేతంబుగా నందఱం బురంబునకు మరలననిపి మితపరిజనవృతుండై యౌగంధరాయణసహితంబుగా తా నశ్వంబున నిల్చి ప్రతివారంబును నిచ్చా విహారంబునం దగిలి. 93

సీ. వాసిమేఁతలకును బాసి సారంగంబు
లుల్లాసమునఁ జెవులొడ్డి వినఁగఁ
చొక్కి దేహంబుపై సుద్దు లొలకుఁ ద్రోచి
వనగజంబులు చేరవచ్చి నిలువఁ

---

1. ప్రా.సవ — పారివంప్పె — తా.ప్రా.ప.

బొటిల్లు నైప్రాసుపాటుల సింహకి
శోరముల్ దలచెలి చూచుచుండఁ
పారవశ్యంబులపాల్పడి భేరుండ
గణము చిత్తరువులకరణి నిలఁ

ఆ.వె. మఱియుఁ గలుగు వన్యమహితసత్త్వంబులు
విహగకులముఁ బ్రేమవివశములుగ
వీణె కేలఁబూని వేడ్కఁ బ్రమోయించుచు
విపినకేళి సలిపె నృపవరుండు. 94

క. శిలలు గరఁగంగఁ దరులత
లెలమిం జిగురొత్త లోకహితకృత్యంబుల్
పలికించె విభుఁడు వీణియఁ
గల కాకలికా విలాసకళ దిలకింపన్. 95

క. నవవీణాక్వణనంబుల
తవులునఁ జొక్కించి భద్రదంతుల హారులం
జెవిపట్టియాడ్చికొని చని
సవిద ద్రుమములనుఁ గట్టి జనవిభుఁ డెలమిన్. 96

అవంతీశ్వరుఁడు కూఁతునకు వీణె నేర్పించుటకై యుదయనుని రప్పింప నెంచుట

వ. ఇవ్విధంబునం బ్రమోదఖేలనాపరుండై నరవరుండు విహరించుచుండ నివ్వృత్తాంతంబంతయు నవంతీశ్వరుండగు చండసేనుండు[1] దూత ముఖంబున విని ప్రథమంబునం దన తనుజాతయగు వాసవదత్తకు వీణాభ్యాసంబు సేయించుటకునై ప్రవీణుండగు వైణికు వెదకుచున్న వాఁడు గావున నారాజు నచటికి రప్పించుటకై తనమనంబున నిట్లని వితర్కించె. 97

1 ప్రా.నవ.— చంద్రసేనుండు— తా.ప్రా.ప్ర

సీ. రావెంత యింటిని నా రాజమాత్రుండుగాఁ
 దేలురాజుల సిరిం దేల వచ్చుఁ
గొమరి నట త్రోడికొనిపోద యింటివా
 యది చాల రాఘవం బరసి చూడ
బరసున్ను నని నేర్చి యెక్కుగ నుంటిమా
 నాపునర్త్యనూజాతు మనుమఁడతఁడు
వీణె నేర్పుట కన్య వెదకెద నింటివా
 యితఁడు నేర్పరి జగత్త్రితయమునను

ఆ.వె. గాన సేయుపాయకరణంబునను దేరఁ
 బోయి నొక్క[1] భూమిపాలునయు
 నడుచుఁ జింతసేయు ననసరంబున నాత్మ
 నొక్క వెరవుగాంచి యుత్సహించె. 98

శా. గాఁ జేసి యగంధరాధిపుఁ డుద్యద్బాహుశౌర్యోన్నతుం
 దే సందంబని నిశ్చయించి మదసందీప్తప్రగండంబుగా
 దానాళిం బొసఁగు శూరభటసంతానస్ఫురజ్జాగర[2]
 శ్రీనిర్మాణ మెలర్ప నుజ్జ్వలకళాశిల్పం బనల్పంబుగన్. 99

వ. సన్నించి యన్నరనాథుండుస్పృహయోగాధి నరిసరారణ్యంబునకుం బుత్తెంచిన
 పసమ్మాయమానమత్తేభంబును. 100

సీ. కటవినిస్సృతదానగంధంబునకు వెంటఁ
 బడుపులై యొలదేటికొదమ లెగుర
నవమదామోదంబునకుఁ గాక వనదంతు
 లంతకంతకు భీతి నవులఁ జనఁగఁ
బాదవిన్యాసనిర్భరకేళనంబుల
 శిలలు తుత్తుమురులై చెదరిపడఁగ
గండమండలకాషకరణంబునను వృక్షము
 లున్మూలితంబులై యుర్విఁ గూలఁ

1. ప్రా.నవ.— కరణంబుననుండె రంబెలునొక్క— తా.ప్రా.ప్ర.
2. సా.వ.— సంతానస్ఫురజ్జగరా — తా.ప్రా.ప్ర

తే.గీ. జటులపటుఘీంక్రియాసముచ్చారణముల
ధరణిదరములు ప్రతినినాదముల నీనఁ
గర్ణపరిచాలన[1] క్రియాకల్పనములఁ
జదల జీమూతనివహంబు చెదరఁబార ॥ 101

సీ. పద్మాకరంబులు పలుమాఱు చొరఁబడి
సరసిరుహంబులు త్రుంచివైచి వైచి
విచ్చలవిడి సరిద్వేశంతములు చొచ్చి
యవగాహనంబుల నలసి సొలసి
సంతసంబున సానుమంతంబులకు నేఁగి
సముచితక్రీడలు సలిపి జరగి
కరమునఁ గబళించి ధరణీరజము సారె
ననయంబుఁ జల్లి యలరియుండి

తే.గీ. ఫలితతరువాటములు దూఱి పాఱి లీల
విపులశాఖాగ్రములు కేల విరిచి విరిచి
కానయెల్లెడఁ జూచినఁ దాని యుగ్రము
వేడ్క విహరించె సమ్మదద్విపవరంబు ॥ 102

ఉ. దానము చెక్కుల న్మదము దండమునం జనుదోయి శిక్యమున్
మేన నిదాఘమంద్రఘులను మేఘము కన్నుల సీధువారియున్
వీనుల సాగరంబు సెలవిన్నవి[2] తొల్కఁగ బూనొప్పె నా
యేనుఁగు దానవిస్ఫురణహేతు పరిభ్రమితాళిపోతమై ॥ 103

అవంతీశ్వరుఁ డుదయనునొద్దకు దూత నంపుట

వ. ఇత్తెఱంగున నక్కరటమత్తేభంబు వనంబున వినోదించుచుండె నంత
నవంతీశ్వరుం డనుప నొక్కదూత చనుదెంచి యౌగంధరాయణ సహి
తుండై యున్న యుదయనుం గాంచి ప్రణయోపాయనంబులు సమ్ము
ఖంబున నిడి వినయ వినమితోత్తమాంగుండై యిట్లనియె ॥ 104

1. పా ప — కర్ణ కిపిరిచాలన— తా.వ్రా.ప్ర.
2. ప్రా నవ — శిల విన్నవు— తా.వ్రా.ప్ర.

శా. దేహా దేవరుషస్సుమ్రిఖంబున కనంతీభర్త ప్రుత్తెంచె న
న్నావిర్భావసుదంబుసం ఓనదు నెయ్యంపున్ సుతన్ గానవి
ద్యా వీణా చరితాప్తఁజేయుటకు ని స్మృర్ధించి తేలంగ వే
దావేశంబున రప్పుమ్మ భూవర యులంఘ్యంబుల్ సుహృద్వాక్యముల్ ॥ 105

క. అనవుడు బెబ్బులిఁ గోలం
గొని ప్రవేశభంగి సుదరి క్రోధము కన్నం
గొనలకుఁ గెం పొదవింపఁగ
జననాథుఁడు దూరఁ జూచి సంరంభమునన్ ॥ 106

వ. కుటిల భ్రూకుటితరేఖాసుటిత క్రోధానలాకుల హృదయుండును గపోలా కంపిత కర్ణాభరణుండును నగుచుఁ గెంపుమరులు పొంగ గర్జారవంబున నిట్లనియె— 107

శా. ఎట్టెట్టా నినుఁజెప్పుమా నిను నతం డీవాట లిట్లాడి ప
న్నెట్టన్[1] నచ్చితె చండసేనుఁడు సుపుం బిల్వంగఁ బుత్తెంచెనా
కట్టా మారికఁ[2] బోసికుండుట మహోకర్తవ్యమా కన్నులం
దొట్టంబారఁగ క్రొవ్వుగాఁ దనకు నీదుర్గర్వముల్ సేయుటల్[3] ॥ 108

క. అని గాని బెట్టదల్చుచు
ఘనరజ్జువ బద్ధుఁ జేయంగాఁ బనిచి మదం
బునఁ బొదలుచున్న గోంతి
దనురేఖం బోలిచి మంత్రిధవుఁ గని నగుచున్ ॥ 109

క. గురుని గృహమునకు శిష్యుం
డరుదెంచుం గాక శిష్యునాలయమునకున్
గురు వరుగు టెందుఁ గలదా
పరికించితె యీవిరుద్ధభాషాసరణిన్ ॥ 110

వ. అనిన యౌగంధరాయణుం డిట్లనియె. 111

1. ప్రా.సవ — పెన్ పెట్టన్ — తా.ప్రా.ప్ర
2 సా.ప. — కట్టి మారిక — తా.ప్రా.ప్ర
3. ప్రా.సవ. — దుర్గర్వముల్ జేయుటల్ — తా.ప్రా.ప్ర.

ఉ ప్రతిసామంతులెల్లినేరమి తలంపం డావకేయావివే
కత గా కీ చులుకందుసం బొదప్పుటల్ క్ష్మామండలాధీశ యు
ప్రతిమానంబగు నీప్రతాపమునకుం బాటిల్లె దిక్ప్రుపులం
దతిశైత్యం బదియున్ బనత్కృతానకాదా సాటు లింకేటికిన్ 112

క నిను మృగయాసక్తుసిఁగా
మనమునఁ గసుఁ గొనుటఁ జేసి మనుజేశ్వర సం
జనితాహంకృతి రిపురా
ట్జనయులకుం గలిగె నిట్లు తలయొట్టంగన్ 113

క. వినయమునఁ గీర్తి చెలిమిని
వనితయునుంబోలె నొప్పు పశువర్తినియై
మనుజేశుల కెల్లప్పుడు
మనెయంబుఁ రాజ్యలక్ష్మి పొందొందు సుమా 114

యౌగంధరాయణుఁ డుదయనున కవంతీశ్వరు వృత్తాంతం బెఱింగించుట

సీ వసుమతీశ మహేంద్రవర్మకు మనుమఁడు
జయసేనవిభునాత్మసంభవుండు
చండీమహాదేవిసద్వరంబున మహా
సేనుఁడై చండఖడ్గాన¹మహిమ
నలరె నాచండమహాసేనుఁ డొకనాఁడు
వేఁటమై పాతాళవివరమునకుఁ
జని కోపి యసురావళిఁ జతురంగబలసమే
తంబుగా సనిఁ జంపి అత్తఱి రాజ

తే.గీ. నతులలావణ్యరూపరేఖాభిరామ
లలిత విభ్రమలీలా విలాసజలధిఁ
గాంత నంగారవతిఁ (గన్య)²తా లలామ
బలిమిఁ గొని నచ్చి యతఁ డయ్యెఁ బరిణయంబు. 115

1 ప్రా సన — చండి భీదాన— తా ప్రా ప్ర
2. ప్రా.పూర

ఓ సుమనోజేశ యనా నలికె నుల్లమునం గడుం గూర్చు జీవిత
స్వామి యనంగ నైనపుడు అవంతిమహీపతి చండసేనుం డు
ద్దామభుజాబలం బలం దా నిపు డుజ్జనిం¹ నేలుచున్నవాం
డానురదంతినంతక నరిమహాబలచాటుయశోభిరాముండై 116

ఉ. సాటిలు నేడ్కతోం గుసుమబాంధవఖండనతంస చండి విం
ధ్యాటవికానివాసిని ప్రియంబున నిచ్చె నృపాంగనాళికిం
గైటభచండమండలసుధాకరుకుండలిశుంభద్వైల్య ప్ర
త్యాటన సక్తరక్తకర చిభారసమగ్రముం సుందరాగ్రమున్. 117

మ. కటుసర్వ్యస్మదసౌరభంబుల దిశాగంధద్విపశ్రేణి న
క్కటు నైపుణ్యమునొందం జేయుచుం గడంకన్ సిందు మత్తేభ మొ
క్కటి శైలాకృతితో నడాగిరిసమాఖ్యం దాల్చి లీలావహ
స్ఫుటరంగంబుల నప్పుడో నిభుసికుం జాప్యం బయోల్లాసముల్. 118

తే.గీ. అటం బజేయుండు సౌరుల నవనినాథ
కసిచెమె సింగారపతి యనుకాంతయందు
నతండు గోపాలపాలకు డనెడివాడు
గొడుకు తిరుపురి నొసగినాం తుంగుల లలామ. 119

క. వాసవుపేరు గలది పల
వాసిగనం బ్రేమ నిగి నరవర్ణినికిన్
వాసవదత్తా నమును
భాసురమై పొల్చు లోకసార్యం బగుచున్. 120

ఉ. ఆ నరనాథపుత్రి యసమాయుధు కేతసయష్టి యిందిరా
సూనుని భాగ్యదేవత ప్రసూనశిలీముఖరాజ్యలక్ష్మి శో
భానిధి భాగినేయమతి భావజమోహనబాణశక్తి నాం
దా మతికెక్కె సద్గుణనిధానము వాసవదత్త యిమ్మహిన్. 121

1 ఉజ్జని — పాఠ

శా. దుగ్ధాంభోధిగభీర పాదసతశత్రుత్రాత సాహిత్యవై
దగ్ధ్యనిర్జితభోజ దిఙ్మదవలీభమ్మల్లసల్లీకృత
స్నిగ్ధానంతయశోవితాన నయపాండిత్యాంబురాచార్య స
మ్యగ్ధారాళవచోహిరాజ రణవిద్యానైపుణీఫల్గునా. 122

క. ప్రాలేయకిరణ నారద
భాలాక్ష శరత్పయోద బలభద్ర శం
వ్యాళాధిపాప్లుతోజ్జ్వల
లాలితసత్కీర్తిహార లలితవిచారా 123

పంచచామరము. లతాంతసాయకోపమాన లాలితైకవిభ్రమా
ప్రతాపభాస్కరా సమస్తబంధులోకపాలనా
నుతిప్రకాశభోజరాజ మానినీమనోజ్ఞ ది
గ్వితానగీయమానకీర్తి నిర్భయా [illegible]. 124

గద్యము

ఇది శ్రీమదింద్రేశ్వరవరప్రసాదలబ్ధకవితాసార నారనామాత్యకుమార
సూరిజనవిధేయ సూరయ నామధేయ ప్రణీతంబైన
యుదయనోదయంబను మహాప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.

ఉదయనోదయము

చతుర్థాశ్వాసము

క. శ్రీసుత్రామసమాన
క్షాత్రప్రచండఘోరప్రతాపసముగ్రకభుజా సు
త్రామస్థిరభోగ ...
ద్యాసు[1]గణావేశ బాచదండాధీశ. 1

వ. అవధరింపుము. 2

యౌగంధరాయణుఁ డుదయనునకు వాసవదత్త నభివర్ణించి చెప్పుట

గుణముల ప్రోక[2] సర్వకళలకుం గుదురు రంచితసంచితోక్తి నై
పుణముల కిక్క యొప్పులకుఁ బుట్టినయిల్లు విలాసలక్ష్మికిం
బ్రణయసదంబు వేడ్కలకుఁ బాయనికందువ యవ్విలాసినీ
మణి తలపోసి చూడ నృపమన్మథ కేవలరాజకన్యయే.

తలిరుటాకులకుఁ గెందమ్మిరేకులతోడ
నాడికె పొత్తుండ నాదవేని
గండుమీలకు నల్లగలువఱేకొవ్విరులతో
సరలేని చెలికార మబ్బెనేని
కరటికుంభములకుఁ గనకకుంభములతోఁ
గ(వగూడి)[3] కొండాడఁ[4] గలిగెనేని
రోలంబముల కింద్రనీలంపుమణులతో
నీడుజో డాడంగఁ గూడెనేని

1. ప్రా.సవ — హ్యదాను- తా.ప్రా.ప్ర.
2. ప్రా.సవ — పోక— తా.ప్రా.ప్ర
3. ప్రా. పూర.
4. ప్రా.సవ.— కూడాడ— .ప్రా.ప్ర.

తే.గీ. యాచకోరాక్షిపదముల కక్షులకును
ఘనకుచంబుల కలకల కెనయనంగ
వచ్చుఁగా కిట్లుగాకున్న వానిఁ దెలియ
కెటులు స ఁబోల్పఁ[1] బ్రత్యేకమైన. 4

సీ. చిత్రరూపంబుల చెలువ సంతయుఁదెచ్చి
పొలుచు పుత్తడి గాఁగ బోఁతవోసి
వెన్నెలఁ గరఁగిన విధుశిలావళి జాలు
నీటితోఁ గూడఁ బన్నీటఁ దొలఁచి
దిరిసెంపుఁ[2] బూవు మెల్పు తెలిదమ్మిరేకుల
మెత్తదనంబుతో మేళవించి
సరువైన గొజ్జఁగి విరుల కమ్మనితావి
కస్తూరివలపుతోఁ గలిపిపూసి
తే.గీ. చేసెఁగాఁబోలు నలువ రాజీవవదన
గాక యుండిన యీడులోకముల నెచట
నైనఁ గలుగంగఁ గలదె యయ్యలరుఁబోఁడి
విభ్రమశ్రీల కెనవచ్చు వెలఁది యొర్తు.

ఉ. పిన్నటవచ్చు నా తెరవ[3] బిత్తరిచూపులు మోముదమ్మికిన్
సన్నపునారుకొమ్మలకుఁ జక్కని చన్ను లురంబుచక్కికిం
బెన్నెరివేణి మూపునకు మంచునితంబము యానలక్ష్మికిన్
వన్నెలుగాని కా విలసద్వస్తువు లెవ్వియు నన్నెలత్తుకిన్. 6

క. లేఁబొరల సోయగంబును
వేఁబోకల విచ్చుఁదమ్మివిరి చెలువంబున్
లోఁబడఁగొని చేసినక్రియఁ
బూఁబోఁడికిఁ బోలుఁ జరణములు మృదులములై. 7

1. ప్రా సవ.— సరిపోల్పబోవు— తా ప్రా ప్ర.
2 ప్రా సవ — దిరిశంపు— తా ప్రా.ప్ర
3. ప్రా.సవ — పిన్నటవచ్చు వాతెలుకు— తా ప్రా.ప్ర
వెన్నటవచ్చు నా తెరవ—సా.వ.సవ.

క. లలితవనాంగుళి నఖగ
ప్తులు వెలుంగగా నల్పా గలశతో యదిమధ్య
స్థలిన టాలము పటకసూరం
బుల కియా దెలి పరిచరణములు చెలువొందెన్ ॥ 8

క. యావకలేపనవిమిశ్రముసం
గేవలసంధ్యాగమంబు కల్కాలప్పెడి ల
జ్జాపతియడుగుల నఖములు
గావించుం దార తారకావ 9

మ. జనితోద్యన్మదవృద్ధివర్తిలు మనోజాతద్విపేంద్రంబు న
ల్లన నేర్పొంద మలంచి యూరుకనకాలానద్వయోపాంతికా
వనికిం దేరఁగఁ ద్రోవ వచ్చిడిన భాస్వద్వీహిగర్భంబులో
యనఁజేయున్ వనజాక్షిజంఘలు కరం బానందమ్ముం జూడ్కికిన్ ॥ 10

గీ. సార్వకాలిక మదమనోజద్విపంబు
కట్టనాలానయుగ్మంబు కాంతతొడలు
తత్సమీపస్థలంబునం దనరు రోమ
రాజి దృఢప్రాంత్రిబంధనరాజలతిక ॥ 11

చ. మనసిజుఁ డప్పులాసిని నమ్రగతనూవిభవంబు వేడ్కఁ జూ
చిన నృపకోటి నేయుతజీఁ జేతివిరుల్ సరిపో యెనేని వి
కుసుం బిలుదెక్కి పుచ్చుకొను క్రొమ్ముడివూ లపుడంగుటంబు లాఁ
దిన యెడలున్న విప్పుడు సుధీవర కూపకకైతవంబునన్ ॥ 12

తే.గీ. ఇంతిసెన్నడు మాకసం బింతనిజము
గాకయున్న వళిత్రిమార్గగకు నుండఁ
గారణం బేమి యచట గంభీరనాభి
పేరి యావర్తలబ్ధి తాఁ బెద్ద[1]యొప్పి ॥ 13

1. సా. పిరియవత_లబ్ధి తాఁబెద్ద — తా.ప్రా.ప్ర.

మ. స్తనకుంభద్విపకుంభయుగ్మక సురిష్మానంబుగా నుండు యీ
వనభూపాలునకున్ పరాంగము సితాప్రపం బసం[1] బొల్చు నే
హనినారాచునకున్ సహానము సహాంతరంబు తేర్పాటు సే
సిన కూపంబన నొప్పె నాభి యుడుమున్ శీతాంశుబింబాస్యకున్ ॥ 14

తే.గీ. హారమౌక్తిక నవతండులాభిలాష
విమలతరనత[2]నాభిరంధ్రమునుండి
వెడలివచ్చు పిపీలికాపితతివోలె
రాజబింబాననకు రోమరాజి యొప్పె ॥ 15

తే.గీ. విరహిమానసమానాపహరణమందు
నంబుజాననాభిగుండంబునందుఁ
గాముఁ డొనరించునభిచారహోమజనిత
ధూమరాజియుబలె నొప్పె రోమరాజి ॥ 16

చ. ఒదవిన కింక సింహమున నుండి రయంబున మీనరాశితోఁ
గదిసిన యట్టి యుత్రిముని గాదిలిపట్టి పయిం గమించు న
మ్మదమునఁ గుంభరాశి నడుమన్ నడుకొత్తిన రాహువో యనన్
మదవతి కాకుచద్వితయమధ్యమ మారు తనర్చెఁ జూడఁగన్ ॥ 17

చ. సరసిజనేత్రి మించువలిచన్గవ యౌవనకేళి దీర్ఘికాం
తర రమమాణకోకమిథునం బగు టారయ నిక్కమంబు భూ
వర యటుగానినాఁటికి నవశ్యము నేఁటికిఁ దారహారభా
సురబిసకాండముల్ గమియుఁ జూచుక చంచుపుటాంచలంబులన్ ॥ 18

ఉ. వేసవివేళలందుఁ జలిపిత్తులు సేతుస వేఁడిపిత్తులుం
బోసి మహాప్రయత్నమున భూతవినిర్మితనేత డాఁచఁగాఁ
జేసిన హేమకుంభముల చెన్ను లనొ[3]న్నసబోఁడికిన్ విప
ర్యాసిత కాలలక్షణములై కుచకుంభము లొప్పు[4] నెప్పుడున్ ॥ 19

---

1 ప్రా సవ — పూర— నిన్జా . . . బసన్— తా.ప్రా ప్ర.
ఇచ్చట ఎక్కరములు గజిబిజిగా నున్నవి } ప్ర.స॥పా.
2 ప్రా సవ.— ఇచ్చట నక్కరములు గజిబిజిగా నున్నవి }
3. ప్రా.సవ.— చెన్నులనం గ్రొన్ననబోడికిన్— తా ప్రా.ప్ర
4. ప్రా.సవ.— లొప్పె— తా.ప్రా.ప్ర.

క. ఆ హరిణశాబలోచన
బాహాంతరజద్వయంబు పాటించుఁ[1] దగన్
మోహానతర సుషమా
వాహినికిం జారుచక్రవాకసఘాతిన్ ॥ 20

ఉ. కాయజు నాత్మ్యయౌవన వికాస రమా ఘనరాజ్యనాయకుం
జేయు సరోజహేమకలశీయుగళం బిడి చెంతఁ జేర్చు చాం
పేయలతాంతదామమును మెప్పెసఁగంగ నొప్పెఁ బద్మప
త్త్రాంతనేత్రికిం గిరము లంచితమార్దవ ధైర్యసంపదన్ ॥ 21

చ. కెలసరి గోళ్ల(తిరు)[2] పలి కిన్నెర మీటుచు సారెసారె రా
చిలుకకు మాటనేర్పులు రచించుచు, తేఁగెలుఁగొంటుపంటు వా
గ్లలన యనాతరంబునికిఁ[3] గాదె సమభ్యసనంబు గల్గఁగా
కిల కలవాణి వాణికినిఁ గిన్నెర కీరవచోవిలాసముల్ ॥ 22

ఉ. చక్కని గండుమీల నెకసక్కెము లాడెడు కన్నుదోయితో
నిక్కపు మా నృపాలసుత నెమ్మొగి[4] మింపుల జేయుచుండెఁ బెం
పెక్కిన కింకఁ జంద్రుఁడు మహీవరనందన కోటి నొంపఁగా[5]
నొక్కట మత్స్యలాంఛనత యుం దగఁ దాన వహించెనో యనన్ ॥ 23

మ. జలజాతాసనుఁ డంగనామణి తనూ సర్గావసానంబునన్
గల వాచాకలనంబు నేర్పుటకుఁ దత్కంఠంబునం దిడ్డ యు
ప్పలుకుంజేడియ చేతి రాచిలుకకున్ భక్ష్యార్థమై దాడిమీ
ఫలబింబంబులఁ గూడఁ బెట్టిన క్రియన్ భాసిల్లు దంతోష్ఠముల్ ॥ 24

తే.గీ. పలుకుఁదొయ్యలి చిలుకఁ జేపట్టి బాల
కంఠమున నుంట నిజ మటుగాఁమి నచట
నోష్ఠదంతచ్ఛదంబున నుండ నేల
బింబికాఫల దాడిమీబీజములకు ॥ 25

1. ప్రా.సవ.— పాపించు— తా.వ్రా.ప్ర. 2. ప్రా. పూరణము.
3. ప్రా.సవ.— గ్లలన ననాతరంబు— తా.వ్రా.ప్ర.
4. ప్రా.సవ.— నెమ్మొ— తా.వ్రా.ప్ర. 5. ప్రా.సవ.— నొంపగా— వ్రా.ప్ర.

వెలఁది జిహ్వాగ్రమున నెల్ల విద్దెలుండఁ
జాలి[1] శబ్దార్థనిపుణతకు సంస్కరింప
నైజరత్నాకరత్వంబు నరవరేణ్య
యధర (శుక్తియు)[2] దశనముక్తాంకురంబు[3] ॥ 26

క. వీణ కరంబునఁ[4] గొని కల
వాణి ముఖాబ్జమున నున్న వాణి దినంబున్
వీణ మొరయించు[5] కొంచెను
కోణంబన[6] నొప్పు లికుచకుచ నవ నృపా ॥ 27

క. ఆరయఁ జంపక సూనం
బౌ రాజనిభాస్యనాస యటుగాకున్నం
గారణమేలా దానికి
వారక నపరింప గిండదహా యను నెంజ్ఞన్ ॥ 28

క. పదపత్సంశయ శంకా
స్పదమధ్య విలోచనములు సంపాదించున్
వదనద్యుతి పుంజాంబుజ
సదనమునకు మీన మిదున సంవలనంబున్[7] ॥ 29

తే.గీ. లోకచుక్కలె యనొన్నాను లోయజాక్షి
మించుఁదెలిగన్నుఁగవ వివరించి చూడఁ
దత్పముదుప్పాతిఁ గాదె చందనసుగంధి
మధ్యదేశంబు మిగుల క్షామము నొగిలె ॥ 30

1. జావి— తా.ప్రా.ప్ర
2. ప్రా. పూరణము.
3 ప్రా.పప — దశము ముక్తాకరములు— సా.ప
దశకు ముక్తాకరములు.— ప్రా.సవ. పాఠాంతరము
4 సా.ప.— వీణను కరమునఁ గొని— ప్రా.పాఠాంతరము
5. సా.ప.— వీణను మొరయుచు— ప్రా పాఠాంతరము
6. ప్రా.సవ.— కోణంబున— తా.ప్రా.ప్ర.
7. ప్రా.సవ — సంవళనంబున్— తా.ప్రా.ప్ర.

తే.గీ పాలనాపాదితావనీపాలతనయు
ప్రాసంగ్లానియు నిమేష మాత్రఘటిత
నర్మలజ్యోత్స్నయును నైన నెలఁత చూడ్కి
చకోరగోమోఁ దోఁకచుక్కల పోయుగంబు. 31

క. తరళాక్షిదిఁ గుటిలలక
భరితంబై పల్లు భాలపట్టిక వేణీ
భరమును నూరులొడ్డిన వా[1]
సరసం బగు చంద్రబింబకాంతియుఁ బోలెన్ ॥ 32

చ. తుంటేసిన మల్లియల్ వెలికిఁ దోఁపఁగ నయ్యలదీఁగెఁబోఁడికిన్
నెఱితురులు[2] మింపుఁజేయు ధరణీపర యాఁకటిపెల్లునం బవల్
మెఱుపుచు దీనపాండురుచి మోద నిశీర్ణత[3] నొంది ప్రక్కలన్
(జిఱు)[4]ననువెల్వడం, జెఱఁజెందిన[5] చీఁకటి కృత్తియో యనన్ ॥ 33

ఉ. పల్లవముల్ మృణాల్ మిడుసు బత్తిశికల్ కరిహస్తయుగ్మకం
బల్ల మినీజ్యాశైకతము నంబర ముజ్జ్వల హేమకుంభముల్
పల్లవి లజ్జముల్[6] మధుసవర్గము నొక్కటఁ గూడఁ బెట్టి భూ
వల్లభ చేయఁ బోలుఁ జెలువం[7] గమలాసనుఁ డేమి చెప్పుదున్ ॥ 34

చ. పసిండి పచ్చి కప్పురపుఁ బాదున వెన్నెల నీరు వోసి పెం
చిన పసచంపలాలతయొ చిత్తజు నచ్చుపుటించు విల్లు నే
ర్పునఁ గొని యచ్చునం గరచిపోసిన చక్కెరబొమ్మయో యనన్
వనరుహనేత్ర పొల్చు జనవర్ణిత పూర్ణవిలాస వైఖరిన్ ॥ 35

1. ప్రా.నవ. - భరమును నూరులొగ్గిన లా— తా.ప్రా.ప్ర
2. ప్రా.నవ. నెరి దుది— ,,
3. ప్రా.నవ. - మెరపుచు తీనపాండు రుచి మోదము శీర్ణత— ,,
4. ప్రా. పూరణము.
5. ప్రా.నవ.— నెర జెందిన— తా.ప్రా.ప్ర
6. ప్రా.నవ.— లజ్యముల్— ప్రా.
7. ప్రా.నవ.— సేయ మేలు చెవ— ప్రా.

సీ. ఎలనాగ మోమున కెన చందురుం డను
పలుకు లెల్లను బూర్వపక్ష మయ్యెఁ
గలహంసగతు లింతి గతులకు సరి యను
మాటల పసలెల్లఁ[1] మంద మయ్యెఁ
దమ్మిమొగ్గలు సాటి తరుణిచన్నుల కను
వెడమాట లెల్లను ముడుఁగు పడియెఁ
బ్రతి సింహమధ్యంబు పడఁతికౌనున కను
జనవాద మెల్లను సన్నగిల్లెఁ

తే.గీ. బచ్చఁబారెను వల్లికాపల్లవములు
బాలచెక్కుల జాడను భాషణముల
నీకు నేమని చెప్పుదు నృప లతాంగి
యొడల నవయౌవనము పొద మిడిన గోము[2] ॥ 36

సీ. ఎలదమ్మిమో మెత్తనీని చందురుఁ డబ్జ
గళ ముఖాబ్జంబుచేఁ గళ దొరంగెఁ
గుడిచి వెన్నెల కడిగొను చకోరము కలా
లాప దృగ్జ్యోత్స్నచే లావువెడలెఁ
గురువిందములు గుదిగ్రుచ్చు వజ్రం బింతి
దంత రత్నాళిచేఁ గ్రాస మందె
భుజగంబులను బొరిపుచ్చు కేకి లతాంగి
కచనీలఫణులచేఁ గన్నుచెదరె

తే.గీ. జలజముకుళంబులం బారిసమరి కరటి
కుంభములఁ గొట్టు వడి బాల కుచసరోజ[3]
కుట్మలంబులచే నింకఁ గువలయేశ
తరమె వర్ణింప నా లతాతన్వి సొబగు ॥ 37

వ. ఇత్తెఱంగున నమ్మత్తకాశినిఁ దత్తనూ విలాసవిభ్రమ విశేషంబు లశేషంబును గొనియాడి (యుఃం) దుముఖి కిందురేఖావౌళి సఖుండు[4]

1 ప్రా సవ — మాటల పసలెల్ల— ప్రా
2. ప్రా.సవ — మోము— తా ప్రా ప్ర మొదలు— సా ప.
3. ప్రా.సవ — చంద్రరాజి— తా.ప్రా.ప్ర 4 సముండు— సా.ప. సవ

యుంటిర నందనుండును గాఁగలం డను భావిభాగ్యశ్రవణంబును
నాలింగించిన సమ్మంత్రివరు మాటల కలరి డెందం బనురాగంబునం
గందళింప నృపనందనుండు— 38

క. వినుకలిఁబట్టిన కూరిమి
కనుకలి నెచ్చరిక సేయఁగా నుండె మనం
బున నా నృపాలనందనుఁ
గను టెప్పుడొ యనుచు వేడ్క గడలు కొనంగన్ ॥ 39

అవంతీశ్వరుం డుపాయంబున నుదయనుం బట్టికొని యుజ్జయినికిఁ దెచ్చుట

వ. అంత నక్కాంతారంబున విహరించు పుళిందులు గొందఱు ముందర నసహాజంబుగాఁ జనుదెంచి (వింతగజంబు వచ్చి వనంబున విహరించు చున్నదని)[1] యుదయనున కెఱిఁగించిన నతండును బదవలోకన కుతూహలాయత్తచిత్తుండై నిజపరిజనంబుల విముఖంబునన[2] యుండ నియమించి యొక్కరుఁడ[3] పదచారియై వనంబు సొత్తెంచి— 40

ఉ. వింతగజంబు వచ్చి యడవిన్ విహరింపుచునున్న దన్న వృ
త్తాంతము విన్న కోలె మది నచ్చెరు వందుచు వచ్చి చూచి భూ
కాంతుఁడు దానిఁ బట్టికొనఁగా మదిఁగోరి విపంచి ముట్టి ప
ర్యంతమహీమహీజముల కంచిత పల్లవలబ్ధిఁ జేయఁగన్ ॥ 41

శా. ఆ వీణానినదంబు డెందమున కత్యానందముం జేయు న
ట్లై వేచొక్కుచు డాయువచ్చు కరిగర్భాండంబులోనుండి బి
ట్టావిర్భావము నొంది శూరభటు లుద్యత్ఖడ్గహస్తుల్[4] వెసం
బ్రావీణ్యం బెసలార నజ్జనవిభుం బట్టంగఁ బై వచ్చినన్ ॥ 42

1. ప్రా పూర
2. ప్రా నవ.— లతి ముఖంబుననే— తా.వ్రా.ప్ర
3. ప్రా.నవ.— యొకడా— తా.వ్రా.ప్ర.
4. ప్రా.నవ.— హస్తు (తో) చేసం— తా.వ్రా.ప్ర.

క. దంతి కడు నూయుగా బూ
కాంతుఁ డెఱింగి యపుడు కసిగొని కోపం
బెంలయు నోదన నిపించి యు
పొంతమున్న నొక్క తరువుపై నిడి కడఁకన్[1] ॥ 43

ఉ. వాలుమగంటిమిం గనలువాలు కరంబునఁ బూని క్రోద ము
ద్వేలతనొంచ పై నరుగుదెంచు మృగంబుల మీఁదఁ గోప నా[2]
భీలతరాకృతిం గపియు బెబ్బులిఁబోలెఁ గడంగి మేదినీ
పాలకుఁ దద్విపక్షభటపంక్తిపయిన్ రణనైపుణంబులన్ ॥ 44

క. చూపుచు నా శూరుల ను
ద్దీపిత విక్రములఁ గదిసి తీవ్రకరాసిన్
రూపఱఁ జేసెను[3] వేల్మిడి
కోపంబునఁ గెంపు కన్నుఁగొనలం గదురన్ ॥ 45

క. నొసలఁ గనుచూపు పురహరు
వసిగం గనుపట్టి పిమితభటపంక్తిపయిన్
గసిమసఁగె నసము సమరో
ల్లసిత కళాప్రౌఢి బలనిలాసముఁ బ్రోవన్ ॥ 46

వ. ఇవ్విధంబున— 47

ఉ. వీరరసంబునం బ్రతిమ వ్రేసిన కైవడిఁ జూడ నొప్పి దు
ర్వారగతిన్ మహోగ్రపటుబాహుబలంబుల జనకోటిమీఁదఁ గ్రో
ధారుణనేత్రుఁడై తొడరు నంతకు రేఖ దొలంకఁ బొల్చు న
వ్వీరవరేణ్యుఁ డాతుఁ డతి విహ్వలతం బటుసాహసస్థితిన్[4] ॥ 48

ఉ. మున్ను వరంబుగాఁ ద్రిగుణమూర్తిమయాత్మిక యైన దుర్గచేఁ
గొన్న బలంబు పెంపున నకుంఠితబాహుపరాక్రమైక సం
పన్నుఁ డనన్[5] బటుం డొకఁడు పట్టె మహీపతిఁ గైతవంబునన్
బన్ని కెలంకులన్ నడువ బాసటలై హతశేషు లంతటన్ ॥ 49

1. ప్రా సవ — పైనికడంకన్— తా ప్రా.ప్ర
2. ప్రా సవ — మృగకరంబు మీఁదం గ్రోనా— తా ప్రా.ప్ర
3. ప్రా సవ — జేసిను వెల్మిడి— తా ప్రా ప్ర
4 ప్రా సవ.— విహ్వలతంపయి సాహసాప్తితిన్— తా ప్రా.ప్ర.
5 ప్రా సవ.— డగున్— తా.ప్రా.ప్ర

వ. ఇట్లు నానోత్సాహగోష్ఠియైన మహీపాలుం గనుటకు (ర్తన)[1] ంబునం బట్టికొని నిరిభటకోటి యావృత్తాంతంబంతయు నవంతీశ్వరున కెఱుంగించుటకై యాక్షణంబు వడిగలకాలరి[2] నుజ్జయినికిం బనుప వాఁడు వోవు నంతకమున్న యావార్త కొంతగొంత యౌగంధరాయణునిచే బంధమున నుండ్రై ఏనిన దూతలను నెఱింగి సంతసంబున నెంటరేతెంచు చండమహాసేనుం (గాం)[3]చి వినయంబున మ్రొక్కి యా వృత్తాంతంబు విన్నవించిన నతండంతరంగంబున సంతోషం బంతకంత కగ్గలింప నతిత్వరితగతిం జనుదెంచి యుదయను బహుమానపురస్సరంబుగాఁ దోడ్కొని చనిదిన ప్రయాణంబునం బురంబు చేరవచ్చి ప్రత్యాభిగమ్య పౌరజన సమేతంబుగా మంగళంబు లగు శృంగారంబుల నంగీకరించి సొంపైన సవోత్సవంబులం బొంపెసిరినొప్పు నుజ్జయినీపురంబు ప్రవేశించి— 50

ఉ. అంతిపురంబు సొంతఁ జెలువైన మహామణిసౌధవీథి భూ
కాంతుని నుండఁగా బనిచి కట్టడి మజ్జన బోజనాదులన్
సంతస మొప్పఁ దీర్పఁ బరిచారికలన్ నియమించి మంత్రిసా
మంతపురోహిత ప్రముఖమాన్యజనంబులతోడఁ గూడఁగన్ ॥ 51

వత్సరాజు వాసవదత్తకు వీణె నేర్ప నంగీకరించుట

వ చండమహాసేనుం డరుదెంచి లజ్జానతవదనుండై యున్న యుదయనుం గాంచి నమస్కరించి యింటివిలుకాని రాజ్యలక్ష్మియుంబోలె వెలుగొందు నిజనందనం బ్రణయోపాయన[4] పూర్వకంబుగా మందర నిడి సంత్వవచనంబుల నిట్లనియె. 52

మ. ప్రధనక్షోణి ముఖాముఖిన్ నిలిచి నిన్ బట్టన్ సమర్థుండె మ
న్మథునిన్ నేర్చిన మాడుకన్నుల యుమానాథుండు నీకైతవ
ప్రధనక్షుల్లకవృత్తి కేల మదిలోఁ బాటించె నైముఖ్యముల్[5]
మథితారాతినృపాల చేకొను మెదన్ మత్ప్రార్థనావాక్యముల్. 53

1 ప్రా పూరణము
2 ప్రా సవ —యాక్షణంబ్బడి గలకారుల—తా ప్రా.ప్ర.
3. ప్రా — పూరణము 4 ప్రా సవ.— ప్రయణోపాయన— తా.ప్రా ప్ర.
5. ప్రా.సవ.— వైముఖ్యవల్— తా ప్రా ప్ర

ఉ. ఈ యెలదీఁగెబోఁడి సుది నెంతయు వేడుక సేయు వల్లకీ
గేయకళావిశేషములఁ గేవల నైపుణ మిప్పగించె భూ
నాయక దీనికై వలసె[1] నమ్మికలన్ మిముఁదోడితేరఁగ
నీయల[2] గేయసత్కళల కెల్ల ప్రసిద్ధుఁడ వీవె కావునన్ ॥ 54

క. సంచిత కలకంఠ కుహూ
పంచమమునఁ జైత్రుఁ డధిప పాటలఁ బోలెం
జంచల నయనం దేర్పు వి
పంచీగానప్రపంచ పాండిత్యమునన్ ॥ 55

ఉ. ఓ నరనాథ మాను పదినున్న కళంకము లాదరింపు మి
మ్మానవతిన్ విలాసతరుమంజరి[3] విభ్రమతాబ్ధి[4] వేల లీ
లానలినీమధూళికఁ గళామణికాంతిసమో వికాసరే
ఖాననమాలికాకలిక గర్వసముల్లసితేందుచంద్రికన్ ॥ 56

తే.గీ నీకు శుశ్రూష చేయంగ నృపవరేణ్య
యీలతాతన్వి వచ్చిన దేవి యైన
మామకీయాపరాధముల్ మఱచి వేడ్కఁ
గుసుమకోమలిచే సేవఁ గొను నృపాల ॥ 57

వ అని యనేక విధంబుల ననునయించి పలుకు నజ్జననాథు పలుకుల
కలరి వత్సేశ్వరుండు— 58

సీ. శృంగార పవనంబుచేతఁ గంపిత యైన
లలితమన్మథవార్ధిలహరి పోలె
భ్రుకుటి వీచీ హారభూరి డిండీరయై
తనరు పిత్రాగాహ తటిని పోలె
స్మితచామ రాధరద్యుతిశోణ కుచకుంభ
కలిత యైన మనోజకరిణి పోలెఁ
గుచమంజుమంజరీ కచ[5]భృంగభంగిచే
వరలు నూతనపుష్పవల్లి పోలె

1. ప్రా సవ — వలసి తా ప్రా ప్ర   2. ప్రా సవ — నీయల— తా ప్రా.ప్ర.
3. ప్రా.సవ — మంజలి— తా వ్రా ప్ర
4 ప్రా.సవ — విభ్రమలాదిక— తా.వ్రా ప్ర
5. ప్రా.సవ.— మంజవికుచ— తా ప్రా ప్ర

ఆ.వె. నలరుచున్నదాని హారావళీహంసి
త్రివళివీచిమీఁదఁ ద్రెంచివైచు[1]
నాచుతీఁగె వోని నవకంపుటారుతోఁ
బొలుచు ధరణినాథపుత్త్రిఁ జూచి ॥ 59

క. హేలారుచి శైవలసీ
కూలంబునఁ బ్రతిఫలించు కుముదాప్తుఁడునుం
బోలెఁ గడుఁ గంప మందె నృ
పాలతనూభవుఁ డనంగపటుబాణహతిన్ ॥ 60

క. నచ్చనివి ల్లలరమ్ములు
నెచ్చోటనొ[2] డాఁచి మదనుఁ డిపు డీ భంగిన్
నచ్చె నని సతిఁ గనుంగొని
యచ్చేడియ పంచె నెదన మల్లన లజ్జన్ ॥ 61

ఉ. భావభవో పవాసుఁ డగు పార్థివనందనుఁ జూచి జాత ఘ
ర్మాపిలచిత్రపత్త్రలతికావలితోఁ జలదంగవల్లితో
నా వరవర్ణినీతిలక యప్పుడు చూడఁగ నొప్పెఁ జూడ్కికిన్
భాసజదారుణప్రదరపాతహతిన్ వణకొందు కైవడిన్ ॥ 62

వ. అంత వసంతీశ్వరుండు వత్సరాజు నాడంబరించి యారాజునకు నిజతనూజ
నప్పగించి యయ్యేణలోచన వీణావిశేషంబులం బ్రవీణ యయ్యెనకా
నిశ్చయించి నిశ్చింతంబున నిజనివాసంబునకుం జనియె నంత— 63

ఉ. ఆ మృగరాజమధ్య యది యాదిగ నిత్యము నప్రమత్తయై
ప్రేమయు భక్తియున్ భయముపెంపును బొంపిరివోవ నాత్మసే
వామదితాత్మయై నడచు వత్సవిభుండును గానవిద్యలం
దేమిటనుం గొఱంత యిడ కిన్నిట నేర్పరిఁజేసెఁ జేయఁగన్ ॥ 64

సీ. శ్రుతికి నుత్కర్షంబు చూపు సౌరస్యంబు
అపకర్ష మొనరించు నందములును
స్వరము లేడును యథాస్థలముల నవరించి[3]
మోహనారోహావరోహసరణి

1. సా.వ — వైచి— తా.ప్రా.ప్ర 2. సా వ— నెచ్చోటను —తా.ప్రా.ప్ర.
3. ప్రా.నవ.— నివరించి— తా.ప్రా.ప్ర. వివరించి— సా.వ.

పుట్టెడు నేర్పులు మూర్ఛనావ్యంజనో
　　దారతలు విభిన్న[1] తారమధ్య
మంద్ర సమానముల్ మార్గముల్ మొదలి[2] రా
　　గములు ముప్పదిరెంటి కదలికలును

తే.గీ. వాని మిశ్రంబులును దేశవైఖరులును
నిర్విశేషంబుగా నేర్చె నృపసుతయు రాజ
పార్థివాగ్రణిచే గాత్రపాటవంబు
సిద్ధవిద్యాధరాసురశ్రేణి పొగడ ॥ 65

ఆ.వె. మగువమీఁది ప్రేమఁ దగిలి భూవిభుఁ డిట్లు
మదిని రాజ్యచింత మఱచియుండె
మొల్లమీఁదికోర్కి మునిచి మాకందిపై
తిపుట నేవన్మైన తేఁటి పోలె ॥ 66

వ. ఇత్తెఱంగునఁ గొన్ని దినంబు లతిక్రమించునంత— 67

యౌగంధరాయణుఁడు వసంతకసహితుండై వత్సరాజు నన్వేషించుట

ఉ. వత్సధరాపురందరుఁ డవంతిమహీపతి కూర్మిపట్టియై
వత్సలత న్నిగూఢమగు వర్తనతోఁ గంత విప్పిరాటు[3] భా
స్వత్సదనంబునం ద్రిదశవల్లభనందనుఁ డున్నవాఁ డటం
గుత్సితవృత్తి[4] నుంట విని కుంది యుగంధరపుత్త్రుఁ డాత్మలోన్ ॥ 68

వ. యోగాభ్యాసకుశలుం డగుటం జేసి యొక్క యుపాయంబుగని యుత్స
హించి వత్సరాజుతోడి వియోగంబునం బురపురంబొక్క[5] పురజనం
బును గొంత[6] యూరడించి రాజ్యలక్షణంబులకు నలయు నియోగ
వర్గంబు నియోగించి వసంతక సఖుండై యౌగంధరాయణుండు పురంబు
వెడలి వచ్చి వచ్చి ముందట- 69

1. ప్రా సవ — వ్యంజనోదాయూపి ఛన్న — తా ప్రా ప్ర
2. పా.వ— మంద్ర సమానంబుల మార్గముల్ మోపిడకి— తా ప్రా ప్ర.
3. ప్రా సవ — వర్తన తోఁగిత వివ్విరాటు— తా ప్రా ప్ర.
4. ప్రా సవ — కుత్సిత లెత్తి— తా ప్రా ప్ర
5. ప్రా.సవ — బురపురంబునకు— తా ప్రా.ప్ర. 6 పా.వ.— కంత్తి— తా ప్రా ప్ర.

మ. లలిత శ్రీకాగ్రమునస్ఫురద్ఘన యోగ ప్రత్యగ్రపనాశోకంబు
క్షితితారుణ్యము పల్లవస్ఫురలతాగ్రశ్రీత్వ లావణ్యమున్
గతతారుణ్యమునిప్రవర్తితతపస్సంభావనా ప్రక్రియా
హితవైరాగ్యము హార్యపుణ్యమును నంధ్యత్వాశ్రమారణ్యమున్ ॥ 70

మ. కరిభేరుండ మృగావరణ్యమును[1] బంధూకాలకోలాహలం
బరబేటీరవపూగ సారసము వసుంచితక్షితిక్ష్మాత్సర
పరసాటప్రగ్యసమ నరగ్యమును నర్వరస్ఫురద్వల్లరీ
తరుతాలాణ్యము నర్త ప్రణ్యమును వింధ్యత్వాశ్రమారణ్యమున్ 71

వ. కనుంగొని పెండియు- 72

మ. ఒంభేరుండ కరవంబులన్ యని వెలుంగ బాలించు కంఠీరవం
బులు కంఠీరవ బంధురగర్భములం బోతాయి[2] సంతానవం
బులు సంతానఘనాధిపుంక్షతులచే బుద్ధిం బ్రకంపించు వె
ఱ్ఱులు దర్పా ప్యాదయుంబుం గొంతుకాంభోనిధి ॥ 73

ఉ. క్రోధపు గజ్జి చెంత సిలుయూపులు గ్రక్కు పెంపు నస్య వ
త్వ్యాపి వేడుసుప్పతటీ పర్ణసుపచ్చన పౌంధకోటులన్[3]
భాసుర్గాగుహిం గొనసి పట్టుచు రస్పసినై పవ సినుల్
భ్రూపలక్షణాస్థిరసిరూఢిని బొంటు[4] నృపాలనందనుల్ ॥ 74

వ. అని పలికి మఱియును- 75

క. కేళీమిళదలిలరట
తాళీఖర్జూర పూగతరుహింతాళీ
చూళీడళపరమై ఱుక[5]
కేళీసదనంబు వింధ్యగిరిగహనంబున్ ॥ 76

---

1. పృగాళారణ్యము - సా.ప
2. ప్రా.సప.- గర్జములు బోలెడు— తా.ప్రా.ప్ర
3. ప్రా.స.ప - కోటితో - తా.ప్రా.ప్ర.
4. ప్రా.సప.- భ్రూపాళ దక్షిణస్థిర నిరూఢిబుంద— తా.ప్రా.ప్ర.
5. సా.ప. వైణిక— తా.ప్రా.ప్ర.

ఉ. చూచి ముదంబునం దరిసి చూడ్కికి వేడ్క నటించు నవ్వన
శ్రీ చెలువం బశేషమును జేకొని మెచ్చుచు వచ్చి యొక్క ర
మ్యాచలసన్నికృష్టమున హారవిలోకనవేల్లత్క్రియా
సూచితపుష్పబాణముల చొక్కపుఁజెంచు నెఱుంగుఁ బోండ్లచేన్ ॥ 77

చ. పొలుచుపుళిందపక్కణము భూరిపదార్థసమేత మాత్మ భూ
మిబను దలిర్పఁ[1] జేరి నయభూషణుఁ డంటు నళిదంకాఖ్యు నః
జ్జ్వలమతి వత్సరాజహితు సర్వపసేపంభర్తఁ గాంచి వాఁ
డలఘుసపర్యలం దనకు నర్థి నొనర్పఁగఁ గొన్ని యామముల్[2] 78

క. అం దుండి కార్యశేషము
నం దతని సహాయ మంచు ననుకూలునిగాఁ
బొందుకొని యాత్రఁ గనుప న
మందానందానుకూల్యమానసుఁ డగుచున్ ॥ 79

వ. వసంతకుండు సొగుదేర[3] యౌగంధరాయణుండు దినదిన ప్రయాణం
బుల కుజ్జయినీపురంబు చేరంజని తదుపకంఠంబున. 80

మ. శ్రితభేతాళను డాకినీసమయము సాక్షీభూత[4] భూతాంగనా
కృతహుంకారభయంకరంబు[5] రుచిరాగ్నిస్ఫూలకీలావళీ
తతలౌల్యోద్ధచిటచ్చిటార్భటము ప్రేతస్థానముం జొచ్చె న
ద్భుతభంగిన్ నృపమంత్రి కాళనిలయంబుం జేర రాత్రంబునన్[6] ॥ 81

మ. మకుటస్థాపితచంద్రఖండరుచిసామగ్రీ సుపర్వస్రవం
తికి నేవేలు పవంతికాపురవధూటీగ్వ్రీవప్రౌఢిచేఁ
బ్రకటించుం బురవీథులన్ మిహిరజా పాథోనుషంగంబు నా
సకలాత్ముమ్ మదిఁజేర్చె బాహ్యవనికాస్థాయి న్మహాకాళునిన్ ॥ 82

1 సా.వ — . ములను దవింప— తా.వ్రా.ప్ర
2. సా వ — నర్థి నొర్పగ గొన్నియల్— తా.వ్రా.ప్ర
3 ప్రా నవ — నాఁగ ధీని— తా.వ్రా.ప్ర.
4 ప్రా పూర
5 ప్రా.నవ — భంగుక్కరంబు— తా.వ్రా.ప్ర
6. ప్రా నవ — బెం .రాత్రంబునన్— తా.వ్రా.ప్ర
జెందె ,, — సా వ.

శా. శూలాగ్రమ్మునఁ గ్రుచ్చి యెత్తి గజదైత్యేంద్రాంగరక్తంబు ధా
రాళంబై తొరుగంగ నప్పుడ[1]ివి నేరాజాస్య జాగ్రత్తమో
జాలప్రోద్ధతసాంధ్య[2]రాగయుతుఁ డత్యంధ్యారసుం బోలి యా
కాళిం గానపురంధ్రిఁ జేర్చె నదిలోఁ గార్యేష్టసంసిద్ధికిన్[3] ॥ 83

ఉ. శాశ్వతసిద్ధిఁ బ్రేతవనజాతనవప్రముఖ వ్యాఘ్రశయనంబుగా
విశ్వపిశాచభూతపరివేష్టితుఁడై విహరించుచున్న యో
గీశ్వరనామధేయుఁ బరమేశ్వరు నస్పృహు బ్రహ్మరాక్షసున్
శశ్వదసామాన్యమంత్రజపసంస్తుతివాక్యవిశేషరీతులన్ ॥ 84

యౌగంధరాయణ వసంతకు లవంతీశ్వరునంతఃపురంబు
ప్రవేశించుట

వ. ప్రసన్నుఁగాఁ జేసి యమ్మంత్రిపుంగవుండు తదనుగ్రహంబున రూపపరా
వృత్తియోగంబునొంది యావిద్యాబలంబునం జేసి యాక్షణంబ— 85

మ. రసభావ్యాపగమంబు నర్థకవచోధారాళ ముంగీకృతా
ననిపాంసుప్రకరం బజస్రనిటలన్యాలోలనీలాలకం
బనిమిత్తోదితకోపశోకభయచేష్టారంభ మాకంపితా
ననదోష్పాద ముదంకరించె నిబిడోన్మాదంబు మంత్రీశ్వరున్ ॥ 86

క ఆ విద్యాసంపత్తిని
వేవేగ వసంతకునకు నేమరుఁ జండం
బాసిర్భావము నొందెను
గేవల మహహాస్యమునకు గేహంబగుచున్ ॥ 87

క. ఈ రీతిని నిరుపు రప
స్మారాకృతు లర్థిఁ దాల్చి మరునాఁడు ప్రభా
తారంభంబున మంత్రి కు
మారుఁడు పురిఁ జొచ్చి రాజమార్గము వెంటన్ ॥ 88

---

1. ప్రా.నవ -- తొరుగం వెలుంగ్దనని— తా.ప్రా.ప్ర.
2. ప్రా.నవ.— సంధ్య— తా.ప్రా.ప్ర
3. ,, — గార్యేష్ట సంసిక్తికిన్— తా.ప్రా.ప్ర సంస్ఫూర్తికిన్—సా.ప.

శా. పాదంబుల్ నెడదొట్రుకోఁ దడఁబడుం బాఱుం బడున్ లేచు భూ
క్ష్మోదంబుం బ్రజమీఁదఁ జల్లు నగుఁ బాచున్ సీఁదు లొక్కొక్క పూ
రేదేశంబుననుండి వచ్చెనో సుధీ యాపెట్టీవాఁ డంచు న
మ్మోదం బాత్మలఁ గ్రమ్మదే బుగజనంబుల్ చెప్పఁగన్
(నింతగన్)[1] ॥ 89

క. బాలుర కరతాళధ్వను
లోలిం జెలఁగంగ మఱియు నొక్కొకనిఁ
సోలుచుఁ జొక్కుచుఁ బెక్కులు
ప్రేలుచు నవ్వించెఁ జూడవెఁగై యెలమిన్[2] ॥ 90

ఆ.వె చదువుఁ బాడు మల్లచంచు హసన్మని యెడు
కఱచుఁ గుండఁబొజ్జ గిడలఁ బఱచు
నిలుచుఁ బోయిపోయి నివ్వెఱనడి చూచు
మఱియు నతఁడు రాజమార్గమునను ॥ 91

శా ఈ రీతిం బరిపాటి రాజభవనం బిచారురూపంబుగాఁ
జేర న్వచ్చి తదంతికస్థలముఁగ ల్లక్రియానాన్మప
స్తారంబుం[3] బ్రకటించు రాజభవనాంతర్వర్తినుల్ దోఁకఁ బో
గారా మొప్పఁగ నేఁగి రమ్యమగు అక్కన్యాసరోధంబులోన్ ॥ 92

కాంచనభూరిరత్నమయకల్పితనూతనశిల్పకల్పనా
భ్యంచితమైన గానసిలయంబునఁ నప్పడివోలెఁ గన్యకా
సంచయమర్థిఁ జేరి పరిచర్య లొనర్పఁగ గౌరవస్థితిన్
వంచనతోడ నున్న జనవల్లభు వత్సమహీతలేశ్వరున్ ॥ 93

చ. కని ప్రథమావలోకనసుఖప్రసుదంబు సుఖాంబుజంబునన్
వినుతవికాసరేఖ నొడవింపఁగఁ గొండొకసేపు కన్యకా
జనములఁ బ్రొద్దువుచ్చి సరసంబగు హాస్యరహస్యవాక్యగుం
భనములఁ దెల్పె వత్సజనపాలునకున్ నిజమర్మకర్మమున్ ॥ 94

1. ప్రా పూర
2. ప్రా.సవ — జార పిదమే నెలమిన్— తా ప్రా.ప్ర.
3. సా.ప.— దీ (వి) స్థారంబుం— తా.ప్రా.ప్ర.

ఆ.వె. తేలి నిలుపరాని పృథుశోకమునఁ బెద్ద
బెట్టు తాల్మిఁ బారఁబట్టి యేడ్చి
విమలయోగమంత్రవిద్యచే యౌగంధ
రాయణుం డుప్పశ్యుఁడయ్యె నపుడు ॥ 95

క. మానవపతి యుతఁ డంత
ర్ధానంబునఁ బొందుటయును దద్దయు హృదయం
బానందాంబుధిఁ దేలుచుఁ
దానుండెఁ బదీయహృద్యదర్శనబుద్ధిన్ ॥ 96

ఉ. ఆ నరనాథవర్యుఁడు రహస్యమునన్ మఱునాఁడు మంత్రిచే
దానును యోగవిద్య ప్రమదంబునఁ గైకొని తన్నిగూఢ వి
ద్యానుతశక్తి నేఁగి నగరాంతికభూముల నున్న నర్మభా
షానిపుణున్ వసంతకుఁ బ్రసన్నగతిం గని సమ్మదమ్మునన్ ॥ 97

ఆ.వె. కొంతతడ వభీష్టకేళిఁ బ్రవర్తించి
తద్వినోదకేళిఁ దరుణిఁ బ్రోద్ది
పుత్తు ననుచు వానిఁ బూని తోడ్కొని వచ్చి[1]
వంచలాక్షిఁ[2] గానిపించుటయును ॥ 98

వసంతకుఁడు వాసవదత్తను బరిహాసకథాకథనరంజితాత్మం జేయుట

క. వాసవదత్తయుఁ దత్పరి
హాసకథాకథనరంజితాత్మిక యయ్యెన్
శ్రీసంయుక్తులు నూత్న
వ్యసక్తులు గారె యెందు నారసి చూడన్ ॥ 99

క. అప్పుడు రాజకుమారిక
చెప్పుము కథ యొకటి వింతసృష్టిగ ననుడుం
జెప్పఁ దొడంగి వసంతుం
డప్పడఁతికి నభిముఖుండునై యిట్లనియెన్ ॥ 100

---

1 సా.ప.— బూని వచితి— తా.వ్రా.ప్ర.

2. సా.ప.— సరసిజాక్షి— తా.వ్రా.ప్ర.

రూపిణికథ

సీ. కలకంఠి మధురనాఁ గం దొకపురి మర్త్య
నాకంబు నిత్యలక్ష్మీకరంబు
పాండ్యమండలకీర్తిపాండురద్యుతి[1]సుధా
ధౌతమందిరయై నదాని నెపుడు
పాటించి హరి దుగ్ధపాథోధియును బుద్ధి
లక్షించు రెండవలక్ష్మివోలె
నాపురంబున వొర్తు హావభావవిలాస
వతి రూపిణి యనంగ వారవనిత

తే.గీ. కలదు భ్రమయించు నది పౌరకాముకులను
శంబరాంతకునున్మత్తసాయకంబు
కరఁచి మోహనచూర్ణంబు గలయఁ గూర్చి
పోఁతవోసిన నడయాడుబొమ్మవోలె ॥ 101

ఉ. ఆ రతిఁబోఁడి యౌవనమదాలసగామిని యొక్కనాఁడు సే
వారతి దేవతాయతనవాటికిఁ గేళికఁ దీర్పఁబోయి యు
చ్చో రతిరాజు గ్రమ్మఱ విశుద్ధతనుం డయినట్లు ప్రాయపు పూ
కారము నొందినట్లు పొడగట్టెడు విప్రకుమారు నొక్కనిన్ ॥ 102

తే.గీ. అబ్జదళనేత్రి మోహజంఘాభిధానుఁ
జూచి మోహించె నత్యంతసుభగమూర్తి
లలితనిజరూపరేఖావిలాసవిభవ
మోహితాశేషయువజనవ్యూహ యయ్యు ॥ 103

క. అంటినమోహము గ్రమ్మర
గెంటింపం దరముగాక కృశమధ్య గడుం
గుంటెనల నంపి బ్రాహ్మణు
నింటికి రప్పించి కోర్కు లీరిక లెత్తన్ ॥ 104

1. ప్రా.నవ.సా ప— హేరమండిల కీర్తిపాండుర ధత— తా.ప్రా.ప్ర.
2. సా ప.— మోహ జంఘాళిదాను— తా ప్రా ప్ర.

ఉ. మోడలు చీర లొదిగి పమస్తము జొఱంగ నిచ్చు నింటిలో
వేడుకకాండ్రు దూరం బరిబవించి యజ్ఞసము నవ్విటాగ్రణిం
గూడి సుదేభకుంభకుచకుంభవిలాసిని వేడ్క మన్మథ
క్రీడలఁ దేల్చుచుండె మణికృత్రిమకేళిగృహాంతరంబులన్ ॥ 105

చ. ననుపుగ నాఁడు నాఁట మదినాటిన కూరిమి నమ్మరు
త్తనయుని (ని పొందొ)[1]కింతయుఁ బదల్పఁగనేరక యవ్విలాసినీ
జనమణి నీలనీలకచ చంద్రనిభానన యన్యకృత్యముల్
మనమున బారఁబట్టి రతిపుర్మసుఖాంబుధిఁ దేలుచుండఁగన్ ॥ 106

సీ. అంతట నొక్కనాఁ డాయిందుముఖిమాత
మకరదంష్ట్రికయను మంకు
విటు లెందరేఁ గొసి విడిచిన ముక్కును
జెవులును బీకరస్థితి ఘటింపఁ
గాముకాహతకశాఘాతజాతములైన
కాయ లంగింబునఁ గలయమొరయఁ
గలహవేళల సారె గమివి తెంచంగను
జివికిపోయిన తల చీదురేఁగఁ

ఆ.వె. బొలుచుచెడు గుపాంతభూతంబునా[2] నగ్గ
రక్కె సనంగఁ గాళరాత్రినాఁగ
పీటిపేదపటులు[3] వేరుపిత్తన వెట్టి
కుక్క నాఁగ నున్నవక్కరాలు ॥ 107

ఆ.వె. కదల కింటిలోనఁ గాలిస్తైఁ గాలిడి
తందనాలఁబాడుఁ దనయుబొజుగుఁ
గాసుపీన మియ్య గతిలేని నిర్వాకి
నల్లునానిఁ జూచి యాగ్రహించి ॥ 108

1. ప్రా. పూర.
2. చెడుగు పొంత— సా.ప.
3. సా.ప— విటుపిద విటుల— తా.ప్రా.ప్ర.

క. చటులత నరమాంసం బొఁ
కటుఁ దిన నెత్తెంచు నసురకాంతయుఁ బోలెన్
నిటలంబునఁ గుటిలభ్రూ
కుటి వర్తింపంగ వచ్చి కాంతుఁ బలికెన్ ॥ 109

ఉ. కూఁతుర చూడుమా పురిని[1] గొందఱు విధుఁ గార్యకాంక్షమై[2]
నీఁతలు మోఁతలై[3] తిరుగు సంతుల నీ సరి వారకాంతలన్
నాతి చరిత్రుఁడైన పతినాథుని బాయక నెవ్వ యెంతయున్
బ్రీతి జరించుఁగాక వెలయాల్కు పొలంతుల కెట్టి పండమే ॥ 110

క. వనజానన మనబోంట్లకు
ధనవంతుండైన విటుని దగిలి తదర్థం
బనయంబును జూఱగఁ గొని
దినదినమును బందువులుగఁ దిరుగుట తగవుల్ ॥ 111

క. పరిశీలింపని విద్యయు
నరయఁగ నుద్యోగహీనుఁడగు నృపుసిరియుం
బరవశ్యయైన వేశ్యయుఁ
బరికింపఁగ నిష్ఫలత్వ[4] పదవిం జెందున్ ॥ 112

క. జవ్వనము నిమిషభంగుర
మవ్వా యదిదాఁటి చనిన నంటరు మాకేయుం
బువ్వంబోఁడికిఁ గొమ్మని
యెవ్వఁడు గాసిచ్చుఁ జెప్పు మిందునిభాస్యా ॥ 113

క. చనుగవపడిగాతివ్యము
కొనచూడ్కియుఁ బోలె నాఁడి కుటిలభ్రూ వే
ల్లనము క్రియఁ బరిచరింపుచుఁ
గొను టుచితము వారకాంతకును విటధనముల్ ॥ 114

1. ప్రా.నవ — కూఁతుర చూడుమాపురిని— తా.ప్రా.ప్ర
2. ప్రా.నవ.— గార్యకాంక్షమై —తా.ప్రా.ప్ర.
3 ప్రా.నవ.— నింత్తలు మొంత్తలై—తా.ప్రా.ప్ర.
4. సా.ప — నిఫలతత్వ—తా.ప్రా.ప్ర.

తే.గీ. కామచారిణు లయ్యె నిష్కాము లనఁగ
భోగినులు నాగవంశసంభూత లయ్యె
హరిణులు కయ్యె సంచితాహార లనఁగఁ
దిరుగువెయ్యాంధ్ర కెక్కుడి తేజ మబల 115

ఉ. మాయలు పన్ని తేటలగు మాటలు మన్నెలు చేయు లంజియల్
2. ప్రా.నవ- కరో— సా.ప.
3. ప్రా.నవ— రుహా- ॰ప.

141. వ పద్యము తరువాత సా ప. యందు కొంత కాళీ విడిచి, "ఇచ్చటనుండి మావవల్లి రామకృష్ణకవిగారి పద్యములు" అని 7 పద్యములు 2 వచనములు వ్రాయఁబడియున్నవి ఇవి అనుబంధము(-1)లో ప్రత్యేకముగ ముద్రింపఁబడినవి. ఇవి వ్రా.ప్ర. యందులేవు.

142. వ పద్యము 119వ వచనము తరువాత 2వ పద్యముగా తాళపత్ర ప్రతి యందును గలదు. కథా సందర్భము ననుసరించి యది యిచ్చటికి తేఁబడినది.

4. ప్రా.పూర. నవ -సదకర-తా.వ్రా.ప్ర. 5. ప్రా.నవ-శిత-తా.వ్రా.ప్ర.
6. ప్రా. పూర.

సీ. ప్రస్ఫురత్కబరికాభరపత త్ప్రసవంబు
భాలస్థలీనటద్భ్రమరకంబు
తాటంకయుగధాళధళ్యస్ఫురద్గండ
మరుణితాయతలోచనాంచలంబు
పృథులవక్షోజ కంపిత తారహారంబు
స్వేదాంబుకణగణాశ్రితముఖంబు
శింజానజఘనకాంచీకింకిణీకంబు
పదనూపురారావబంధురంబు

తే.గీ. సరస(నూ)[1]తనఖేలనా జనితభూరి
కంకణోద్ధార ఝణఝణత్కార మగుచు
విభునియుల్లంబు సుఖవార్ధివీచిఁ దేల్చె
విద్రుమాధర పుంస్త్రీయావిభ్రమంబు॥ 143

వ. (ఇట్లు)[2] కొండొక కాలంబు గడచుచుండె[3] 144

చ. మితహితసత్యభాషణ యమేయకృపాపరిపాకప్రాస్త పం
డిత వరవర్ణినీవిమలనేత్రచకోరమనోజ్ఞచంద్రికా
యితముఖకాంతి వైరిధరణీశ్వరమానసధూమకేతు సం
మితకదనైకవిక్రమ సమృద్ధరమానిలయైకభావనా॥ 145

క. దర్పితరిపుగజసింహా
తర్పితయాచకహేళితదశారంహా
దర్పకజనకపదాబ్జయు
గార్పితహృదయావధాన యమదళితాంహా. 146

143 వ, పద్యము 119వ, వచనము తరువాత 3వ పద్యముగా తాళపత్రప్రతి యందును గలదు కథా సందర్భము ననుసరించి యది యిచ్చుటకి తేబడినది

144 వ, వచనమునుండి యాశ్వాసాంత పద్యగద్యములు వ్రా.ప్ర. యందును గలవు. ఇవి నారనసూరనవిగనే గ్రహింపఁబడినవి.

1 ప్రా. పూరణము 2. ప్రా పూరణము.

3. ప్రా.సవ— గడపుచుండ— వా.ప్ర; సా.వ,

మాలిని. మదననిభశుభాంగా మానినీచిత్తసంగా
విదళితరిపుచక్రా విక్రమాంబోధినక్రా
హృదయనిహితపద్మాధీశదివ్యాంఘ్రిపద్మా
విదితసుగుణపూర్ణా విశ్రుతౌదార్యకర్ణా 147

గద్యము

ఇది శ్రీసుదింద్రేశ్వర ప్రసాదలబ్ధ కవితాసార నారనామాత్య పుత్ర
సూరయ నామధేయప్రణీతంబైన యుదయనోదయంబున
సర్వంబును బంచమాశ్వాసము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

అ ను బం ధ ము లు

అనుబంధము – 1

[illegible] ([illegible] - పుట 227 అధస్సూచిక)

ఉదయనోదయము – పంచమాశ్వాసము

("[illegible]" [illegible] వ్రాత ప్రతియందు [illegible] 'ఉదయనోదయము' ముద్రిత ప్రతిలో [illegible])

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] విభుఁడున్.

క. [illegible]
[illegible]..........
[illegible]
[illegible] వెంటన్.

ఆ. వె. ప్రణయ[illegible] కనుదాప
[illegible]
[illegible]([illegible])[1] [illegible]
[illegible]

చ. తను పరుడేర లోపడంచుఁ ఉల్పులు సూసికొనంగ నంగ జా
గమునుబరఁ బాదె యూర నెలిగల్గిన చక్కటి దక్కొ నంచు మీ
గనియును వాడు రండు నెలిఁ గంజముఖుం డరుదెంచె చూడుఁడీ
భ్రమరములార నా నురిసె పద్మవనంబుల వాతపోతముల్.

---

1. ప్రా. వ్రాత.

వ. అంత.

క. లేఁతలగు మొగములుం బలు
వాఁతల నెఱియొక్కు కెంపువాతెఱ లలరం బై
పూఁతలు సొగియుచు సోలుచు
సూఁతలుపడు కన్నుఁగవలు మోఁపులు దెలుపన్.

సీ. ఇనుఁ బొడసూచి పద్మిను లెల్ల నెరుచో
నేలొకో యిది యొంటు సోలె నాడు
చక్రవాకవిలెల్లఁ జిల్లాడ రవిరశ్మి
నేలొకో మెప్పూఁల నెడసె నదియు
తనుగాలి సోలయుంగఁ దక్కిన లతలెల్ల
నేలొకో యాశల యూఁ
బులుగులెల్లయు నింటు నెలుఁగుటు
నేలొకో యాపక్షి యొలుఁగు దక్కెఁ

తే. జెలఁగి పులినమ్ములెల్ల రంజిల్లుచుండ[1]
గాలి కీనెమ్మిపురియేల కలఁకనాఱె
ననుచు నన్యాపదేశంబు లాడు చెలులు
కాంతఁ దోడ్తెంచి రయ్యెన నంతిపురికి.

వ. ఇట్లనవారితమదనసుఖలీలానరసులై యొండొరు లేఁబాయక

క. క్రీడాచలముంపై నడ
యాడుచుఁ దనికొలన నోలలాడుచు జూడం
బాడుచు నింపుగ వీణలఁ
బాడుచు గాఢానురాగబద్ధాత్మకులై.

1. రమణ పులినమ్ము లెల్ల పేరణము సూప — పాఠాంతరము.

అనుబంధము - 2

'ఉదయనోదయము' పద్యాది సూచిక

* అను గుర్తు గలవి వచనములు

అనుబంధము - 3

ఉదయనోదయము

ఛందస్సూచి

క్రమ సంఖ్య	పద్యము వచనము	ఆశ్వాసము ప్రథమ	ద్వితీయ	తృతీయ	చతుర్థ	పంచమ	మొత్తము సంఖ్య
1	2	3	4	5	6	7	8
1.	ఉత్పలమాల	30	76	22	32	25	185
2.	చంపకమాల	18	35	11	18	16	98
3	మత్తేభవిక్రీడితము	15	45	10	15	11	96
4	శార్దూలవిక్రీడితము	9	8	5	7	3	32
5	కందము	41	60	24	55	26	206
6	సీసము	51	52	19	13	28	163
7	తేటగీతి	7	22	2	18	10	59
8	ఆటవెలది	—	9	2	8	6	25
9	స్రగ్విణి	1	1	—	—	—	2
10.	సుగంధి	1	—	—	—	—	1
11	మానిని	—	—	1	—	—	1
12.	పంచచామరము	—	—	1	1	—	2
13	మాలిని	—	—	—	—	1	1
14.	వచనములు	30	46	27	22	21	146
		203	354	124	189	147	1017

అనుబంధము - 4

నారన సూరన కృత

వనమాలి విలాసము

(ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయమందలి ప్రతికి సంక్షిప్త ప్రతి)

ముందుమాట

ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయమున 'వనమాలి విలాసము' యొక్క అసమగ్రమగు వ్రాతప్రతి యొకటి కలదు (సంఖ్య 158/20) ఇందలి తొలి పుటలో "శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారి తాటియాకు ప్రతినిం జూచి పరిషద్భాండాగారమునకై వ్రాయఁబడినది" అని అప్పటి పరిషత్పండితులగు శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారి సంతకనుతోఁగూడిన వివరణము కలదు 'ఉదయనోదయము' వలెనే 'వనమాలి విలాసము' కూడ శ్రీ మానవల్లి వారి ప్రతి యాధారముగనే పరిషదుపయోగార్థము ఎత్తివ్రాయఁబడినట్లు స్పష్టము.

ఈ ప్రతియందు గద్య పద్యములు మొత్తము 446 కలవు ప్రథమాశ్వాసమున అవతారికా కథాప్రారంభములకు సంబంధించిన గ్రంథభాగము లేదు ఇందు భీష్మక నృపాలుఁడు తనకొమార్తయగు రుక్మిణికి స్వయంవరము చాటించె ననియు, రుక్మిణి వాసుదేవునిపై మాత్రమే వలపు నిలిపియున్న దనియు ఏకాంతముగ నొక్క తన్వంగి వాసుదేవునకు శుభవార్త నివేదించుము వసుదేవుఁడు రుక్మిణిపై వలవంతగొని వేగుచుండ ఆ వేడిమి చల్లార్చుటకై నారదుఁడు విచ్చేయును ఇది ప్రథమాశ్వాస మందలి కథా భాగము.

కృష్ణునకు రుక్మిణిమీఁది వలవంత వేడిమి యట్లే యుండఁగా దానిని చల్లార్చుటకు బదులు నారదుఁడు వేఱొక క్రొత్తవేడిమి దరికొల్పెను. అది మిత్రవింద మీఁది వలపు. అవంతిదేశ ప్రభువగు విందుని చెల్లెలు మిత్రవింద ఆమెయు కృష్ణుని మీఁదనే మనసు నిల్పియున్నది. దుర్యోధన మిత్రుఁడగు విందుఁడు అందుకు ప్రతికూలుఁడై అనేకరాజుల చిత్రపటములు వ్రాయించి వారిలో నెవ్వరినేని వరింపుమని కోరఁగా నామె వడవడ వణఁకి పోవును. నారదు నుపదేశానుసారము కృష్ణుఁడు మిత్రవింద యొద్దకు మందారమాలికయను సర్మసఖిని పంపును. వలపు రాయబారము ముగించుకొని వచ్చి, యామె మిత్రవింద కృష్ణునిపై నెంత విరాళిగొని యున్నదో వివరించి, తత్స్వయంవరము జరుగుచున్న వార్తయు నివేదించును — ఇది ద్వితీయ తృతీయ చతుర్థాశ్వాసము లందలి కథాభాగము. చతుర్థాశ్వాసము అసమగ్రము.

కావ్యనామము 'వనమాలి విలాసము' కనుక రుక్మిణీ మిత్రవిందల వృత్తాంతములే కాక తక్కిన నాయికల వృత్తాంతములు కూడ పంచమాద్యాశ్వాసములలో నుండునేమో! విజయవిలాసాదులగు గ్రంథనామములు వనమాలివిలాసము వంటివే.

'వనమాలి విలాస' మందలి కథా రచనాది కవితా విశేషములు కొంతవఱకైన రుచిచూపుటకై పరిష్కృతప్రతియందలి 446 పద్యగద్యములను 160 పద్యగద్యములుగా నడనడ సంక్షిప్త పఱిచి యందు అనుబంధముగా చేర్చుట జరిగినది ఆశ్వాసాద్యంత పద్య గద్యములు మాత్రము యథాతథముగా ముద్రింపఁబడినవి పద్య గద్యముల క్రమసంఖ్య పరిష్కృతప్రతి ననుసరించి కూర్పఁబడినది

పరిషత్కార్యాలయమందలి వనమాలివిలాసప్రతి ఉదయనోదయ ప్రతికి తీసికట్టుగా లేదు. ప్రక్షిప్త భాగములు, స్ఖాలిత్యములు అన్విత పద్యగద్యములే కాక, పాదములకు పాదములు, పంక్తులకు పంక్తులు పలుతావుల లుప్తములై యున్నవి ఉదయనోదయ పరిష్కరణ మెంత క్లిష్టమో యిదియు నంతే యయినను యథావకాశము, యథామతి పరిష్కరించి సంక్షిప్తప్రతిని సిద్ధము చేయుట జరిగినది

రచనా పద్ధతిని బట్టి చూడ 'వనమాలి విలాసము' 'ఉదయనోదయము' కంటె ముందే వ్రాయఁబడినదని స్పష్టమగును 'ఉదయనోదయము' వంటి పరిణతకావ్య రచనకు 'వనమాలి విలాసము' అభ్యాస రచన మనియు తోఁపకపోదు. కథాకథనమందును వర్ణన విశేషములందును దాని కనురూపములైన యంశము లనేకములు గలవు నారదుఁడు సహస్రానీకు నొద్దకు వచ్చి, మృగావతిని గూర్చి వర్ణించి చెప్పినట్లే కృష్ణునొద్దకు వచ్చి మిత్రవిందను గూర్చి వర్ణించి చెప్పును మృగావతికి చిత్రపటము లందలి రాకుమారులను నెచ్చెలి వర్ణించి చెప్పినట్లే మిత్రవిందకు స్వయంవర సందర్భమున దాది రాకుమారులను వర్ణించి చెప్పును. కథాసరిత్సాగరమందలి ఉదయనకథ మనసులో మెదలుచుండగా సూరన వనమాలి విలాస రచన చేసియుండు ననిపించును. విరహ వర్ణనలో సంకల్పసురతాది వర్ణనలు రెండు కావ్యములందును పరమ సాదృశ్యము వహించుచున్నవి సలక్షణమైన 'ఉదయనోదయ' ప్రబంధ రచనకు అభ్యాసరూప మైన కవితా రచన 'వనమాలి విలాసము'లో కొట్టవచ్చినట్లు కన్పట్టుచున్నది. కవి మానసిక పరిణామక్రమము తెలిసికొనుటకు రెండు రచనలను పరిశీలించుట యావశ్యకమగునని ఈ 'వనమాలి విలాస' సంక్షిప్తప్రతి అనుబంధములో చేర్పఁ

సూరన ఈ కృతిని కొండూరి అక్కయ దండనాథున కంకిత మిచ్చెనని ఆశ్వాసాద్యంతపద్యములవలన తెలియుచున్నది. ఇతఁడు ఎల్లమాంబకు పుత్రుఁడనియు ఐతమాంబకు భర్తయనియు, మీఁదుమిక్కిలి సోమయాజి యనియు తెలియు చున్నది.

ఈ అక్కయ దండనాథుని గూర్చిన చారిత్రక విశేషములు అన్వేషింపఁదగి యున్నవి.

'ఆంధ్రకవుల చరిత్రము'లో కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమ యొద్ద వనమాలి విలాసము యొక్క అసమగ్రప్రతి యొకటి కలదని వ్రాసియుండిరి మానవల్లి వారియొద్ద నున్న తాళపత్రప్రతి అదియో వేఱొకటియో తెలియదు పరిష్కృతప్రతి మానవల్లివారి తాళపత్రప్రతి ననుసరించి వ్రాయబడినదే ఇది అసమగ్ర మనుట స్పష్టము 'వనమాలి విలాసము' యొక్క సమగ్రప్రతి యెప్పటికైన లభించుచో సూరన కవితా విశేషములు ఇంకను కరతలామలకము కాఁగలవు సంశోధకులైన జిజ్ఞాసువులు అన్వేషింపవలసియున్నది

-ప్ర. సంపా.

వనమాలి విలాసము

ప్రథమాశ్వాసము

వ. ఇట్లు సకల జగన్మోహన మదురిమాన రూపంబునకుం బెట్టని తొడవు
వడువునం గడునలరు నెలజవ్వనంబు క్రొత్త చిగురొత్తం జిత్తభవు
నకుం బ్రబవంబున ముల్లసిల్ల [నిజతనూజకు యౌవనోద][1] యం
బగుట విచారించి తగిన వరు వరింపనేరక భీష్మకమహీనాయకుం
డాగమి వసంతాగమనంబునం జతురంత దిగంతర ధరాకాంతకుమార
వర్గంబున స్వయంవరము సాటింపంగలవాఁడయి ని[జ నగరంబునం][2]
గల్యాణమంటపంబునుం దమంగంబులు[3] నాయితంబు సేయ నియో
గించినం దదధికారు లధికారంభంబుల జిగి మిగులు మగధ వధూ
తిలకల నునుందొడల బిగి నగు పగడంపు [డంబు మిగులు బంగరు
టనంటి కంబంబు][4] ల నిగిడించు వారును నంధ్ర పురంధ్రీమణుల
నిబ్బరంపు గుబ్బల బిబ్బోకంబు జబ్బన జారగాఁగొని గబ్బితనంబు
నుబ్బి నిబ్బరంపు బసిమి మెఱయఁ బసిండి కుండలు నిలుపువారు
[నుం గర్ణాట కుటిలాలకల][5] చిఱునెరుల మేలుతో మేలంబాడు
నీలాలశోభనంబులు (?) నిర్మించు వారునునై పురంబు సంభ్రమ
మయంబును సంతోష మయంబును నై యుండునని చెప్పి
వెండియుం బుండరీకాక్షునకుఁ జెవుల పం[డువుగ నొక్క శుభ
వర్తమానం][6] బు విన్నవించు తలంపున మొగంబున కడ్డంబుగాఁ
గరపుటం బిడి కర్ణసమీపంబు[1] ప్రాపించిన. 1

సీ. తొడిమప ట్టొకయింత మడఁచి పట్టిన తమ్మి
గతి మొగ మడ్డముగా నొనర్చి
క్షితి [క్రామశాఖి వంగి ఫలాళి][7] నందించు
నట్లుగా నూర్ధ్వకాయంబు వంచి

1, 2 — ప్రా. పూరణము. 3. ప్రా.నవ— దమకంబులు సా.ప.
4 నుండి 7 వరకు — ప్రా. పూరణము.

పుడమికిం గెందమ్మి పూజ సేసినభంగి
లీలమై నొకకేల నేల నూఁది
తనివిగా వార్తామృతసుఁ గ్రోలఁ బెట్టిన
పుడిసిలి క్రియఁ గర్ణపుటము నిచ్చి

తే.గీ. శంకలో స[న్నిధిని సఖీజనముఁ][1] బతియుఁ
జూచి యొండొరు మొగములు సూచికొనఁగ,
నభినవంబైన బావోదయంబు సెప్ప
నాదరంబున సిరివరుం డాలకించె 2

తే. అవ్విధంబున[2] నవధానమై మురారి
చిత్తగించుట యెఱిఁగి [యోజించి కదియ
వచ్చి][3] తన్వంగి[4] తానేక బంగి బణితి
విస్తరంబుగ నిట్లని విన్నవించె. 3

ఉ. కుండిన పట్టణంబునను ఘో యనఁగా నొక వర్త చెవులకుం(?)
బండువు సేయ వింటిమి తపస్విని రుక్మిణి వాసుదేవు [సిం
బెండిలియాడఁగా][5] ననిఁ బ్రేమ భరంబున పుష్పబాణుఁ డొ
క్కండు నెఱుంగఁ గంకణము గట్టిన దంచు పచింప నెల్లెడన్. 4

క. విని కర్ణోత్సవమును
గని నయనోత్సవము సేయఁగా భీష్మకు కొ
ల్వున రా [జు లెల్ల విడి][6] యుచు
మునుకొని పురిఁ గొన్ని దివసములు నిలుసంగన్ 5

మ. బహుదేశంబులనుండి వచ్చు మగధుల్ పార్శ్వసంగంబులన్
మహనీయంబుగఁ జెప్ప నీదు యశమున్ మాధుర్యమున్ ధైర్యమున్
మహి[మంబుం జె][7] వి దేలఁ బెట్టి[8] వినుచుం దాదాత్మ్యముం బొందుఁ బ్ర
త్యహమున్ రుక్మిణి భీష్మకాంకమున నెయ్యంబార నాసీనయై. 6

1. ప్రా పూరణము
2. ప్రా.నవ — ఇవ్విధంబున — సా.ప.
3 ప్రా పూరణము
4. ప్రా నవ — మద్వంగి — సా.వ
5,6,7. — ప్రా పూరణము
8. ప్రా.నవ — దెలంబెట్టి — సా.వ.

తే. పుండరీకాక్షు లోచనాంభోరుహములఁ
గోఁకె రాగంబ జాగర దోషమునను
సతత [సంఫుల్ల][1] హల్లకచ్ఛద గుళుచ్ఛ
గర్భదళకాంతి విభవ సంక్రాంతిఁబోలె. 8

క జలజాక్షుని [నేత్రంబులు][2]
గళదశ్రువిలోల పక్ష్మకములై పొలిచెం
గలకంఠి కడకు శ్రమమున
యెలమిం బోనంగ రెక్కలిడుకొనెడు[3] క్రియన్. 9

క పీతాంబరునికి మ్రాలికి
నాతెర వణఁకంగఁజొచ్చె వసజాతముఖిం
జేతోనిలయస్థిత నెలి
కే తెమ్మె [ని][4] సన్నచేసి యొఱఁగించు గతిన్. 10

తే పరవుపై బోరగిల రేలు ప్వాళించి
కరసరోజంబు లల్లార్చుఁ గైటభారి
వెల్లి గొనివచ్చు విరహాబ్ధి నెడల నీఁట
నొయ్యన్[5] నభ్యాస మొనరింపు చున్నయట్లు. 11

మ వళదభ్యంతర వృత్తి వారిజముఖీ వక్షోజ సంఘట్టనం
బలె వక్షఃఫలకంబు మాటికిఁ జలింపం[6] జొచ్చె దైత్యారికిన్
గళదశ్రు ప్రసరంబు తద్వ్యథాపణ సాంగత్యంబు పాటించి శ
య్యలపైఁ దన్మహిళాగుణేక్షణము [డా][7]యంబోవు చందంబునన్. 12

తే. ఆ కులాలక మాకంసితాధరంబు
నిస్సరద్బాష్ప [నిష్పంద][8] నేత్రపద్మ
మగుచు సంకల్ప సురతకృత్యముల జరగె
యుదు నృపాలున కయ్యిందువదనతోడ. 24

1, 2 ప్రా పూరణము
3. ప్రా.సవ. రెక్కలిడుకొని క్రియన్—సా.ప
4. ప్రా. పూరణము
5. ప్రా సవ – నెయ్యః – సా.వ.
6. ప్రా.సవ. — జెలిపం — సా
7. ప్రా. పూరణము.
8. ప్రా. పూరణము.

ఉ. అంత గభస్తిమంతుఁ డపరాంబుధి నీరములోనఁ గ్రుంకి దై
త్యాంత [కు మేన నయ్యెడ][1] మహాగరిమం గయికొన్న[2] తాప మం
తంత కసహ్యమై నిగుడ నంబరవీథుల నిల్వనోడి తా
పెంత కృదాప్లనార్ధము రయంబున నీరము చొచ్చు కైవడిన్. 31

తే. మోహ సందీపనార్థమై మురవిరోధి
యెడమఁ గుడియుసు నందంద యేసి యలఁత
నొంది యెడలించు మరుని నిట్టూర్పు లొక్క
యనఁగ నల్లన వీచె మందానిలములు 38

తే [సరిద]ధిప[3] దత్త మౌక్తికాంజలి కరణము
లోలిఁ జేయించె యదుభర్త కుబుసుపోక
అబ్ధివీచి నటీకోటి యాటచూపు
నట్టు వలునాఁగ విధుకిరణములు వొలిచె 39

మ. కలకంఠీ కలకంఠముల్ కలకుహూకారధ్వనుల్ నీనులం
బలువమాఱుం జిలికింపఁగా వనలతాప్రాంతంబులం డాయుచున్
లలి మాకంద [మృణాల][4]నాళములు కేలంబట్టుచు స్వచ్ఛి తాం
గలి పూమై మరు వూడ్చి చొచ్చె హరి రాకాకౌముదీ సహ్నలన్. 47

ఉ. ఆతటి మింటనుండి డిగి యంబురుహాసనసూతి నారదుం
డాతత పాండురాంగరుచి (రాంశు సు)[5]ధారసధార దేవకీ
జాత తనూమనోభవ కృశానువు నార్పఁగ వచ్చె ఖేచర
వ్రాతము మోడ్పుఁజేతులు శిరంబులఁజేర్చుచుఁ ద్రోవ
యాయగన్ 48

శా. రామారామవసంత సంతత [యశోరా][6]జ ద్దిశాభోగ[7] భో
గామర్త్య వ్రజరాజ రాజధర రక్షాధార ధారాపురీ
స్వామి స్పర్ధ్యశమాన మానవ సమాజ స్వీక్రియాదక్ష! ద
క్షామిత్రస్మృతిలోల! (లోలవ)[8]య నాత్మాంభోజ పుష్పంధయా !49

1 ప్రా పూరణము   2 ప్రా సవ— మహాగరిమనైకొన్న—సా వ.
3. ప్రా పూర, సవ. — (ధత) — సా.వ.   4 నుండి 6 వరకు — ప్రా.పూర
7. ప్రా.సవ. — బుద్ధిశాభోగ — సా.వ.   8. ప్రా. పూర.

క. కరుణా మకరందాలం
కరణాంతఃకరణ కమల కైరవమిత్రా
భరణస్మరణ పరాయణ
హరివైభవగణ్య కొండు రక్కవరేణ్యా. 50

సుగంధి. ఎల్లమాంబికా కుమార హేమశైలధీర సం
ఫుల్ల వైభవత్కుబేర మానహార విద్వదా
పల్లతావలికుఠార పల్లవాధరా మనో
హల్లకాస్త్రరూప కొండు రక్కదండనాయకా. 51

గద్యము

ఇది శ్రీమదింద్రేశ్వర నరప్రసాదలబ్ధ కవితాసార
నారనామాత్యకుమార సూరిజనవిధేయ
సూరయ నామధేయ ప్రణీతంబైన
వననూలి విలాసం బను మహాకావ్యంబు
నందు ప్రథమాశ్వాసము

వనమాలి విలాసము

ద్వితీయాశ్వాసము

క. శ్రీరజనీకరధర ఎరు[1]
నారిజ పుష్పంధయా భవన్మనస
ర్వార విటీర సుధారస
హార యశస్సాంద్ర కొండూరప్పాసహాంద్రా 1

వ. అవధరింపు మిట్లరుగుదెంచు ద్వారదుం గని డెందం బమం
దానందంబునఁ గందళింప [1]గనిందుం దుల్లసిత హాసవిలాసభాసురం
బగు ముఖవిలాసంబులో నెటులేఁగి ప్రసుదాశునారిపూరంబున
గండంబులు గడుగుచుఁ బ్రణామిల్లి కృతకరావలంబనుం
డగుచుఁ గొనివచ్చి యొక్క వొక్కంపు మణిమయాసనంబున నాసీనుం
గావించె...... 2

గీ. అపుడు నయమున కోవిదుండైన శౌరి
వినయమున సేమ మడిగిన వేల్పుఁదపసి
ధవళతరదంతరుచి ధావళ్యముగ ని
జాంగరుచిఁ బ్రోదిసేయ పిల్లనియె హరికి. 9

క. అనపాయి దివ్యకరుణా
జనకం బగు మాడ్కి నీవు శాసింప జగం
బున నేమి గొఱంత శుభములు
వనజేక్షణ కుశల మున్నవార మనిశమున్. 10

గీ. భువనములు (సూచు)[2] నేడుకఁ బూని యేను
ధరఁ జరించుచు నొక యద్భుతంబుఁ గంటి
నహహా యది నీకు నెఱిఁగింతు నను తలఁపున
నలినలోచన నేఁ డిందు నాడురాక. 11

1. ప్రా.నవ — వద — సా వ. 2. ప్రా.పూరణము.

సీ. వినుము జనార్దన (మున్ను వి)[1]న్నాఁడ వీవును
వసుధ నొప్పారు నవంతిదేశ
మబ్భూమి కధినాథుఁడై యుండు ససింధు
నగ్రజన్ముఁడు విందుఁ డధికబలుఁడు
సమరసమ్ముఖ జయశాలి యనువిందనాను
విందుల వెను[2]బుట్టె విపులభాను
కౌస్తుభంబులతోడఁ గలుగు పుట్టినయట్లు
వెలఁది యొక్కతె పూర్ణవిధుముఖాస్య

ఆ. యా లతాంగి వారిచె సంతఃపురంబులోఁ
గురులు నొసలిమీఁద గునిసి [యాడఁ][3]
బైనటించు[4] తేఁటి పదుపతో నందనా
వనిఁ దనర్చు కల్పవల్లి వోలె. 12

ఉ. అంతట నొక్కనాఁడు [దను][5]జాంతక సింధుఁడు కూర్మిసోదరిం
గంతు కృపాణవల్లరికి గాదిలిచుట్టము నైన కన్య న
త్యంత వయోభరాలస నిజాంఘ్రిసరోరుహ దర్శనాగతం
గాంత నితాంతకాం [తిఁ బొడ][6]గాంచి ముదంబునఁ బొంగె
నెంతయున్[7]. 15

ఆ. ఆ లతాంగిఁ దన్వి హేలాసమంచిత
ననుపమాన యౌవనాభిరామ
నే నృపాలసుతున కిత్తునొక్కొ యని
యుల్లమునఁ దలంచి యొక్కనాఁడు. 16

క. సురుచిర మణిఫలకంబున
ధరణింగల రాజసుతులఁ దరుణవయో సం
భరితులఁ గులసంజాతుల
నిరుపమమతి వ్రాసిచూపె నిజసోదరికిన్. 17

1. ప్రా పూరణము 2. ప్రా సవ — విందులకును -- సా.ప.
3. ప్రా పూరణము 4 ప్రా సవ — నైనటించు సా.ప.
5. 6. ప్రా.పూర. 7. ప్రా సవ— గాంచె మనంబునఁబొంగె నింతయున్—సా.ప.

ఉ. చూపిన సయ్యవంతిస్సపసూతి సురాసురకిన్నరావలిన్
భూపకుమారపర్యుల నపూర్వసయోగుణ రూపధన్యులం
జూపుం తెపుంం గొసరఁ జూచి యొకానొకనిన్ నిజోల్లస
ద్రూప విరాసిలబ్ధి కసురూపముగాఁ గొనదయ్యె నాత్మలోన్. 18

ఆ. అన్యథూాటి నాఁటి కంతఃపురంబు
కనిచిపనిచి సుఖియు నా నృపాల
పరుఁడు వ్రాసె జంధపలయుతానవిలోన
గలుగు నృపులఁ జిత్రఫలకమునను. 21

క. విందుం దా షంకం బర
విందానన య్యైన మిత్రవిందకుఁ జూపన్
డెందమున నా నృపాలక
నందనులను మెచ్చదయ్యె నందకుమారా 22

క. కర్ణాకర్ణనములఁ జ[తు
ర][1]ర్ణోనిధి మధ్యభూతలాధిపు రెల్లం
దూర్ణమె యిన్వార్త న్వసి
పూర్ణంబుగఁ జేసి రుల్లముల సిబ్బెతలన్. 24

సీ. అంతట నొక్కనాఁ డరవిందహితుఁ డబ్ధి
పూరంబు [నం బడఁబో][2]వు చుండ
బ్రహ్మండ మధ్యంబు బయలింత లేకుండఁ
బమ్మి చీకటి కారుకమ్మి నిండఁ
దమము నోలకుఁ ద్రోచి తలచూపి హిమరోచి
పూర్ణచంద్రిక నిట్టవోడిచి కాయ
వలపలి దెసనుంచి వచ్చి [చెం (గలునలు)][3]
కమ్మనెత్తావులఁ గ్రుమ్మరింప

1 ప్రా.పూరణము 2. ప్రా.పూరణము
3. ప్రా.నవ.పూరణము [లెం ....] పా.ప.

ఆ. సఖులు గొలువఁ[1] గేలిసౌధ మధ్యంబున
పఱఁతి మృదులశయ్యఁ బవ్వళించి
యిష్టకథల దగిలి హేలావినోదంబు
జరుపుచున్నయట్టి సమయమునను 25

క. వే[లి చెలియ యో][2]ర్తు ప్రసం
గోచితమై పెద్దచేసి యుగ్మలిప్రేమన్
నీ చరితంబులు చెప్పెను
వాచా ప్రాచుర్యచర్య వైఖరి మెఱయన్. 26

ఆ అదియు సందుగాఁగ యదురాజనందన
విషమశరుఁడు పువ్వువిల్లుఁ గేలఁ
బట్టి యా లతాంగిఁ బరవశఁ గావించె
నహహ కుసుమసమయ మలినిఁ బోలె. 30

సీ. దర్శించు చూడ్కులఁ దనివి నొక్కపొద్దుఁ
జెలులు వ్రాసిన భవచ్చిత్రకములు
పాడు వీణియఁ గేలఁ బలికించి భ[వదీయ
కృతులు][3] చెక్కులఁ బులకించుకొనుచు
విలిఖించు కొనగోర విషమసాయకలేఖ
నీ పేర నవపద్మినీదళములు
పట్టునెత్తమ్మి చే నిట్టూర్పుల నలంచు
నతను బాణం బన్న యలుకఁ[4] బోలె

ఆ. [(కువల)యా][5]క్షి రేలు కోర్కితోఁ బెడఁబాయు
నిదుర కొఱకుఁ బగలు నీరజాక్షి
చెలువ చెక్కులందుఁ జేర్చుఁ బాండిమరేఖ
ముఖవినిర్జితేందుమూర్తిఁ బోలి. 32

1. ప్రా సవ — సఖుల గొలువు — సా.ప.
2. ప్రా పూరణము.
3 ప్రా పూరణము
4. ప్రా.సవ — యెలుక, సా.ప..
5. ప్రా. పూరణము. స.వ రాక్షి సా.ప

ఉ. ఏమని చెప్ప[దున్ యదుకు][1]లేశ్వర తత్తనుతాపగౌరవం
బా మృగరాజమధ్య తనుయష్టి నలందిన చందనంబు లీ
లా మృగనాభి లేపన విలాసము గైకొన హార మౌక్తిక
స్తోమ మురోజపాలిపయిఁ దూకొనె నీలమణి [ద్యుతిం గొనన్][2]. 33

గీ. చెప్పఁ జిత్రంబు వినుము రాజీవనయన
సుదతి తనుతాపమున వ్రేళ్ల మురుకు మనిన
నులికిపడ సారె నుష్ణ నూఁదుకొనుచు
సఖు లలందు[దు][3] రతివ మైఁ జందనంబు. 34

చ. వెనుఁబడ దించుకైన వెనువెంటనె వచ్చు జగంబు నిందకున్
వినదు సఖీజనంబు పదివేల విధంబుల బుద్ధిచెప్పినన్
వనరుహనేత్రి నీకడకు వచ్చు తలంపులె చేయుచుండు నె
మ్మనమున రేలునుం బగలు మాధవ నీపయిఁ బ్రేమ యెట్టిదో. 37

క. స్ఫురితాధర మాకంపిత
కర ముద్గతబాష్ప ముదితఘర్మ ముదంచత్
పరిధానంబై మానస
సురతశతం బరిగె రాజసూతికి నీతోన్. (39)

గీ. గోరు చోఁకని[4] పరిరంభకోటితోడ
పల్లు చోఁ కని[5] చుంబనప్రతతితోడ
నాథుచోఁ కని సంభాషణములతోడ
రమణి యోలాడె మానసరతి పయోధి. (40

మ కలకంఠీ మృదుకంఠరావముల [కా][6]కంపించు భృంగాంగనా
కలగానంబుల కుమ్మలించు నవమాకందీలతాపుంజ వీ
థులకుం బోవఁగ నోడుఁ జూడ [భయ][7]మందుం బూర్ణిమాచంద్రునిన్
జలతాతేక్షణ యవ్విలాసిని మనోజాతాగ్ని సంతప యె 41

1, 2, 3. ప్రా.పూరణము. 4,5 ప్రా నవ— బోకని— పా.వ.
6, 7. ప్రా పూరణము

ఉ. [అప్పు][1]డు తోడనాడు చెలులందఱు నాత్మలఁ బలఁ గుందుచుం
'జొప్పలి శారదార్కరుచి సోఁకున గ్రుస్సిన యేరుఁ బోని యా
కప్పురగంధిఁ జూచి గజగామిని వందము నేఁడు రాజుతోఁ
జె[(ప్ప)దమంచుఁ (బూని)][2] సరసీరుహనాభ
ఎసంప్రమంబునన్. 43

వ. ఒండొరులం గడవం బరతెంచి తద్వృత్తాంతం బంతయు నమ్మహీ
కాంతునకుం జెప్పిన నతండును సమ్మతకాఁజేసి చిత్తంబు [భవదా
యత్తం][3] బగుట యెఱింగి కురురాజావలని నెయ్యంబునం జేసి
యుల్లంబునఁ జిడుముడి పడుచుఁ జెల్లెలికడ కేతెంచి సుందరంబగు
మందిరారామసీమంబున మాధవీలతామంటపంబున విరహవేదనా
దూయమాన యగుచు విన్ననై యున్న కృశోదరిం జూచి
నాసాగ్రంబున తర్జనిని మోపి యలంతినవ్వుతోఁ దలయూపుచు
నిట్లనియె. 44

శా. హాహా చూడవొ యేమి చిత్రఫలకం(?) బాటించి నే వ్రాయు ధా
త్రీపాలా [గ్రణులన్ మ][4]హామహుల సందీప్తప్రతాపాఢ్యులం
జాపల్యంబున వారి డించి మగధక్ష్మాభర్త కై పార్థులోఁ
గావున్నట్టి మురారియే ఘనుఁడు గాఁగాఁ గోరితే యాత్మలోన్. 45

గీ. అబల నాబుద్ధిఁ జేసి యయ్యదునృపాలు
మీఁద నొల్లమి వాటించి మేటి నృపతిఁ
గోరు మొక్కనిఁ గలకంఠి కోరునమ్మ
యవని నెలపూవి యుండఁగ నన్యశాఖి. 47

క. అలి పలుకు నన్న వాక్యము
వినివినముగఁ జేసి దాని వెడలఁగ నొత్తెన్
వనజాక్షి మనసులోపల
వనధి పయోవీచి క్షుద్రవస్తువుఁ బోలెన్. 48

---

1. ప్రా.పూరణము
2. ప్రా.పూరణము — సవరణము — జె -హమంచు —ప్రా.వ
3, 4. — ప్రా.పూరణము.

ఆ నయశాలి విందుఁడు ప్రియానుజ భావ మెఱుంగఁ గోరువాఁ
డై నలినాయతేక్షణ సభాసదనంబున కేఁగుదెంచి నా
నా నరపాలనందనుల నవ్యనయోగుణరూప ధన్యులం
దే నియమించెఁ గాలరుల దిక్కుల కన్నిటికి న్ముదంబునన్. 49

గీ. అట్లు ప్రతికూలుఁడై యున్న యన్నఁ దలఁచి
నెరయ దూరంబు నందున్న నిన్నుఁ దలఁచి
యధికవాతూలహతిఁ గంప మడరు నట్టి
కదలియును బోలె కలకంఠి కడు వణంకు. 50

ఉ. కావున నోమురాంతక యఖండదయావిభవం బెలర్ప రా
జీవదళాక్షి నయ్యబల శీఘ్రము యుద్వహ [నమ్ము][1]గమ్మ క్రో
ధావిలవైరిలోక మకరాలయముం బటుబాహు మందర
గ్రావముచే మదించి కుతుకంబున రెండవలక్ష్మి కైవడిన్ 51

మత్తకోకిల. వారిజేక్షణ పంపుమా వరవర్ణినిం బరిచారి మం
దారమాలిక నర్మవేదిని యవ్విలాసిని పాలికిన్
నీరజానన [నీరదావృతి నింగి][2] నేరి కదృశ్యయై
బోరునం జనివచ్చుఁ గ్రమ్మఱఁ బూని నీకడ కర్థిమైన్. 56

ఉ. ఇప్పుడు వార్ధివేష్టిత మహింగల రాజులు వచ్చియున్న నా
రిప్పుడు సాఁగుచున్న యది యుంపెసలారఁ[గ నీ][3] స్వయంవరం
బిప్పుడ వచ్చి శౌరి నిను నంబరవీథులఁ గొంచు నేఁగు నం
చిప్పువుఁ బోఁడి యక్కువలయేక్షణతో నెఱిఁగించు టొప్పగున్. 57

క. అని చెప్పి మునివరేణ్యుఁడు
వినువీధిని శారదాభ్రవిభ్రమ [లీలన్
జన ని][4]ంతి కడకు ఖగ వా
హనుఁడును మందారమాలికాంగనఁ బనిచెన్. 58

1. ప్రా. పూరణము
2, 3, 4 ప్రా.పూరణము.

మ. అదియున్ మోదమెలర్ప నారదుని మాహాత్మ్యంబునం జేసి తో
యదమార్గ[1] [ంబునఁ బోటి యప్పుడ నదృశ్యంబయ్యె]
దైత్యారియుం
దదనుప్రేషిత దృష్టిలో నిలిచె విందక్షోణి బృత్కందరీ
సదుదంత ప్రశాంతిదాస్యపరసాస్వాదానుమోదార్ద్రయై. 59

క. మందార మాలికయుఁ దా[2]
విందానుజ నూరసించి వేవేగ శతా
నందసుతు మహిమ మరలి ము
కుందుని సన్నిధికి వచ్చు కుతుక మెలర్పన్. 60

శా. దేవా దేవరయాజ్ఞ మౌళిఁగొని సందేశాక్షరశ్రేణి చే
తోవీధి న్నెలకొల్పి యేను మునిరాడ్దుర్వార వాక్శక్తిచే
నీవీ డప్పుడు నిర్గమించి చదలన్ హేలాగతి న్బోవుచో
దేవేంద్రాది సమస్తదేవతలమున్ దృష్టింపరాకుండితిన్. 63

గీ. గగనతలం చుంబి సౌధశృంగములు గడచి
కనకతోరణ శృంగాటకములు దాఁటి
కరసముద్ధృత ఖడ్గసంకలిత సుభట
రక్షితం బైన నృపమందిరంబుఁ గంటి. 113

మ. నివసత్పుష్పకదంబ మైన మరుతూణీరంబునం బోలె న
య్యవరోధం బలరారు నే సతులచే నారాజ బింబాస్యలం
జివురుంబోఁడుల నీలకుంతలల రాజీవాక్షులన్ హావ భా
వ విలాసైక నిరూఢలం దనివివోవం జూచితిం జూడ్కికిన్. 123

ఉ. ఆ సరసీరుహాక్షులు ప్రియంబునఁ జుట్టును జేరి కొల్వ ను
ల్లాస మెలర్పనున్న శుభలక్షణలక్షిత మిత్రవింద న
బ్జాసన సృష్టికిన్ మొదలి యచ్చును బోనియనంగవైభవన్
భాసురరూపయౌవనవిభాసితఁ గంటి రమేశ యంత టికిన్. 127

1. ప్రా.పూరణము సవరణము . రి వాలంకించె — సా.వ.
2. ప్రాసవ. — మాలికెయును. సా.ప.

చ. నిరుపమ రామణీయక జనిస్థల మైన తదంగనా జనా
బిరణముఁ జూచు నాక్షణము భావము నీపయిఁ దోఁచెఁ దన్మనో
హరుఁడవుగాఁగ నీవ తగు దంబుజలోచన చందనావళీ
పరిచిత కర్ణమే యితర పర్వతముల్ మలయంబు దక్కఁగన్. 129

శా. పక్షబ్రహ్మ విపక్ష చామర మరుద్దంతావళేంద్ర క్షమా
ధ్యక్ష క్షీరపయోధి కుందరజతాహార్యామరక్ష్మాజ హ
ర్యక్ష క్ష్మామ సరస్వతీ హిమమహీధ్ర స్వర్ధునీ మల్లికా
గోక్షీరాబ్జవలక్ష కీర్తివిభవా కొండూరి యక్కాధ్వరీ. 130

క. వాచాగోచర నయ విబు
ధాచార్య మృగేంద్ర శౌర్య హరి దిభకుల సం
కోచన పటహోద్భట రవ
యాచకమందార కొండురక్కమహీంద్రా. 131

స్రగ్విణి. ప్రాతరాదిత్యరూప ప్రతాపోదయా
భూతి లక్ష్మీపరా భూతగర్వాచ్యుతా
పీతమూంబాధవా అబ్జగర్భాన్వయా
ఖ్యాతకొండూరి యక్కప్రభుగ్రామణీ. 132

గద్యము

ఇది శ్రీమదింద్రేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసార
నారనామాత్య కుమార సూరిజనవిధేయ
సూరయ నామధేయ ప్రణీతంబైన
వనమాలి విలాసంబను మహాకావ్యంబు నందు
ద్వితీయాశ్వాసము.

వనమాలి విలాసము

తృతీయాశ్వాసము

క. శ్రీ జనకకన్యకాధిప[1]
భూజాని సమానశౌర్య బుధవినుత కళాం
భోజాసన వితరణ వి
ద్యాజిత శిబిచంద్ర కొండురక్క మహీంద్రా. 1

వ. అవధరింపుము. 2

ఉ. ఆ కలకంఠకంఠిఁ గుటిలాలక నంగజమోహశక్తి నం
గీకృత సౌకుమార్యఁ గిలికించిత హాసవిలాస భాసురా
లోకనఁ బుండరీకదళలోచనఁ జూచితి హాసభావ రే
ఖా కమనీయుఁ గొంతవడి కన్నులపండువుగాఁగ నత్తఱిన్. 3

ఆ. కేల నల్లఁ బట్టి లీలాసరోజంబుఁ
ద్రిప్పె నుబుసుపోక తెరవ యపుడు
అదియు దాని చారువదన చంద్రమునకు
సంతరించెఁ బరిధి చక్రలీల. 4

చ. వదనసరోరుహంబు పయి వాంఛ గడల్కొన నాభి దీర్ఘికా
స్పద వసతిం దొఱంగి రభసంబున మీఁదికి వచ్చివచ్చి నె
మ్మదిఁ గుచమంజరీ యుగళమధ్యమున న్వసియించి యున్న ష
ట్పద శిశుపంక్తివోలెఁ గనుపట్టు లతాంగికి నారు వింతయై. 16

గీ. నాభి లీలాసరః క్రీడనం బొనర్చి
లలిత వక్షోజకేళి శైలముల మీఁది
కెక్కిపోయెడు మరునకు నిడిన శక్ర
నిలయనిశ్రేణి యన నొప్పు నెలఁత యారు. 17

1 ప్రా.పవ — కన్యాధిప. సాప.

క. సీతాపతి కోపానల
భీతంబగు కోకయుగము మృదుకుచయుగళీ
కైతవమునఁ జేరిన ద
జ్జాతముఖిన్ సతతయోగ సంసిద్ధికినె . 22

ఉ. అన్నలినాయతాక్షి దరహాసలవంబుల సోయగంబుచేఁ
దన్నులఁ బడ్డ చింతబలె తామరసేక్షణ బోఁటికత్తె లా
య్యు న్నెరులంటి దువ్వు సమయంబునఁ దచ్చరణాంతికంబులం
బన్నుగ వచ్చిగ్రాలు కుచభారముతోఁ బెడఁబాసి పెల్లియల్. 44

చ. తనదు విరోధి య్యైన పురదానవఖండను చాపదండమున్
జనకుని వీట దాశరథి సత్వ మెలర్పఁగఁ ద్రుంచి వైచుటల్
విని రణధర్మవేది యగు వీరుఁడు మారుఁడు మేలు తానునుం
దన విలు గట్టి పెట్టె వనితాభ్రుకుటీ[1] కుటి కైతవంబునన్. 75

ఉ. ఇట్టిది దాని చక్కఁదన మెన్నఁగ శేషునకైన శక్యమే
యట్టి చకోరలోచన మురాంతక నీదయ గల్గునంతకున్
నెట్టన వేసవిం బడిన నిమ్నగవోలెఁ గళానివిష్టయై
గుట్టున మేను నిల్పుకొని కుందుచు నున్నది యేమిచెప్పుదున్. 76

క. నత నిజ వదనామృతరు
ప్రతిబింబితమైన హృదయభాగముతో నా
రతిఁబోఁడి మతి హిమద్యుతి
సతతము గెల్పించు నీదు సమత[2] వహించున్. 78

ఉ. ఈ కృతినున్న[యా][3] కువలయేక్షణఁ దన్వి నృపాలకన్య రా
కాకుముదాప్త బింబముఖిఁ గన్నుల పండువుగాఁగఁ జూచి ద
ర్వీకరతల్ప చేరఁజని వేగమ యమ్మునిదత్తశాంబరిం
బోకడ వెట్టుచున్ విజనభూమి ననుం బొడచూపి నిల్పితిన్. 79

1. ప్రా.స.వ – రనితాభృకుటీ – సా.వ.
2. ప్రా.సవ – నిమిత – సా.ప. 3. ప్రా.పూర.

క. ఆ చెలువ యిట్లు దృష్టికి
గోచరనై యంతికమునఁ గ్రుమ్మరు నన్నుం
జూచి కరం బచ్చెరువడి
వాచామృత మొలుకఁ గొంతవడి కిట్లనియెన్. 80

మ. రమణీ యెవ్వతె వీవు సక్షితతికిన్ రారాని కన్యావరో
ధము నీ వేగతిఁ జొచ్చి వచ్చితివి తద్ద్వారంబు లుద్యత్కృపా
ణ మహావీర భటాకులంబులు గదే నానావగా వీచి వి
భ్రమ హల్లీసక రంగ శృంగమగు నీ ప్రాసాద మె ట్లెక్కితే. 81

క. కారణ మెయ్యెది యిచటికి
వారిజదళనేత్రి నీవు వచ్చుటకు మమున్
నీరూప దర్శన స్థితి
చే రమణీ ధన్యసుతులఁ జేయుట దక్కన్. 82

ఆ. ఈ కృపాణవల్లి యేరాజు నవరించు
పాణిపంకజమునఁ బల్లవోష్ఠి
హర[1]కిరీట వాటి నసితాహియును బోలె
లలన నిన్ను నిది యలంకరించె. 84

క. అని పలికి యవ్విలాసిని
దనుజాంతక యూరకుండెఁ దత్సమయమునన్
మును పలికి చెవుల కింపుగ
వెనుకఁ గళాసించి నట్టి వీణియపోలెన్. 89

క. ఈ రీతి వాక్సుధారస
పూరము దయసేసి తమకమునఁ గూరు సతిం
దేరకొనఁ జూచి చిత్తం
బారయ నిట్లంటి మంజులారవ ఫణితిన్. 90

1. ప్రా.నవ హరి సా.ప.

మ. విను భూపాలతనూజ నే యదుకులోర్వీవల్లభుం డైన కృ
ష్ణుని నెయ్యంపు వయస్య నవ్విభు సుహ్శుద్ధాంతరంగంబులో
నన వర్తింపుచు నుందు నెల్లపనులన్ మందారమాలాఖ్య న
మ్మనుజేంద్రాభరణంబు నర్మసఖిగా మన్నించు న న్నెప్పుడున్. 91

క. మందరధరు ఖడ్గం బిది
నందకమునఁ బరఁగు నతని నామాంకనమున్[1]
పొందుగఁ దాలుచు రిపురా
డ్బృందాంగక సంగ జనిత ఖిలింబోలెన్. 104

గీ. అనిన నాయింతి నాచేతి యా కృపాణ
వల్లి యల్లన కొని పాణిపల్లవమునఁ
బట్టి తన చారువక్షోజభారమునను
జేర్చె నానంద రసమగ్న చిత్త యగుచు. 105

గీ. దర్శనీయ యగుచుఁ దనరారు నీ ఖడ్గ
పుత్రి నాకుఁ బ్రాణమిత్ర యయ్యె
నింతి నీకుఁ దక్క నిమ్ము నా కని సారె
నప్పు డా లతాంగి యడిగె నన్ను. 109

చ. అడిగిన గుట్టుచేసి దనుజాంతక నే నిటులంటి దానితోఁ
బడఁతుక నాకు నీకపటభావము సర్వముఁగానవచ్చె న
ప్పడఁ బ్రియమిత్ర యయ్యె నసిపుత్రిక నీకిదె నాకు నియ్యెడం
దడయఁ బనేమి పోయెద మదస్థిరులం దుచితంబ తౌల్యముల్. 110

గీ. కుదురు పాలిండ్ల పైఁ జీరకొంగు జార
సంభ్రమంబునఁ బరతెంచి సకియ నాదు
కరముఁ గరమునఁ గీలించి కరము వినయ
భంగి మృదురీతి నిట్లని పలికె నపుడు. 116

గీ. ముదిత మున్నీటి నడునీట మునుఁగఁ బాలు
నరున కోడయుఁ బోలె నై నాకు నీవు
చేరి తని యుండ డించిపోఁ జిత్తగించె
దింతి నాభాగ్య మెట్లైన నేరుపడదె. 118

---

1. ప్రా.నవ నామాంకణముల్—సా.ప.

క. అని పలుకుచున్న తొయ్యలి
మన సఖులము నాకు దృష్టిమానం బగుడున్
వనజేక్షణ మఱియును ద
న్మన సారయుఁ గోరి ప్రౌఢమతి నిట్లంటిన్. 129

గీ. ముజ్జగంబుల నరయంగ ముదిత నీవ
మాటనేర్పరి వని నేఁడు మాకుఁ దెలిసె
రమణి నీవన్న యప్పుడు రాత్రి పగలు
పగలు రేలవు వేయును బలుక నేల. 131

గీ. పలుకుఁ దొయ్యలి కుతికె లోపలనె యుండి
మాన్పలేదయ్యె నేమిటి మాని సమ్మ
యిట్టి మాటల ప్రోడ వైనట్టి నిన్నుఁ
జేయఁ బూనిన నిజభర్త చిత్త 132

చ. తొలఁకు సుధారసద్రవముతోడి భవత్కలవాక్కలాపముల్
కలుగమిఁ జేసి తొల్లి కలకంఠి శతక్రతుముఖ్యదేవతా
వలి యమృతార్ధ మట్లు దురవస్థలఁ గైకొనెఁ గాక కల్గినం
జెలఁగి పయోనిధిం దరువఁ జేతుల తీటయె లోలలోచనా. 136

మ. ప్రకటోద్యత్కలకంఠ పంచమ కుహూకారంబులన్ పల్లవ
ల్లకి కోదీరిత కాకలీకలకలాలంకార భావంబులన్
సకలోత్కృష్టముగా నుతించు కవివాక్సంభార గాంభీర్యమున్
సకియా యెందుల కేఁగె నేఁడు నిజవాచాసన్నిధానంబునన్. 137

క. నీ హారి వాక్యకౌశల
మోహో యెంతటిది గాకయుండిన మహి నే
లా హరిభద్రేభమునకు
లోహార్గళవారి యయ్యె లోలతరాక్షీ 139

క. అన విని దనుజాంతక యు
వ్వనజాక్షి మొగం బొకింత వంచుచుఁ జింతా
ఘన వైయాత్యపదంబున
కెనయఁగ మధ్యస్థ యగుచు నిట్లని పలికెన్. 140

మ. వనితా యేమని మాటలాడెదు వచోవైదగ్ధ్య మేపారఁగా
ఘనతారుణ్య కళావిలాస మదరేఖా హాస్యముద్వ్యథా
జన చేతోహరుఁ డాతఁ డెక్కడ సుసాసర్వజ్ఞుఁ డోచెల్ల చూ
చిన నే నెక్కడ బాల్యచాపలపర క్షిప్తాంత[1]రత్మంగదే. 141

ఉ. వల్లవికాజనంబు లనువారము రెప్పఁడు ప్రేంతఘాసి ప్రే
ఎల్లియలోన నస్మ్మరపభంజము చేష్టలు చూచుచుందు ర
స్వల్లవపాణి ఉల్లములఁ భాసనచేసి నెఱ్ఱఁగాక సం
ఫుల్ల ముఖాబ్జ మా కెఱుఁగఁ బోలునె తప్పుడఘాసి వర్తసి 143

గీ. ఉనిన సెలవివాఱి నలఁత[2] నవ్వెలయించ
కొనుచుఁ జేరఁబోయి[3] కువలయాక్షి
కేలుగేల లీలఁ గీలించి యిట్లంటి
వారిజాక్ష చతుర వాక్యభంగి. 145

చ. ఎఱుఁగని మాటి నంగనయి యెవ్వరి ముందర నాడె డిట్లు నీ
తెఱఁగిది నీకు సుబ్బె[4] సుదతీ మును శారికచేత నెయ్యపుం
గఱదలు చెప్పి పంపి మురఘస్మరు చిత్తము గుత్తఁ జట్టఁగా
నెఱఁదగఁ[5] గొన్నయట్టి తరుణీమణి యెవ్వతె నాకుఁ జెప్పవా 146

తే ఇంచు కంతయుఁ దలఁపవై తిండునదన
వెన్నుఁ డెవ్వరికై పొక్కుచున్నవాఁడొ
యతని దురవస్థఁ దలపోయ నక్కటకట
వెలఁది యడవికిఁ గాసిన వెన్నెలయ్యె. 147

తే. వెఱ్ఱితనములు యాదవవిభుని కడలు
తెలియదో కాక శైశవోదీర్ణమైన
నీ గుణంబును నిన్నును నీరజాక్షి
యుల్లమునఁ జాల నాశించి యున్నవాఁడు. 149

1. ప్రా.నవ — భరక్తి ప్రాంత — సా.వ.
2. ప్రా.నవ — బాల్లవలఁతి — సా.వ.
3. ప్రా.నవ — వారువోయి — సా.వ
4. ప్రా.నవ — లబ్బె — సా.వ.
5. ప్రా.నవ — నెఱదగ — సా.వ.

ఉ. చేడియ నా మనోరథము చేకురె నెంతయు నిన్నుఁ గన్నులం
[జాడఁగనంటి శ్రీహరినిఁ జూచెడు నంతటి దన్కఁ గం]¹ టికిం
గూడదు కూర్కు నాకుఁ గలుగోను శ్రీయుంపడి తె కృపాణమున్
వేడుక దీఱునంత కరపింద సిభానన పాయువచ్చెదన్. 151

వ. అని యుత్తరంగుఁడ ఉలుకుచున్న నవలోకించి 156

శా. గాండీవాయుధశౌర్య శౌర్యజ సద్వృక్ష శ్రీకళాకల్ప మా
రా ం
దండస్థాపిత మేదినీవలయ సత్స్వచ్ఛ జిహ్వాంచలా
కొండూరక్క మహాధ్వరీంద్ర రిపురాట్కుంభీన పంచాననా. 157

క. కకుబంతవధూ.

మకరధ్వజ సుకవిసర
ప్రకరాసన కొండురక్క పావనభవనా. 158

తోటకము. గుణభూషణ ధీర చకోరశశీ
రణరంగమహీ... ... ...

గ్రణి కొండురి యక్కజగద్వినుతా. 159

గద్యము

ఇది శ్రీమదింద్రేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసార
నారనామాత్య కుమార సూరిజన విధేయ
సూరయ నామధేయ ప్రణీతంబైన
వనమాలి విలాసంబను మహాకావ్యంబు నందు
తృతీయాశ్వాసము.

1. ప్రా.పూరణము

వనమాలి విలాసము

చతుర్థాశ్వాసము

క. శ్రీ కనకాచల కార్ముక
రాకేందు మరీచి సోదరయశ కరుణా
లోకన రక్షిత గుణ ర
త్నాకర విభవేంద్ర కొండరక్క మహీంద్రా. 1

వ. అవధరింపుము. 2

క. కినుకయుఁ గోపము మనమునఁ
బెనఁగొన నిట్లనియె వాలచిత్రాక్ష కసం
గొనల మందారు మ్రదము
కొనగోళ్లం బార మీటి యమ మనుకుండా! 3

క తెలియుము నవమాత్రంబు
కలకంఠీ మన్మథ ప్రసంగ నిశుద్ధిన్
తలఁగోసి తెప్ప సుందర
నిలిపెనఁ గనుమాయ యూనెడి ని స్నేహందున్. 6

గీ. నెలఁత సంపెంగ దండలు నీ శిరములు
కలువరేకులఁ దోఁచు నీ కన్నుదోయి
పేరు దలఁచిన మాత్ర మందారమాల
యువిద యెట్టయ్య కెంప మయూరయంబు. 10

సీ. సకియ యస్మరవైరి సన్నిధి నిట్లని
నా మాట గాఁగ విన్నపము సేయు
దేవేశ మొసలిచేఁ దీల్వడి మొరచూపు
కరిఁ గాచినట్టి[1] నీ కలితనంబు

1. ప్రా.నవ. గాంచినట్టి—సా.ప.

కురురాజు సభలోనఁ గోలుపోయిన కృష్ణ
కభయ మిచ్చిన నీ దయాగుణంబు
నేఁ డెందులకుఁ బోయె నన్ను నీవిశ్వంబు
సర్వజ్ఞఁ డను మాట సంశయంబొ

ఆ. విందుఁ డెల్లి నన్ను వేరొక్కనికి నీయ
నున్నవాఁడు మేళనోత్సవమున
వాని మోసపుచ్చి వచ్చె నిజాధీన
బుద్ధి నన్నుఁ గొంచుఁబోవ కిట్లు. 16

క. ఒల్లమి చేసిన నీవే
తెల్లమిగాఁ జూచె దేల తెలుపఁగ నిపుడు
త్ఫుల్లాబ్జనయన ముందరఁ
బిల్లితలు గొనుచు వచ్చు పృథుదుర్యశమున్. 17

మ. సకలాత్ముం డని చెప్ప విందు నిను సర్వస్తుత్య లోకంబు శేఁ
టికి నా యీదురవస్థలన్ సదయ దృష్టిం జూడ నేతజ్జగ
త్ప్రకరంబున్ సకలంబు దీనజన సంత్రాతేచ్ఛనైఁ బ్రోచు నీ
యకలంక స్థిరమానసం బకట నాయందేల పాటింపవే 18

మ. విహితాంభోనిధి మధ్యవాసవసతిన్ విశ్రాంతినై యున్న నీ
కహహా యేల యెఱుంగవచ్చు మురదైత్యధ్వంసి నేఁడెల్లి యీ
మహితప్రాంతవనీ నిరంతర చరన్మత్తాలి గానంబులన్
ముహురుత్తాలిత మాధవీ వహకుహూనుక్కా[క][1]లీ ? భంగులన్. 20

క. వేఁడిదవానల కీలల
నాఁ డాహుతిఁ గొన్న నీదు నైపుణి కృష్ణా
నేఁ డెందు వోయె నాలో
గాఁడిన మదనాస్త్ర వహ్ని కడ కొత్తఁగదే. 21

1. ప్రా.పూరణము.

క. అని యిట్లు విన్నవింపఁగ
వినివినయముగఁ జేసెనేని విను సారసతో
చన మఱియును నిట్లను
మనువానంబేల యింక నాఁగనితోఁజన్ 22

ఉ. నాదగు మే లెఱింగియు మనంబున నొల్లమి చేసె దేసి దా
మోదర మత్ప్రతిజ్ఞ విను ముగ్రపిదగ్నికి దేహ మాహుతిం
గా దరికొల్పి నిన్నె పతిగాఁగ వరించెద మీఁదనైన న
వ్వేదవతీ వధూటి గతి వేమఱు మాటలతోటి దేటికిన్. 23

సీ. అని చెప్పమని చెప్పె యాయింతి జగదీశ
తెలిగన్నులను నీరు దెచ్చుటయును
గనికరం బాత్మలోఁ గళలొత్తగా నేనుఁ
గాంచన భృంగారకంబు నీటఁ
దొయ్యలికన్నులు దుడిచి నెయ్యంబున
బిగువుఁ గౌఁగిటఁజేర్చి మగువ నీదు
చిత్త మారయఁగోరి చేసితి ఖేదంబు
తల్లి యాతప్పు చిత్తమున మఱవు
మమ్మ నీవు పలికినట్టి యీ మాటల
వలన లేశమైనఁ గలదె కొదవ
చేసె నమృతరసము చిలుకు నీ పలుకులు
పణఁతి నాకుఁ జెవుల పండువుగను. 24

గీ. ఉవిద యోరంతప్రొద్దు నిన్నుల్లమునను
నెమ్మిఁ జింతించి చింతించి నీ విభుండు
ప్రసవసాయకుచేఁ బొట్లఁబడు తెఱంగు
లేకముఖమునఁ బలుక నే నెట్లు నేర్తు. 25

మ. చతురంభోనిధి వేష్టితాఖిల మహీచక్రంబునం గల్గు రా
జ తనూజావలి చూచుచుండ మణిమంచశ్రేణికామధ్యమ
క్షితి నేతెంచి నినున్ మురాంతకుఁడు రాజీవాక్షి తార్క్ష్యోపరి
స్థితుఁడై వచ్చి గ్రహించి తోడుకొని వేంచేయు న్నిరాతంకతన్. 30

గీ. నెలఁత వెక్కుల(వేలు ని (?)మన్న ..గుల
కొనల గోళ్లను గొస్పునంబోవ దువ్వి
ముమచు వేడుక ఎనుదారి మొకరిలేచి
మూఁతి ముట్టని యువ్వెల్పువోఁక విడుఁ. 33

ఉ. నీ కుచశైల కూటముల నీ నతనాభి ..మిసబిహారములన్
నీ కటిసైకతస్థలుల నీ మృదుచారుతరోరుయుగ్మమున్
నీ కరమూలకూటముల నెయ్యమునన్ విహరించుఁగాత నా
శీకనిభాస్య యయ్యదుకులీను కరంబుఁ మెల్లవేళలన్. 34

ఉ. తోయలి వేగుఁజుక్క యదె తూర్పుదెసం బొడతెంచె కొక్కరో
కో యని కుక్కుటంబులును గూయఁదొడంగె జరానిరూఢయై
పోయె నిశావధూటియును బోవలె నుండుము తల్లి చల్లఁగా
నా యెడ నెల్లకాలము మనంబున నీదయ యుట్లు నిల్పుమీ. 37

తే. అనుచు గమనింప గమకించు నంతలోనఁ
ద్రోవ కడ్డంబువచ్చి పాథోరుహాక్షి
కమలబిసకోమలంబైన కరయుగంబున
లీల బిగ్గర నొడఁ గౌఁగిలించి పలికె. 38

క. కలల్లోని కూట మయ్యెను
నెలఁతుక మినుకాడి యునికి నీ వరుగంగా
నిలువఁగ నేర్తు న న
నెలవున జవిహరిణి నిలుమనే పులులకడన్.

ఉ. వచ్చెద నిన్నుగూడి వరపర్ణిని నీదగు విద్యనేర్పుసం
బొచ్చెములేని కూర్మి యదుపుంగవు పాలికిఁ గొంచుఁ బో ననున్
నెచ్చెలి యిప్పుడిట్లయిన నీకు ముహూర్తములోనఁ గీర్తియున్
వచ్చు ననాథరక్షణ భవంబగు పుణ్యముఁ దోన కల్గెడిన్. 40

క. అని కౌఁగిలించి కరముల
నను విడువక సారెసారె నాకుఁ బ్రియంబుల్
వెనుబడఁ జెప్పచుఁ గన్ని
రనయము నిగుడించు నింతి కపు డిట్లంటిన్. 43

ఉ. వారిరుహాక్షి నీ వెఱుఁగవా నృపధర్మము లేమిలోన నిం
డారి తొలంకు ప్రేమమున నాడెదుగాక బుజాబలంబుచేఁ
బేరువహించు రాజులకుఁ బెంపఱి భూముల నన్యభామలం
జోరకవృత్తిమైఁ గొనుట చొప్పడునే తలపోసి చూడఁగన్. 44

ఉ. చేడియ యేతదర్థమయి శ్రీఘన యున్న గరాంతికంబునం
గూడెడి మేదినీరమణ కోటి నకుంఠిత బాహు విక్రమ
క్రీడన ముల్లసిల్ల ననిఁ గీటణఁగింపి పిశాచకోటికిన్
వేడుకచేసి చేయు నరవిందదళాక్షుఁడు నీకు నిమ్ములన్. 46

ఉ. నీ కటిపెంపు చక్రమున నీ గళ విభ్రమ మంబుజంబులన్
నీ కరభోరుభంగి గద నీ భృకుటిస్థితి శార్ఙ్గవల్లరిన్
నీ కమనీయకోమలత నిల్కడ ఖడ్గమునన్ ఘటించి కా
దా కడుఁ బ్రేమ చూపు హరి తన్వి నిజాయుధ పంచకంబుపైన్. 47

ఉ. నీ వలిచన్నుదోయి రమణీయత కుంభములన్ మృదూరు పా
ళీ విభవంబు తుండమున లేమెఱుఁగారెడి నవ్వు దంత శో
భావళులన్ విలాసగతి యానముల న్నెలకొల్పి కాదె రా
జీవదళాక్షి నీ విభుఁడు సింధురముం గొనియాడు యాత్రలన్. 48

సీ. అనిన సంతోషించి యువనీశనందన
సంప్రసాదోన్ముఖ స్వాంతయగుచు
మది నన్ను నేప్రొద్దు మఱవకుండుటకునై
ధరియింపు మదిని సుందరి యటంచుఁ
దనకంఠహార మొయ్యన పుచ్చి వినయోక్తు
లనువొందఁ జెప్పి నాయఱుతఁ జేర్చెఁ
బచ్చకప్పురమును బండుటాకులఁగూర్చి
పూగఖండములఁ దాంబూల మొసఁగి

గీ. పువ్వుకట్టిన యా గందవొడియు నొసఁగి
మించుఁగనుదోయి బాష్పముల్ నించికొనుచు
నెట కేలకు నన్పంపె నింతి యనుచుఁ
[illegible] దళుకొత్త నద్రివ్రోలఁ బెట్టుటయును. 49

క. వదనాబ్జము దెలి వొందఁగ
యదురాజ విభుండు దాని యజీతిసరంబుం
బదిలముగఁ దిగిచి తనమెడఁ
గదియించెఁ బ్రమోద మాత్మఁ గదలు కొనంగన్. 50

మ. తరుణీపాణి సరోజ దత్తమగు తత్తాంబూలముం జేసె ని
ర్భర మోదంబున యాదవాన్వయ మహీపాలుండు తత్ఖాదనా
కరణోదీర్ణ రసంబు మాద్కులకు వేడ్కం జేసె హృత్పూర్ణ రా
గరసం బుప్పి క్రమంబున న్వెలికి నుద్గారించు చందంబునన్. 53

క. విందాను జాపలోకన
నందిత నయనయుఁ దదీయ నయవాక్య సుధా
తుందిల కర్ణయు యగు నా
సుందరి నతఁ డాత్మఁదలఁచె శోభనవతిగన్.

వ. దానికి దివ్యాంబరాభరణంబు లొసఁగి మఱియును. 55

ఉ. తా నడుగంగ సారెకు ముదంబున నమ్మదిరాక్షి చెప్ప సం
దానుజ వార్తలం దవిలి యాదవవల్లభుఁడు న్నిశీథినిం
బోనడపెం గ్రమంబునఁ బ్రమోద రసాంబుధి నోలలాడుచుం
బూని నృపాత్మజం గుఱిచి పోవుటకై దృఢనిశ్చయంబుతోన్. 56

వ. అంతట నక్కడ. 57

క. అ చక్రవాళశైల
క్ష్మాచక్రమునందుఁ గలుగు జననాథులు సే
నా చతురంగంబులతో
వే చనుదేఁ దొణఁగి రెలమి విందుని పురికిన్. 58

గీ. వెలిబయళ్లను జుట్టిరా విడిసి క్రమోయు
నఖిల దిగ్దేశ రాజసైన్యములతోడ
నపుడు గైకొనె నప్పురం బబ్ధిపూర
పరివృతంబైన ద్వారకాపురము మహిమ. 60

ఉ. వేలములందుఁ జూడ్కులకు వేడుకఁ జేసెఁ గరంబు నిర్మలో
త్తాల పటీకుటీప్రతతి తన్నగరాంతిక భూములన్ మహా
కాళి నికేతనున్ భుజగకంకణు గింకరిత ఖిలామరున్
హాళి బజింప వచ్చిన హిమాచల కూట శతంబులో యనన్. 61

గీ. వివిధ దేశావనీశ నివేశములను
జనసము లాడెడి   శేష
ఘోషణంబుల మంధాన కుధర మధ్య
మాన పాథోధి నాదంబు మాన మేదె. 62

ఉ. అంతట నమ్ముహూర్తమున నంగజ సన్నిభమూర్తులైన భూ
కాంత తనూభవుల్ సురభిగంధ లతాంత విభూషణాదులన్
వింతవిలాసముల్ పరిఢవింప నలంకృతులై మనంబులన్
సంతస మొప్ప నిల్చిరి లసన్మణికాంచన మంచవీథులన్. 63

వ. అంత నంతఃపుర చారికాకృత పరిష్కార యగు భర్తృదారికాలలామంబు
విందానుమతి (ం)[1] జెలిమికత్తియ లిరువంకలం గదిసి యేతేర
నిజా[ననా][2]ంబు రుహ నిర్జిత పూర్ణిమావృతాంశు బింబునుం బోని
సితాతపత్రంబు నీరయు [దదీయ][3] సభారంగంబు ప్రవేశించె
నప్పుడు. 67

క. దండడి వ్రాలె మహీధవ
వందనపై నపుడు ధరణినాథుల చూడ్కుల్
మందారక మాలిక మీ
దం దిరమగు గండుతుమ్మెదల చందమునన్. 68

ఉ. ఆతటి రాజమంచ నివహాంచల వీథుల కేఁగుదెంచు వ
జ్జాతదళాక్షిఁబల్కె నటు చంద్రనిభానన దాదిపట్టి వి
జ్ఞాత సమస్త భూరమణజాత గుణాన్వయ వేత్రదండముం
జేతఁ దెమల్చి మోపు జనసింధురవం బెడలించె వేడ్కతోన్. 70

1. వచనము సంక్షిప్తపఱుపఁబడినది   2, 3. ప్రా.పూర.
70వ, పద్యము — ప్ర.మ.భూ లో 514, సంఖ్యగల పద్యము.

ఉ. ఇందునిభాస్య నీవదన మెత్తి తగ న్నిగుడింపు చూడ్కులన్
ముందటి వంక మిన్నక సముహాసులై సమదాలిపోతముల్
సందడిసేయ లోకములఁ జంద్రయుగంబును గల్గఁబోలుసన్
సందియముల్ సమస్తజనసంతతి కాత్మల నొందఁ జేయుచున్. 71

ఉ. ఈ నరనాథవర్యుల యహీనకులస్థుల సాహసవర్తనల్
నే నెఱిఁగించెదన్ విని యనిందిత సుందరు సందు నొక్కనిన్
మానవతీలలామ యనుమానము మాని ఘనల్కటాక్ష పి
క్షా నవదామపాత పరికల్పనచేతఁ గృతార్థుఁ జేయవే 73

చ. చెలువ త్రికూట నామగిరిశేఖర మాలిక పోలె లంక నాఁ
గల దొక పట్టణం బుదధిగర్భమునన్ దనుజాస్పదంబు ని
ర్మల తదగార కుట్టిమ సమగ్ర హరిన్మణి రుక్సరోజినీ
స్థలములఁ బూర్ణిమావిధుఁడు దాల్చు మరాళ కిశోరఖేలలన్. 74

ఉ. ఏ పురమున్ దశాననుఁ డహీన భుజాదళయుగ్మకంబుచేఁ
బ్రాపిత (ఖే)[1] దుఁడై వికచపద్మ నిభానన తాల్చి పట్టి లం
కాపురమున్ విభీషణుఁడు గైకొనె లీల భుజాయుగంబు చే
స్థాపిత రామభూప జయశాసన మాతఁడు దక్షిణాశకున్. 79

ఉ. వాని తనూభవుం డితఁడు వారిరుహేక్షణ చూడు మాతనిన్
వీని యనన్య రూపతనువిభ్రమముల్ వివరింపి చూచి కా
దా ననవింటిజోదు మును దాల్చక యుండుట క్రూరభర్గ ఫా
లానల దగ్ధమైన తనయంగకమున్ మరి యెంత వేఁడినన్. 80

క. తరుణీ యాతని డాపలి
కురు వెక్కుదవేని నీదు కోమల చరణాం
బురుహామల నఖకాంతులు
సురకాంతల మౌళిఁ జేరు చుక్కలఁ జేరున్. 84

1. ప్రా.పూర

71, 73, 79, 80, 84 పద్యములు ప్ర. మ. భూ. లో 515, 517, 520, 521, 523 సంఖ్యగల పద్యము లాధారముగా పరిష్కృతియందలి లుప్తభాగములు పూరింపఁబడినవి.

గీ. కలిత నిజదీర్ఘ బాహా శృంఖలిక యగుచుఁ
కమల వనసీమ నిశ్చలత్వము వహింప
భూరికీర్తి విశృంఖల స్ఫూర్తి యగుచు
నతివ యితఁ డేలు సింహళం బనెడు దీవి. 85

ఉ. దానికిఁ గొంత దూరమునఁ దామరసేక్షణ చూడ నొప్పగున్
భూసుత నైషధంబు మణిపూరపురంబు సమస్తవస్తు సం
తాన సమగ్ర (మై సతత ఘన దానరఘుద్విరదైక)[1] వాసమై
సూనవతీ కటాక్ష సుషమా సవిభ్రమ రత్నపేటియై. 94

గీ. అప్పురంబున కధినాథుఁ డతివ యితఁడు
చైత్రకళ నామధేయుండు జలజబంధు
వం(శజుఁడు వీని నిత్యాధివాసభూ)[2]మ్య
నిజయశోగంగ కిరవాతి నెమ్మి నెఱపు. 95

క. కేలం జాపము గైకొని
కోలుతలన్ విందుచూపు గుణ నినదంబుం
బోలు నిజాభిముఖారి నృ
పాల రమాహరణ కటక (పటు ఝుంకృతులన్)[3]. 96

చ నెలఁతుక తామ్రపర్ణి యను నిమ్నగ యమ్మలయావనీ ధర
స్థల విలసత్ప్రతీర త(రు సంచిత సౌరభశైత్యలబ్ధి)[4] చేఁ
బొలిచి విలాసలీల మెయి భూరిగుణాకర వల్లభాత్మ మున్
వలనుగఁ బూనుచుండు ననువాసరముం జలరాశి సంగతిన్. 102

ఉ అన్నది నిర్మలోదక సుధాధిక మాధురి కోహటించి నూ 104
కన్నులు................

అసంపూర్ణము

ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రతియం దింతవఱకే కలదు.

1, 2, 3, 4 — లుప్త భాగములు ప్ర.మ.భూ. లోని 530, 531, 532, 534 సంఖ్యగల పద్యము లాధారముగ పూరింపఁబడినవి.

18-6-1911 లో 'ప్రబంధ మణిభూషణము'నకు వ్రాయఁబడ్డ పీఠికయందు 'వసుమాలి విలాసము'లోనివిగా 35 పద్యములు సంఖ్యానిర్దేశ మిచ్చియుండిరి [415, 514-517, 520-523, 527-539, 542-533 (ఏ) (బి)] ఇందు 415, 514-517, 520-523, 527-534 వఱకు గల 17 పద్యములు మాత్రమే ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రతి యందలి తృతీయ చతుర్థాశ్వాసములలో గలవు. తక్కిన 18 పద్యములు [535-539, 542-553 (బి)] పరిషత్ప్రతియందు లేవు. సందర్భము ననుసరించి ఈ 18 పద్యములు మిశ్రితమగుటకు న్యాయము లేదు. దాదాపట్టి సలువురు రాజులను చూపుచు వారిని వర్ణించి చెప్పఁబడినవే యున్నవి. 'ప్రబంధమణి భూషణము'నకును, పరిషత్ప్రతియగు 'వసుమాలి విలాసము'నకును మూలగ్రంథములు వానమామలై వారి యొద్దనున్న ప్రతులేకదా! 'వసుమాలి విలాసము'లోనివిగ 'ప్రబంధమణి భూషణ' పీఠికయందు లేని 18 పద్యములు పరిషత్పండితులు వానమామలైవారి యొద్దనుండి 'వసుమాలి విలాసము' నెత్తి వ్రాసికొనునాటికి (1938?) శిథిలమై పోయెనేమో! పరిషత్ప్రతి యందలి చతుర్థాశ్వాసములోని కొన్ని పద్యములలో నడనడుమ శిథిలములైన భాగములు 'ప్రబంధ మణి భూషణము'లో సంపూర్ణములుగనే యున్నవి.

-ప్ర. సం.

ఉపయుక్త గ్రంథాది సూచిక

1. ఆంధ్రకవితరంగిణి— తొమ్మిదవ సంపుటము—శ్రీ చాగంటి శేషయ్య గారిచే రచింపఁబడినది. హిందూధర్మ శాస్త్ర గ్రంథ నిలయము, కపిలేశ్వరపురం (తూ. గో.జి) ద్వితీయ ముద్రణము 1977
2. ఆంధ్రశబ్దచింతామణి— వావిళ్లవారి ముద్రణము, 1915
3. ఉదయనోదయము— నారన సూరన విరచితము. తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయమందలి ఎమ్— 356 తాళపత్రప్రతికి మైక్రోఫిల్మ్ ప్రతి
4. ఉదయనోదయము— ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమందలి ఆర్. 3–25. 5404 సంఖ్యగల కాగితపు వ్రాతప్రతి. శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు ఆం. ప్ర. ప్రాచ్యలిఖిత గ్రంథాలయమునకు విక్రయించినది. తంజావూరి తాళపత్ర ప్రతికి పుత్రికయే.
5. ఉదయనోదయము— ఆంధ్ర సాహిత్య పరిషత్తులోనున్న 22/20 సంఖ్యగల కాగితపు వ్రాతప్రతి. — ఇది 'శ్రీ మానవల్లి రామకృష్ణకవి ఎం.ఏ. గారు సంపాదించిన తంజావూరి ప్రతినుండి పరిషదుపయోగమునకై వ్రాయించినది'గా గ్రంథాంతమున శ్రీ కొత్తపల్లి సూర్యారావుగారు 18,10,1938 తేదీతో సంతకముచేసి యుండిరి.
6. కథాసరిత్సాగరము — సోమదేవ విరచిత సంస్కృత కథాసరిత్సాగరము మోతీలాల్ బనారసీదాస్ ప్రచురణ. ప్రథమ సంస్కరణ — 1970.

7. కథాసరిత్సాగరము — సోమదేవ విరచిత సంస్కృత కృతికి శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారి తెనుఁగు సేత.

8. కావ్యాలంకారము — భామహుడు సంస్కృతము

9. నాట్యశాస్త్ర సంగ్రహము—ప్రథమ సంపుటము— సంస్కృతాంగ్ల తమిళములు శ్రీ కె. వాసుదేవశాస్త్రి, శ్రీ జి. నాగరాజరావు గార్లచే సంపాదితము — మద్రాసు ప్రభుత్వ ఓరియంటల్ సీరిస్ LXI. ద్వితీయ ముద్రణము 1979.

10. నాట్యశాస్త్రము (తెలుగు) — డా॥ పి.యస్.ఆర్. అప్పారావుగారు.

11. ప్రబంధమణిభూషణము—మా. రామకృష్ణకవి గారిచే 18–6–1911 తేదీ కల పీఠికానుబంధములతో 1910 సం॥లో వనపర్తి యందు ముద్రింపఁబడినది.

12. ప్రబంధమణిభూషణము—ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారిచే జూలై 1971 లో పునర్ముద్రితమైన పై గ్రంథము.

13. బాలవ్యాకరణము — చిన్నయసూరి

14. మానవల్లికవి రచనలు— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారిచే 1972 లో ముద్రితము.

15. వనమాలి విలాసము — నారయ సూరయ విరచితము. ఆంధ్ర సాహిత్య పరిషత్తులోనున్న 155/20 సంఖ్యగల కాగితపు వ్రాతప్రతి. దీని తొలిపుటలో 'శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారి తాటియాకు ప్రతిని జూచి పరిషద్భాండాగారమునకై వ్రాయఁబడినది' గా పరిషత్పండితులు శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రిగారు తేదీలేకుండా సంతకముచేసి యుండిరి. ఉదయనోదయముతోపాటిది ఎత్తి వ్రాయబడి యున్నచో వ్రాయబడిన సంవత్సరము 1938 కావచ్చును.

6. వర్ణనాత్మక గ్రంథపట్టిక — **Descriptive Catalogue** తంజావూరి సరస్వతీ మహల్ గ్రంథాలయమందలి తెలుగు వ్రాతప్రతులపట్టిక. శ్రీ పి.పి.యస్. శాస్త్రిగారిచే సంపాదితము— ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రచురణ 1933.

7. శ్రీమదాంధ్ర మహాభారతము—ఆదిపర్వము—నన్నయభట్టారకుడు.

8. సిద్ధాంతకౌముది— భట్టోజిదీక్షితుడు — చౌఖాంబా సీరిస్.

9. సులక్షణసారము లింగమకుంట తిమ్మకవి వావిళ్లవారి ముద్రణము. —1955

సవరణలు

పుట	వంక్తి	ఉన్నది	ఉండవలసినది
1	2	3	4
x	28	Changanti	Chaganti
1	12	నగన్	నగన్[6]
	18	2.వినాయకుండు	2 పా.వ వినాయకుండు
	21	5.చెమరల్పు-తా.ప్ర	5.చైమరల్పు-తా.ప్ర.
	21	నగున్	6.నగున్
3	24	2.వచించెదన్	2 ప్రా.నవ. వచించెదన్
4	12	సత్త్వసంశోభితుండ	సత్యసంశోభితుండ
23	25	1 ప్రా నవ.	1.పా వ
52	15	ధారవురి	ధారాపురి
55	13	డాఁచుమఁజాగిఁ	డాఁచుచుఁజాఁగి
56	25	యధేచ్ఛమై	యథేచ్ఛమై
58	10,11	యుజ్వలపుంజిత్ర	యుజ్జ్వలపుంజిత్ర
89	9	అతని యన్వసంబున	అతని యన్వయంబున
	12	కటాక్షణ నిరీక్షంబులన్	కటాక్ష నిరీక్షణంబులన్
93	22	కుంభంబులు[3] వ్రచ్చి	కుంభంబులు వ్రచ్చి[3]
102	9	దిట్టు నీవుమా[1]	దిట్ట[1] నీవుమా
108	14	పిచివంక్తిపై	పిచివంక్తిపై
110	12	చన్నుల	కన్నుల
123	2	జొచ్చి	జొచ్చు
145	7	నమమ	యమచు
	20	వార్ధి	వార్ధి
151	17	చేయుంగా	చేయఁగా
159	11	యవారతంబునికిఁ[3]	యవారతంబు[3] నికిఁ
164	11	చేసెను[3] వ్రేల్మిడి	చేసెమ వ్రేల్మిడి[3]
170	15	సాక్షిభూత[4]	సా (క్షిభూ)[4] త
	17	తతలోల్వద్ధ	తతలోల్వత్థ

1	2	3	4
171	2	నుద్దు[1]డివి	సుద్దువిడి[7]
178	8	చిత్తములన్[2]	చిత్తలగుం[2]
180	15	చిత్తుడై .	చిత్తుండై ॥
184	4	గడంమూడెన్[1]	గడమునూండెస్
185	7	బోవంగ	బోక్
194	21	వాని తనూజుండన్పి	వాని తనూజ దన్వ్వ
197	9	వంచకారిణి	వంచనహారిణి
204	2	వెలిబొందం[1]గిటి(క్రిమి దుష్కకర్దమం	వెలిబొందంగిటిక్రిమి దుష్కకర్దమం
208	16	నదనిపుంజూచువేడ్క	నవనిపుంజూచువేడ్క
213	20	గర్భచలద్విరేఫముల్	గర్భచలద్ద్విరేఫముల్
217	15	గూర్చి	గూర్చె
220	18	పట్టి జాలని	ఎట్టుంజాలని
222	1	కుట్టిమస్థల	కుట్టిమస్థలి
224	22	బిగ్గ దిగిచి	బిగ్గం దిగిచి
	23	(కొనముడి	(గొనముడి
225	23	వా.ప్ర., పా.వ—కాలి	వా.ప్ర , పా.వ —...తొయ్య..
238	1వ కాలం		
	20	ఇట్లు వచ్చు — 142	ఇట్లు వచ్చు — 143
240	1వ కాలం		
	17	కమల —	కలవు
241	1వ కాలం		
	15	కేలిగృహోచితంబులగు — 222	కేలిగృహోచితంబులగు— 223
241	2వ కాలం		
	19	చంటికినై—45	చంటికినై— 145
242	1వ కాలం		
	25	వెదర్చి	లెదర్చి
	2వ కాలం		
	1	జేరి	జేర
	2వ కాలం		
	17	జనవాళోత్తమ—139	జనవాళోత్తమ—140

1	2	3	4
243	1వ కాలం 7	తనయాజ్ఞ —134	తనయాజ్ఞ—135
	1వ కాలం 14	తనుగాడ్పుదూరని -72	తనుగాడ్పుదూరని—73
243	2వ కాలం 12	తుండిల	తుందిల
	2వ కాలం 29	త్రోవలుగట్టి చేత —160	త్రోవలుగట్టి చేత —169
244	1వ కాలం 1	కడ	కడు
	1వ కాలం 15	దుగ్ధాంభోది	దుగ్ధాంభోధి
	2వ కాలం 4	నవమాసంబుల	నవమాసంబులు
245	1వ కాలం 31	శోధించి	మేదించి
	2వ కాలం 20	పాడిదప్పక—133	పాడిదప్పక—134
	2వ కాలం 30	పాతు	పాశ
246	1వ కాలం 1	పిఱుంది	పిఱింది
247	2వ కాలం 26	మాడవు	మాడువు
248	1వ కాలం 33	మొహ	మోహ
	2వ కాలం 2	మౌనియనుజ్ఞచే—132	మౌనియనుజ్ఞచే—133
249	1వ కాలం 17	వవరుహాప్తదీప్తి—137	వనరుహాప్తదీప్తి—138
	2వ కాలం 18	విడువని—143	విడువని—144
	2వ కాలం 33	విల్లెక్కుద్రోచి—145	విల్లెక్కుద్రోచి—146

1	2	3	4
259	16	నొక్కు శుభ	నొక్కు ఉప్పంగి శుభ
	18	సమీపంబు[1]	సమీపంబు
261	2	రాగంబు	రాగింబు
265	6	[1]గోవిందుం	గోవిందుం
267	23	దెసనుంచి	దెసనుండి
278	15	నింతి	యింతి
291	12	గంగ కినకూతి	గంగ కినసూతి
292	3	542-533	542-553
294	20	155/20	158/20
295	1	6.	16.
	5	7.	17.
	6	8.	18.
	7	9.	19